ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
8-7-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 157 పేజీలు: 16 వెల: 6.50

## టెక్సాస్‌లో జలప్రళయం: 82 మంది మృతి
## పంజాబ్‌లో ఘోరప్రమాదం: ఎనిమిది మంది మృతి
5లో

# శాంతిభద్రతల్లో ఏపి ఆదర్శం

## టెక్నాలజీతో క్రైమ్‌రేట్ తగ్గించాలి
### పిడుగులుపడేచోట ముందుగా సైరన్ హెచ్చరికలు
### ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ
### రియల్‌టైమ్ గవర్నెన్స్ సమీక్షలో సిఎం చంద్రబాబు


సోమవారం టెక్నాలజీ, రియల్ టైమ్ గవర్నెన్స్‌పై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**విజయవాడ, జూలై 7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నేరాల నియంత్రణకు సాంకేతిక సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.టెక్నాలజీని వినియోగించుకుని జీరో క్రైమ్ రేట్ స్టేట్ గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు.సాంకేతికత వినియోగించుకుని శాంతి భద్రతల పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ ను ఓ మోడల్ రాష్ట్రంగా మార్చాలని స్పష్టం చేశారు సోమవారం ఏపీ సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీసీ కెమెరాలతో క్రైమ్ హాట్ స్పాట్లపై నిరంతరం నిఘా పెట్టి నేరాల నియంత్రణ చేయాలన్నారు. దీంతో పాటు ప్రైవేటు సీసీ కెమెరాల ఫుటేజి వ్యవహారంలోనూ నిబంధనలు మార్చేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. నేరాల నియంత్రణకు ప్రైవేటు కెమెరాలను కూడా వినియోగించుకునేలా చూడాలని స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారి విషయంలో టెక్నాలజీని మరింతగా ఉపయోగించుకోవాలన్నారు. కొందరు తెలివిగా నేరాలు చేసి దాన్ని ప్రభుత్వంపై నెడుతున్నారని పోలీసులకు సహకరించని వ్యక్తులు, నేతల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. ఇలాంటి వారి కోసం పబ్లిక్ సేఫ్టీ యాక్టు కింద వారి వద్ద నుంచి డేటాను తీసుకునేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఆయా నేరాలకు బాధ్యులుగా చేసే అంశంపైనా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజా భద్రత కోసం.. నేరాల కట్టడి కోసం, దర్యాప్తు నిమిత్తం, షాపింగ్ మాల్స్, థియేటర్లు, హోటళ్ల వద్ద ఉండే సీసీ కెమెరాల్లోని ఫుటేజీని సేకరించే వంటి వాటి విషయాల్లోనూ పబ్లిక్ సేఫ్టీ యాక్టును వర్తింప చేయాలన్నారు. మరోవైపు వివిధ రంగాల్లో డ్రోన్లు, సీసీ కెమెరాల వినియోగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ పురోగతిపైనా అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డ్రోన్ టెక్నాలజీని అన్ని విభాగాల్లో వినియోగించాలన్నారు, నేర నియంత్రణలో డ్రోన్ల వినియోగం మంచి >>2

# ప్రపంచశాంతిలో 'బ్రిక్స్' కీలకం

### ఉగ్రవాదులపై ఆంక్షలకు వెనుకంజ వేయలేం
### గ్లోబల్‌సౌత్‌లో ఉగ్రనిర్మూలన ఉమ్మడి లక్ష్యం
### 'బ్రిక్స్' ముగింపు కార్యక్రమంలో ప్రధాని మోడీ
### 2026లో భారత్‌లో శిఖరాగ్ర సదస్సు


బ్రిక్స్ దేశాధినేతలతో ప్రధాని మోడీ
2లో

## మన్యం జిల్లాలో భారీ వర్షాలు
### అప్రమత్తంగా ఉండాలన్న మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ, జూలై 7 ప్రభాతవార్త ప్రతినిధి:** మన్యం జిల్లలో వర్షాలు కురుస్తున్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆ జిల్లా ఇంచార్జ్ మంత్రికింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు.ఆ మేరకు ఇక్కడి ఆయన కార్యాలయం ఒక ప్రకటన జారీ చేసింది.బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అధికారులు అనుక్షణం జాగ్రత్తగా ఉంటూ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆదేశించారు. వరద నిర్వహణ >>2



## నేడు తెరుచుకోనున్న శ్రీశైలం క్రస్ట్‌గేట్లు

**శ్రీశైలంప్రాజెక్టు,జులై 7,ప్రభాతవార్త:** శ్రీశైలం రిజర్వయర్ రెడియల్ క్రస్ట్‌గేట్లు నేడు తెరుచుకోనున్నాయి.జలాశయంకు అత్యధిక క్యూసెక్కుల నీరు చేరడంతో గరిష్టస్థాయి చేరుకుంటున్నాయి.ఈ నేపథ్యంలోనే డ్యాం క్రస్ట్‌గేట్లను తేరచి దిగువ సాగర్‌కు నీటిని విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీశైలంకు రానున్నారు.ఈ క్రమంలోనే నీటినిల్వలు సోమవారం సాయంత్రం 6గంటల సమాయానికి 880.80 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 192.5300 టియంసిలుగా నమోదు అయింది.ఈక్రమంలోనే ఎగువన ఉన్నా జలాశయాల నుండి వరద నీరు వచ్చి చేరుతుండడంతో >>2




## జనగణన అంతా డిజిటల్!
### ప్రత్యేక యాప్, ప్రత్యేక పోర్టల్ రూపకల్పన

**న్యూఢిల్లీ, జూలై 7:** కేంద్ర ప్రభుత్వం నిర్వహించతలపెట్టిన జన గణనలో ప్రజలే స్వయంగా వివరాలు పొందుపుచుకునే సౌలభ్యం కల్పిస్తోంది. ఇందుకోసం ప్రత్యేకమైన వెబ్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువస్తోంది. దేశ ప్రజల ఇళ్ల వివరాల సేకరణకు సంబంధించిన హెచ్‌ఎల్‌ఓ గణనతో పాటు జనగణన సమాచారాన్ని సేకరించేందుకు ఇదే పోర్టల్‌ను వినియోగించనుంది. జనగణనలో భాగంగా తొలి విడతలో హెచ్‌ఎల్‌ఓ గణన జరుగుతుంది. హెచ్‌ఎల్‌ఓ అంటే హౌజ్ లిస్టింగ్ అండ్ హౌజింగ్ సెన్సస్. ఈ గణనలో దేశ >>2

## రూ.100కే వారసత్వ భూముల రిజిస్ట్రేషన్
### ఆస్తి విలువ రూ.10లక్షలు పైన ఉంటే వెయ్యి రూపాయలు స్టాంప్ డ్యూటీ

**విజయవాడ,జూలై7,ప్రభాతవార్తప్రతినిధి:** వారసత్వ భూముల సంక్రమణ భాగస్వామ్య (సక్సెషన్) రిజిస్ట్రేషన్‌లు ) రిజిస్ట్రేషన్‌లు గ్రామ/వార్డు సచివాలయాల్లో నామమాత్ర ఫీజుతో త్వరలో జరగనున్నాయి. ఈ దిశలో ఇటీవల రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ సమీక్షా సమావేశంలోను తక్షణం ఈ విధానం అమలులోకి తీసుకుని రావాలని అధికారులను ఆదేశించారు.వారసత్వ భూముల సంక్రమణ భాగస్వామ్య (సక్సెషన్) రిజిస్ట్రేషన్‌లపై సీఎం చంద్రబాబు మేరకు అధికారులు కార్యచరణకు సన్నద్ధమవుతున్నారు.సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నిర్ధారించిన మార్కెట్ విలువ ప్రకారం సదరు ఆస్తి విలువ రూ.10లక్షల లోపు ఉంటే రూ.100, ఆపైన ఉంటే రూ.1,000 ఫీజును స్టాంపు డ్యూటీ కింద తీసుకోనున్నారు. ఆస్తి యజమానులు మరణించిన అనంతరం వారసులకు సంక్రమించే వాటికి మాత్రమే గ్రామ/వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేస్తారు. మిగిలిన వాటిని యథావిధిగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే చేస్తారు. తల్లిదండ్రులు మరణించిన అనంతరం వారసత్వంగా వచ్చే ఆస్తులను వారసులు తహసీల్దారుకు దరఖాస్తుచేసి, కాగితాలపై రాసుకుంటున్నారు. వీటికి మ్యుటేషన్‌లు సకాలంలో జరగడం లేదని, తహసీల్దారు కార్యాలయాల సిబ్బంది పదేపదే తిప్పుతున్నారన్న ఫిర్యాదులు ప్రభుత్వానికి అందుతున్నాయని సీఎం చంద్రబాబే రెవెన్యూశాఖ సమీక్షలో స్పష్టం చేసారు.గత ఏడాదిలో సుమారు 55 వేల ఫిర్యాదులు ఇలా ప్రభుత్వానికి అందాయి. తమ ఆస్తికి ఎందుకు రిజిస్ట్రేషన్ చేయించాలి అనే ఉద్దేశంతో కొందరు ఉంటున్నారు. దీనివల్ల చనిపోయిన వారి పేర్లు భూముల రికార్డుల్లో అలాగే ఉండిపోతున్నాయి. ఫలితంగా పలు సమస్యలు తలెత్తుతున్నాయి. గ్రామ/వార్డు సచివాల యాల ద్వారా మరణ ధ్రువీకరణ, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు జారీ >>2

# యేడాదిలో రెండుసార్లు పేరెంట్లు, టీచర్ల భేటీ
### పి-4లో భాగమైన స్కూళ్ల అభివృద్ధికి సహకరించాలి: మంత్రి లోకేష్



సోమవారం విఆర్ పాఠశాల విద్యార్థులతో ముచ్చటిస్తున్న మంత్రి లోకేష్

**నెల్లూరు, జులై 7, ప్రభాతవార్త-విద్య :** రాష్ట్రంలో విద్యావ్యవస్థలో సమూల మార్పులు తసుకువస్తున్నామని రాష్ట్ర విద్య,ఐటీశాఖమంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సోమవారం నగరం లోని స్థానిక విఆర్‌సి సెంటర్‌లో ఆధునీకరించిన విఆర్‌పాఠశాల ప్రారంభోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలగావించి పాఠశాలను ప్రారంభించారు. తొలుత లోకేష్ ఆయన సహచర మంత్రులైన నారాయణ, ఫరూక్, ఎంపీ వేమిరెడ్డి, జిల్లాలోని ఎమ్మెల్మేలతో కలిసి పాఠశాల భవనాలను, అక్కడ అందిస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. హైడ్రోఫోనిక్స్‌ల్యాబ్, కంప్యూటర్‌ల్యాబ్, ప్లేగ్రౌండ్స్, తదితరాలను సందిర్శంచి సిబ్బందితో మాట్లాడారు. ఆట స్థలంలో క్రికెట్, వాలీబాల్ ఆడి సరదాగా గడిపారు. అనంతరం ఆయన విద్యార్థుల తల్లిండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. 150ఏళ్ల చరిత్ర గలిగిన విఆర్‌సి పాఠశాల గత పాలకుల నిర్లక్ష్యంతో మూతపడిందన్నారు. పట్టుదలకు మారుపేరుగా ఉన్న మంత్రి నారాయణకృషితో నేడు విఆర్‌సి ఎంతో అద్భుతంగా రూపుదిద్దుకోవటం జరిగిందన్నారు. ప్రైవేట్, >>2

# రాష్ట్రంలో సమగ్రాభివృద్ధి
### పూర్తిస్థాయి కార్యాచరణ రూపొందించిన సిఎం చంద్రబాబు: మంత్రి అనగాని



సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

**తిరుపతి కలెక్టరేట్, జూలై7 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ 2047 సంవత్సరం నాటికి అభివృద్ధిలో నెం.1 కానుందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ శాఖా మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మంత్రి అధ్యక్షతన స్వర్ణాంధ్ర విజన్-2047లో భాగంగా డిస్ట్రిక్ విజన్‌యాక్షన్ ప్లాన్ యూనిట్, పీ4పై జిల్లాలోని శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఎస్వీయూ పద్మావతి యూనివర్శిటీల వైస్ చాన్సనర్లు, జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-2047 కార్యక్రమాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు గత ఏడాది డిసెంబరు 13న ఆవిష్కరించారన్నారు. దేశ ప్రధాని మోదీ దేశాన్ని అగ్ర స్థానంలో నిలిపేందుకు వికసిత్ భారత్‌కు రూపకల్పన చేశారన్నారు. అందులో భాగంగానే 2047 నాటికి రాష్ట్రాన్ని నెంబర్ 1గా ఉండేలా సీఎం నారా చంద్రబాబు నాయుడు విజన్ డాక్యుమెంట్‌కు రూపకల్పన చేశారన్నారు. సీఎం చంద్రబాబు 2020 విజన్ రూపొందించినపుడు కూడా చాలా మంది హేళన చేశారని కానీ తదనంతరం దాని ఫలితాలు ఎలా ఉన్నాయో ప్రత్యక్షంగా అందరం చూశామన్నారు. అలాగే నేడు 2029 సంవత్సరం నాటికి రాష్ట్రాన్ని ఏప రంగాల్లో అభివృద్ధి పథంలో నిలపాలో చర్యలు తీసుకునేలా కార్యాచరణను రూపొందించడం జరుగుతుందన్నారు. జిల్లా, నియోజక వర్గ అభివృద్ధి చేపట్టేందుకు విజన్ ప్లాన్‌ను ఎలా తయారు చేస్తున్నామో జిల్లా కలెక్టర్ వివరించడం జరిగిందన్నారు. తిరుపతి జిల్లాను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో తీసుకెళ్ళేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలన్నారు. శాసన సభ్యులు సైతం తమ నియోజక వర్గాల్లో ఏవిధంగా అభివృద్ధి చేయాలో ప్రణాళికలు రూపొందించేందుకు అధికారుల సహాయం తీసుకుని ముందుకు వెళ్ళాలన్నారు. తిరుపతి జిల్లాలో 46 శాతం పరిశ్రమల నుంచి 30 శాతం సర్వీస్ రంగం నుంచి 18 శాతం వ్యవసాయ రంగం ద్వారా ఆదాయం వస్తోందన్నారు. తిరుపతి జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెట్టాలన్నారు. పీ4 విధానం ద్వారా పేదలకు సాయం చేస్తూ ఆర్థిక అసమానతలు తగ్గించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. పేదరికం లేని సమాజాన్ని స్థాపించడమే లక్ష్యంగా పనిచేయాలని, పీ4 విధానం ద్వారా రాష్ట్రంలో 2029 నాటికి పేదరికాన్ని రూపు మాపాలని పలు వేదికల ద్వారా సీఎం అవగాహన కల్పిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. >>2

# వ్యవసాయం అభివృద్ధికి సహకరించండి
### కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరిన మంత్రి అచ్చెన్నాయుడు
### రాష్ట్రంలో 3.5లక్షల మెట్రిక్ టన్నుల మామడిపంట కొనుగోలు చేశాం
### బంగారుపాళ్యం మార్కెట్‌కు జగన్ వెళ్లడానికి అనుమతిస్తాం: మంత్రి



**విజయవాడ,జూలై7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వ్యవసాయరంగం అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర వ్యవసాయమంత్రి కింజరపు అచ్చెన్నాయుడు కేంద్రానికి విజ్ఞప్తి చేసారు. రెండు రోజుల పాటు ఢిల్లీ పర్యటనకు వెళ్లిన మంత్రి అచ్చెన్నాయుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్‌తో సోమవారం ప్రత్యేక భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వ్యసాయ రంగానికి తోడ్పాటు నివ్వాలని, గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు కారణంగా రాష్ట్రంలో రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని కేంద్ర మంత్రికి వివరించారు. పెద్ద మనసుతో రాష్ట్రాన్ని ఆదుకోవాలని, సహయ, సహకారాలు అందించాలని విన్న వించారు. మ్యాంగో పల్ప్ పై విధిస్తున్న జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించేలా కేంద్రప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏపీలో దాదాపుగా 64 శాతం మంది వ్యవసాయం, వ్యవసాయం అనుబంధ రంగాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అందుకు ప్రభుత్వాలు ఈ రంగానికి ప్రాధాన్యం ఇస్తున్నాయి. కానీ గత వైకాపా ప్రభుత్వం మాత్రం ఈ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. రాష్ట్రాన్ని ఐదేళ్ల పాటు జగన్ రెడ్డి చిన్నా భిన్నం చేశారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్యక్రమాలను కూడా వినియోగించుకోకపోవడం వల్ల రాష్ట్రంలో వ్యవసాయ రంగం కుదేలైందని ధ్వజమెత్తారు. తిరుపతిలోని శ్రీవెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ పరిధిలోని గరివిడిలో ఉన్న కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్లలో 2022-23, 2023-24విద్యా సంవత్సరాలకుగానూ మూడవ, నాల్గవ సంవత్సరాల బీవీఎస్‌సీ, ఏహెచ్ కోర్సులు పునరుద్ధరణ కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపామన్నారు. కేంద్రం అందుకు అనుమతి ఇచ్చిందని తెలిపారు. 2022 సంవత్సరం నుండి ఈ కోర్సులకు అనుమతి లేదు. వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి సంబంధిత కోర్సులకు అనుమతులను పునరుద్ధరిస్తూ లేఖను విడుదల చేశారు. మంగళవారం కేంద్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మంత్రిత్వ శాఖ మంత్రి లాలన్ సింగ్ ను కలసి మరిన్ని విషయాలు చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.
చిత్తూరు మామిడి రైతుల దగ్గర 3.5 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాం, మామిడి ధరపై జగన్ నీచమైన రాజకీయం చేస్తున్నారు. తోతాపురి మామిడి సేకరణను కిలోకు రూ. 12/ ధరను ప్రభుత్వం నిర్ణియించిందని,అందులో రూ. 8/ ప్రాసెసర్లు/వ్యాపారులు భరించాలని, అదనపు మద్దతు ధరగా రాష్ట్ర ప్రభుత్వం రూ.4/ చెల్లిస్తుందని, దీనికి సంబంధించి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద రూ.130 కోట్ల కేంద్ర వాటాను విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపా దనలను సమర్పించడం జరిగిం >>2

## అమరావతి క్వాంటం వ్యాలీ డిక్లరేషన్ ఉత్తర్వులు జారీ

**విజయవాడ,జూలై7,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి క్వాంటం వ్యాలీ డిక్లరేషన్ ఉత్తర్వులను ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది. జీవో ఆర్టీ నెంబర్ 23ను ఐటీ ఎలక్ట్రనిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని సోమవారం ఈ కీలక ఉత్తర్వులను జారీ చేసారు. జూన్ 30న విజయవాడలో అమరావతి క్వాంటం వ్యాలీ వర్క్‌షాప్‌ను నిర్వహిం చినట్టు ఉత్తర్వుల్లో వెల్లడించారు. ఈ వర్క్‌షాప్ ద్వారా >>2

8-7pg2exHMNWJQE.qxd:8-7pg2exHMNWJQE.qxd 1/1/02 8:54 AM Page 1





సోమవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి అచ్చెన్నాయుడు

# వ్యవసాయం అభివృద్ధికి సహకరించండి

>> దిన్నారు. రాష్ట్రాన్ని ఐదేళ్ల జగన్ విధ్వంసం చేశారు. ఓదార్పు అని మళ్లీ బల ప్రదర్శనకు దిగుతున్నారు. చంద్రబాబు ఏడాదిలో 9లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చారు. రాష్ట్రాన్ని గాడిలో పెడు తుంటే మళ్లీ అరాచకత్వం మొదలెట్టారు. శాంతిభద్రతల సమస్య సృష్టించేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారన్నారు. 2019- 2024 మధ్యకాలంలో తోతాపురి మామిడి ధర కిలో రూ. 6 రూపాయలు నుంచి రూ. 4 రూపాయలకు పడిపోయిందన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం రైతులకు ఒక్కరూపాయి కూడా సబ్సిడీ ఇవ్వలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం మామిడి రైతులకు అదనంగా కేజీకి రూ.4సబ్సిడీ మద్దతు ధరను ఇచ్చి రైతులను ఆదుకుంటుందని తెలిపారు. చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లా రైతుల నుంచి 3.5 మెట్రిక్ టన్నుల మామిడి సేకరించామని, మామిడి ధరపై జగన్ రెడ్డి నీచమైన రాజకీయం చేస్తున్నారని, మూడు వేల కోట్ల ధరల స్థిరీకరణ నిధి అని చెప్పి ఐదేళ్లలో రైతులకు ఒక్కరూపాయి కూడా చెల్లించలేదని అసమర్థ నాయకుడు జగన్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. మామిడి రైతులకు ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుం టుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతులను అన్ని విధాల ఆదుకుంటున్నామని ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేసేందుకే జగన్ రెడ్డి మామిడి రైతులపై దండయాత్రలు చేసేం దుకు వెళుతున్నారని ఆరోపించారు. గంజాయి, డ్రగ్స్, రౌడీ షీట్స్‌లో ఉన్న వారు జగన్ యాత్రల్లో పాల్గొంటున్నారని విమర్శించారు. చిత్తూరు జిల్లా రైతుల జగన్ ను ప్రశ్నించాలి.. లేదంటే ప్రజా స్వామ్యానికి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. విభిన్న మైన రాష్ట్రం విజనం పై వయ నిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజ రాపు రామ్మోహన్ నాయుడు, శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# జనగణన అంతా డిజిటల్!

>> ప్రజల ఇళ్ల స్థితిగతులు ఎలా ఉన్నాయి ఇళ్లలో ఉన్న సౌకర్యాలు ఏమిటి దేశ ప్రజల ఆస్తిపాస్తుల సమాచారం ఏమిటి అనే సమాచారాన్ని సేకరిస్తారు. తదుపరి దశలో జనగణన జరుగుతుంది. భారతదేశంలో జరగబోతున్న తొలిసారిగా డిజిటల్ సెన్సెస్ కూడా ఇదే. ఎందుకంటే ఈ గణనను నిర్వహించే ఎన్యుమరేటర్లు తమతమ ఆండ్రాయిడ్ ఫోన్లలోని యాప్‌లు, యాపిల్ ఫోన్‌లలోని యాప్‌లలో దేశ ప్రజల సమాచారాన్ని సేకరించి నిక్షిప్తం చేయనున్నారు. వారు నమోదు చేసే సమాచారం ఎప్పటికప్పుడు ఎలక్ట్రానిక్ విధానంలో సెంట్రల్ సర్వర్‌కు చేరిపోయి, అందులో స్టోర్ అవుతుంది. దీనివల్ల జనగణన పూర్తికాగానే సమాచారాన్ని విడుదల చేసేందుకు ఆస్కారం కలుగుతుందని కేంద్ర అధికార వర్గాలు సోమవారం వెల్లడించాయి. ఎన్యుమరేటర్లు జనగణన సమాచారాన్ని సేకరించడం దగ్గరి నుంచి దాన్ని సెంట్రల్ సర్వర్‌కు పంపడం, అందులో స్టోర్ కావడం దాకా ప్రతీచోటా పకడ్బందీ సమాచార భద్రతా చర్యలను అమలు చేస్తామని తెలిపాయి. దేశవ్యాప్తంగా రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నియమించే దాదాపు 34 లక్షల మంది ఎన్యుమరేటర్లకు ఎక్కడికక్కడ జనగణన నిర్వహించడంపై ట్రైనింగ్ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ ఇచ్చేందుకు జాతీయ స్థాయిలో నేషనల్ ట్రైనర్లు, తదుపరిగా మాస్టర్ ట్రైనర్లు, చివరగా ఫీల్డ్ ట్రైనర్లు ఉంటారు. జనగణనకు అనుగుణంగా రాష్ట్రాల పాలనా యూనిట్ల సరిహద్దుల్లో ఈ ఏడాది డిసెంబరు 31లోగా మార్పులను పూర్తి చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ లేఖ రాశారు. రాష్ట్రాలు, యూటీలలో పాలనా యూనిట్ల ఫ్రీజింగ్ జరిగిన 3 నెలల తర్వాతే జనగణన నిర్వహించాలని రూల్స్ చెబుతున్నాయి. పాలనా యూనిట్లు అంటే జిల్లాలు, ఉప జిల్లాలు, తహసీల్‌లు, తాలూకాలు, పోలీసు స్టేషన్ల పరిధులు. హౌజ్ లిస్టింగ్ అండ్ హౌజింగ్ సెన్సస్ 2026 ఏప్రిల్ 1న ప్రారంభమవుతుంది. 2027 ఫిబ్రవరి 1 నుంచి జరగనున్న రెండోవిడత గణనలో జనాభా వివరాలను సేకరిస్తారు. ప్రతీ కుటుంబానికి చెందిన సభ్యుల కులాల సమాచారాన్ని నమోదు చేస్తారు. కేంద్ర హోంశాఖ గతనెల 16న విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో దేశంలో జనగణన నిర్వహణకు రెఫరెన్స్ తేదీగా 2027 మార్చి 1ని ప్రస్తావించారు. హిమాలయ ప్రాంతాలైన లద్దాఖ్, జమ్మూకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో ఉండే ప్రతికూల వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వాటికి 2026 అక్టోబర్ 1ని రెఫరెన్స్ తేదీగా ప్రకటించారు. సగటున ఈ రెఫరెన్స్ తేదీల్లోనే జనగణన ప్రక్రియ ప్రారంభమవుతుంది. మనదేశంలో జరగబోతున్న 16వ జనగణన ఇది. స్వాతంత్ర్యం సిద్ధించాక జరుగుతున్న 8వ జనగణన అని కేంద్ర అర్థగణాంకశాఖప్రకటించింది. స్థితిగతులు ఎలా ఉన్నాయి ఇళ్లలో ఉన్న సౌకర్యాలు ఏమిటి దేశ ప్రజల ఆస్తిపాస్తుల సమాచారం ఏమిటి అనే సమాచారాన్ని సేకరిస్తారు. తదుపరి దశలో జనగణన జరుగుతుంది. భారతదేశంలో జరగబోతున్న తొలిసారిగా డిజిటల్ సెన్సెస్ కూడా ఇదే. ఎందుకంటే ఈ గణనను నిర్వహించే ఎన్యుమరేటర్లు తమతమ ఆండ్రాయిడ్ ఫోన్లలోని యాప్‌లు, యాపిల్ ఫోన్‌లలోని యాప్‌లలో దేశ ప్రజల సమాచారాన్ని సేకరించి నిక్షిప్తం చేయనున్నారు. వారు నమోదు చేసే సమాచారం ఎప్పటికప్పుడు ఎలక్ట్రానిక్ విధానంలో సెంట్రల్ సర్వర్‌కు చేరిపోయి, అందులో స్టోర్ అవుతుంది. దీనివల్ల జనగణన పూర్తికాగానే సమాచారాన్ని విడుదల చేసేందుకు ఆస్కారం కలుగుతుందని కేంద్ర అధికార వర్గాలు సోమవారం వెల్లడించాయి. ఎన్యుమరేటర్లు జనగణన సమాచారాన్ని సేకరించడం దగ్గరి నుంచి దాన్ని సెంట్రల్ సర్వర్‌కు పంపడం, అందులో స్టోర్ కావడం దాకా ప్రతీచోటా పకడ్బందీ సమాచార భద్రతా చర్యలను అమలు చేస్తామని తెలిపాయి. దేశవ్యాప్తంగా రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నియమించే దాదాపు 34 లక్షల మంది ఎన్యుమరేటర్లకు ఎక్కడికక్కడ జనగణన నిర్వహించడంపై ట్రైనింగ్ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ ఇచ్చేందుకు జాతీయ స్థాయిలో నేషనల్ ట్రైనర్లు, తదుపరిగా మాస్టర్ ట్రైనర్లు, చివరగా ఫీల్డ్ ట్రైనర్లు ఉంటారు. జనగణనకు అనుగుణంగా రాష్ట్రాల పాలనా యూనిట్ల సరిహద్దుల్లో ఈ ఏడాది డిసెంబరు 31లోగా మార్పులను పూర్తి చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ లేఖ రాశారు. రాష్ట్రాలు, యూటీలలో పాలనా యూనిట్ల ఫ్రీజింగ్ జరిగిన 3 నెలల తర్వాతే జనగణన నిర్వహించాలని రూల్స్ చెబుతున్నాయి. పాలనా యూనిట్లు అంటే జిల్లాలు, ఉప జిల్లాలు, తహసీల్‌లు, తాలూకాలు, పోలీసు స్టేషన్ల పరిధులు. హౌజ్ లిస్టింగ్ అండ్ హౌజింగ్ సెన్సస్ 2026 ఏప్రిల్ 1న ప్రారంభమవుతుంది. 2027 ఫిబ్రవరి 1 నుంచి జరగనున్న రెండోవిడత గణనలో జనాభా వివరాలను సేకరిస్తారు. ప్రతీ కుటుంబానికి చెందిన సభ్యుల కులాల సమాచారాన్ని నమోదు చేస్తారు. కేంద్ర హోంశాఖ గతనెల 16న విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో దేశంలో జనగణన నిర్వహణకు రెఫరెన్స్ తేదీగా 2027 మార్చి 1ని ప్రస్తావించారు. హిమాలయ ప్రాంతాలైన లద్దాఖ్, జమ్మూకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో ఉండే ప్రతికూల వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వాటికి 2026 అక్టోబర్ 1ని రెఫరెన్స్ తేదీగా ప్రకటించారు. సగటున ఈ రెఫరెన్స్ తేదీల్లోనే జనగణన ప్రక్రియ ప్రారంభమవుతుంది. మనదేశంలో జరగబోతున్న 16వ జనగణన ఇది. స్వాతంత్ర్యం సిద్ధించాక జరుగుతున్న 8వ జనగణన అని కేంద్ర అర్థగణాంకశాఖప్రకటించింది.

## లిక్కర్ స్కామ్‌లో చాణక్య బెయిల్ పిటిషన్ కొట్టేసిన ఏసీబీ కోర్టు

**విజయవాడ,జూలై7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మద్యం కుంభకోణం కేసులో నిందితుడుగా ఉన్న చాణక్య బెయిల్ పిటిషన్‌ను విజయవాడ ఎసిబి కోర్టు సోమవారం కొట్టివేసింది. మద్యం కేసులో కీలక పాత్రధారిగా ఉన్న రాజ్ కెసిరెడ్డి ఆదేశాల మేరకు చాణక్య పని చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా మద్యం కేసులో చాణక్య ఏ8 గా ఉన్నాడు. ప్రస్తుతం చాణక్య విజయవాడ జిల్లా జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నాడు.చాణక్య గతంలో ఈ కేసులో ముందస్తు బెయిల్‌కు ప్రయత్నించి ఎదురుదెబ్బ తిన్నారు.ఈ కేసులో కీలక సూత్రదారిగా ఉన్న రాజ్ కసిరెడ్డి అత్యంత సన్నిహితునిగా ఉంటూ లిక్కరాయణం నడిపారన్నది సిట్ ఆరోపణ.చాణక్య బెయిల్‌పై బయటకు వస్తే కేసులో కీలక సాక్షులపైన ప్రభావం చూపే అవకాశం ఉందని సిట్ తరపున న్యాయవాదులు కోర్టులో వాదించారు. నిందితుడు విచారణలో సిట్‌కు సహకరించలేదని న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.ఈ క్రమంలో చాణక్య బెయిలన పిటిషన్ కోర్టు కొట్టివేసింది.ఈ కేసులో చాణక్య.రాజ్ కసిరెడ్డితో పాటు మరో తొమ్మిది మంది నిందితులుగా ఉన్నారు.

## పోలవరం స్పిల్‌వే నుంచి 2,23,309 క్యూసెక్కుల నీరు విడుదల

**విజయవాడ,జూలై 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఎగువ రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలకు గోదావరి నీటిమట్టం పెరుగుతోంది. దీంతో పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వేలోకి చేరుకున్న 2,23,309 క్యూసెక్కుల అదనపు నీటిని అధికారులు దిగువకు విడుదలచేశారు. ఇరిగేషన్ అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రాజెక్టు స్పిల్‌వే ఎగువన 28.220 మీటర్లు, దిగువన 18.740 మీటర్లు, ఎగువ కాఫర్ డ్యామ్‌కి ఎగువన 28.370 మీటర్లు, దిగువ కాపర్ డ్యామ్‌కి దిగువన 17.770 మీటర్లు, ఎగువ, దిగువ కాపర్ డ్యామ్‌కి మధ్య 15.680 మీటర్ల నీటిమట్టం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు దిగువన 6.66 మీటర్లు నమోదైందని, ప్రస్తుతం పోలవరం వద్ద గోదావరి నీటిమట్టం తగ్గుతూ వస్తోందని సిడబ్ల్యూసి అధికారులు తెలిపారు.

# శాంతిభద్రతల్లో ఏపి ఆదర్శం

>> ఫలితాలు ఇస్తుందని అధికారులు నివేదికలు స్పష్టం చేస్తున్నాయన్నారు. టెక్నాలజీవిభిన్న ప్రభుత్వ శాఖలకు చెందిన రికార్డులు, డేటా భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీని వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుత రెవెన్యూ రికార్డులను కూడా పూర్తి స్థాయి భద్రతగా చేసి నూతన సాంకేతికతనే వినియోగించి భద్రంగా ఉండేలా చూడాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారం డేటా లేక్ ద్వారా సమన్వయం చేయాలని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు 517 పౌరసేవల్ని వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్నట్టు అధికారులు వివరించారు. అయితే అందిస్తున్న సేవలన్నీ యూజర్ ఫ్రెండ్లీగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పిడుగులు పడే ప్రాంతాల్లో విలువైన ప్రాణా లు కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని, ముందస్తు హెచ్చరికల వ్యవస్థ సమర్థంగా పనిచేసేలా చూడా లని సీఎం స్పష్టం చేశారు. ముందుగానే ఆయా ప్రాంతాల్లో సైరన్ మోగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.భూగర్భ జలాల పర్యవేక్షణకు పీజోమీటర్లు, సెన్సార్లు త్వరితగతిన పునరుద్దరించాలని అన్నారు. రిజర్వాయర్లలో ప్రస్తుతం ఉన్న నీరెంత, ఎంతమేర ప్రవాహాలు వస్తున్నాయి. సముద్రంలోకి విడుదల చేస్తున్న నీరెంత లాంటి వివరాలు నమోదు చేయాలన్నారు. రిజర్వాయర్లలో వచ్చే ప్రవాహాలకు సంబంధించిన వివరాలను రియల్ టైమ్ లో పర్యవేక్షిస్తే వరద నిర్వహణ చేయొచ్చన్నారు. ప్రస్తుతం వస్తున్న ప్రవాహాలతో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లనూ పూర్తి సామర్థంతో నింపుతున్నట్టు సీఎం స్పష్టం చేశారు. మరోవైపు సముద్ర తీరప్రాంతాల్లో అలల ఉధృతి, చేపల వేటకు అవకాశం ఉన్న ప్రాంతాలపై ఇన్ కాయిస్ సంస్థ ఇచ్చే వివరాలను మత్స్యకారులకు, తీరప్రాంతాల్లోని వారికి అందేలా చూడాలని స్పష్టం చేశారు.

**ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాల రూపకల్పన:** ప్రతీ ప్రభుత్వ శాఖ తమ దగ్గర ఉన్న లబ్దిదారుల డేటా సహా ఇతర వివరాలను ఆర్టీజీఎస్ తో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వ్యత్యాసం ఉంటే తక్షణం ఆర్టీజీఎస్ కు తెలిపి డేటాను సవరించుకోవాలని స్పష్టం చేశారు. 2029 నాటికి పేదరిక రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అందుకు తగినట్టుగా సంక్షేమ పథకాల రూపకల్పన జరగాలని ముఖ్యమంత్రి అన్నారు. పేదరిక నిర్మూలన కోసం చివరి వ్యక్తి వరకూ చేయూత అందించటమే కూటమి ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. పీ4లో భాగంగా బంగారు కుటుంబం మార్గదర్శి అనుసంధాన ప్రక్రియ నిరంతరం కొనసాగా లని సీఎం స్పష్టం చేశారు. ప్రతి అంశంలో మనం లక్ష్యాలను నిర్దేశించుకున్నాం,ఆ దిశలో మన కార్యచరణ వేగవంతంగా ఉండాలని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.మనం వారం,వారం ఆర్టీజీఎస్‌పై వరుసగా విభాగాల వారిగా సమీక్షించుకుంటున్నాం,అయితే ఇతర విభాగాల్లో పనితీరు మెరుగుదలపై మనకు అవగాహన ఉండాలన్నారు.ముఖ్యమంత్రి నిర్వహించిన ఈ సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ,సమాచార పౌరసం బంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ప్రపంచశాంతిలో 'బ్రిక్స్' కీలకం

**రియోడీజెనీరో(బ్రెజిల్),జూలై 7:** ఉగ్రవాదులపై ఆంక్షలు విధించడంలో వెనుకాడకూడదని ఉగ్రవాద బాధితులు, మద్దతుదారులను ఒకే త్రాసులో తూకం వేయలేమని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి బ్రిక్స్ దేశాలు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని భారత ఆత్మ, గుర్తింపు, గౌరవంపై జరిగిన ప్రత్యక్ష దాడిగా ప్రధాని మోడీ అభివర్ణించారు. ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడి కేవలం భారత్‌కు మాత్రమే కాదు, మానవాళికి ఎదురుదెబ్బ అని ప్రధాని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ఖండించడం మన బాధ్యత అంటూ పేర్కొన్నారు. శాంతియుతమైన, సురక్షితమైన వాతావరణంలో మాత్రమే మానవాళి అభివృద్ధి సాధ్యమని ఈ లక్ష్యాన్ని నెరవేర్చడంలో బ్రిక్స్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. బ్రిక్స్ దేశాలు ఉమ్మడి సవాళ్లను ఎదుర్కోవడానికి ఐక్యంగా ఉండాలన్నారు. భారత్ అన్ని స్నేహపూర్వక దేశాలతో సహకారం, భాగస్వామ్యానికి కట్టుబడి ఉందని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. బ్రిక్స్ కూటమి గ్లోబల్ సౌత్ అంచనాలను అందుకోవాలని అభిప్రాయపడ్డారు. భారత్ వ్యవసాయం, ఆరోగ్యం, పాలన విద్య వంటి రంగాలలో ఏఐని విస్తృతంగా ఉపయోగిస్తోందని ప్రధాని వెల్లడించారు. బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ఖండించడంలో భారత్‌కు మద్దతు ఇచ్చిన దేశాలకు కృతజ్ఞతలు తెలిపారు. బ్రిక్స్ సదస్సులో ప్రపంచ నాయకులను ఉద్దేశించి ప్రధాని మోడీ మాట్లాడుతూ భారత్ ఉగ్రవాద బాధిత దేశమని.. పాకిస్థాన్ దానికి మద్దతుదారు అని.. కాబట్టి బాధితులు, మద్దతుదారులను ఒక స్థాయిలో తూచలేమని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. వ్యక్తిగత లేదా రాజకీయ లాభాల కోసం ఉగ్రవాదం వ్యాప్తికి వ్యతిరేకంగా మాట్లాడని లేదా చర్యలు తీసుకోని వారిని కూడా ఆయన పరోక్షంగా ప్రస్తావించారు. ఉగ్రవాదులకు మౌన సమ్మతి ఇవ్వడం ఆమోదయోగ్యం కాదని ఎత్తి చూపారు. బ్రిక్స్ కూటమి దేశాలు రియో డి జనీరో డిక్లరేషన్ పేరుతో సంయుక్త ప్రకటనను చేశాయి. ఈ ప్రకటన 2025 ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా, దాని ప్రేరణ ఏదైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా, ఎవరు పాల్పడినా అది నేరమేనని, అన్యాయమేనని తీవ్రంగా ఖండించింది. సరిహద్దులు దాటి వచ్చే ఉగ్రవాదులను, ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడాన్ని, వారికి సురక్షిత స్థావరాలు కల్పించడాన్ని కలిసికట్టుగా ఎదుర్కొంటామని బ్రిక్స్ దేశాలు సంయుక్తంగా ప్రకటించాయి. బ్రిక్స్ 2026 సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనున్న భారత్ భారతదేశం 2026లో బ్రిక్స్ సదస్సును నిర్వహించనుంది. అంతేకాకుండా వచ్చే ఏడాది బ్రిక్స్‌కు భారత్ ఛైర్మన్‌గా కూడా వ్యవహరిస్తున్నది. ఇది అంతర్జాతీయ స్థాయిలో ఉగ్రవాదంపై తన నిబద్ధతను, సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి ఒక అవకాశంగా నిలుస్తుంది.

# రాష్ట్రంలో సమగ్రాభివృద్ధి

>> జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ డిస్ట్రిక్ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్‌లతో జిల్లా దారిద్య్ర రేఖలు మారుస్తామన్నారు. ఏపీ రాష్ట్రంలో తిరుపతి జిల్లా జీడీపీలో మూడవ స్థానంలో ఉన్నదని, వ్యక్తిగత తలసరి ఆదాయంలో నాలుగవ స్థానంలో ఉన్నదన్నారు. మండల స్థాయిలో 31 శాఖలలో 258 ఇండికేటర్స్ అభివృద్ధిలో భాగంగా జిల్లా అధికారులను రాష్ట్ర స్థాయిలో అనుసంధానం చేయడం జరిగిందన్నారు. జిల్లాలో పీ4 సర్వేలో 80331 బాటమ్ 20 శాతం కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించడం జరిగిందన్నారు. శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ పీ4 చాలా చక్కనైనా కార్యక్రమం అని, సంపాదించడమే కాదు, సమాజానికి తమ వంతు సహాయ చేయడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ స్థాయికి తీసుకుని వెళ్ళాలని పిలుపునిచ్చారు. గూడూరు ఎమ్మెల్యేఎ పి. సునీల్ కుమార్, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, రాష్ట్ర గ్రీన్, బ్యూటిఫికేషన్ ఛైర్మన్ సుగుణమ్మ, చంద్రగిరి ఎమ్మెల్యే వెంకట ముని ప్రసాద్ పులివర్తి నాని, శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమ , రాష్ట్ర హస్త కళ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ హరిప్రసాద్, తుడా ఛైర్మన్ డాలర్ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఓ విజన్ ఉన్న నాయకుడని కొనియాడారు. కూటమి హయాంలో రాష్ట్రాభివృద్ధి శరవేగంతో పరుగులు తీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎన్. మౌర్య, శిక్షణ కలెక్టర్ సందీప్ రఘువాని, సూళ్ళూరుపేట, వెంకటగిరి ఎమ్మెల్యేలు ఎన్. విజయశ్రీ, రామకృష్ణ, ఎస్వీయూ, పద్మావతి మహిళా యూనివర్శిటీల రిజిస్ట్రార్లు ప్రొఫెసర్ విఎం. భూపతినాయుడు, ప్రొఫెసర్ ఎన్. రజిని, జెడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు, డీఆర్వో నరసింహులు, జిల్లా అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. త

## అమరావతి క్వాంటం వ్యాలీ డిక్లరేషన్ ఉత్తర్వులు జారీ

>> ప్రభుత్వ, పరిశ్రమ, విద్యా సంస్థలు, స్టార్టప్‌లు కలిసి కొత్త టెక్నాలజీని సమన్వయంతో పనిచేసే దిశగా చర్చలు జరిగాయన్నారు. అమరావతిని గ్లోబల్ క్వాంటం టెక్నాలజీ హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అమరావతి క్వాంటం వ్యాలీ డిక్లరేషన్‌ను జూన్ 30న ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ డిక్లరేషన్‌పై నేడు అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ ఉత్తర్వుల ద్వారా క్వాంటం పరిశోధన, ఆవిష్కరణ, ప్రతిభ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు అంతర్జాతీయ భాగస్వామ్యాలకు ప్రాధాన్యం ఇవ్వనునట్టు వెల్లడించారు. దేశంలోనే అతి పెద్ద క్వాంటం బెడ్‌గా క్వా చిప్ ఇన్‌ను వచ్చే 12 నెలల్లో అమరావతిలో ఏర్పాటు చేస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2035 నాటికి ప్రపంచ క్వాంటం కేంద్రంగా అమరావతి అభివృద్ధే లక్ష్యమని ఉత్తర్వుల్లో తెలిపారు. 2026లో ప్రారంభం అయ్యే అమరావతిక్వాంటం అకాడమీ ద్వారాశిక్షణ, ఫెలోషిప్‌లు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# ఆర్టీసీని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు

### ఆర్టీసీ ఛైర్మన్ కొనగళ్ల ..వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం

**కుప్పం, జూలై 7 ప్రభాతవార్త:** ప్రజారవాణా సంస్థ ఆర్టీసీని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆర్టీసీ ఛైర్మన్ కొనగళ్ల నారాయణ, వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. సోమవారం విజయవాడ ఆర్టీసీ భవన్‌లో వారు ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారక తిరుమల రావు, జోనల్ ఛైర్మన్‌లతో సమావేశం నిర్వహించారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ సేవల విస్తరణ, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాల కల్పన తదితర అంశాలపై చర్చించారు. సామాన్య ప్రయాణీకులను సౌకర్యాలు మెరుగుపరచడంతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై సైతం సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో జోనల్ ఛైర్మన్లు రెడ్డి అప్పలనాయుడు, సురేష్‌రెడ్డి, దొన్నుదొర, నాగరాజు పాల్గొన్నారు.



సోమవారం విఆర్ పాఠశాలలో వాలీబాల్ ఆడుతున్న మంత్రి లోకేష్

# యేడాదిలో రెండుసార్లు పేరెంట్లు, టీచర్ల భేటీ

>> కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఈ పాఠశాలను తయారు చేసేందుకు కృషిచేసిన మంత్రి నారాయణ కుమార్తె షరణిని అభినందించారు. ప్రభుత్వ పాఠ శాలల ముందు అడ్మిషన్లు లేవు అనే బోర్డులు చూ స్తుంటే విద్యాశాఖమంత్రిగా తనకెంతో సంతృప్తి వచ్చిందని, రాష్ట్రంలో 9600 పాఠశాలలను ఏర్పా టుచేశామని, విలువలతో కూడిన విద్యా బోధన అవసరమని గ్రహించి చాగంటి వారి రచ నలను పాఠపుస్తకాల్లో పొందుపరచటం జరిగిం దన్నారు. ఉపముఖ్యమంత్రి పదేపదే చెప్పినట్లుగా విద్యార్థులకు మొక్కల ఆవశ్యకత తెలిసేలా చెయ్యాలన్నారు. చదువుతోనే పేదరిక నిర్మూలన సాధ్యమౌతుందని, విద్యార్థులు చెడు వ్యవనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. అలాగే వివిధ రకాల వ్యాపారాల్లో, రంగాల్లో అభివృద్ధి చెందిన వారు పి4లో భాగమై రాష్ట్రంలోని పాఠ శాలల అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. విద్యాశాఖలో మార్పులు తీసుకువచ్చి విద్యార్థుల్లో మార్పులు తీసుకురావాలనే ఈ విద్యాశాఖను తాను స్వీకరించటం జరిగిందని తెలిపారు. విద్యార్థులు చదువు, ఆటలు పాటలు తదితర వివరాలను విద్యార్దుల తల్లిదండ్రులకు వివరించేందుకు ఏడాదికి రెండు సార్లు మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్స్‌ను నిర్వహించటం జరుగుతుం దన్నారు. అలాగే తమకు విద్యాబుద్దులు నేర్పించమని కమిషనర్‌ను కోరిన పిల్లలను దత్తత తీసుకుని తాను ప్రత్యేక చొరవతో చదివిస్తామని హామీ ఇచ్చారు. విఆర్‌సి తోపాటూ సంస్కృత పాఠశాలను దత్తత తీసుకున్న డిఎస్ఆర్, ఆర్ఎస్ఆర్‌ను దత్తత తీసుకున్న ఎంపీ వేమిరెడ్డిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. మంత్రి నారాయణ మాట్లాడుతు గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని, విద్యావ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇందుకు నిదర్శనమే విఆర్‌సి పాఠశాల అని తెలిపారు. ఎన్నికల హామీల్లో భాగంగా మూసివేసిన విఆర్‌సిని ఆధునీకరించి ప్రారంభించటం జరిగిందన్నారు. పి4లో భాగంగా ఎన్‌సిసి అధినేత రాజు, తమ కుమార్తె షరణిలు ముందుకు వచ్చి ఆదునీకరణ పనులు చేపట్టడం జరిగిందన్నారు.ఎన్నికల సమయంలో నగరంలోని 94వేల ఇళ్లలో 84వేల్ల ఇల్లు తిరిగి పేదల కష్టాలను స్వయంగా పరిశీలిం చామని,వీరికి మంచి చేయ్యాలనే విఆర్‌ను పునఃప్రారంభింపచేశామన్నారు. తానుకూడా ఇదే పాఠశా లలో 6నుండి డిగ్రీ వరకు చదివానని, అనంతరం ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించామన్నారు. సుమారు 6800మంది ఇక్కడ చదువుకునే వారిని వారి స్మృతులను గుర్తుచేసుకున్నారు. ఈ పాఠశాల పునఃప్రారంభంగురించి ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖమంత్రి లోకేష్‌లకు చెప్పగానే అను మతులు మంజూరుచేయటం జరిగిందన్నారు. అందరూ పి4లో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఇన్‌చార్జ్‌మంత్రి ఫరూక్ మాట్లాడుతు పేదలకు సేవ చేయ్యాలని మంత్రి నారాయణ విఆర్‌ను పునఃప్రారంబించటం సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే మెగా డిఎస్సీని నిర్వహించి 16వేల పోస్టు లను భర్తీచేసేందుకు మంత్రి లోకేష్ చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. మంత్రి ఆనం రామనా రాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విద్యావ్యవస్థలో మంత్రి లోకేష్ సమూల మార్పులు తీసుకువచ్చి నూతర ఒరవడికకు శ్రీకారం చుట్టారని, ఇదుకు నిరద్శనమే విఆర్ పాఠశాల ఆదునీకరణ అని తెలిపారు. విఆర్ మానేజ్‌మెంట్‌లో 45 సంవత్సరాలుగా ఉంటూ విద్యార్దుల అభివృద్ధికి కృషిచేశా మన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిమాట్లాడుతు విద్యాశాఖ మంత్రిగా లోకేష్‌కు అన్నీ విషయాల్లో లోతైన అధ్యయనం, అవగాహ ఉందన్నారు. తాము కూడా దత్తత తీసుకున్ని ఆర్ ఎస్ఆర్‌ను సుంద రంగా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కావ్యకృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, ఎమ్మెల్సీ బల్లి కళ్యాన్‌చక్రవర్తి, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్, సివిల్‌సప్లయిస్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాబి రామిరెడ్డి, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ప్రసన్న ఇంటిపై దాడి

**నెల్లూరు క్రైమ్ జూలై 7, ప్రభాతవార్త :** కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం దాడికి పాల్పడ్డారు. స్థానిక సుజాతనగర్ లోని ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం సాయంత్రం రాళ్ల దాడి చేయడంతో పాటు లోపలికి ప్రవేశించి కొన్ని వస్తువులను పగలగొట్టారు. కోవూరులో జరిగిన వైసిపి కార్యకర్తల సమన్వయ కమిటీ సమావేశంలో ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడిన కొన్ని వ్యాఖ్యలే ఈ దాడికి కారణంగా అందరూ భావిస్తున్నారు. కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పై ఈ సమా వేశంలో ప్రసన్న కొన్ని అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. దీంతో మనస్థాపానికి గురైన కొందరు టిడిపి కార్యకర్తలు, ఈ దాడికి పాల్పడినట్లు అందరూ భావిస్తున్నారు. ఈ సంఘటన పై సమాచారం అందుకున్న దర్గామిట్ట పోలీసు సంఘటన స్థలానికి చేరుకున్నారు.

## మన్యం జిల్లాలో భారీ వర్షాలు

>> అధికారులు గట్టి జాగ్రత్తలు తీసుకోవాలి, వర్షపు నీటితో, మురుగు కాలువలతో ప్రజలకు ఇబ్బందులు తెలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఎస్పీలకు ఆదేశం. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల దగ్గర ఉండకూ డదు. తీరం వెంబడి ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది మత్స్యకారులు చేపట వేటకు వెళ్లొద్దని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.

## నేడు తేరుచుకోనున్న శ్రీశైలం క్రస్ట్‌గేట్లు

>> జలశయం కలకళను సంతరించు కుంటుంది. ఈక్రమంలోనే ఎగువన ఉన్నా జూరాల ప్రాజెక్టు క్రస్ట్‌గేట్ల గుండా 79,200 క్యూసెక్కుల నీరు,విద్యుత్ ఉత్పత్తి అనంతరం 26,159 క్యూసెక్కుల నీరు,సుంకేసుల నుండి మొత్తం 1,71,550 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వచ్చిచేరుతుంది.

## భూముల రిజిస్ట్రేషన్

>> అవుతున్నాయి. యజమాని మరణించిన అనంతరం వచ్చిన ఆస్తులను వారసులు భాగా లు చేసుకుని లిఖితపూర్వకంగా ఏకాభిప్రా యంతో వస్తే గ్రామ/వార్డు సచివాలయాల్లో పనిచేసే డిజిటల్ అసిస్టెంట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేస్తారు. సచివాలయాల్లో అది కూడా నామ మాత్ర ఫీజులతో రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా వారసులు ముందుకు వస్తారని అంచనా వేస్తు న్నారు. ఆటోమేటిగ్గా మ్యుటషన్ విధానం అమలు చేయాలన్నది ప్రభుత్వ నిర్ణయం .ఆ ప్రకారం రిజిస్ట్రేషన్ చేయడం వల్ల భూముల రికార్డుల్లో వివరాల నమోదు (మ్యుటేషన్) ఆటోమేటిగ్గా జరుగుతుంది. ఈపాస్‌బుక్ కూడా జారీ అవుతుంది. వారసులుగా ఉన్న వారి నుంచి ఈకేవైసీ సైతం తీసుకుంటారు. ఇటీవల నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు జారీచేసిన ఆదేశాల ప్రకారం రెవె న్యూ శాఖ నుంచి ఈ విధానం అమలుపై మాం గదర్శకాలు రానున్నాయి. దీనికి అనుగుణంగా రిజిస్ట్రేషన్,స్టాంపుల శాఖ చర్యలు తీసుకుం టుంది. ఇందుకు కనీసం రెండు, మూడు నెలల సమయం పట్టనుంది. గతంలో విధానాలకు భిన్నంగా ఇప్పుడు వారసత్వ భూములకే రిజిస్ట్రే షన్‌చేస్తారు. స్థానిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పర్యవేక్షణలో ఈ ప్రక్రియ జరుగుతుంది. ఈ రిజిస్ట్రేషన్‌లు ఎలా చేయాలన్న దానిపై డిజిటల్ అసిస్టెంట్లకు మరోదఫా శిక్షణ ఇవ్వనున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 08-07-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
త్రయోదశి రా.12.36
జ్యేష్ఠ రా.3.14
వర్జ్యం సా.4.17-5.59
దు.ఉ.8.18-9.10, 2) రా.11.59-12.51
శుభసమయం:ఉ.6.15-7.00, సా.6.30-7.00
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. పోగొట్టుకున్న వస్తువులు, పత్రాలు లభ్యమవుతాయి.

**వృషభం :** సన్నిహితుల సాయంతో ముందుకు సాగుతారు. ముఖ్యమైన వ్యవహారాలు సాఫీగా సాగుతాయి.

**మిథునం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో ప్రోత్సాహకరంగా వుండును. సోదరులను కలిసి కష్టసుఖాలను పంచు కొంటారు.

**కర్కాటకం:** స్థిరమైన ఉద్యోగం లభిస్తుంది. కాంట్రాక్టులు దక్కించు కొంటారు. ఉద్యోగాలలో ఒడిదుడుకులు తొలగుతాయి.

**సింహం:** భూములు, గృహం కొనుగోలు చేస్తారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. శుభవార్తలు.

**కన్య :** ఆప్తులను కలిసి ఆనందంగా గడుపుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**తుల :** సంతానం నాకు నూతన విద్యా, ఉద్యోగ అవకాశాలు పొందుతారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**వృశ్చికం:** చాకచక్యంగా దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించుకొంటారు. ప్రముఖుల నుండి కీలకసమాచారం అందుతుంది.

**ధనుస్సు:** పనులలో ఏర్పడిన ఆటంకాలు తొలగుతాయి. దూర ప్రాంతాల నుండి ముఖ్య సమాచారం అందుతుంది.

**మకరం:** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.స్వల్పధనలాభం.

**కుంభం:** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో చురుకుగా పాల్గొంటారు. విందు,వినోదాలు శుభకార్యాలలో చురుకగా పాల్గొంటారు.

**మీనం :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాలలోని వారికి ప్రోత్సాహకరంగా వుండును.ఆరోగ్యంపట్ల జాగ్రత్త అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తిరుమల సమాచారం

## 16న ఆణివార ఆస్థానం
## - 15న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుమల,జూలై 7ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినం 16వతేదీ బుధవారం శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు.ఆలయం లోపల ఈ వేడుక జరిపిస్తారు. ఈ సందర్భంగా 15వతేదీ మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడ తారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞంలా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయం అంతటా సుగంధపరిమళ ద్రవ్యంతో శుద్ధి చేయనున్నారు. ఆలయంలోపల బంగారువాకిలి నుండి ఉప ఆలయాలు, మహద్వారం వరకు నీటితో శుభ్రం చేయనున్నారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం,గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంద ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేస్తారు, అష్టదళపాదపద్మారాధన సేవ రద్దయ్యింది. 16వతేదీ ఆలయంలో ఆణివార ఆస్థానం జరగనుంది. ఆ రోజు సాయంత్రం ఉభయదేవేరులతో కలసి మలయప్పస్వామి సువాసనల పుష్పపల్లకిపై ఊరేగుతారు.

## శ్రీవారి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలి :తమిళనాడు గవర్నర్ రవి



**తిరుమల,జూలై 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని,శుభాలు కలగాలని ప్రార్థించినట్లు తమిళనాడు రాష్ట్ర గవర్నర్ రవీంద్ర నారాయణన్ రవి తెలిపారు. సోమవారం ఉదయం ఆలయం వద్దకు చేరుకున్న గవర్నర్ రవి కుటుంబసభ్యులకు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,అర్చకులు మహాద్వారం వద్ద స్వాగతం పలికారు ఆలయంలోనికి చేరుకున్న ఆయన విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. స్వామివారి ఆశీస్సులందుకున్నారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గోవిందరాజు ఉత్సవర్లకు కవచప్రతిష్ఠ



**తిరుపతి,జూలై 7 ప్రభాతవార్త ప్రతి నిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో జ్యేష్టాభిషేకాల్లో రెండవరోజు సోమవారం శ్రీదేవిభూదేవిసమేత గోవిందరాజస్వామి ఉత్సవర్లకు కవచప్రతిష్ట చేశారు. సోమవారం మధ్యాహ్నం శ్రీదేవిభూదేవిసమేత గోవిందరాజస్వామి ఉత్సవర్లను కల్యాణమండపంలోకి వేంచేపు చేశారు. అక్కడ వేదపండితులు శ్రీసూక్తం, భూసూక్తం, పురుషసూక్తం, నీలాసూక్తం, నారాయణసూక్తాలను పఠిస్తుండగా పాలు,పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు,చందనంతో ఉత్సవమూర్తులను అభిషికించారు. కవచప్రతిష్ట చేశారు. సాయంత్రం ఉత్సవమూర్తులు ఆలయ పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకొచ్చి ఆలయంలోనికి చేర్చారు. ఉత్సవమూర్తులు అరిగిపోకుండా పరిరక్షణకు జ్యేష్టాభిషేకాలు జరిపిస్తారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఈఓ విఆర్ శాంతి, ఏఈఓ మునికృష్ణారెడ్డి, ఆలయఅర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో ఆర్మీ విశ్రాంత అధికారి యాదవ్
### ప్రభుత్వ సలహాదారు ఠాకూర్



**తిరుమల,జూలై 7ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని సోమవారం ఉదయం విశ్రాంత ఆర్మీ అధికారి పరమవీరచక్ర యోగేంద్రసింగ్‌యాదవ్, ఏపి ప్రభుత్వ సలహాదారుడు ఆర్‌పి ఠాకూర్ దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు . టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుపతిలో కత్తులు,కర్రలతో సైకో వీరంగం : యాచకుడు మృతి

**తిరుపతి,జూలై 7ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం యాత్రికులతో, భక్తులతో వాహనాలతో రద్దీగా ఉండే తిరుపతిలోని కపిలతీర్థం కూడలిలో సోమవారం ఉదయం ఓ మతిస్థిమితం లేని (40)వ్యక్తి కత్తులు,కర్రలతో వీరంగం చేశాడు. ఫుట్‌పాత్‌లపై ,కపిలతీర్థంముందు రోడ్డుపై కూర్చునివున్న యాచకులు,కొందరు భక్తులపై దాడికి పాల్పడ్డాడు. చేతిలోని కత్తి,కర్రలు పట్టుకుని వీరంగంతో కనిపించిన వారిపై దాడిచేశాడు. కత్తితో దాడిచేయడంతో అక్కడే ఉన్న యాచకుడు శేఖర్(55)తలకు బలమైన గాయాలయ్యాయి. మరో ముగ్గురు భక్తులు గాయపడ్డారు.స్థానికులు పోలీసు కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వడంతో అక్కడే ఉన్న ట్రాఫిక్ పోలీస్, అలిపిరి పోలీసులు అక్కడకు చేరుకుని సైకోను వల సాయంతో అదుపులోకి తీసుకున్నారు, కనిపించిన వారందరిపై దాడిచేస్తూ భయంగొల్పించాడు. నగరవాసులు పరుగులుతీశారు. తీవ్రంగా గాయపడిన వారిని రుయాకు తరలించగా చికిత్సపొందుతూ శేఖర్ మృతి చెందాడు. మరో ఇద్దరు భక్తులు చికిత్సపొందుతున్నారు. సోమవారం కావడం, కపిలతీర్థం భక్తులతో రద్దీగా ఉంటుంది.సైకో వీరంగంతో అక్కడ ఒక్కసారిగా ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. సైకోను అలిపిరి పోలీసులు అదుపులోకి తీసుకుని రుయా మానసిక వార్డులో చేర్చారు.

## విజయవాడ హెల్త్ యూనివర్సిటీ వద్ద విద్యార్థుల ఆందోళన

**విజయవాడ,జూలై7,ప్రభాతవార్తప్రతినిధి:**మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సిపి విద్యార్థి విభాగం ఆందోళన చేపట్టింది...సోమవారం చేపట్టిన నిరసన సందర్భంగా విద్యార్థి నేతలను అడ్డుకునేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నించాల్సి వచ్చింది. దాంతో ఆ ప్రాంతంలో స్వల్ప ఉద్రిక్తత నెలకుంది.ఈ క్రమంలో వర్సిటీ ప్రధాన ద్వారా వదేద భైఠాయించి తమ నిరసన కొనసాగించారు.వైఎస్సార్ సిపి విద్యార్థి విభాగం అధ్యక్షుడు పానుగంటి చైతన్య అధ్వర్యంలో పార్టీ నేతలు విద్యార్థులు,యువకులు,గుణదల నుండి హెల్త్ యూనివర్సిటీ దాకా భారీగా ర్యాలీకి వచ్చారు. అయితే ఈ సమాచారంతో అప్పటికే పోలీసులు భారీగా మొహరించారు. యూనివర్సిటీ వద్దకు చేరుకోగానే వాళ్ళను లోపలికి వెళ్ళనీయకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలో వాగ్వాదం, తోపులాటతో స్వల్ప ఉద్రిక్తత చోటు చసుకుంది. దీంతో విద్యార్థి నాయకులు యూనివర్సిటీ ప్రధాన ద్వారా వద్ద భైఠాయించి నిరసన తెలిపారు.వారిని అక్కడ నుంచి వెళ్ళిపోవాలని పోలీసులు హెచ్చరించారు.తమ నిరసన నిర్దిష్ట సమయం వరకు వ్యక్తం చేసి వెళ్తామని విద్యార్థినాయకులు బదులిచ్చారు.కొద్దిసేపటికి పోలీసుల సూచనల మేరకు వారు ఆందోళన నిర్వహించి ప్రశాంతంగా వెళ్ళిపోయారు.



గిరిజన రైతులతో చర్చిస్తున్న సిఐ యుగంధర్

# పామిడిలో గిరిజన రైతులు అరెస్ట్

## - కలెక్టర్ భూములను పరిశీలించి రస్తాను చూపించాలని డిమాండ్

### - అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం, ధర్నా

**పామిడి, జులై 07 ప్రభాతవార్త** ప్రజాప్రభుత్వంలో గిరిజనులకు రక్షణ కరువైందని మా భూములకు రస్తా చూపించాలని నెలల తరబడి జిల్లా, రెవెన్యూ డివిజన్, మండల రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలను సమర్పిస్తున్నప్పటికీ అధికారయంత్రాంగం అగ్రవర్ణ పెత్తందారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ మా పట్ల వివక్షతను చూపిస్తున్నారని మమ్మల్ని పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆందోళన వ్యక్తం చేసిన గిరిజన రైతులు రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేసి ధర్నా చేపట్టడంతో పోలీసులు వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించిన సంఘటన అనంతపురం జిల్లా పామిడిలో సోమవారం చోటుచేసుకుంది. సంఘటనకు సంబందించి వివరాలిలావున్నాయి.. మేమంతా నెలల తరబడి ఇస్తున్న ఫిర్యాదులపై స్పందించని ప్రజాసమస్యల పరిష్కార వేధికలు మాకొద్దని ఇక్కడి వ్యవస్థలన్నీ అగ్రకుల పెత్తందారులకు దాసోహమై గిరిజన రైతుల పట్ల వివక్షతను చూపిస్తున్నాయని మీరైనా మా మెరను ఆలకించాలని మండల పరిదిలోని రామగిరి ఎగువతండా గిరిజన రైతులు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేసి ధర్నా చేపట్టారు. రామగిరి రెవెన్యూ పరిదిలోని సర్వేనెంబర్ 46, 51, 52, 53, 54, 61, 62, 75, 76, 77, 106బిలో 42 మంది గిరిజన రైతులకు 106 ఎకరాల భూములు ఉన్నాయని మేమంతా భూముల్లోకి వెళ్ళాలంటే రస్తా లేదని మా భూములకు రస్తా చూపించాలని జిల్లా కలెక్టర్, గుంతకల్లు ఆర్డీఓ, పామిడి తహశీల్దార్ కార్యాలయాల్లో ప్రజాసమస్యల పరిష్కార వేధికల ద్వార విన్నవించినప్పటికీ వారంతా స్పందించిన దాఖాలాలు లేవన్నారు. జాతీయ, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ల ఆదేశాలను గౌరవించి నిర్ణీత గడువులోపు గిరిజన రైతుల సమస్యకు పరిష్కారం చూపాలని వేడుకుంటున్నా అధికారయంత్రాంగం పట్టించుకోకపోవటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారైందన్నారు. ప్రభుత్వ భూములు, రెవెనూ రికార్డు, రస్తా ప్లాన్లు, గ్రామ దేవతల భూములను అగ్రకులాల వారు దౌర్జన్యంగా ఆక్రమించుకోవటం ద్వార మాకు సంబంధించిన 106 ఎకరాల భూములకు రస్తా లేక భూములన్నీ బీడుగా మారిపోయాయని వాపోయారు. అధికారులు అగ్రకుల భూస్వాములకే అనుకూలంగా వ్యహరిస్తూ మాకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మా భూములకు రస్తా చూపించి మాకు తీరని అన్యాయం చేస్తున్న అగ్రకుల పెత్తందారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో అక్కడకు చేరుకున్న సిఐ యుగంధర్ గిరిజన రైతులతో చర్చించి మీకు న్యాయం చేస్తామని ప్రస్తుతం ఇక్కడే జిల్లా కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేధికను నిర్వహిస్తున్నారని మీరంతా ఆయన వద్దకు వెళ్ళాలని సూచించగా అనేకమార్లు వినతిపత్రాలను అందించినా పట్టించుకోని కలెక్టర్ మాకు న్యాయం చేస్తారన్న నమ్మకం లేదన్నారు.

# అభిప్రాయసేకరణతో తిరుమలలో మెరుగైన సేవలు

## - అన్నదానం, కల్యాణకట్ట, వసతి సదుపాయాలపై భక్తుల సంతృప్తి

**తిరుమల,జూలై 7ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుమూలల నుండేగాక విదేశాల నుండి ప్రతిరోజూ కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తుల నుండి తీసుకుంటున్న అభిప్రాయసేకరణతో తిరుమలలో అన్నదానం, కల్యాణకట్ట,వసతి విభాగాల్లో సదుపాయాలు మెరుగుపడ్డాయని భక్తులు తమ సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించేందుకు క్యూలైన్లో వేచివుండటమేగాక క్షురకులకు డబ్బులిచ్చుకునే పరిస్థితి ఉండేదని, ఇప్పుడా అవసరం లేకుండా భక్తులు సాఫీగా తలనీలాలు త్వరగా సమర్పించుకునేలా చూడటం బావుందని భక్తులు తమ అభిప్రాయాలను చెబుతూన్నారు. ఇక కొండకు వచ్చిన ధనవంతుల నుండి సామాన్యభక్తులు వరకు వసతి కోసం తాపత్రయం పడటం కనిపిస్తుంది. అయితే తిరుమలలోఎలాంటి సిఫార్సులు లేకున్నా భక్తులు తమ ఆధార్‌కార్డు ఆధారంగా సిఆర్‌ఓ కేంద్ర కార్యాలయం వద్ద ఏఆర్‌పి కౌంటర్‌లలో తమ పేర్లు నమోదు చేసుకుంటే అర్ధగంటలోపే గది లభ్యత సులభంగా మారింది. ఇక రోజువారీగా తిరుమలకు వస్తున్న 90వేలమంది వరకు భక్తులు దర్శనానికి ముందు, దర్శనానంతరం కూడా తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనం, ఫుడ్‌కౌంటర్లలో 1.20లక్షల మంది వరకు అన్నప్రసాదాలు స్వీకరిస్తుండటం ఆనందం వెలిబుస్తున్నారు. అన్నప్రసాదాల రుచి.నాణ్యత తయారీ శుభ్రత వందరెట్లు



మెరుగైందని భక్తులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేయడం జరుగుతుంది. ఈ మార్పులన్నీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాలతో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ,టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వీయపర్యవేక్షణతోనే సాధ్యమైందనేది టిటిడి వర్గాలు, భక్తులు, శ్రీవారి సేవకులు వ్యక్తం చేస్తున్న అనుభవం.తిరుమలలో ఇంకా ప్రైవేటు హోటళ్ళు, ఫాస్టుఫుడ్‌లలో కూడా శుచిగా, రుచిగా నాణ్యతతో భోజనం, దక్షిణభారతదేశం వంటకాలతో ఆహారపదార్థాలు వడ్డిస్తుండటం జరుగుతోంది. లక్షలాదిమంది భక్తులు రోజుకు వస్తున్న పుణ్యక్షేత్రంలో ఇంతటి మార్పులు రావడం టిటిడి ఇఒ,అదనపు ఇఒల స్వయం పర్యవేక్షణ,వారి కృషి ఫలితమేనని టిటిడి ఉద్యోగులు చెప్పడం ప్రత్యేకత. ఇక కొండకు చేరుకున్న సామాన్యభక్తులకు ముఖ్యమైన అంశం స్వామివారి దర్శనం వీలైనంత వరకు త్వరగా చేయించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వందమంది భక్తుల్లో 80మంది భక్తులు క్యూలైన్లలో నిరీక్షణ సమయం తగ్గించాలని, ఆలయంలోపలకు నాలుగైదు గంటల్లో చేరుకునేలా చూడాలని అభిప్రాయం వెల్లడిస్తున్నారు. సాధారణరోజుల్లోనే రోజుకు 90వేలమంది వరకు వస్తున్న భక్తుల సంఖ్య వారాంతం, ప్రత్యేకసెలవురోజుల్లో 1.20లక్షలవరకుచేరుకుంటున్నారు. ఇంతభారీగా భక్తులు చేరినా సౌకర్యాలు మెరుగుపడటం ఆనందించదగిన విషయంగా భక్తులు చెబుతున్నారు. అయితే సామాన్యభక్తులకు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం మరింత త్వరగా చేయించేలా చూస్తే బావుంటుందనేది భక్తుల్లో వ్యక్తమవుతున్న తాజా అభిప్రాయాలు. ఇందుకు రకరకాల దర్శన విధానాల్లో భక్తులు రావడం కూడా ఉంది. నేరుగా తిరుమలకు చేరుకుంటే నాలుగైదు గంటల్లోనే తోపులాటలేని, సౌకర్యవంతమైన దర్శనం చేయిస్తే చాలని చెబుతున్నారు. తిరుమలలో ఇప్పటికే అన్ని రకాలుగా మెరుగైన సేవలందించడంలో మార్పులు తీసుకురావడం శుభపరిణామమని వేలాదిమంది భక్తులు తమ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భక్తులు కూడా నిర్మోహమాటంగా తమ అభిప్రాయాలు వెల్లడించే అవకాశం కలిగింది. ఐవిఆర్‌ఎస్, వాట్సాప్(9399399399), ఈ సర్వే ,శ్రీవారిసేవకులద్వారా అభిప్రాయ సేకరణ తీసుకోవడమేగాక 16అంశాలపై భక్తులు తమ అభిప్రాయాలు చెప్పడానికి వీలుగా క్యూఆర్ కోడ్ స్కానింగ్ కోసం ఓ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి

### - ఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్షుడు, జెఎసి ఛైర్మన్ విద్యాసాగర్

**విజయవాడ,జూలై7,ప్రభాతవార్తప్రతినిధి:**పంచాయతీ కార్యదర్శుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఎపి ఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్షులు, జెఎసి ఛైర్మన్ ఎ విద్యాసాగర్ కోరారు.ప్రభుత్వం ఉద్యోగ సంఘాల సంయుక్త కార్యచరణ కమిటీకి ఇచ్చిన వాగ్దానం మేరకు పంచాయతీ కార్యదర్శులపై పని ఒత్తిడి తగ్గించాలని ప్రభుత్వాన్ని ఎపి ఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్షులు, జెఎసి ఛైర్మన్ ఎ విద్యాసాగర్ కోరారు. రాష్ట్రస్థాయి పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గ సమావేశం విజయవాడలోని ఎపి ఎన్‌జిఒ హోమ్‌లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ఉద్దేశంతోనే ఈ సమావేశం నిర్వహించామన్నారు. మొత్తం 6 గ్రేడ్‌లను 3 గ్రేడ్‌లకు కుదించాలనే ప్రభుత్వం నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శులపై రోజురోజుకూ పెరుగుతోన్న ఒత్తిడిని తగ్గించేందుకు సమయపాలనలో మార్పులు చేయాలని కోరారు. పంచాయతీల్లో గ్రీన్ అంబాసిడర్ల వీడియో కాలింగ్ చేయాలన్న విధానాన్ని తొలగించాలని, ఈ అంశంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వైవిడి ప్రసాద్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల పరిపాలనా వ్యవస్థలో చేపట్టిన సంస్కరణలు గ్రామాల అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. ఈ సమావేశంలో ఎపి ఎన్‌జిఒ రాష్ట్ర కార్యదర్శి డివి రమణ తదితరులు పాల్గొన్నారు.

## మార్క్‌ఫెడ్ నుండి పౌరసరఫరాల సంస్థకు 1000 కోట్ల రుణం బదలీ

### - మార్క్‌ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఢిల్లీ రావు

**విజయవాడ,జూలై7,ప్రభాతవార్తప్రతినిధి:** ధాన్యం నగదు చెల్లింపులపై మరో మూడు రోజులలో మార్క్ ఫెడ్ నుండి పౌరసరఫరాల సంస్థకు 1000 కోట్ల రుణం బదిలీ చేస్తున్నట్లు ఎపి మార్క్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డిల్లీ రావు తెలిపారు. ధాన్యం బకాయిల అంశంపై ఆయన సోమవారం నిర్వహించిన అధికారుల సమావేశంలో గత రబీ 2024- 25 సీజన్ కు సంబంధించి రైతుల నుండి వరి ధాన్యాన్ని సేకరించిన పౌర సరఫరాల సంస్థ కు రైతులకు ధాన్యం నగదు చెల్లింపులకు గాను రాష్ట్ర ప్రభుత్వం చొరవతో జీవో నెంబర్ 25ను విడుదల చేసిందన్నారు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వ హామీతో, జాతీయ సహకార అభివృద్ధి సంస్థ నుండి ఏపి మార్క్‌ఫెడ్ రూ.1000 కోట్లు రుణం పొందడానికి అనుమతి మంజూరు చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా ఏపి మార్క్‌ఫెడ్, జాతీయ సహకార అభివృద్ధి సంస్థను సంప్రదించడం జరిగినది. ఈ రుణం 2 నుండి 3 రోజుల్లో మార్క్‌ఫెడ్ సంస్థకు మంజూరు చేయబడుతుంది సదరు రూ.1000 కోట్ల రుణం మార్క్ ఫెడ్ కు అందిన వెంటనే పౌర సరఫరాల సంస్థకు బదిలీ చేయబడతాయని డిల్లీ రావు తెలిపారు .తద్వారా పౌర సరఫరాల సంస్థ రైతుల నుండి సేకరించిన ధాన్యం నగదు చెల్లింపులు రైతులకు వెనువెంటనే జరుగుతాయని వివరించారు.

## మామిడి రైతులను ఆదుకోండి

### - సిఎం చంద్రబాబుకు సిపిఎం లేఖ

**విజయవాడ,జూలై7,ప్రభాతవార్తప్రతినిధి:** మామిడి రైతులను సంక్షోభం నుండి ఆదుకోడానికి నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాశారు. ఈ లేఖలో మామిడి రైతులకు కిలో రూ.12లు చొప్పున ధర ఇవ్వాలని అందులో రూ.4లు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీగా ఇస్తుందని, మిగతా మొత్తం కిలోకు రూ.8లు మామిడి గుజ్జు పరిశ్రమల యజమానులు అందించాలని ప్రభుత్వం నుండి మీరు ఇచ్చిన ఆదేశాలు ఏమాత్రం అమలు కాలేదు. మామిడి గుజ్జు పరిశ్రమల యజమానులు సిండికేట్‌గా ఏర్పడి కిలో రూ.4లకు మించి కొనడం లేదు. మామిడి గుజ్జు పరిశ్రమల యజమానులు రైతులను నిలువునా ముంచుతున్నారు. కాబట్టి పరిశ్రమల గుత్తాధిపత్యం నుండి రైతుల్ని ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వ మార్కెటింగ్ ఏజెన్సీల ద్వారా ప్రత్యక్షంగా జోక్యం చేసుకొని కొనుగోలు చేయాలి. మీరిచ్చిన హామీలు అమలు చేసేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. కర్ణాటక రాష్ట్రం కేంద్రం నుండి మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం క్రింద కిలో రూ.16లు చొప్పున 2లక్షల 50 వేల టన్నులు కొనుగోలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించారు. కేంద్రంలో మీకున్న పలుకుబడి ఉపయోగించి కిలో రూ.16లతో కొనుగోలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి కనీసం 500 కోట్లు నిధులు రాబట్టి కర్నాటకలో మాదిరి మామిడి రైతులను ఆదుకోవాలని కోరుచున్నాను.

## అంతర్జాతీయ క్రీడాకారులను తయారుచేసేందుకు ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి: శాప్ ఛైర్మన్ రవినాయుడు

**విజయవాడ,జూలై7,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ నుంచి అంతర్జాతీయ క్రీడాకారులను తయారుచేసేందుకు సిఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని, శాప్ ఛైర్మన్ రవినాయుడు పేర్కొన్నారు. వారికి రాత పరీక్ష లేకుండా 3 శాతం రిజర్వేషన్‌తో ఉద్యోగాలుకల్పిస్తున్నట్లు చెప్పారు. ఉత్తర అమెరికాలో నిర్వహించిన నాట్స్ సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏపీ అభివృద్ధి,విపత్తు సమయంలో నాట్స్ తరపున సహకారం మరువలేనిదని చెప్పారు. రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్న నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. పి4 విధానం ద్వారా ఏపీలో క్రీడాకారుల అభివృద్ధికి సహకరించాలని కోరారు.


భారత్ డైనమిక్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ సంస్థ, రక్షణ మంత్రిత్వశాఖ)
గచ్చిబౌలి, హైదరాబాద్: - 500 032

Ref:BDL/CC/OT/GT/001/2025-26 తేది: 08.07.2025

ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన
స్వదేశీ పోటీ బిడ్డింగ్ ఆహ్వానిస్తూ

| క్ర. సం. | టెండర్ ID | వివరణ | అంచనా రూ.లలో |
| --- | --- | --- | --- |
| 1 | 65963 | BDL-KBU వద్ద EB-VII & స్టోరేజ్ క్యూబికల్స్ వద్ద ప్రస్తుతం వున్న ట్రావెర్స్ వాల్ పటిష్టపరచుట. | 589.07 లక్షలు |

తదుపరి వివరాలకు డ్యాష్ బోర్డ్ పై సెలక్ట్ ఆఫ్‌లైన్ టెండర్స్ https://bdltenders.abcprocure.com వెబ్‌సైట్ దయచేసి వీక్షించండి. బిడ్స్ ఆన్‌లైన్‌లో మాత్రమే దాఖలు చేయవలెను. "సవరణ ఏదైనా మా ఇ-పోర్టల్ ద్వారా మాత్రమే జారీ చేయబడును. మరియు వార్తా పత్రికలలో కాదు".
• బిడ్డర్లు BDL వెబ్‌సైట్ https://bdl-india.in/registration-contractors ప్రొస్పెక్ట్స్‌లో విక్రేత రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్ కొరకు దరఖాస్తు చేయవలసినదిగా కోరుతున్నాము.
అడిషనల్ జనరల్ మేనేజర్ (Corp Comml)


## విద్వేషాలను రెచ్చగొట్టడమే జగన్ పనిగా పెట్టుకున్నారు

**విజయవాడ,జులై 7,ప్రభాతవార్త ప్రతినిధి:** విద్వేషాలను రెచ్చగొట్టడమే మాజీ ముఖ్యమంత్రి జగన్ పనిగా పెట్టు కున్నా రని ఏపీ ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల్లో మంత్రి పోస్టింగులు పెట్టారు. జగన్‌కు ఏం అంశంపై అవగాహన ఉండదని, మామిడి గురించి ఆయనకు ఏమీ తెలుసునన్నారు. మామిడిరైతుల పరామర్శ కంటూ వైకాంగ్రెస్ పార్టీ నేతలు సిగ్గు లేకుండా 10 వేల మందితో అనుమతి కోరార న్నారు.రైతులను పరామర్శించడానికి ఇంత మంది ఎందుకు...ఏం చేయాలి అను కుంటున్నారు 10వేల మందితో...దండయాత్ర చేయడానికి వెళ్ళారనుకున్నారు,బల ప్రదర్శనఆ అని ప్రశ్నించారు.



# చేనేత, జౌళి శాఖలో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

విజయవాడ, జూలై 7, ప్రభాతవార్త ప్రతినిధి: జాతీయ చేనేత అభివృద్ధి పథకం కింద స్మాల్ క్లస్టర్ డెవలప్ మెంట్ కార్యక్రమంలో భాగంగా ఎగ్జిక్యూటీవ్ క్లస్టర్ డెవలప్ మెంట్, టెక్స్ టైల్ డిజైనర్స్ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని చేనేత,జౌళీ శాఖ కమిషనర్ జి. రేఖా రాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎగ్జిక్యూటీవ్ క్లస్టర్ డెవలప్ మెంట్ (5 ఖాళీలు), టెక్స్ టైల్ డిజైనర్స్ (5 ఖాళీలు) పోస్ట్ ల భర్తీకి ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నామన్నారు. క్లస్టర్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్స్ పోస్ట్ కు దరఖాస్తుదారు హ్యాండ్లూమ్ టెక్నాలజీ, టెక్స్ టైల్ టెక్నాలజీ నందు డిగ్రీ డిప్లొమా తో పాటు రెండు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలన్నారు. అభ్యర్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం, ఎంఎస్ వర్డ్, ఎక్సెల్. పవర్ పాయింట్, రికార్డులు, ఖాతా పుస్తకాల నిర్వహణ లో పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. టెక్స్ టైల్ డిజైనర్ పోస్ట్ కు డిజైన్లు రూపొందించే నైపుణ్యం కలిగి నిఫ్ట్ ఎన్ఐడి లేదా ఏదైనా ప్రఖ్యాత సంస్థ / ఇన్స్టిట్యూట్ నుండి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. అలాగే కనీసం చేనేత విభాగంలో 2 సంవత్సరాలు టెక్స్ టైల్ విభాగంలో పనిచేసిన అనుభవం కలిగి ఉండాలన్నారు ఈ పోస్ట్ లకు అర్హత, అనుభవం, వయస్సు, నివాసం మొదలైన వాటి ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయబడును అని తెలిపారు. దరఖాస్తుదారులు ధృవపత్రాల కాపీలతో పాటు బయో డేటాను ప్రకటన వెలువడిన రోజు నుండి 21 రోజుల లోపు సమర్పించాలన్నారు.


నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
NIWAS HOUSING FINANCE
(పూర్వపు) ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం : యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంధేరీ ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093

స్వాధీనతా ప్రకటన [నిబంధన 8(1) మరియు (2)]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్టు (యాక్ట్) 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క (నిబంధన 3)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను నెరవేర్చే నిమిత్తం ఇందులో పేర్కొన్న సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి రుణగ్రహీత(లు) నోటీస్‌లో పేర్కొన్న మొత్తాన్ని సదరు నోటీస్ స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీస్ జారీ చేసారు.
రుణగ్రహీత(లు) ఇట్టి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి, దిగువ సంతకందారు NHFPL అధీకృత అధికారి అయినందున సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులను క్రింద పేర్కొనబడిన ప్రతీ ఆస్తి ఎదురుగా ఉన్న తేదీ స్వాధీనం చేసుకొన్నారని ఇందుమూలముగా నోటీస్ ఇవ్వడమైనది.
చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క సబ్ సెక్షన్ (8) నియమాల ఏర్పాట్లు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడం ఏమనగా అందలి నిర్దేశితాలను అనుసరించి రుణగ్రహీత లభ్యంగా గల సమయంలోగా తనఖా పెట్టబడిన ఆస్తులను తిరిగి పొందవచ్చును.
ప్రధానంగా రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా తెలుపబడిన ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఒకవేళ అలా జరిపిన పక్షంలో NHFPL వారికి దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు వడ్డీ మరియు ఆపై ఇతర ఛార్జీలు మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

| రుణ ఖాతా నంబరు | రుణగ్రహీత(లు) & ఆస్తి వివరాలు | మొత్తం మరియు డిమాండ్ నోటీస్ తేదీ | స్వాధీనతా తేదీ | స్వాధీనతా స్టేటస్ |
| --- | --- | --- | --- | --- |
| LNVIZ0HL-06230032845 | 1. సిరివురు లావణ్య (రుణగ్రహీత) 2. సిరివురు శ్రీధర్ కుమార్ (సహ-రుణగ్రహీత) | రూ.17,62,320/- (రూపాయలు పదిహేడు లక్షల అరవై రెండు వేల మూడు వందల ఇరవై మాత్రమే) తేదీ: 16-జనవరి-2025 | 04-07-2025 | భౌతికంగా స్వాధీనం |

ఆస్తి కలిగి ఉన్నది : గోపాలపట్నం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని మొత్తం విస్తీర్ణం 420 చ.గజాలలో అవిభాజ్య మరియు అనిర్దేశిత వాటా అయిన 28 చ.గ. లేదా 23.411 చ.మీ. యొక్క విస్తీర్ణం ఏదైతే వేపగుంట గ్రామం, యొక్క సర్వే నం.194చే కవర్డ్, పట్టా నం.32లో ప్లాట్ నం.13 కలిగి ఉన్న ప్రహ్లాదపురం ఏరియాలో ఉన్న అనంతలక్ష్మి రెసిడెన్సీ యొక్క విద్యుత్ సర్వీస్ నెం.116327215300249б, అసెస్‌మెంట్ నం.1086414662 , ఇ.నం.16-105 కలిగి ఉన్న (కామన్ ఏరియాలు & బాల్కనీలు కలిపి) ప్లింత్ ఏరియా 850 చ.అ.తో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నం.D యూనిట్ కలిగి ఉన్న ఆస్తి యొక్క మొత్తం అదంతా. మరియు మొత్తం ఆస్తి. సరిహద్దులచే: తూర్పు: ప్లాట్ నం.14, KVSR ఆచార్యులు యొక్క ఇల్లు, పడమర: ప్లాట్ నం.12, సీతారామ్ నివాస్ అపార్ట్‌మెంట్, ఉత్తరం: శర్మ, శివాజీ మరియు ఇతరుల స్థలం, అరుణాచల రెసిడెన్సీ అపార్ట్‌మెంట్, దక్షిణం: 25 అ. వెడల్పు రోడ్, కొలతలు: తూర్పువింగ్: 85 అ. లేదా 25.90 మీ. దక్షిణంవింగ్: 45 అ. లేదా 13.71 మీ., పడమరవింగ్: 83 అ. లేదా 25.29 మీ. సౌత్‌వింగ్: 45 అ. లేదా 13.71 మీ. ఫ్లాట్ నం.D కలిగి ఉన్న నివాసిత యూనిట్ గ్రౌండ్ ఫ్లోర్‌లోని దాని సరిహద్దులు: తూర్పు: తోట పరమేశ్వర సూర్యచంద్రరావు, శ్రీమతి తోట లీలావతి (ఒక గది మరియు వంటగది) యొక్క మిగిలిన పోర్షన్, పడమర: సీతారామ్ నివాస్ అపార్ట్‌మెంట్, ఉత్తరం: అరుణాచల రెసిడెన్సీ అపార్ట్‌మెంట్, దక్షిణం: మెట్ల వరుస మరియు ఫ్లాట్ నం.D.నం.16-104.

ప్రదేశం : విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్
తేదీ : 08.07.2025
సం/ అధీకృత అధికారి
నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

8-7Pg6exHMNWJQE.qxd OK:8-7Pg6exHMNWJQE.qxd 1/1/02 9:11 AM Page 1



# సివిల్ సర్వీస్ అధికారులు ప్రజలకు సేవచేసే అవకాశం ఎక్కువ!

## ఉన్నతస్థాయికి చేరుకోవడానికి విద్యకు మించిన ఆయుధం లేదు

## : ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు కె.వి.మోహనరావు

**విజయవాడ జులై 07 ప్రభాతవార్త ప్రతినిధి:** సివిల్స్ పరీక్షలలో ఉత్తీర్ణతసాధించి ఉన్నత అధికారులను నేరుగా ప్రజలకు సేవచేసే అవకాశం ఎక్కువగా వుంటుందని పలువురు ఉన్నతాధికారులు వ్యాఖ్యానించారు. ఇటీవల ప్రకటించిన సివిల్స్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి ఇండియన్ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీస్‌కు ఎంపికైన గులూరు సాయిషణ్ముఖ, ప్రభుత్వ అదనపు కార్యదర్శిగా పదవీవిరమణ చేసిన యు.మురళీకృష్ణలకు న్యూస్ ఆధ్వర్యంలో ఆదివారం ఐ.వి.ప్యాలెస్‌లో జరిగిన అభినందన సభలో వారు ప్రసంగించారు. సమాజంలో ఉన్నతస్థాయికి చేరుకోవడానికి విద్యకు మించిన ఆయుధంలేదని ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు కె.వి.మోహనరావు వ్యాఖ్యానించారు. విద్య వల్ల ఆత్మవిశ్వాసం పెరగడంతోపాటు న్యూనతను అధిగమించ వచ్చునని ఐఎఎస్ అధికారి, రైతు కారికసంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.రామారావు వ్యాఖ్యానించారు. హైదారాబాద్‌కు చెందిన ఐడిఎస్‌టి ప్రిన్సిపాల్ కె.వి.రావు మాట్లాడుతూ సివిల్స్ సీర్వస్‌లో ఉత్తీర్ణత సాధించడం విషయం కాదన్నారు. సి.ఐ.డి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు డాక్టర్ కె.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ అంకితభావం కలిగిన వారు మాత్రమే సివిల్స్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారని వ్యాఖ్యానించారు. సివిల్స్ విజయం సాధించిన యువ అధికారి సాయిషణ్ముఖ మాట్లాడుతూ తాను సాధారణ విద్యార్థినని అయినా తల్లిదండ్రులు ఇచ్చిన ప్రోత్సాహం పట్టుదలతోపాటు నిరంతక కృషి కారణంగా సివిల్‌ర్యాంక్ సాధించానని తెలిపారు. షణ్ముక తండ్రి నరసింహయ్య మాట్లాడుతూ తన కుమారుని కోసం తాను కూడా అనేక విషయాలు తెలుసుకున్నానని తెలిపారు. ఉద్యోగవిరమణ చేసిన మురళీ కృష్ణ మాట్లాడుతూ ఒక అధికారిగా కులమతాలకు అతీతంగా తన శక్తి మేరకు సేవలందించడం తనకు ఎంతో సంతృప్తి కలిగిందన్నారు. రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఎం.రవీంద్రనాధ్‌బాబు అధ్యక్షత వహించిన ఈ అభినందన సభలో ఇంకా డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ ఇ.మీరా ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ.వి.నాంచారరావు ప్రకాశంజిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.శ్రీహరి, ట్రజరీ విభాగ రిటైర్డ్ జాయింట్ డైరక్టర్ సురేంద్రబాబు , రిటైర్డ్ జాయింట్ కలెక్టరు.



# మామిడి కొనుగోళ్లలో ఫలితాలిస్తున్న ప్రభుత్వ చర్యలు

### - ప్రభుత్వ చర్యలతో కేజీ రూ.12లకు కొనుగోలు..

### ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**విజయవాడ,, జులై 7,ప్రభాతవార్తప్రతినిధి:** తోతాపురి మామిడి రైతుల విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో ఇప్పటి వరకూ 3,08,261 మెట్రిక్ టన్నుల మేర తోతాపురి మామిడిని ట్రేడర్లు, ప్రాసెసింగ్ యూనిట్లు రైతుల నుంచి కొనుగోలు చేశాయి. సీఎంఓ కార్యాలయ సమాచారాన్ని అనుసరించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రాసెసింగ్ యూనిట్లు, పల్ప్ పరిశ్రమలు తమ సామర్ధం మేరకు మామిడిని కొనుగోలు చేస్తున్నాయి. చిత్తూరు జిల్లాలో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు, తిరుపతి జిల్లాలో 45 వేల మెట్రిక్ టన్నులు, అన్నమయ్య జిల్లాలో 16,400 మెట్రిక్ టన్నుల మేర మామిడి కొనుగోళ్లు జరిగాయి. ర్యాంపులు, మండీల ద్వారా మరో 81 వేల మెట్రిక్ టన్నుల మామిడి ఇతర రాష్ట్రాలకు విక్రయించారు. మొత్తం 50,922 మంది రైతుల నుంచి మామిడి కొనుగోళ్లు జరిగినట్టు అధికారులు వెల్లడించారు. మూడు జిల్లా కలెక్టరేట్లలోనూ కమాండ్ కంట్రోల్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఈ మామిడి కొనుగోళ్లను రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోంది. రోజువారీగా మామిడి రైతుల నుంచి ఏ మేర కొనుగోళ్లు జరిగాయనే అంశాన్ని నిశితంగా పరిశీలిస్తోంది. మొత్తంగా ఈ సీజన్ లో 3,75,000 మెట్రిక్ టన్నుల మేర దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇటీవలే కుప్పంలో మామిడి రైతులు, పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్ల ప్రతినిధులుతో సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాసెసింగ్ యూనిట్లు, ట్రేడర్లు, పల్ప్ పరిశ్రమల యాజమాన్యాలకు దిశా నిర్దేశం చేశారు. రైతుల నుంచి యూనిట్ సామర్ధం మేరకు మామిడి కాయలు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆదేశించారు. రైతులకు అదనంగా కేజీకి రూ.4 రూపాయల మద్దతు ధరను ఇచ్చి ప్రభుత్వం ఆదుకుంటోంది. ప్రాసెసింగ్ యూనిట్లు, ట్రేడర్లు కేజీకి రూ.8 చెల్లించి కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. మొత్తంగా రైతులకు కేజీ మామిడికి రూ.12 ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పల్ప్ పరిశ్రమల వద్ద గత ఏడాది మిగిలి పోయిన ఉత్పత్తిని విక్రయించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పార్లే ఆగ్రో, కోకోకోలా, పెప్సీ తదితర సంస్థలు రైతుల నుంచి మామిడిని కొనుగోలు చేసేలా ప్రభుత్వం ఆదేశించింది. అలాగే మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం ద్వారా మామిడి రైతును ఆదుకునేందుకు వీలుగా కేంద్రం రూ.130 కోట్లను విడుదల చేయాలని గతంలోనే లేఖ రాసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.

## మామిడి కాయల్లో ఎన్ని రకాలుంటాయో తెలియని జగన్ మామిడి రైతులకు పరామర్శా?

### - టిడిపి అధికార ప్రతినిధి డాక్టర్ సప్తగిరి ప్రసాద్



**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జులై 7:** మామిడి కాయల్లో ఎన్ని రకాలు ఉంటాయో కూడా తెలియని జగన్మోహన్ రెడ్డి మామిడి రైతుల పరామర్శకు వెళ్తున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ సప్తగిరి ప్రసాద్ మండిపడ్డారు. సోమవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యంలో ఈ నెల 9న మామిడి రైతులను పరామర్శించడానికి దండుపాళ్యం బ్యాచ్ బయలుదేరుతుందని, ప్రశాంతమైనటువంటి వాతావరణం కలిగిన ప్రాంతంలో గందరగోళం రేపడానికే జగన్ రెడ్డి బంగారుపాళ్యం పర్యటన కుట్రకు దారితీశారన్నారు. జగన్మోహన్ రెడ్డి రైతులను పరామర్శించే తీరు వెయ్యి ఎలుకల్ని తిన్న పిల్లి కాశీ యాత్రకు బయలుదేరినట్లు ఉందన్నారు. అసలు మామిడి పంట గురించి, వ్యవసాయం, రైతుల గురించి జగన్మోహన్ రెడ్డికి సరైనా అవగాహన ఉందా? పరామర్శల పేరుతో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారన్నారు. రైతుల కష్టాలు, కన్నీళ్లు, సమస్యలు తెలిసినటువంటి చంద్రబాబుపై జగన్ రెడ్డి విమర్శలు చేస్తున్నారని, మామాడి రైతులకు ఫ్యాక్టరీ నుంచి కేజీకి రూ.8 ఇస్తే ప్రభుత్వం నుండి రూ.4 లు మద్దతు ధర ఇస్తానని భరోసా ఇచ్చి ఆదుకున్న దార్శనికుడు చంద్రబాబు అని అన్నారు. అలాంటి వ్యక్తిని దూషించడం సిగ్గుచేటని, వచ్చ కండువా వేసుకుని పరామర్శల పేరుతో గ్రామాల్ని, పట్టణాల్ని సందర్శిస్తూ రాష్ట్రంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు.

# శాకంబరిగా దుర్గమ్మ అభయ ప్రదానం

### - పూజాదికాలతో ప్రారంభమైన ఆలయ అలంకారం

**ఇంద్రకీలాద్రి, జులై 7, ప్రభాతవార్త** జగన్మాత దుర్గమ్మ వారు శాకంబరి మాతగా మంగళవారం నుండి భక్తులను అనుగ్రహిస్తారు. ఈ మేరకు ఆలయంతో పాటు ఉపాలయాలను కూడా వర్ణమయ కూరగాయలు, పండ్లతో ముచ్చటగా అలంకరిస్తున్నారు. ముందుగా ఆలయానికి వచ్చిన కూరలు, పండ్లకు పూజాదికాలు నిర్వహించారు. అనంతరం 200 మంది అలంకార ఏర్పాట్లలో ముమ్మరంగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ భూలోకంలో సకాలంలో వర్షాలు



శాకంబరి ఉత్సవాల అలంకారంకోసం వచ్చిన కూరలు, పండ్లకు పూజా నిర్వహిస్తున్న దృశ్యం



ఎస్‌బిఐ అధికారులకందించిన దుర్గమ్మవారి బంగారం

కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని , సకల లోకాల క్షేమం కోసం జరిగే ఈ ఉత్స వాల్లో భాగంగా మంగళవారంనాడు శాకంబరి మాతగా దుర్గమ్మవారు దర్శనమిస్తారని, భక్తులు దుర్గమ్మ దర్శనానికి పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం వున్నందున అంతరాలయ దర్శనం, విఐపి దర్శనాలు రద్దు చేస్తున్నట్లు ఇఓ వికె శీనా నాయక్ ప్రకటించారు. జూలై 10 వరకు 3రోజులపాటు వైభవోపేతంగా నిర్వహిస్తామన్నారు. 200 మంది సేవకులు ఆలయ అలంకరణలో పాల్గొంటున్నారన్నారు. - ఉత్సవ వివరాలు: 8వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటలకు విఘ్నేశ్వర పూజ, ఋుత్విక్‌వరుణం, పుణ్యాహవచనము, అఖండ దీపారాధన, అంకురార్పణ తో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. 10 వ తేదీన గురువారం సప్తశతీ పారాయణం, మహావిద్యా పారాయణము, హోమము, శాంతి పౌష్టిక హోమాలు, మంటపపూజ, ఉదయం 9.30కు పూర్ణాహుతి నిర్వహిస్తారు. దుర్గమ్మ శాకంబరి మాతగా దర్శనమిచ్చే మూడురోజులు దర్శనాలు ప్రతిరోజు మాదిరి యధావిధిగా వుంటాయని ఇఓ తెలిపారు. దుర్గమ్మవారి ఆలయంలో చాలాకాలం పాటు స్ట్రాంగ్‌రూంలో భద్రపరిచిన బంగారాన్ని సోమవారం ఇఓ వికె శీనా నాయక్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులకు అప్పగించారు.

# ఆకాంక్షిత జిల్లాలు, బ్లాకుల్లో పథకాల అమలు తీరుపై త్వరలో సమీక్ష

### - సత్యసాయి, ప్రకాశం, అన్నమయ్య జిల్లాలను కూడా ఆకాంక్షిత జిల్లాల జాబితాలో చేర్చాలి

### - 20సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్



**సచివాలయం,జులై 7,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ఆకాంక్షిత జిల్లాలు,బ్లాకుల్లో అమలు చేయబడుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలు,ప్రాజెక్టుల అమలు తీరుపై సమీక్షించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి నివేదిస్తామని ఆంధ్రప్రదేశ్ 20సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ తెలిపారు.వికసిత్ భారత్ - స్వర్ణాంధ్ర 2047సాధనలో భాగంగా రాష్ట్రంలోని ఆకాంక్షిత జిల్లాలు,బ్లాకుల్లో అభివృద్ధిని వేగవంతం చేయాల్సిన అవసరం ఎంతో ఉందని,మరికొన్ని జిల్లాలను ఈ జాబితాలో చేర్చాల్సిన అవసరం ఉందని,అందుకు తగ్గట్లుగా కసరత్తు ప్రారంభించనున్నామని ఆయన తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని తన చాంబర్‌లో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ ఆకాంక్షిత జిల్లాలు,బ్లాకుల్లో సమగ్రాభివృద్ధిని కాంక్షిస్తూ సబ్‌కా సాత్-సబ్ కా వికాస్ - సబ్ కా విశ్వాస్ (అందరితో కలసి - అందరి అభివృద్ధి కోసం-అందరి విశ్వాసంతో)స్ఫూర్తితో డబుల్ ఇంజన్ సర్కార్ పలు పథకాలను,ప్రాజెక్టులను అమలు చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపేందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని డబుల్ ఇంజన్ సర్కార్ పనిచేస్తుందన్నారు.రాష్ట్రంలో పేదరికం తగ్గించే దిశగా కేంద్ర ప్రభుత్వ పథాకలు మరియు ప్రాజెక్టులతో కలపి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు,ప్రాజెక్టులు మరియు పి4 కార్యక్రమం ఎంతగానో ఉపకరిస్తున్నాయని, ఇందులో "ఆకాంక్షిత జిల్లా" లు మరియు "ఆకాంక్షిత బ్లాకు" ల పనితీరు చాలా కీలకం అన్నారు. దేశంలో 117 అభివృద్ధి చెందని మరియు సామాజిక ఆర్థిక వృద్దిలో అత్యంత కఠిన సవాళ్ళు ఎదుర్కొంటున్న జిల్లాలను,బ్లాకులను ఆకాంక్షిత జిల్లాలు,బ్లాకులుగా గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు,ప్రాజెక్టులను అమలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అల్లూరి సీతారామరాజు జిల్లా,పార్వతీపురం, మన్యం మరియు వైఎస్సార్ కడప మూడు జిల్లాలతో పాటు మండల స్థాయిలోని 15బ్లాక్‌లు ఆకాంక్షిత జిల్లాలు,బ్లాకులు ఉన్నాయన్నారు .ఆయా ప్రాంతాల్లో తీవ్ర మౌలికసదుపాయాల కొరత,ఒక ప్రాంతం ఉండి మరో ప్రాంతానికి మరియు ఇతర ప్రాంతాలకు చాలా పరిమితమైన కనెక్టివిటీ ఉండడం మరియు దైనందిన కార్యకలాపాలు నిర్వహణకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు మనకు కనిపిస్తారన్నారు దేశంలో 2011-12 సంవత్సరంలో అతి తీవ్ర పేదరికం 16.20శాతం ఉండగా,ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అతో ్యదయ స్ఫూర్తితో ఎాలన సాగిస్తున్నందున 2022-23నాటికి 2.30శాతం తగ్గిందన్నారు.ప్రస్తుతం దేశంలోని 20కోట్ల మందిపైగా ప్రజలు అతి తీవ్ర పేదరికం నుండి బయటపడ్డారని,రాబోయే కొద్ది సంవత్సరాల్లో ఇంకా చాలా భారీ స్థాయిలో ప్రజల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడి అతి తీవ్ర పేదరికం ఛాయలు లేకుండా పోతాయని ప్రఖ్యాత ఆర్థిక సంస్థలు అంచనా వేస్తున్నాయన్నారు.ప్రపంచంలో సగటు ప్రజల ఆదాయం అంతరం భారతదేశం 25.50శాతంతో 4వ స్థానంలో,అమెరికాలో 41.80శాతం,చైనాలో 35.70శాతం మరియు ఆస్ట్రేలియాలో 32.40శాతం గా ఉందన్నారు. ఇందుకు కారణం 2014అనంతరం అర్హులైన పథకాలు,ప్రాజెక్టులు మరియు లీకేజి లేకుండా గత 11సంవత్సరాలు అమలు పర్చడం మరియు రూ.55కోట్ల జన్‌ధన్ ఖాతాల ద్వారా అర్హులైన పేద ప్రజలకు రూ.45లక్షల కోట్ల నగదు బదిలీ చేయడం వల్లే సాధ్యం అయ్యిందన్నారు.

## ఏడు గ్రామాల ప్రజలచే వలసదేవర

### - వర్షాల కోసం పురాతన ఆచారం కొనసాగింపు!

**శాంతిపురం, జులై 7 ప్రభాతవార్త** పిల్లా జెల్లాఅందరూ కలసి కోడికూయగానే ఒక్కచోటకు చేరుకుని గ్రామానికి దూరంగా వలస దేవరకు బయలుదేరారు.. గ్రామంలో ఎవరూ ప్రవేశించకుండా చుట్టుపక్కల ముళ్ల కంపలు వేసేశారు.. ఏడు గ్రామాల ప్రజలు ఒక్క చోటకు చేరి పూజలు నిర్వహించిన అనంతరం అందరూ కలసి సహపంక్తి భోజనాలు చేసి సాయంత్రం చీకటి పడ్డాక మరలా గ్రామాలవైపుకు బయలుదేరారు.. ఇదంతా దేనికోకాదు మరి.. వర్షాలు బాగా కురిసి ప్రజలు, పశుపక్ష్యాదులు సుఖసంతోషాలతో ఉండాలనే ఒక్క కోరికతో మాత్రమే. ఈ కార్యక్రమాన్ని సోమవారం చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం కర్లగట్ట పంచాయతీ పరిధిలో ఉన్న ఏడు గ్రామాల ప్రజలు నిర్వహించారు. తాత ముత్తాతల కాలం నుంచి వస్తున్నఈ ఆచారాన్ని నేటికీ కొనసాగించడం విశేషం. అప్పట్లో వర్షాలు లేక కరువు వచ్చినసమయంల పశు పక్ష్యాదులకు నీరు లేక, పంటలసాగుకు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో గ్రామస్తులంతా ఒకరోజు వసనాసం వెళ్లాలి అని నిర్ణయించుకున్నారు.

# రొట్టెల పండుగ కోసం కూటమి ప్రభుత్వం రూ.10కోట్లు ఖర్చు పెట్టింది

### - నెల్లూరులో బారా షహీద్ దర్గా రొట్టెల పండుగలో పాల్గొన్న మంత్రి లోకేష్



**నెల్లూరు, జులై 7, ప్రభాతవార్త** రొట్టెల పండుగ కోసం కూటమి ప్రభుత్వం రూ.10కోట్లు ఖర్చు పెట్టిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంత సామరస్యానికి ప్రతీకైన నెల్లూరు నగరంలోని బారా షహీద్ దర్గా రొట్టెల పండుగలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా దర్గా ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు కూటమి ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం బారా షహీద్ దర్గాను సందర్శించారు. ముస్లిం మత పెద్దలు నారా లోకేష్‌కు గలఫ్‌ను అలంకరించారు. దర్గాలో ఉన్న మహ్మద్ ప్రవక్త అనుచరులు 12 మంది అమరవీరుల చిహ్నాలపై చాదర్‌లను కప్పి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం స్వర్ణాల చెరువులో ఆరోగ్యం రొట్టెను స్వీకరించి మంత్రి పి.నారాయణ, మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్యే కోటంరెడ్డి, శ్రీధర్‌రెడ్డిలకు పెంచిపెట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ సంతోషంగా ఉండాలని చక్కటి పాలన అందిస్తున్నాం. 2014 తర్వాత రొట్టెల పండుగ అద్భుతంగా జరిగేది. ఆనాడు నారాయణ మంత్రిగా ఉన్నప్పుడు నిధులు కేటాయించారు. అనేక పనులు చేపట్టారు. ఈ సారి కూడా ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. రూ.10 కోట్లు ఈ కార్యక్రమం కోసం కూటమి ప్రభుత్వం ఖర్చు పెట్టడం జరిగింది. టీడీపీ కూటమి ప్రభుత్వం ఆలోచన ఒక్కటే.. తెలుగువారు ఎక్కడున్నా సంతోషంగా ఉండాలని, దేవుడు ఆరోగ్యంగా చూసుకోవాలనే లక్ష్యంతో మేమంతా ప్రార్థిస్తూ ఉంటామన్నారు. ఈ రోజు రొట్టెల పండుగలో ఏ రొట్టె తీసుకోవాలనేది భాగా చర్చించా. నేను బలంగా నమ్మేది బాబు ఆరోగ్యంగా ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది. అందుకే ఆరోగ్యం రొట్టెను తీసుకోవడం జరిగింది.

# మామిడి రైతులకు 'కూటమి' ప్రభుత్వం చేయూత

### - రాష్ట్ర వ్యవసాయ మిషన్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి



**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జులై 7:** మామిడి రైతులకు ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర గురించి అవగాహన లేని జగన్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు లేని పోని ఆరోపణలు చేస్తూ రైతులను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మిషన్ (ఏపిఎస్ఎం) చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. సోమవారం టిడిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చిత్తూరు, తిరుపతి, మరియు అన్నమయ్య జిల్లాల్లో ప్రధానంగా సాగు చేయబడే తోతాపురి మామిడి రకంపై చర్చ జరిగిందని, ఈ రకం మామిడి సుమారు 80,000 హెక్టార్లలో (2 లక్షల ఎకరాలు) పండించబడుతుందన్నారు. ఈ పంట దిగుబడి వాతావరణం మరియు ప్రకృతి పరిస్థితులపై ఆధారపడి ఉంటుందని, ఒక సంవత్సరం ఎక్కువ దిగుబడి వస్తే, మరో సంవత్సరం తక్కువ వస్తుందన్నారు. గత సంవత్సరం 2.5 లక్షల టన్నుల దిగుబడి వచ్చిందని, కానీ ఈ సంవత్సరం ఉద్యానవన శాఖ గణాంకాల ప్రకారం 6.7 లక్షల టన్నుల దిగుబడి అంచనా వేయబడిందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం మామిడి రైతులకు మద్దతు ఇవ్వడానికి అనేక చర్యలు చేపట్టిందని, తోతాపురి మామిడి కిలో రూ. 12 ధరకు కొనుగోలు చేయాలని నిర్ణయించటం జరిగిందన్నారు. ఇందులో రూ. 8 ఫ్యాక్టరీలు చెల్లిస్తాయని, మిగిలిన రూ.4 రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. ఈ ధర విధానం రైతులకు లాభదాయకంగా ఉంటుందని, వారి కుటుంబ ఆర్థిక అవసరాలను తీరుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 9 తేదిన నుండే చర్యలు మొదలు పెట్టిందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూన్ నెలలోనే పల్ప్ ఫ్యాక్టరీ యజమానులతో చర్చలు జరిపారని, కరోనా సమయంలో 40,000 టన్నుల పల్ప్ నిల్వ ఉన్నట్లు తెలిసిందన్నారు. ఈ నిల్వలను సమర్థవంతంగా నిర్వహించేందుకు మరియు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో మామిడి ఎగుమతులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు.



## గత ప్రభుత్వంలో చంపుతామని బెదిరించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు

### - తెనాలి వైసిపి మాజీ ఎమ్మెల్యే పై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జులై7:** తెనాలి వైసీపీ మాజీ ఎమ్మెల్యే అన్నా బత్తుని శివకుమార్ పినతండ్రి కొడుకు రాజశేఖర్.. తమను బెదిరించి పది లక్షలు డబ్బులు తీసుకోవడమే కాకుండా.. తమను చంపుతామని తమ పొలాన్ని రాయించుకున్నాడని.. నాడు శికుమార్ అండతో బలవంతంగా జరిగిన రిజిస్ట్రేషను రద్దు చేసి అన్నబత్తుని రాజశేఖర్ పై చర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా చుండూరు మండలం చినపరిమి గ్రామానికి చెందిన మొవ్వా వెంకటేశ్వర్లు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్రలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు . కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం బింగిదొడ్డి గ్రామానికి చెందిన కె. బాలమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గత 60 సంవత్సరాలుగా తమ స్వాధీనంలో ఉన్న భూమిని పత్రికా విలేకర్లుగా ఉంటూ కొందరు తమ భార్యల పేర్ల మీదకు మార్చుకొని పాస్ పుస్తకాలు తెచ్చుకున్నారని.. వాటిని రద్దు చేసి తమకు న్యాయం చేయాలని బాధితురాలు విజ్ఞప్తి చేశారు.

# దోస్త్-2025లో 1.43 లక్షల మంది ప్రవేశాలు

### ముగిసిన అడ్మిషన్ల ప్రక్రియ 64 కాలేజీల్లో ఒక్క అడ్మిషన్ కాలేదు, 9, 10 తేదీల్లో ఇంట్రాకాలేజెస్ ఆప్షన్లు

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలం గాణ(దోస్త్)-2025 అడ్మిషన్ల ప్రక్రియ శనివారంతో ముగిసింది. రాష్ట్రంలో మొత్తం 957 ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో 4,36,947 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 1,43,037 మంది చేరారు. 63 ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో ఒక్క అడ్మిషన్ కూడా కాలేదు. శాతవాహన యూనివర్సిటీలో ఒక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో కూడా ఒక్క అడ్మిషన్ కూడా జరగలేదు. డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం మూడు విడతల్లో సీట్లను కేటాయించారు. రెండు, మూడో విడతల్లో సీటు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో చేరడానికి ఇచ్చిన గడువు కాస్త శనివారం(జులై 5)తో ముగిసింది. దీంతో 2025-26 సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిన ట్టయింది. మొదటి విడతలో 65వేల మందికి సీట్ల కేటాయింపు చేపట్టగా వారిలో సుమారు 43 వేల మంది కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ ఇచ్చారు. ఇక రెండో విడతలో 43వేల సీట్ల కేటాయింపు చేయగా.. మూడో విడతలో 85,680 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు. సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 30 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉండగా దానిని కాస్త జులై 5 వరకు పొడిగించారు. అదికాస్త శనివారంతో ముగిసింది. దోస్త్ మూడో విడత సీట్ల కేటాయింపును జూన్ 28న విడుదల చేశారు. దోస్త్ మూడో విడత రిజిస్ట్రేషన్‌లో భాగంగా 82,770 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మూడో విడతలో 96,015 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు.

వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 85,680 మందికి సీట్ల కేటాయింపు చేపట్టారు. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన కారణంగా 10,335 మందికి మొదటి విడతలో సీట్ల కేటాయింపు చేయలేదు. రెండు, మూడో విడతలో సీటు పొందిన వారు రూ. 500.. రూ. 1000 ఫీజు చెల్లించి ఆయా కాలేజీల్లో చేరడానికి శనివారం (జులై 5) వరకు అవకాశం కల్పించగా .. గడువు కాస్త ముగిసింది. ఉస్మానియా వర్సిటీలో 1,95,397 సీట్లు ఉండగా.. 67,157 మంది చేరారు.

కాకతీయ యూనివర్సిటీలో 1,07,080 సీట్లు ఉండగా 33,289 మంది చేరారు. శాతవాహన యూనివర్సిటీలో 38,220 సీట్లు ఉండగా.. 14,022 మంది చేరారు.

పాలమూరు యూనివర్సిటీలో 34,220 సీట్లు ఉంటే వాటిలో 10,638 మంది చేరారు. తెలంగాణ యూనివర్సిటీ 33,110 సీట్లు అందుబాటులో ఉంటే 9959 మంది చేరారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీలో 26,660 సీట్లు ఉండగా వాటిలో 6589 మంది చేరారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో 1850 సీట్లు ఉండగా అందులో 1255 మంది చేరారు.

## ఐక్యవేదిక సమ్మెలో లక్ష మంది ఉద్యోగులు!

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 7. ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డి మాండ్ చేస్తూ ఈ నెల 9న కేంద్ర కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యా య సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని బ్యాంక్, బీమా కంపెనీలకు చెందిన లక్ష మంది ఉద్యోగులు పాల్గొంటారని టిఎస్- ఎపి రాష్ట్రాల జాయింట్ ఫోరం ఆఫ్ ఫైనాన్సియల్ సెక్టార్ యూని యన్స్ ప్రకటించాయి. ఎపిటిబి ఇఎఫ్ రాష్ట్ర కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో జెఎఫ్ ఎఫ్ఎస్‌యు జాతీయ కార్యదర్శి బి.ఎస్. రాంబాబు, పలు యూనియన్స్ నాయ కులు వాల్ పోస్టర్లును ఆవిష్కరించారు.

# తెలంగాణలో క్రీడారంగం అభివృద్ధిపై భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్ ప్రశంస

### ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై 7:** తెలంగాణలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం క్రీడారంగం అభివృద్ధికి తీసుకుం టున్న చర్యలను భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్ ప్రశంసించారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని ఆయన అధికారికనివాసంలో కపిల్‌దేవ్ సోమవారం కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు, క్రీడాభివృద్ధికి తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్య లను సీఎం రేవంత్‌రెడ్డి కపిల్‌దేవ్‌కు వివరించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీతోపాటు తెలంగాణలో క్రీడాభివృద్ధికి సంబంధించిన అన్ని విషయాల్లో తాను భాగస్వామినవుతానని కపిల్‌దేవ్ ముఖ్యమంత్రికి తెలియ జేశారు. ఈ సందర్భంగా దక్షిణ కొరియాతోపాటు పలు దేశాల్లో తాము సందర్శించిన క్రీడా యూనివర్సిటీలు. ప్రముఖులతో తమ భేటీ.

# అమెరికాలోని టెక్సాస్‌లో జలప్రళయం

## 82కి పెరిగిన మృతుల సంఖ్య



**టెక్సాస్, జూలై 7:** అమెరికాలోని టెక్సాస్‌లో వరదలు జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి. వరదల తీవ్రత ఎంతగా ఉందంటే ఎన్నో ఇళ్లు నీళ్లలో కొట్టుకుపోయాయి. ఈ జల విపత్తులో ఎంతోమంది ప్రాణాలను కోల్పోయారు. కుండపోత వర్షాల కారణంగా సంభవించిన ఈ ఆకస్మిక వరదల్లో చనిపోయిన వారి సంఖ్య 82కు పెరిగింది. మరో 41 మంది గల్లంతయ్యారు. టెక్సాస్‌లోని కెర్ కౌంటీ, టెక్సాస్ హిల్ కంట్రీలలో ఏర్పాటు చేసిన వేసవి శిబిరాలు వరదల్లో కొట్టుకుపోవడం వల్ల, ఆయా చోట్ల 68 మంది మృతదేహాలు లభించాయి. వీరిలో 28 మంది పిల్లలే ఉండటం విషాదకరమని పోలీసు అధికారి లారీ లీథా తెలిపారు. రాష్ట్రంలోని ట్రావిస్, బుర్నెట్, కెండాల్, టోమ్ గ్రీన్, విలియమ్సన్ కౌంటీలలోనూ 10 మంది చనిపోయారని చెప్పారు. టెక్సాస్ హిల్ కంట్రీ నదీ తీరంలో ఏర్పాటు చేసిన వేసవి శిబిరానికి హాజరైన 10 మంది బాలికలు, ఒక వ్యక్తి ఆచూకీ గల్లంతైందని పోలీసులు ప్రకటించారు. వారి క్యాబిన్లు వరదల్లో కొట్టుకుపోయాయని తెలిపారు. వారి ఆచూకీని గుర్తించే వరకు సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. వరదలు కారణంగా సెంట్రల్ టెక్సాస్ ప్రాంతం భౌగోళికంగా సమస్యాత్మకంగా ఉంటుంది. అందుకే సహాయక చర్యలు చేపట్టడం రెస్క్యూ టీమ్‌లకు పెద్ద సవాల్‌గా మారిందని అధికారులు తెలిపారు. గ్వాడలూపే నదిపై మిలిటరీ హెలికాప్టర్ సాయంతో సహాయక చర్యలుచేపట్టారు. ఈ విపత్తుపై టెక్సాస్ గవర్నర్ గ్రెగ్ అబాట్ తొలిసారిగా కీలక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వరదల్లో 41 మంది గల్లంతయ్యారని, ఈ సంఖ్య మరింత పెరగొచ్చని ఆయన వెల్లడించారు. రాబోయే రెండు, మూడు రోజుల్లో మృతుల సంఖ్య మరింత పెరగొచ్చని టెక్సాస్ ప్రజా భద్రతా విభాగం కల్నల్ ఫ్రీమన్ మార్టిన్ వెల్లడించారు. తదుపరిగా మంగళవారం వరకు భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని, వాటి వల్ల మరోసారి భీకర వరదలు సంభవించవచ్చని ఆయన హెచ్చరించారు. నదులు కూడా ఉప్పొంగి ప్రమాదకర వరదలను సృష్టించే అవకాశం ఉందంటూ కెర్ కౌంటీలోని ప్రజల ఫోన్లకు అత్యవసర సందేశాలు అందాయి. ప్రజలను అప్రమత్తం చేసేందుకు కెర్ కౌంటీలో ఉన్న క్యాంప్ మిస్టిక్ వద్ద ఈ అంశంపై లౌడ్ స్పీకర్లతో అనౌన్స్‌మెంట్లు చేయించారు. వెంటనే క్యాంప్ మిస్టిక్ పరిసరాలను వదిలి వెళ్లాలని ప్రజలకు సూచించారు. కాగా, టెక్సాస్ వరదల్లో చిక్కుకున్న 850 మందిని రక్షించామని అధికారులు ప్రకటించారు. వరదలకు విరిగిపోయిన చెట్లు సహాయక చర్యల్లో రెస్క్యూ సిబ్బంది వాయువేగంతో స్పందించారాన్నారు. జూలై 4న టెక్సాస్ రాష్ట్రంలో కుండపోత వర్షాలు కురిశాయి. ఆరోజు అర్ధరాత్రి 1 గంటలకు టెక్సాస్‌లోని గ్వాడలూపే నదిలో నీటిమట్టం వేగంగా పెరగసాగింది. దీన్ని మొట్టమొదట అరోల్డో బరేరా అనే వ్యక్తి కళ్లారా చూశాడు. ఈ నదీతీరంలోనే ఏర్పాటుచేసిన ఒక సమ్మర్ క్యాంప్‌లో ఆయన ఫెసిలిటీస్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. దీనిపై వెంటనే అరోల్డో బరేరా తన బాస్‌కు సమాచారాన్ని అందించారు. ఆ వెంటనే నదీతీరంలో ఉన్న క్యాంపును మరో ప్రదేశానికి తరలించారు. క్యాంపులో ఉన్న దాదాపు 70 మంది పిల్లలు, పెద్దలను సురక్షిత ప్రదేశానికి తీసుకెళ్లారు. అయితే సమీపంలోని హంట్ అనే ప్రాంతంలో ఉన్న మరో సమ్మర్ క్యాంపును వరద జలాలు కుదిపేశాయి. అయితే అక్కడ వెంటనే సహాయక చర్యలు చేపట్టి, క్యాంపులో ఉన్న పిల్లలు, పెద్దలను రక్షించారు. వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించారు.



# ముంబై ఉగ్రదాడులకు సహకరించింది నేనే!

## విచారణలో తహవూర్‌రాణా ఒప్పుకోలు

**ముంబయి,జూలై 7:** ముంబై 26/11 ఉగ్రదాడుల కేసులో ప్రధాన కుట్రదారుడైన తహవూర్ హుస్సేన్ రాణా, విచారణలో సంచలన విషయాలు వెల్లడించాడు. సుదీర్ఘ దౌత్య పోరాటం తర్వాత భారత్‌కు అప్పగించబడిన 64 ఏళ్ల రాణా, ముంబై పోలీసుల క్రైమ్ బ్రాంచ్ విచారణలో దాడుల వెనుక ఉన్న కుట్ర గుట్టు విప్పాడు. దాడుల మాస్టర్‌మైండ్ డేవిడ్ కోల్‌మన్ హెడ్లీకి తాను ఎలా సహాయపడిందీ పూసగుచ్చినట్లు వివరించాడు. ముంబైలోని ఛత్రపతి శివాజీ టెర్మినస్ వంటి ప్రధాన ప్రాంతాలను లక్ష్యాలుగా గుర్తించడంలో హెడ్లీకి సహకరించానని రాణా అంగీకరించాడు. దాడులకు ముందు ఉగ్రవాదులు నిఘా పెట్టేందుకు వీలుగా 'ఇమ్మిగ్రెంట్ లా సెంటర్' పేరుతో ఒక ముసుగు కంపెనీని ఏర్పాటు చేయాలనే ఆలోచన తనదేనని రాణా ఒప్పుకున్నాడు. ఈ కంపెనీ ముసుగులోనే హెడ్లీ భారత్‌లోని పలు నగరాల్లో పర్యటించి సమాచారం సేకరించాడు. గతంలో తాను పాకిస్థాన్ సైన్యంలో కెప్టెన్ హోదాలో డాక్టర్‌గా పనిచేసినట్లు రాణా వెల్లడించాడు. సియాచిన్ వంటి సున్నిత ప్రాంతాల్లో పని చేస్తున్నప్పుడు అనారోగ్యం కారణంగా విధులకు దూరమవడంతో తనను సైన్యం నుంచి పారిపోయిన వ్యక్తిగా ప్రకటించారని తెలిపాడు. ఈ రికార్డును సరిచేయిస్తానని హెడ్లీ హామీ ఇవ్వడంతోనే తాను ఉగ్రకుట్రలో భాగమైనట్లు చెప్పాడు. పాకిస్థాన్ సైనిక యంత్రాంగం, గూఢచార సంస్థ ఐఎస్ఐ, లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థలతో తాను చురుగ్గా సమన్వయం చేసుకున్నట్లు అంగీకరించాడు. దాడుల సూత్రధారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సాజిద్ మీర్, అబ్దుల్ రెహ్మాన్ పాషా, మేజర్ ఇక్బాల్ వంటి పాక్ అధికారులు తనకు తెలుసని కూడా రాణా అంగీకరించినట్లు సమాచారం. నవంబర్ 2008లో దాడులకు కొద్దిరోజుల ముందు తాను ముంబైలోని పోవాయ్‌లో ఒక హోటల్‌లో బస చేసి, దాడులకు ముందు దుబాయ్ మీదుగా బీజింగ్ వెళ్లిపోయినట్లు రాణా విచారణలో తెలిపాడు. ఈ కేసులో రాణా పాత్రను 14 మంది సాక్షులు ధృవీకరించినట్లు క్రైమ్ బ్రాంచ్ తన ఛార్జిషీట్‌లో పేర్కొంది.

# బంగ్లాను ఖాళీ చేసేస్తున్నా.. మాజీ చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్ వెల్లడి



**న్యూఢిల్లీ, జూలై 7:** మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్ తనకు కేటాయించిన అధికారిక బంగ్లాను ఇంకా ఖాళీ చేయలేదు. కాలపరిమితి దాటినా ఆయన ఆ ఇంటి నుంచి వెళ్లిపోవడం లేదు. దీంతో విసుగెత్తిన సుప్రీంకోర్టు రెండు రోజుల క్రితం కేంద్రానికి లేఖ రాసింది. మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్‌పై విమర్శలు రావడంతో ఆయన స్పందించారు. ఇంట్లో ఉన్న లగేజీ మొత్తం ప్యాక్ చేసుకున్నామని, త్వరలోనే భార్య, ఇద్దరు కుమార్తెలతో కలిసి మరో ప్రభుత్వ కిరాయి ఇంటికి వెళ్లనున్నట్లు చెప్పారు. చంద్రచూడ్ భార్య కల్పన కాగా, ఆ జంటకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఆ ఇద్దరూ దివ్యాంగులే. అయితే సీజేఐగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి న్యూఢిల్లీలోని కృష్ణ మీనన్ మార్గ్ 5లో ఆయన నివాసం ఉంటున్నారు. తనకు కేటాయించిన ప్రభుత్వ బంగ్లాలో ఎందుకు ఎక్కువ సమయం ఉండాల్సి వస్తుందో డీవై చంద్రచూడ్ చెప్పారు. ప్రస్తుతం ఆ ఇంట్లో ఉన్న లగేజీని ప్యాకప్ చేశామని, కొంత లగేజీ కొత్త ఇంటికి తరలించామని, కొంత స్టోర్‌రూమ్‌లో ఉందన్నారు. సీజేఐ డీవై చంద్రచూడ్ 2024, నవంబర్ 8వ తేదీన రిటైర్ అయ్యారు. బంగ్లా ఎక్స్‌టెషన్ గురించి పలుమార్లు ప్రభుత్వాన్ని కోరినట్లు ఆయన తెలిపారు. అయితే తన కూతుళ్లు దివ్యాంగులని, వాళ్లు ఎప్పుడూ వీల్‌చైయిర్‌లో ఉంటారని, వాళ్ల ఆరోగ్యం దృష్ట్యా బంగ్లా ఖాళీ చేయడం ఆలస్యం అయ్యిందన్నారు. కూతుళ్లు ప్రియాంకా, మహి వింత వ్యాధితో బాధపడుతున్నారని, వాళ్ల అవసరాలు కూడా ప్రత్యేకంగా ఉంటాయని, కూతుళ్లు ఇద్దరికీ నిమలైన్ మయోపథి అనే వ్యాధి ఉందని, జన్యుపరమైన ఆ వ్యాధి వల్ల వాళ్ల ఎముక మాంసం దెబ్బతింటుందన్నారు. ఇంట్లో ఉన్నప్పుడు వాళ్లకు చాలా ఉన్నత ప్రమాణాలతో ట్రీట్మెంట్ ఇవ్వాల్సి ఉంటుందని, ప్రత్యేకమైన నర్సులు వాళ్లను చూసుకుంటారని, కూతుళ్లకు అనువైన రీతిలో ఉండే ఇంటి కోసం వెతికామని, కానీ ఢిల్లీలో అలాంటి ఇళ్లు దొరకడం లేదని, ఇద్దరు కూతుళ్లను చూసుకోవాల్సిన బాధ్యత తమమీదే ఉందన్నారు. అయితే కొత్త ఇళ్లు పూర్తి అయిన సమాచారం అందగానే ఆ ఇంట్లోకి వెళ్లనున్నట్లు జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. తన పెద్ద కూతురు ప్రియాంకా 44 రోజుల పాటు ఐసీయూలో చికిత్స పొందినట్లు చెప్పారు. సిమ్లాలో హాలీడే కోసం వెళ్లినప్పుడు ఆ అమ్మాయి చాలా ఇబ్బందిపడినట్లు తెలిపారు. ట్రాచెస్టమీ ట్యూబ్‌తో ఆమె చికిత్స జరుగుతోందన్నారు. తమ కూతుళ్లకు నిరంతరం ఛాతి, శ్వాసకోస, నరాల సంబంధిత థెరపీ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు రెగ్యులర్‌గా పెయిన్, స్పీచ్ చికిత్స కూడా జరుగుతోందన్నారు. గతంలో మాజీ సీజేఐలు కూడా అధికార నివాసాల్లో ఎక్స్‌టెన్షన్ తీసుకున్నట్లు ఆయన గుర్తు చేశారు. సీజేఐ యూయూ లలిత్, ఎన్వీ రమణ తో పాటు ఇతర టాప్ జడ్జీలు ఆ అవకాశాన్ని వాడుకున్నట్లు చంద్రచూడ్ చెప్పారు. రిటైర్మెంట్ సమయంలో జరిగిన పరిణామాల గురించి జస్టిస్ చంద్రచూడ్ వివరిస్తూ తన తర్వాత బాధ్యతలు స్వీకరించిన సీజేఐ సంజీవ్ ఖన్నాతో బంగ్లాను ఖాళీ చేసే అంశాన్ని మాట్లాడినట్లు చెప్పారు. సీజేఐ బంగ్లాలోనే కొనసామని జస్టిస్ ఖన్నా తనకు చెప్పినట్లు చంద్రచూడ్ తెలిపారు. ఎందుకంటే జస్టిస్ ఖన్నా ప్రభుత్వ బంగ్లాలో ఉండాలనుకోలేదన్నారు. ఖన్నా హామీ నేపథ్యంలో చంద్రచూడ్ అక్కడే ఉంటున్నారు. రిటైర్మెంట్ తర్వాత కేవలం ఆర్నెళ్ల వరకే ఎక్స్‌టెన్షన్ ఉంటుంది. కానీ ఈ ఏడాది మే 31 వరకు అదనంగా పొడిగింపు ఇచ్చారు. ఆ కాలపరిమితి దాటడంతో చంద్రచూడ్‌ను బంగ్లాను ఖాళీ చేయాలని ఆదేశిస్తూ కేంద్రానికి సుప్రీం లేఖ రాసింది.

# శివసేన బ్రదర్స్‌ను కుదిపేస్తున్న బాల్‌థాకరే విడియో!



**ముంబయి,జూలై 7:** మహారాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. రెండు దశాబ్దాలుగా రాజకీయంగా దూరంగా ఉంటున్న థాకరే సోదరులు ఉద్ధవ్ థాకరే, రాజ్ థాకరే మరాఠీ భాష పరిరక్షణ కోసం ఒక్కటయ్యారు. ఇదే సమయంలో, వారి తండ్రి, శివసేన వ్యవస్థాపకుడు బాల్ థాకరేకు చెందిన ఓ పాత వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలల్లో హిందీ భాషను తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా చేయడాన్ని విజయంగా అభివర్ణిస్తూ శనివారం ముంబైలో ఉద్ధవ్, రాజ్ కలిసి ఓ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా, రాబోయే ముంబై నగర పాలక సంస్థ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని ఉద్ధవ్ థాకరే ప్రకటించారు. బీజేపీ ప్రభుత్వం హిందీని ప్రజలపై రుద్దడాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించబోమని ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, బాల్ థాకరే పాత వీడియో ఒకటి ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతోంది. ఆ వీడియోలో, 'నేను మహారాష్ట్రలో మరాఠీ వాడిని కావచ్చు, కానీ భారతదేశంలో నేను హిందువును. మనం భాషా గుర్తింపుల కంటే హిందుత్వానికే ప్రాధాన్యత ఇవ్వాలని ఆయనమాట్లాడారు. తండ్రి సిద్ధాంతాలకు భిన్నంగా కొడుకులు భాషా రాజకీయాలు చేస్తున్నారంటూ కొందరు విమర్శలు చేస్తున్నారు. మహారాష్ట్రలో 1నుంచి 5వ తరగతి వరకు హిందీని తప్పనిసరి చేస్తూ ఏప్రిల్‌లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ వివాదం రాజుకుంది.

# 'గెలాక్సీ లీడర్'ను ధ్వంసం చేసిన ఇజ్రాయెల్

## హూతీలపై దాడి!




**టెల్‌అవీవ్, జూలై 7:** దాదాపు రెండేళ్ల క్రితం హైజాక్‌కు గురైన 'గెలాక్సీ లీడర్' నౌకను ఇజ్రాయెల్ ధ్వంసం చేసింది. ఇరాన్‌తో కాల్పులు విరమణ ఒప్పందం కుదరిరిన తర్వాత తొలిసారి ఇజ్రాయెల్ దళాలు యెమన్‌లోని హూతీ రెబల్స్ స్థావరాలపై వైమానిక దాడులు చేశాయి. ఈ నౌకను 2023లో హూతీలు హైజాక్ చేసి యెమెన్ పోర్టులో ఉంచారు. దీనిలో 25 మంది బందీలను కొన్నాళ్ల తర్వాత విడుదల చేశారు. ఈ నౌకను ఇజ్రాయెల్‌కు చెందినదిగా సదరు రెబల్స్ అనుమానిస్తున్నారు. దీంతోపాటు ఇజ్రాయెల్‌కు చెందిన మొత్తం నౌకలను లక్ష్యంగా చేసుకొంటామని హూతీలు హెచ్చరించారు. 'గెలాక్సీ లీడర్' నౌక హైజాక్‌ను ఇజ్రాయెల్, పశ్చిమదేశాలపై సాధించిన విజయంగా చెప్పుకోవడం మొదలుపెట్టింది. తుర్కియే నుంచి భారత్‌కు వెళుతుండగా దీనిని హైజాక్ చేశారు. ఈ నౌకను హూతీలు ఇతర ఓడలపై దాడులకు వాడటం మొదలుపెట్టారు. దీనిపై ఓ రాడార్ వ్యవస్థను బిగించారు. దాని సాయంతో ఎర్రసముద్రంపై నుంచి వెళుతున్న నౌకలను ట్రాక్ చేయడం మొదలుపెట్టారు. దీంతో ఇజ్రాయెల్ దళాలు ఈ నౌకను తాజా దాడుల్లో ధ్వంసం చేశాయి. దీంతోపాటు రేవులైన హుదైద్, సలీఫ్, రస్ ఇసాలోని లక్ష్యాలపై బాంబులు వేశాయి. వీటితోపాటు ఓ విద్యుత్తు కేంద్రాన్ని కూడా పేల్చేసింది.

**ఎర్ర సముద్రంలో నౌకలపై దాడులు:** అంతకు ముందు హూతీ రెబల్స్ ఎర్ర సముద్రంలో లైబీరియా పతాకంపై ప్రయాణిస్తున్న నౌకపై దాడులు చేసింది. దీంతోపాటు గ్రీస్‌కు చెందిన బల్క్ క్యారియర్‌పై కూడా దాడి జరిగింది. డ్రోన్లు బోట్లు ఈ నౌకను ఢీకొన్నాయి. దీంతోపాటు రాకెట్ ప్రొపెల్డ్ గ్రనేడ్లతో దాడి జరిగింది.

# భారత్ రక్షణ ఉత్పత్తులకు అంతర్జాతీయంగా డిమాండ్

## రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్



**న్యూఢిల్లీ, జూలై 7:** ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతీయ రక్షణ ఉత్పత్తులకు డిమాండ్ పెరిగిందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. 2024లో ప్రపంచ సైనిక వ్యయం 2.7ట్రిలియన్ డాలర్లకు పైగా పెరిగిందని, భారత్ కోసం ఓ పెద్ద మార్కెట్ ఎదురుచూస్తోందని అన్నారు. సోమవారం డీఆర్‌డీఓ భవనంలో డిఫెన్స్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ నిర్వహించిన కంట్రోలర్స్ కాన్ఫరెన్స్‌లో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. ప్రపంచం ఇప్పుడు మన రక్షణ రంగం వైపు చూస్తోంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సైనికులు చూపిన పరాక్రమం, అలాగే మన దేశీయ పరికరాల సామర్థ్యాన్ని ప్రదర్శించిన తీరు వల్ల ఇక్కడి ఉత్పత్తులకు డిమాండ్ పెరిగింది. ప్రపంచంలోని కొన్ని దేశాల జీపీడీ కంటే భారత్ రక్షణ బడ్జెట్ ఎక్కువ. ప్రజలు కష్టపడి సంపాదించిన ఆదాయంలో గణనీయమైన భాగాన్ని రక్షణ మంత్రిత్వ శాఖకు కేటాయించినప్పుడు దానిని సమర్థవంతంగా వినియోగించే బాధ్యత కూడా పెరుగుతుంది. రక్షణ వ్యయం పెరగడం ఒక్కటే కాదు. దాన్ని సరైన లక్ష్యాల కోసం, సరైన సమయంలో, సమర్థంగా వినియోగించాల్సిన అవసరం ఉంది అని రాజనాథ్ సింగ్ చెప్పారు. 2016లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన గవర్నమెంట్ ఈ మార్కెట్ ప్లేస్ పోర్టల్ నుంచి రక్షణ ఉత్పత్తుల కొనగోళ్లకు అనుమతి ఇవ్వాలని తీసుకున్న నిర్ణయాన్ని రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. ఈ నిర్ణయం వల్ల పారదర్శకత, సమర్థత పెరుగుతుంది. అంతేకాదు సమగ్ర వేతన వ్యవస్థ, డేటాబేస్ నిర్వహణపై కూడా ఈ విభాగం పని చేస్తోందని తెలిసింది. ఇక శాంతంగా ఉన్నామంటే అది కేవలం ఒక భ్రమ మాత్రమే అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మనం ప్రశాంతంగా ఉన్న సమయాల్లో కూడా అనిశ్చితికి సిద్ధంగా ఉండాలి. ఆకస్మిక మార్పులు మన ఆర్థిక, కార్యచరణ పరిస్థితులను మారుస్తాయి. పరికరాల ఉత్పత్తినిపెంచడమేకాదు. నూతన సాంకేతికతలతో ఎప్పటికప్పుడు వినూత్న పద్ధతుల్లో స్పందించగలిగేలా సిద్ధంగా ఉండాలని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. జూలై 7 నుంచి 9 వరకు జరగనున్న ఈ కంట్రోలర్స్ కాన్ఫరెన్స్‌ను డిఫెన్స్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ నిర్వహిస్తోంది. సోమవారం ఈ సమావేశాన్ని రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, త్రివిధ దళాల అధిపతులు, రక్షణ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్, ఫైనాన్షియల్ అడ్వైజర్ ఎస్‌జీ. దస్తీదార్, డిఫెన్స్ అకౌంట్స్ కంట్రోలర్ జనరల్ మయాంక్ శర్మ పాల్గొన్నారు.

# బిలావల్‌భుట్టో వ్యాఖ్యలపై సయీద్ కుమారుడి ఫైర్!



**కరాచి,జూలై 7:** పాకిస్థాన్ మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో చేసిన వ్యాఖ్యలు ఆ దేశంలో తీవ్ర దుమారం రేపాయి. భారత్ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టులను అప్పగించేందుకు సిద్ధమంటూ ఆయన చేసిన ప్రతిపాదనపై లష్కరే తోయిబా (ఎల్ఈటీ) చీఫ్ హఫీజ్ సయీద్ కుమారుడు తల్హా సయీద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిలావల్ వ్యాఖ్యలను బాధ్యతారహితమైనవిగా అభివర్ణించిన తల్హా, పాకిస్థానీయులను కాకుండా భారత నాయకులనే తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. భారత్‌తో విశ్వాసం పెంచే చర్యల్లో భాగంగా హఫీజ్ సయీద్, జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ వంటి ఉగ్రవాదులను అప్పగించేందుకు పాకిస్థాన్‌కు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన పేర్కొన్నారు. ఇందుకు భారత్ కూడా సహకరించేందుకు సుముఖత చూపాలని అన్నారు.

ఈ వ్యాఖ్యలపై ఆదివారం ఓ వీడియో విడుదల చేసిన తల్హా సయీద్ తీవ్రంగా స్పందించారు. "శత్రుదేశమైన భారత్‌కు మా నాన్నను అప్పగించాలని బిలావల్ సూచించడం పాకిస్థాన్‌కు అంతర్జాతీయంగా అవమానం కలిగించింది. దీన్ని మేం తీవ్రంగా వ్యతిరేకిస్తాం" అని హెచ్చరించారు. భుట్టో కుటుంబం ఎప్పుడూ పాశ్చాత్య దేశాలు, భారత్ వాదనకే మద్దతు ఇస్తుందని ఆయన ఆరోపించారు. ఈ వివాదంపై లష్కరే తోయిబా రాజకీయ విభాగమైన పాకిస్థాన్ మర్కజీ ముస్లిం లీగ్ కూడా ఓ ప్రకటన విడుదల చేసింది. పాకిస్థాన్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతోంది భారతేనని ఆరోపించింది. కాగా, అమెరికా ట్రెజరీ విభాగం హఫీజ్ సయీద్‌తో పాటు ఆయన కుమారుడు తల్హాను కూడా అంతర్జాతీయ ఉగ్రవాదుల జాబితాలో చేర్చిన విషయం తెలిసిందే.

# తూర్పు ఇండోనేసియాలో బద్దలైన అగ్నిపర్వతం

## 18 కి.మీ. ఎత్తుకు ఎగసిపడుతున్న బూడిద



**పడాంగ్, జూలై 7:** తూర్పు ఇండోనేసియాలోని లెవోటోబి లకి-లకి అగ్నిపర్వతం సోమవారం బద్దలైంది. ఫ్లోర్స్ దీవిలోని మౌంట్ లెవోటోబి లకిలకిలో విస్ఫోటనాలు ఏర్పడుతున్నట్లు ఇండోనేసియా భూగర్భశాస్త్ర ఏజెన్సీ పేర్కొంది. అగ్నిపర్వతం నుంచి దాదాపు 18 కి.మీ. ఎత్తుకు మందపాటి బూడిద ఎగసిపడి సమీప గ్రామాలను కప్పివేసిందని తెలిపింది. దీంతో అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు వెల్లడించారు. 'అగ్నిపర్వతం విస్ఫోటనం చెందడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. త్వరగా గ్రామాలను ఖాళీ చేయించి, అక్కడి నివాసితులను ఇతర ప్రాంతాలకు తరలించడానికి చర్యలు తీసుకుంటున్నాం' అని వోల్కనాలజీ అండ్ జియోలాజికల్ హజార్డ్ మిటిగేషన్ అధికారులు పేర్కొన్నారు. అగ్నిపర్వతంలో బూడిద ఇప్పటికీ ఎగసిపడుతోందని, పెద్ద మొత్తంలో మరిన్ని విస్ఫోటనాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ఆకాశంలోకి భారీగా బూడిద ఎగసిపడుతుండడంతో పలు అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దయినట్లు బాలి విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. గతేడాది నవంబరులో లకిలకి పర్వతం బద్దలు కావడంతో 9 మంది మరణించారు. ఈ యేడాది మార్చిలోనూ అగ్నిపర్వతం పలుమార్లు బద్దలైంది.

# పంజాబ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

# మినీబస్సు, కారు ఢీ: 8 మంది మృతి



**హోషియార్‌పూర్,జూలై 7:** పంజాబ్‌లోని హోషియార్‌పుర్ జిలాల్లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న మినీ బస్సు ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టి, రోడ్డుపై బోల్తా పడింది. దీంతో ఎనిమిది మంది మరణించగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఒక చిన్నారి కూడా ఉన్నాడు. ఘటనలో గాయపడిన వారిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. దాసుహాహాజీపూర్ రహదారిలోని అడ్డా సాగర్ సమీపంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. దీనితో చట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టాలని చూశారు. కానీ బస్సు బోల్తాపడి ఉండడంతో లోపల ఉన్నవారిని రక్షించేందుకు జేసీబీ వాహనాన్ని ఉపయోగించాల్సి వచ్చింది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్‌తో సహా 15 మందికి పైగా గాయపడ్డారు. ఇక బస్సు ఢీకొనడంతో కారులోని వారికి కూడా గాయాలు అయ్యాయి. గాయపడిన వారందరినీ స్థానికులు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఇప్పటికే క్షతగాత్రుల గురించి వారి కుటుంబాలకు సమాచారం అందించాం. ప్రస్తుతం మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం పంపించాం. ప్రాథమిక దర్యాప్తులో అధిక వేగంతో బస్సు నడపడమే ప్రమాదానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తును ముమ్మరం చేశామని పోలీసులు తెలిపారు. మా ఇల్లు ఇక్కడకు సమీపంలోనే ఉంది. నేను ఇంటి బయట సెల్ ఫోన్ మాట్లాడుతూ ఉన్నాను. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి వచ్చాను. బస్సు లోపల నుంచి పిల్లలు, మహిళల అరుపులు వినిపించాయి. ఏదో ఒక విధంగా బోల్తా పడిన బస్సులోకి వెళ్లి ప్రయాణికులను ఒక్కొక్కరిగా బయటకు తీసుకువచ్చాను. ప్రస్తుతం ప్రయాణికుల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. చాలా మంది అక్కడికక్కడే మరణించారు. ప్రత్యక్ష సాక్షివిచారం వ్యక్తం చేసిన సీఎంఈ ప్రమాదంపై పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ సోషల్‌మీడియా వేదికగా విచారం వ్యక్తం చేశారు.

# ఓటర్ల జాబితాల సవరణలపై సుప్రీంలో పిటిషన్

# విచారణకు స్వీకరించిన న్యాయమూర్తుల బెంచ్

**న్యూఢిల్లీ, జూలై 7:** ఓటర్ జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఈ నెల 10న సుప్రీంకోర్టు విచారించనున్నది. ఈ కేసులో దాఖలైన పిటిషన్లను విచారించేందుకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది.

ఎన్నికల కమిషన్ తీసు కున్న చర్యల చెల్లుబాటును పరిశీలించనున్నట్లు పేర్కొంది. పలువురు దాఖలుచేసిన ఈ పిటిషన్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వినిపించిన వాదనలను పరిగణలోకి తీసుకున్న జస్టిస్ సుధాన్షు ధులియా, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చి బెంచ్ గురువారం కేసును విచారించేందుకు అంగీకరించింది.

ఈ పిటిషన్‌లపై ఎన్నికల కమిషన్‌కు నోటీసులు జారీ చేయాలని బెంచ్‌ను సిబల్ కోరగా విచారణ జరుగుతుందని జస్టిస్ సుధాన్షు తెలిపారు. బీహార్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించాలన్న కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలను సవాల్ చేస్తూ ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా, టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రాతో పాటు ఏడీఆర్ సంస్థ పిటిషన్ దాఖలు చేశారు. ఓటర్ల జాబితా సవరణకు వ్యతిరేకిస్తూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వెంటనే అమలు చేయాలని ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలను కొట్టివేయాలని మనోజ్ ఝా కోరారు.

ఈసీ ఉత్తర్వులు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 (సమానత్వ హక్కు), ఆర్టికల్ 21 (జీవించే హక్కువ్యక్తిగత స్వేచ్ఛ), ఆర్టికల్ 325 (కులం, మతం, లింగం ఆధారంగా ఎవరినీ ఓటరు జాబితా నుంచి మినహాయించకూడదు), ఆర్టికల్ 326 (18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయ పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులు)లను ఉల్లంఘిస్తుందని ఆదేశాలను రద్దు చేయాలని మనోజ్ ఝా కోరారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ రాజ్యాంగంలోని నిబంధనలు ఉల్లంఘించిందని ఎంపీ మహువా మొయిత్రా ఆరోపించారు. ఇది ఇలాగే కొనసాగితే దేశంలో పెద్ద సంఖ్యలో ఓట్లు కోల్పోయే అవకాశం ఉంటుందని పేర్కొంది. ప్రజాస్వామ్యాన్ని, స్వేచ్ఛాయుతమైన ఎన్నికలను బలహీనంగా మారుస్తుందన్నారు.

ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ సైతం పిటిషన్ దాఖలు చేసింది.

# హిమాచల్‌ప్రదేశ్‌లో బ్యాంక్‌ను ముంచెత్తిన వరద

# బంగారం, డబ్బు ఏమయ్యాయో..?



**సిమ్లా, జూలై 7:** బంగారం, డబ్బు, ఆస్తిపాస్తుల దస్త్రాలు బ్యాంకుల్లో ఉంచి నిశ్చింతగా ఉంటారు ప్రజలు. కానీ హిమాచల్‌ప్రదేశ్‌లో కురుస్తున్న భారీ వర్షాలకు ఆ ఆశలు గల్లంతయ్యాయి. బ్యాంక్‌లోకి వరదనీరు ముంచెత్తడంతో తమ సొమ్ము ఏమైందోనని డిపాజిటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండి జిల్లాలోని తునాగ్ ప్రాంతంలోని ఎనిమిదివేల మంది ప్రజలకు ఒక కోఆపరేటివ్ బ్యాంక్ ఉంది. అయితే గత నెల నుంచి కురుస్తున్న వర్షాల ప్రభావం దానిపై పడింది. వాన నీరు, కొట్టుకొచ్చిన శిథిలాలు బ్యాంక్ రెండు అంతస్తుల భవనంలోని మొదటి ఫ్లోర్‌ను ముంచెత్తాయి. దాంతో దాని షటర్లు దెబ్బతిన్నాయి. ఈ విపత్తుతో కోట్లాది రూపాయల నగదు, బంగారం డిపాజిట్లపై ఎలాంటి స్పష్టత లేకుండా పోయింది. స్థానిక వ్యాపారి ఒకరు మాట్లాడుతూ 'మా ప్రాంతంలో ఉన్న బ్యాంక్ ఇదొక్కటే. చాలా కాలం నుంచి ఇది నడుస్తోంది. దీనిలో ప్రతిరోజు భారీ సంఖ్యలో లావాదేవీలు జరుగుతుంటాయి. ఇప్పుడు అందులో ఉంచిన నగదు, బంగారం, పత్రాలు ఏమైఉంటాయో?'అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వరదల్లో ఏవైనా కొట్టుకుపోయి, దోపిడీకి గురికావొచ్చని స్థానికులు కాపలా కాస్తుండటం గమనార్హం.

జూన్ 20నుంచి జూలై 6వ తేదీ వరకు హిమాచల్‌ప్రదేశ్‌లో 23 సార్లు ఆకస్మిక వరదలు వచ్చాయి. పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దాంతో ఇప్పటివరకు 78 మంది ప్రాణాలు కోల్పోయారు. 37 మంది ఆచూకీ లేకుండా పోయారు. వారికోసం గాలింపు కొనసాగుతోంది. ఇదిలా ఉండగా సోమ, మంగళ, బుధవారాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది. మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్, ఏడు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

**ఇంట్లో అనాథగా 11 నెలల చిన్నారి:** గతవారం నుంచి జిల్లాలో కొండచరియలు విరిగిపడటంతో 11 నెలల చిన్నారి అనాథగా మారింది. రాత్రి సమయంలో భారీ వర్షం కురుస్తుండటంతో నీరు ఇంట్లోకి రాకుండా పక్కకు పంపేందుకు రమేశ్‌కుమార్ కుటుంబం ఇంటిబయటకు వచ్చింది. అప్పుడే కొండచరియ విరిగిపడటంతో రమేశ్‌తో పాటు భార్య, తల్లి ప్రాణాలు కోల్పోయారు. ఇదేమీ తెలియని 11 నెలల చిన్నారి ఉదయం వరకు ఇంట్లోనే ఒంటరిగా ఉండిపోయింది. సహాయకబృందాలు పాపను రక్షించాయి. అయిన వాళ్లు చనిపోవడంతో ఆ పాప అనాథగా మారింది.

Main tab page 2_2_Main tab page 2_2.qxd 7/8/2025 12:19 AM Page 1



## సమావేశంలో అధికారులను నిలదీసిన ఎంపీపీ

**మాకవరపాలెం జూలై 7 ప్రభాతవార్త**



మాకవరపాలెం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో అధికార పనితీరు పట్ల ఎంపీపీ అసంతృప్తి, అసహనం వ్యక్తపరిచారు. ఈ మేరకు సోమవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు(సర్వం) అధ్యక్షతన ఎంపీడీవో చాయిసుదా ఆధ్వర్యంలో జరిగింది. శాఖా పరంగా అధికారులు నివేదికలు చదివి వినిపించారు. గ్రామీణ నీటిపారుదలశాఖ అధికారి బదులుగా ఇన్చార్జిగా వచ్చిన వ్యక్తి నివేదిక చదవడం ప్రారంభించారు. శాఖా పరమైన నివేదిక చదువుతున్న సమయంలో ఎంపీపీ అభ్యంతరం తెలిపారు. గ్రామాలలో తాగునీటి సమస్య విపరీతంగా ఉందని దీనిపై సంబంధిత అధికారి సమాధానం చెప్పలేకే సెలవుపై వెళ్లారని ఎంపీపీ ఆగ్రహం వ్యక్తపరిచారు. గత సర్వసభ్య సమావేశంలో కొన్ని సమస్యలు ప్రజాప్రతినిధులు గౌరవ సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చి అంశాలకు ఎవరు సమాధానం చెబుతారు అంటూ నిలదీశారు. గౌరవ సభ్యులు సమస్యలకు సంబంధిత అధికారులు లేకుండా పరిష్కారం ఎలా జరుగుతుంది అంటూ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఎంపీపీ నిలదీశారు. ఈ క్రమంలో శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామనాయుడు కలుగ చేసుకుని సభకు హాజరు కాని అధికారులపై చర్యలకు మండల పరిషత్ తీర్మానం చేయాలని సూచించారు. గ్రామీణ ఉపాధిపథకంలో పనిచేసే శ్రామికుల వేతనాలు కోత విధిస్తున్నరంటూ బూరుగుపాలెం సర్పంచ్ వబ్బలిరెడ్డి వెంకటరమణ ఏపీఓను ప్రశ్నించారు. ఆరు రోజులు శ్రామికులచే పని చేయించి నాలుగురోజుల వేతనం చెల్లించడం పట్ల సమాధానం చెప్పాలని నిలదీశారు. కె.తూటిపాల సర్పంచ్ గమిరెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ 50 సెంట్లు,ప్రభుత్వ పాఠశాల చెందిన విలువైన భూమిని ఆక్రమణకు గురైందని అధికరణ చర్యలు చేపట్టాలని సభ దృష్టికి తీసుకొచ్చారు. సభలో ఉన్న తాసిల్దార్ వెంకటరమణ, ఎంఈఓ జాన్ ప్రసాద్ చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటరమణ మాట్లాడుతూ మండలంలో రాచపల్లి ఎరకన్నపాలెం ఏరియాలో ఉన్న ప్రభుత్వ భూములు సర్వే ప్రక్రియ జరుగుతుంది అన్నారు. అధికారికంగా అందిన సమాచారం మేరకు రాచపల్లి రెవిన్యూ పరిధిలో భారీ పరిశ్రమ వచ్చే అవకాశం ఉందన్నారు. పరిశ్రమలు వస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ మార్కెట్ పరిధిలోని రైతులకు అవసరమైన సేవలు అందించేందుకు కమిటీ సభ్యులు సిద్ధంగా ఉందన్నారు. ప్రజలు రైతుల నుంచి సూచనలు సలహాలు తీసుకునే క్రమంలో మార్కెట్ యార్డ్లో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయనున్నట్లు రమణ తెలిపారు. గౌరవ అసెంబ్లీ స్పీకర్ చింతకాయలపాత్రుడు ఆదేశాల మేరకు నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో జూలై 11వ తేదీ ఉదయం 10 గంటల నుంచి ఆధునిక వ్యవసాయ పనిముట్లు ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి రైతులు, ప్రజా ప్రతినిధులు హాజరై ఆధునిక పనిముట్లపై అవగాహన పెంచుకోవాలని వెంకటరమణ సూచించారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు పెట్ల సత్యవేణి వైస్ ఎంపీపీలు రుత్తల లక్ష్మీ, రాజారావు బూరుగుపాలెం ఎంపిటీసీ రుత్తల యర్రపాత్రుడు రాచపల్లి ఎంపిటీసీ ఆర్ వై పాత్రుడు అన్ని శాఖల అధికారులు గౌరవ ఎంపిటీసీలు సర్పంచులు హాజరయ్యారు.

## మెగా పేరెంట్స్ డే విజయవంతం చేయాలి

**గొలుగొండ జులై 7, ప్రభాతవార్త**



ఉపాధ్యాయులు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి మెగా పేరెంట్స్ డే ను విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి డి ఎల్ పి ఓ సత్యనారాయణ సూచించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు తీసుకుంటున్న చర్యలపై వివరణ కోరారు. అలాగే ప్రాథమిక విద్యలో పిల్లల శాతం గణనీయంగా తగ్గిపోయిందని అన్నారు. ప్రత్యేకగా ఎంపికైన 12 పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగినంతగా ఉండాలని ఎంఈఓ మూర్తి ఉపాధ్యాయులకు తెలిపారు. ప్రైవేట్ కి ప్రభుత్వానికి గల వ్యత్యాసం ఏమిటి ఎందుకు పిల్లలు ప్రభుత్వం పాఠశాలలో తగ్గుతున్నారో అంశంపై ఉపాధ్యాయుల నుండి తగిన సమాచారాన్ని సేకరించారు. ఈ నెల 10న నిర్వహించే మెగా పేరెంట్స్ డే ను విజయవంతంగా నిర్వహించి పాఠశాలపై తల్లిదండ్రులకున్న అభిప్రాయ సూచనలను సేకరించి విజయవంతం చేయాలన్నారు. తద్వారా పాఠశాల నిర్వహణలో మార్పులకు అవకాశం ఉంటుందని ప్రభుత్వ పాఠశాలలపై భరోసా ఉంచి విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని ఈ సందర్భంగా అన్నారు.

## డిప్యూటీ ఎంపీడీవో సీతామహాలక్ష్మికి ఘన సత్కారం

**మాకవరపాలెం జూలై 7 ప్రభాతవార్త**



డిప్యూటీ ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తూ బదిలీపై చింతపల్లి వెళ్లిన సీతామాలక్ష్మికి ప్రజాప్రతితులు అధికారులు ఘనంగా సత్కరించారు. ఈ మేరకు సోమవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో సీతామహాలక్ష్మికి వీడ్కోలు సభ నిర్వహించారు. మాకవరపాలెం మండలంలో డిప్యూటీ ఎంపీడీవోగా ఐదు సంవత్సరాలు పాటు సుదీర్ఘ విధులు నిర్వహించిన సీతామాలక్ష్మి సేవలను ప్రజాప్రతినిధులు కొనియాడారు. సందర్భంగా ఎంపీపీ రుత్తల సర్వరరావు (సర్వం) మాట్లాడుతూ ఉద్యోగి తన బాధ్యతలను అంకితభావంతో పని చేసే వారికి ప్రజలు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. రాజకీయ పార్టీలు, వర్గాలను కలుపుకుంటూ తనదైన సరళిలో పంచాయతీలు అభివృద్ధికి సీతామాలక్ష్మి ఎనలేని కృషి చేశారన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు సీతామహాలక్ష్మి సేవలను కొనియాడారు. శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు మాట్లాడుతూ పంచాయతీ విస్తరణ అధికారిగా మార్గదర్శకాలు ఇవ్వడమే కాకుండా తానే స్వయంగా పాల్గొని పారిశుధ్య పనులు చేపట్టడంలో సీతామాలక్ష్మి కి మంచి గుర్తింపు ఉందన్నారు. పంచాయతీ సర్పంచులుగా పంచాయతీ అభివృద్ధిలో డిప్యూటీ ఎంపీడీవో సీతామహాలక్ష్మి అన్ని విధాలుగా ఎంతో సహకారం అందించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎంపీడీవో చాయి సుధా ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో సీతామాలక్ష్మి సత్కరించిన వారిలో ఎంపిటీసీ సభ్యులు పెట్ల సత్యవేణి వైసిపి మండల పార్టీ అధ్యక్షులు కిటికిల వెంకటరమణ,రుత్తల వాసు, వైసీపీ సీనియర్ నాయకులు పెట్ల భద్రాచలం, సర్పంచులు వబ్బలరెడ్డి వెంకటరమణ, బొడ్డు గోవిందరావు, అయ్యప్ప, చాలువతో సత్కరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు దుబాసి వెంకటగిరి, శ్రీరంరెడ్డి రమణ,దుంగల రమణ తదితరులు సీతామహాలక్ష్మి ఘనంగా సత్కరించారు.

## మెగా పేరెంట్స్ మీటింగ్‌ను ఘనంగా నిర్వహించాలి

**రాజవొమ్మంగి, జూలై 7, ప్రభాతవార్త**

ఈనెల 10వ తేదీన ప్రతి పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ ను ఘనంగా నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి కె.వి.వి సత్యనారాయణదొర ఉపాధ్యాయులకు తెలిపారు. 10వ తేదీ ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు ఉన్న విద్యార్థులతో మొక్కలు నాటించాలన్నారు. వీరికి గ్రీన్ పాస్పోర్ట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు వివరించాలన్నారు. విద్యాశాఖ కాకుండా ఇతర శాఖల ఉద్యోగితో ప్రతి పాఠశాలలో విద్యా ప్రగతిపై డాక్యుమెంట్ తీయించి అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు అల్లు సత్యనారాయణ, యంపిడివో లోకుల యాదగిరీశ్వరరావు, యంఇఓలు కె.వి.వి సత్యనారాయణదొర, టి.సూరయ్య రెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎంలు ఆదిలక్ష్మి, సుబ్రహ్మణ్యేశ్వరి, రమేష్ బాబు, ప్రమీలారాణి, నాయుడు, సిఆర్పిలు శ్రీనివాస్, విష్ణు, సతీష్, మంగరాజు, ఆదినారాయణరెడ్డి, అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



## స్టైన్ లెస్ స్టీల్ కౌంటర్ల దొంగ అరెస్ట్

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



స్టైన్ లెస్ స్టీల్ కౌంటర్లను దొంగలించిన వ్యక్తిని ద్వారకా క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు.. పోలీసుల సమాచారం మేరకు గుల్లివెందుల సూరిబాబు అనే వ్యక్తి ఏప్రిల్ 18వ తేదీన తన స్టైన్ లెస్ స్టీల్ కౌంటర్లను ఎంఎంటీసీ కాలనీ, ఎస్ బి కాలనీ లో పార్క్ చేశాడు. మరుసటి రోజు చూసేసరికి ఆ కౌంటర్లు కనిపించలేదు.. దీంతో వాటి కోసం అన్ని చోట్ల వెతికినప్పటికీ లభ్యం కాపోవడంతో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలు ఇచ్చినట్లు నిర్ధారించుకొని ఈ నెల నాలుగో తేదీన ద్వారక క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు... ద్వారక క్రైం పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి నేరాన్ని చేదించడానికి రెండు బృందాలుగా ఏర్పడి, సీసీటీవీ పుటేజులు వెరిఫై చేశారు.. దీంతో ఎంవిపి క్రైమ్ ఎస్ఐ అప్పలరాజుకి అందిన సమాచారంతో తన సిబ్బందితో కలిసి ఎంవీపీ సెక్టార్ 11 స్మశానం వద్ద అనుమానాస్పద వ్యక్తులను, వాహనాలను తనిఖీ చేశారు..ఆ సమయంలో కొత్తగుండ్ల రత్న కుమార్ అనే వ్యక్తిని అదుపులోను తీసుకుని విచారించగా నేరం నిర్ధారణ అయింది..ఈ మేరకు అతని వద్ద ఉన్న 3 స్టైన్ లెస్ స్టీల్ కౌంటర్లను, టాటా ఏసీ స్వాధీనం చేసుకున్నారు.. నేరాన్ని చేదించిన ద్వారకా క్రైమ్ సీఐ అతని సిబ్బంది జోన్ 2 క్రైమ్ ఏసీపీ అభినందించారు

## వ్యక్తి అనుమానాస్పద మృతి

**- హత్యగా అనుమానిస్తున్న బంధువులు.. టూ టౌన్ పోలీసులకు దర్యాప్తు**

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



ఓ వ్యక్తి అదృశ్యమై అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది.. మృతుని బంధువుల సమాచార మేరకు కొబ్బరి తోట ప్రాంతానికి చెందిన కనకరాజు బజాజ్ కంపెనీలో పనిచేస్తున్నాడు.. ఈ మేరకు ఈనెల 1వ తేదీన జీతం అందుకన్నాడు.. అదే రోజు ఫ్రెండ్స్ తో బయటకు వెళ్లి పార్టీ చేసుకొని ఇంటికి వెళ్ళాడు.. తన బైకును మరిచిపోయానని తెచ్చుకుంటానని చెప్పి రాత్రి 12 సమయంలో ఇంటి నుంచి వెళ్ళాడు.. తర్వాత ఇంటికి చేరుకోలేదు.. దీంతో అతని కోసం బంధువులు అన్నిచోట్ల వెతికినప్పటికీ ఆచూకీ తెలియలేదు.. ఇది ఇలా ఉండగా శనివారం మధ్యాహ్నం కనకరాజు చెల్లెలు నాగలక్ష్మి పోలీసుల ద్వారా తన అన్నయ్య గీత్ సంగీత్ సమీపంలో మరణించి ఉన్నట్టు సమాచారం తెలుసుకున్నారు.. టూ టౌన్ పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. అయితే కనకరాజును హత్య చేసి ఉంటారని బంధువులు అనుమానిస్తున్నారు.. సిఐ ఎర్రంనాయుడు ఆధ్వర్యంలో అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు..

## ఏడు రహదారులు సమస్యను పరిష్కరించాలంటూ నిరసన

**- వంటావార్పు... మండల పరిషత్ వద్ద ఎనిమిది గంటలపాటు గిరిజనులు బైఠాయింపు - వారం రోజుల్లో సమగ్ర సమావేశానికి అధికారులు అంగీకారం**

**రాజవొమ్మంగి, జూలై 7, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో ఏడాది క్రితం ప్రారంభించిన రహదారులు నేటికీ పూర్తి కాకపోవడం సోమవారం గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఆధ్వర్యంలో రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయం ముందు భారీగా గిరిజనులు బైఠాయింపు కార్యక్రమంతో బాటు వంటావార్పును కూడా నిర్వహించారు. ఆర్ అండ్ బి రహదారి నుండి డి. మల్లవరం, కిమ్మలగడ్డ నుండి కొత్తవీధి, రాజవొమ్మంగి నుండి బొరుగుపల్లి, లోదొడ్డి నుండి పాకవేల్తీ, కింద్ర కాలనీ నుండి ముంజవరప్పాడు, జడ్డంగి నుండి జమ్మిచావిడి మీదుగా సింగంపల్లి, జడ్డంగి నుండి వనకరాయి గ్రామాలను కలిపే రహదారి పనులు ఉపాధి హామీ నిధులుతో గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణ లో ఏడాది క్రితం చేపట్టారు. గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులు వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చే వరకూ నిరసనను ఆపే ప్రసక్తి లేదని లోతా రామారావు అన్నారు. ఎంపిపి గోము వెంకటలక్ష్మి, ఎంపిటిసి సుంద్రు లోవలక్ష్మి, కనిగిరి దుర్గాప్రసాద్ కూడా మద్దత్తు తెలిపారు. ఉదయం 11 గంటలు నుండి రాత్రి ఏడుగంటలు వరకూ నిరసన సాగింది. ఎంపిడిఓ ఎల్. యాదగిరేశ్వరరావు, సి. ఐ. సన్యాసినాయుడు పరిస్థితిని గమనించి డి. ఇ గౌతమితో ఫోన్ తక్షణం వచ్చి సమస్యపై వారికి తెలుపాలన్నారు. మండల పరిషత్ వద్దకు డి. ఇ గౌతమి అరుగంటలకు చేరుకొని ఉపాధి హామీ నిధులు జాప్యం వల్ల కాంట్రాక్టర్లు పనులు చేయడానికి ముందుకు రావడం లేదని రామారావు తో బాటు అక్కడ ఉన్న వారికి పరిస్థితిని ఆమె వివరించారు. రెండు వారాల్లో బిల్లులు పడిన వెంటనే పనులు మొదలు పెట్టడం జరుగుతుందన్నారు. చాలా కాలంగా ఇదే పరిస్థితి కొనసాగుతుందని ఇ. ఇ. వారు సమాధానం చెప్పాలని పట్టుబట్టారు. 15 తేదీన రాజవొమ్మంగి లో రహదారులు సమస్యపై సమగ్రంగా గిరిజన సంఘ నేతలుతో సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని ఇ. ఇ. శ్రీనివాస్ ఫోన్ లో హామీ ఇచ్చిన విషయాన్ని డి. ఇ వెల్లడించడంతో నిరసనను విరమించారు. ఈకార్యక్రమంలో లోతా రామారా వు, ఎంపిపి గోము వెంకటలక్ష్మి, ఎంపిటిసి సుంద్రు లోవలక్ష్మి, సర్పంచులు కుంజం జగన్నాథం, కోండ్ల సూరిబాబు, సవిరాల చంద్రుడు, గిరిజన సంఘ నేతలు సింగిరెడ్డి అచ్చారావు, పొత్తూరి సత్యనారాయణ, కాదుల ప్రవీణ్, కాదుల గంగరాజు, వెల్లం రాంబాబు, కనిగిరి దుర్గాప్రసాద్, కళావతి, గంగయ్యమ్మ, సరోజిని, బండి కోటేస్వరరావు, తాటితూరి శ్రీనివాస్, అమ్మిరేకుల, బొరుగుపల్లి, డి. మల్లవరం, లోదొడ్డి, గ్రామాల నుండి భారీస్తాయి లో గిరిజనులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి సి. ఐ సన్యాసినాయుడు, ఎస్. బి హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు, పోలీసులు పాల్గొన్నారు.

## కూనవరం మండలంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

**- ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పర్యటన**

**- పోలవరం నిర్వాసితుల సమస్యలపై అధికారులతో చర్చిస్తా**

**కూనవరం, జూలై 7, ప్రభాతవార్త**



సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కూనవరం మండలంలో సోమవారం రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీషాదేవి పర్యటించారు. మండలంలోని కాచవరం, చూచి రేవుల గూడెం, పల్లూరు, కోతులగుట్ట హాస్పిటల్, టేకులబోరు గ్రామాలలో పర్యటించారు. పలు గ్రామాలలో ఇంటింటికి టిడిపి కార్యక్రమం నిర్వహించారు. ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఆరా తీశారు. కోతులగుట్ట వద్ద నున్న ఆసుపత్రిని సందర్శించి అక్కడి రోగులతో మాట్లాడారు. వరదల సమయం కావడంతో ఆసుపత్రిలో రోగులు పెరుగుతున్న నేపథ్యంలో అదనంగా వైద్యులను, సిబ్బందిని, మందులు ఏర్పాటు చేయాలని కూటమి నాయకులు సూచించారు. తర్వాత స్థానికంగా టిడిపి మహిళా నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. తదుపరి ఇటీవల మృతి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ దుద్దుకూరి వెంకయ్య ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వరద పరిస్థితిని సమీక్షించారు. వరదల దృష్ట్యా బఫర్ స్టాక్, నిత్యవసర వస్తువులన్నీ పునరావాస కేంద్రంలో ముందుగా నిల్వ ఉంచాలని స్థానిక తహసిల్దార్ శ్రీనివాసరావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో ఆమె వెంట తెలుగు యువత అధ్యక్షులు మఠం భాస్కర్, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి యడవల్లి భాస్కర్, మండల తెలుగుదేశం అధ్యక్షులు బరపాటి ప్రకాశరావు, మాజీ జెడ్పిటిసి యడవల్లి కన్యకా పరమేశ్వరి, చలకాని ఉమ, గడ్డిపాటి ప్రసాద్, సొసైటీ అధ్యక్షులు తోటకూరి వెంకటేశ్వరరావు, రంజిత్, ప్రేమ్చంద్, తదితరులు పాల్గొన్నారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యేకు నిర్వాసితుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఎమ్మెల్యే పర్యటనలో పోలీసులు విస్తృత భారీ బందోబస్తు నిర్వహించారు. స్థానిక ఎస్సై లత శ్రీ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. తహసిల్దార్ శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు. ఆర్ అండ్ ఆర్ కాలనీకి ఇంటికి కేటాయించిన 2లక్షల 85 వేల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఏమాత్రం సరిపోదని, కనీసం 5 లక్షల రూపాయలు కేటాయించాలని నిర్వాసితులు సూచించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో టిడిపి అధ్యక్షులు బరపాటి ప్రకాష్, గడ్డిపాటి ప్రసాద్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### ఈనెల 10న అన్ని విద్యా సంస్థలో మెగా పేరెంట్స్ మీట్

## విద్యా ప్రమాణాలు మెరుగుపరడమే లక్ష్యం

**- ప్రతీ విద్యార్థి తల్లి పేరున మొక్కలు నాటాలి**

**- పకడ్బందీగా మెగా పేరెంట్స్ సమావేశం నిర్వహణ**

**- జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్**

**పాడేరు,జూలై7, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఈనెల 10 వతేదీన నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ మీట్ ను అన్ని యాజమాన్యాల విద్యా సంస్థల్లో విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యమైన విద్య పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలని చెప్పారు. గిరిజన సంక్షేమాధికారులు, విద్యాశాఖాధికారులు, ఎంపిడి ఓలు, తాహశీల్దారులు అటవీ శాఖ అధికారులు, మెగా పేరెంట్స్ మీటింగ్ ఏర్పాట్లపై సోమవారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తలిదండ్రులను మెగా పేరెంట్స్ మీటి ఆహ్వానించాలని చెప్పారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలపై తలిదండ్రులకు మీటింగ్ లో అవగాహన కల్పించాలని అన్నారు. పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, లైబ్రెరీలు వంటి సదుపాయాలను కల్పించాలన్నారు. మౌలిక సదుపాయాలు కల్పనలో స్థానిక దాతల నుండి విరాళాలు సేకరించి పాఠశాలలను అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. అందించాలని చెప్పారు. స్పష్టం ప్రతీ విద్యార్థికి ఆర్బి ఎస్ కె కార్డులు మార్గదర్శిని పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. మంగళవారం నుండి మొక్కలు పంపిణీ ప్రక్రియ జరగాలని అన్నారు. మొక్కలు నాటడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతీ విద్యార్థి తల్లిపేరిట ఒక మొక్క నాటాలని చేసారు. మండలాల్లో మొక్కలు నాటించే బాధ్యత తాహశీల్దారులపైనే ఉందన్నారు. గ్రీన్ పాస్పోర్టు ఎన్ని పాఠశాలలు నమోదు చేసారని అధికారులను అడిగి తెలుసు కున్నారు. తలిదండ్రులు విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేయడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. మెగా పేరెంట్స్ మీట్కు నిర్వహణకు అన్ని పాఠశాలలకు నిధులు విడుదల చేసామన్నారు. నిధులను సక్రమంగా వినియోగించాలని ఆదేశించారు. స్థానిక ప్రజా ప్రతినిధులను మెగా పేరెంట్స్ మీట్ కు ఆహ్వానించాలని స్పష్టం చేసారు. కెరీర్ గైడెన్సుపై అన్ని పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ సమావేశంలో పాడేరు ఐటిడి ఏ పి ఓ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, రంపచోడవరం ఐటిడి ఏ పి ఓ కె. సింహాచలం, డి ఎఫ్ ఓ పి.వి. సందీప్ రెడ్డి, (వర్చువల్ గా) జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీరావు, ఎపిసి డా. స్వామినాయుడు, జిల్లా వైద్యాధికారి డా. టి. విశ్వేశ్వర నాయుడు,గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జి డిడి ఎల్. రజని. ఎంపిడి ఓలు, తాహశీల్దారులు, మండల విద్యాశాఖాధికారులు, గిరిజన సంక్షేమాధికారులు, సహాయ ఇంజర్మీడియట్ విద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం వీధిలో చెత్తను శుభ్రం చేసిన పంచాయతీ అధికారులు

**- వార్త దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన పంచాయతీ సిబ్బంది**

**చింతపల్లి జూలై 7 ప్రభాతవార్త**






రామాలయం వీధిలో చెత్తను శుభ్రం చేయండి అనే శీర్షికన వార్త దినపత్రికలో సోమవారం వార్త ప్రచరితమయింది. గత వారం రోజులుగా చెత్తను శుభ్రం చేయలేదంటూ రామాలయం వీధి ప్రజలు తెలిపిన నేపథ్యంలో మురుగు కాలువలకు ఇరువైపుల ఉన్న చెత్తను స్థానిక పంచాయతీ అధికారులు శుభ్రం చేశారు. దీంతో రామాలయం వీధి వాసులు పంచాయతీ అధికారుల పై హర్షం వ్యక్తం చేస్తుంది. అలాగే ఏ రోజు చెత్తను ఆరోజు శుభ్రం చేసి వాడలను పరిశుభ్రంగా ఉంచాలని కోరుతున్నారు. చెత్తను రోడ్లపై ఉంచడం వల్ల వర్షాకాల ప్రభావంతో రోగాలు ప్రబలే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు పాటించడం అందరి బాధ్యతని రామాలయం వీధి వాసులు తెలిపారు. స్పందించిన పంచాయతీ అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధి పథకం క్షేత్ర సహాయకుడికి సత్కారం

**రాంబిల్లి ప్రభాతవార్త**




ఉపాధి పథకంలో నీటి కుంటలు తవ్వించడమే కాకుండా వాటి గట్లపై కూరగాయలు సాగు చేసేలా రైతులను ప్రోత్సహిస్తున్న క్షేత్ర సహాయకుడికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించింది, మండలంలో సుమారు రూ 1.30 కోట్ల వ్యయంతో ఉపాధి పథకం లో 220 నీటి కుంటలు తవ్వగా గోకివాడలో 15 నీటి కుంటలు క్షేత్ర సహాయకుడు నీరుకొండ అప్పారావు తవ్వించారు, ఆ నీటి కుంటల గట్లు పై రైతులను కూరగాయల సాగుకు ఆయన ప్రోత్సహించడంతో సత్ఫలితాలు సాధిస్తున్నారు, నీటి కుంటల గట్లుపై రైతులు బొప్పాయి, అరటి ,మునగ, కూరగాయలు సాగు చేసే పంటల గురించి సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవడంతో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ స్పందించారు, రాష్ట్రంలో ఎక్కడ నీటి కుంటల గట్లపై కూరగాయల పెంపకం చేపట్టక పోవడాన్ని గుర్తించిన కమిషనర్ అమరావతిలో తన కార్యాలయానికి పిలిపించుకొని సోమవారం అప్పారావు ని ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో కమిషనర్ కార్యాలయ ఉద్యోగులు మరియు స్థానిక ఉపాధి పథకం ఏపీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మాకు అన్యాయం తలపెట్టొద్దు

**రాంబిల్లి ప్రభాతవార్త**



మండలంలో రెండో విడత ఎస్ సి జెడ్ భూ సేకరణలో నివాసాలు కోల్పోతున్న ప్రతి కుటుంబానికి పునరావాసం కల్పిస్తామని స్థానిక తహసిల్దారు ఏ శ్రీనివాసరావు స్పష్టం చేశారు, వి ఆర్ అగ్రహారం గ్రామంలో నివాసాలను పశువులు షెడ్లుగా నమోదు చేయడంపై పలువురు నిర్వాసితులు సోమవారం తహసిల్దార్ ని కలిసి ఫిర్యాదు చేశారు, నివాసాలను గుర్తించేందుకు చేసిన సర్వేలో కొందరు సిబ్బంది నిర్వాసితుల నివాసాలను పశువుల షెడ్డులుగా నమోదు చేసి తమకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తపరిచారు, చుట్టూ గోడలు, తలుపులు, కిటికీలు ఉన్న షెడ్లను పశువులు షెడ్లుగా ఎలా నమోదు చేశారని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, కొందరు రెవె న్యూ సిబ్బంది గతంలో గ్రామ వాలంటీర్లు ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకొని మాకు అన్యా యం తలపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, దీనిపై తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు, నిర్వాసితులకు జరుగుతున్న అన్యాయంపై సోమవారం ప్రభాతవార్త తహసిల్దార్ వద్ద ప్రస్తావించగా నివాసం ఉన్నటువంటి ప్రతి కుటుంబానికి పునరావాసం కల్పిస్తామని స్పష్టం చేశారు, భూసేకరణలో నిర్వాసితులు అవుతున్న ఏ కుటుంబానికి అన్యాయం జరగనివ్వబోమని ఆయన తేల్చి చెప్పారు.

## జోగుంపేట కాలనీలో వైద్య శిబిరం

**గొలుగొండ జులై 7, ప్రభాతవార్త**

ప్రస్తుత సీజన్లో ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలని వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా పాటించాలని వైద్యాధికారి డాక్టర్ శ్యామ్ అన్నారు. జాతీయ డెంగ్యూ మాసోచువల్ లో భాగంగా జోగుంపేట కాలనీలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో తెలియజేశారు. అనంతరం వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామస్తులకు ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రస్తుతం జ్వరాలు బారిన పడినవారు వైద్యుని సలాపతో చికిత్స పొందాలన్నారు. వైద్య శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులను పంపిణీ చేశారు. దోమల వ్యాప్తి నుండి రక్షణ పొందేందుకు దోమతెరలు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో సి హెచ్ ఓ ప్రసాద్, సూపర్వైజర్ ఫకీర్ నాయుడు, హెచ్ వి అరుణ, ఏఎన్ఎంలు, ఆశలు సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
మంగళవారం 8, జూలై 2025




## పీ-4లో భాగంగా 10 వేల మంది
# మార్గదర్శులను గుర్తించాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 7, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమల్లోకి తీసుకొచ్చిన పీ-4 విధానానికి అధికారులు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి పని చేయాలని, జిల్లాలో ఇప్పటికే గుర్తించిన బంగారు 8వ పేజీలో

# దక్షిణ నియోజకవర్గం అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



8లో



# ప్రతి ఇంటికి ఒక పారిశ్రామిక వేత్త

**ఐదేళ్లలో 25 లక్షల ఉద్యోగాలు -వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత -రాష్ట్రంలో విధ్వంసం సృష్టించిన జగన్ -రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్ధసారధి**



మాడుగుల (అనకాపల్లి), జూలై 7, ప్రభాతవార్త

భవిష్యత్తు తరాలకు భరోసానిచ్చే ఫోర్ ఇంజిన్ ల కూటమి ప్రభుత్వం ఈరోజు రాష్ట్ర భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి చెప్పారు. సోమవారం మాడుగుల టిటిడి కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అధ్యక్షతన డిసిసిబి ఛైర్మన్ కోన తాతారావు ఆధ్వర్యంలో జరిగిన సహకార చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ యువ నాయకుడు లోకేష్ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో నాలుగు ఇంజిన్ ల ప్రభుత్వం నడుస్తుందని గత ప్రభుత్వం రాష్ట్రంలో విధ్వంసం సృష్టించి పది లక్షల కోట్లు అప్పు నెత్తి మీద పెట్టి వెళ్లిపోయినప్పటికీ వాటన్నింటినీ అధిగమించి ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవాలన్న లక్ష్యంతో పని చేస్తున్నట్టు మంత్రి వివరించారు. దేశానికి వెన్నుముక వంటి రైతు శ్రేయస్సు లక్ష్యంగా వారి సంక్షేమానికి మరింత కృషి జరుగుతుందని చెబుతూ రైతుల సేవలో సహకార సంఘం చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు ముఖ్యంగా విశాఖ డిసిసిబి తీసుకుంటున్న ఆనందంగా ఉందని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచే విధంగా కృషి జరుగుతుందని చెప్పారు. ఈ ఐదేళ్ల కాలంలో 25 లక్షలు ఉద్యోగాలు కల్పించాలనిది ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు ప్రతి ఇంట్లో కూడా ఒక పారిశ్రామిక వేతనం తయారు చేయాలని చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని భావిస్తున్నట్టు చెప్పారు అందుకు అనుగుణంగా పెట్టుబడులను కూడా ప్రభుత్వం ఆహ్వానిస్తుందని చెప్పారు గత ప్రభుత్వం రాష్ట్రానికి వచ్చిన పారిశ్రామికవేత్తలను తరిమికొట్టిందని కానీ మన ప్రభుత్వం పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి వారికి కావాల్సిన సదుపాయాలు కల్పించి 90% ఉద్యోగాలు కల్పించే విధంగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. 65,000 కోట్లతో రిలయన్స్ సంస్థ ముందుకు వచ్చిందని, అలాగే పది సంవత్సరాలు కూడా ముందుకు వచ్చేయని చెప్పారు. మురపక కేంద్రం తీసుకుంటున్న చర్యలతో రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగ అవకాశాలు లభించునున్నాయని మంత్రి తెలిపారు. అలాగే ప్రతి రైతుకు పంట పెట్టుబడి కింద కేంద్ర సాయంతో కలుపుకొని 20 వేల రూపాయలు అందించినట్టు మంత్రి వివరించారు. ఆరున్నర లక్షల కోట్లు పెట్టుబడి తో 2027 నాటికి పోలవరం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. రాష్ట్రానికి దిక్సూచిగా ఉన్న అమరావతి ప్రాజెక్టు పూర్తి చేయలేని ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతులకు వ్యవసాయంతో పాటు ప్రత్యామ్నాయ పంటగా హార్టికల్చర్ కూడా ప్రోత్సహించాలని మంత్రి అధికారులకు సూచించారు. గత ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి రైతులకు టోపీ పెట్టిందని కానీ తమ ప్రభుత్వం వారందరికీ 1637 కోట్ల రూపాయలు బకాయి చెల్లించిందని చెప్పారు. నష్టాల్లో ఉన్న ఉగాది 8వ పేజీలో

# ఇలాంటి ఘటనలు పునరావృతమైతే చరిత్ర క్షమించదు

**షెడ్ కూలడంలో పూర్తి బాధ్యత దేవస్థానిదే -ఇంతమంది ఇంజనీర్లుండి కాంట్రాక్టర్‌పై నెట్టేస్తే ఎలా? -అధికారుల తీరుపై గంటా తీవ్ర ఆగ్రహం**

8లో



# గిరి ప్రదక్షిణను ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలి

**కలెక్టర్, సీపీ, జీవీఎంసీ కమిషనర్ ఇతర అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించిన హోం మంత్రి అనిత**



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఈ నెల 09వ తేదీన జరిగే సింహాచలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని అధికారులంతా ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సూచించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, దేవస్థానం ఈవో వేంద్ర త్రినాధరావు, ఇతర అధికారులతో గిరి ప్రదక్షిణ ఏర్పాట్లపై సోమవారం సాయంత్రం స్థానిక పోలీస్ కమిషనర్ కార్యాలయ సమావేశం మందిరంలో సమీక్షించారు. పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉత్తరాంధ్రతో పాటు, ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఆ మేరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కొండపైన, దిగువన పక్కా బారికేడింగ్ వేయాలని, ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్త వహించాలని చెప్పారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రదర్శించకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇరుకైన రోడ్లు, ప్రాంతాల వద్ద అధిక జాగ్రత్తలు తీసుకోవాలని, టోల్ ఫ్రీ నెంబర్లు అందుబాటులోకి తీసుకువచ్చి భక్తులకు సాయం అందించాలన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా తక్షణ సాయం అందేలా చర్యలు తీసుకోవాలని, షిఫ్ట్‌ల వారీగా సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంతమంది భక్తులు వస్తారనే సమాచారం మేరకు ట్రాఫిక్ నియంత్రణ, ఇతర ఏర్పాట్లు చేయాలని సూచించారు. మరుగుదొడ్లు, తాగునీటి పాయింట్లు, వైద్య శిబిరాలు తగినన్ని పెట్టాలని చెప్పారు. తొలిపావంచా వద్ద కొబ్బరికాయ కొట్టే ప్రాంతంలో పటిష్ట చర్యలు చేపట్టాలని, అవసరమైతే ఇప్పుడు వేస్తున్న 38 కౌంటర్లకు అదనంగా మరికొన్ని పెట్టాలని చెప్పారు. దర్శనాలకు వెళ్లే వారికి వసతులు కల్పించాలని, క్యూలైన్లలో ఉండే వారికి తాగునీరు, స్నాక్స్ అందించాలని ఆదేశించారు. ట్రాఫిక్ మళ్లింపు, ఆంక్షలపై ముందుగానే ప్రజలకు సమాచారం అందించాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం వహించి.. ఎవరి నుంచి ఎలాంటి మాటా రాకుండా గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా 8వ పేజీలో

# కూటమి పాలనలో డ్రగ్స్‌కి అడ్డాగా మారిన ఏపీ

**టీడీపీ నేతల కనుసన్నల్లోనే మాదక ద్రవ్యాల మార్కెట్**
**-వైఎస్ఆర్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు కేకే రాజు ఆగ్రహం**



విశాఖపట్నం ప్రతినిధి, జూలై 7, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ రాష్ట్రం గంజాయి, డ్రగ్స్‌కి అడ్డాగా మారిపోయిందని వైయస్ఆర్‌సీపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు కేకే రాజు మండిపడ్డారు. విశాఖపట్నంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి టీడీపీనేతల కనుసన్నల్లోనే రాష్ట్రంలో మాదకద్రవ్యాల మార్కెటింగ్ విచ్చలవిడిగా జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గంజాయి నుంచి ప్రమాదకరమైన డ్రగ్స్ వరకు నేడు ఏపీ ఒక హబ్‌గా మారిపోయిందని అన్నారు. మాదక ద్రవ్యాల కేసుల్లో పట్టుబడుతున్న టీటీడీకి చెందిన వారిని కాపాడేందుకే ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. వాస్తవాలు ఇలా ఉంటే నిత్యం చంద్రబాబుకు భజన చేసే ప్రతిక మాత్రం మాదకద్రవ్యాలపై కూటమి ప్రభుత్వాన్ని వెనుకేసుకురావడం, వైయస్ఆర్‌సీపీపై బుదరచల్లేందుకు తప్పుడు రాతలు రాయడం ఆ పత్రిక దిగజారుడుతనంకు నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలో కొకైన్ వంటి మాదకద్రవ్యాలు కూడా చాలా సులభంగా అందుబాటులో ఉన్నాయంటే పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థమవుతోంది. మొన్న విశాఖలో 25 గ్రాముల కొకైన్ ని ప్రభుత్వ యూనివర్సిటీ సమీపంలో పట్టుకున్నామని పోలీసులే వెల్లడించారు. అయితే ఈ డ్రగ్స్ 8వ పేజీలో

# క్లినికల్ రీసెర్చిపై గీతం ఫార్మశీ కళాశాలలో సదస్సు



విశాఖపట్నం ప్రతినిధి, జూలై 7, ప్రభాతవార్త

ఫార్మశీ విద్యను అభ్యసిస్తున్న వారికి క్లీనికల్ రీసెర్చిలో గల ఉపాధిఅవకాశాలపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక సదస్సును నిర్వహించారు. పూణెకు చెందిన క్లీనోవీ రిసెర్చి ప్రైవేటు లిమిటెడ్ డైరక్టర్ డాక్టర్ ఐ.రాధిక ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ ఔషధ రంగంలో క్లీనికల్ రీసెర్చికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా ఫార్మశీ విద్యార్థులు నిరంతరం అభ్యసకులుగా కొత్త విషయాలను నేర్చుకుంటూ ఎదగాలన్నారు. భావప్రకటన సామర్థ్యం, పరిశోధనల పట్ల ఆసక్తి, ఎంపిక చేసుకున్న అంశాలపై లోత్కైన అవగాహన ద్వారా అంచెలంచెలుగా ఎదగాలన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ ఫార్మశీ పట్టభద్రులకు క్లీనికల్ రీసెర్చి అసోసియేట్స్, క్లీనికల్ రీసెర్చి కో-ఆర్డినేటర్, ఫార్మకోవిజలెన్స్ అసోసియేట్స్ వంటి విభాగాలలో అపార ఉద్యోగ అవకాశాలున్నాయన్నారు. సదస్సు వివిధ విభాగాల సీనియర్ ప్రొఫెసర్లు పాల్గొని ప్రసంగించారు.

# 68వ వార్డులో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 7, ప్రభాతవార్త

స్థానిక 68వ వార్డులో సోమవారం కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ ఆధ్వర్యంలో వార్డు విస్తృత స్థాయి సమావేశం జరిగింది. సమావేశంలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో ప్రతీ ఇంటికి కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్, సంద్రాన నూకరాజు, చింతపల్లి ఈశ్వరరావు, జీలకర్ర నాగేంద్ర, వరదాడ చిట్టిబాబు, పోలవరపు శ్రీహరి, గుర్రం త్రినాథ్ పాల్గొన్నారు.



## ఘనంగా ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపక దినోత్సవం



గాజువాక, జూలై 7,ప్రభాతవార్త

జీవీఎంసీ 76వ వార్డు బాబూ జగ్జీవన్ రామ్ కోలని సామాజిక భవ నం ప్రాంగణంలో ఎమ్.ఆర్.పి. యస్ 31వ వ్యవస్థాపక దినోత్సవం సంద ర్భంగా కూటమి నాయకులు కార్పొరే టర్ గంధం శ్రీనివాసరావు, బిజేపి నాయకులు కరణంరెడ్డి నరసింగరావు జెండా ఆవిష్కరణ చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 1994లో ఇరవై మంది యువకులతో ప్రారంభించిన మాదిగ రిజిస్ట్రేషన్ పోరాట సమితి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. 2000 సం.లో అప్పటి సియం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లు సాధించామని చెప్పారు. మాల సామాజిక నాయకులు సుప్రీంకోర్టులో కేసు వేయ గా రిజర్వేషన్లు రద్దు అయ్యాయని అన్నారు. మళ్లీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉధృతంగా ఉధ్యమం చేసారని అన్నారు. ప్రధాని మోదీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం న్యాయపరంగా ఎస్.సి రిజర్వేషన్లు ఏ,బి,సి,డి కేటగిరీలు చేసి మాదిగలకు న్యాయం చేసారని గుర్తు చేశారు. మందకృష్ణ మాదిగ పోరాట పటిమను గుర్తించిన కూటమి కేంద్ర ప్రభుత్వం 2025లో పద్మశ్రీ అవార్డు ఇచ్చి గౌరవించడం జరిగిందని అన్నారు. ప్రధాని మోదీకి సియం చంద్రబాబుకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రమణ, దీపక్, మనోహర్, శంకరనారాయణ, పెంటారావు, రాజేష్, బోగిరాజు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ జగన్నాథుని తిరుగు రథయాత్ర

విశాఖపట్నం, జూలై 7, ప్రభాతవార్త



మెయిన్ రోడ్డులోని శ్రీ జగన్నాథ స్వామి వారి రథోత్సవాలు ముగియడంతో సోమవారం సాయంత్రం టర్నర్ సత్రం నుండి టౌన్ కొత్త రోడ్డు వరకుశ్రీ జగన్నాథ స్వామి వారి తిరుగు రథయాత్ర అత్యంత వైభవంగా జరిగింది. దశావ తారాల ప్రదర్శన ముగియ డంతో టర్నర్ సత్రం కళ్యాణమండపం నుండి శ్రీ జగన్నాథుడు బలభద్రుడు, సుభద్రా దేవిలను వేదమంత్రాలు మంగళ వాయిద్యాల మధ్య సోమవారం ఉదయం సత్రం బయట ఉన్న రథంపై వెంచేయించారు. ఉదయం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీ జగన్నాథ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ శ్రీ జగన్నాథ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తిరుగు రథయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ ఎన్. సుజాత,సహాయ కమీషనర్ అన్నపూర్ణ, సీఎంఆర్ షాపింగ్ మాల్ అధినేత మావూరి వెంకట రమణ, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి.రాజగోపాల్ రెడ్డి,ప్రధాన అర్చకులు పి.జగన్నాథచార్యులు, రంగనాథ చార్యులు వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు. టర్నర్ సత్రం నుండి పూర్ణామార్కెట్ మీదుగా జగన్నాథుని తిరుగు రథయాత్ర గోవింద నామస్మరణాల మధ్య సాగింది. శ్రీ జగన్నాథుని రథాన్ని ఎంబర్ మన్నార్, కోదండ రామస్వామి ఆలయాల్లో ఉన్న శ్రీ జగన్నాథుని రథాలు అనుసరించాయి. గత 10రోజులుగా టర్నర్ సత్రం కళ్యాణమండపంలో జరిగిన దశావతారాల ప్రదర్శన ఘనంగా ముగిసింది. ఈ ఏడాది శ్రీ జగన్నాథుని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు.

## ఈవ్ టీజింగ్..మహిళలపై నేరాలు శిక్షలకు దారి తీస్తాయి..

### అవగాహన కార్యక్రమంలో పెందుర్తి సీఐ సతీష్ కుమార్

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



ఈవ్ టీజింగ్..మహిళలపై నేరాలు వంటి చర్యలు జీవితాన్ని నాశనం చేసి శిక్షలకు దారి తీస్తాయని పెందుర్తి సీఐ సతీష్ కుమార్ అన్నారు. సోమవారం పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థుల కోసం ఒక ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆయన విద్యార్థుల ను ఉద్దేశించి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. గంజాయి కలిగి ఉండటం, సేవించడం చట్టపరంగా నేరం, దీని వలన విద్యార్థుల భవిష్యత్తు సర్వనాశనం కావచ్చని" సూచించారు. ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం గంజాయి నేరాలపై ఉన్న శిక్షలు గురించి స్పష్టంగా వివరించారు. అంతేకాక, సైబర్ క్రైమ్ గురించి కూడా ఉదాహరణలతో వివరించారు. సోషల్ మీడియా, ఫోన్ కాల్స్, వాహనాల కొనుగోలు/అమ్మకాలు, ఆన్‌లైన్ లింకులు వంటి వాటి ద్వారా ఎలా నిత్యం మోసాలు జరుగుతున్నాయో వివరించి, విద్యార్థులు ఆ మోసాలకు లోనవకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఇతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో అంగన్వాడీ కేంద్రాలకు పూర్వవైభవం

### ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్




విశాఖపట్నం, జూలై 7, ప్రభాతవార్త

దక్షిణ నియెఆజకవర్గం పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లు, వంట పాత్రలు, ఫ్రీ స్కూల్ బుక్స్‌ను దక్షిణ నియెఆజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భం గా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల పనితీరును మరింత మెరుగుపరడాలని వంశీకృష్ణ శ్రీనివాస్ సూచించారు. ప్రభుత్వం అందించే వస్తువులను సద్వినియెఆగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిడిఓ నీలిమ, ఏసిడి పిఓ శ్రీలత, సూపర్వైజర్ కుమారి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ఇద్దరికి 10 ఏళ్ల జైలు శిక్ష

( విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితులైన ఇద్దరు ముద్దాయిలకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష , తలసరి రూ.2 లక్షల జరిమానా విధిస్తూ, జరిమానా చెల్లించని పక్షంలో 6 నెలల సాధారణ జైలు శిక్ష కూడా విధిస్తూ విశాఖపట్నం మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు , 1వ అదనపు సెషన్స్ జడ్జి ఎం.వెంకటరమణ తీర్పు వెలువ రించారు. నాతవరం పోలీసులకు అందిన సమాచారం మేరకు 2016 మే 13 న ఎస్ఐ జి.అశోక్ కుమార్ సిబ్బందితో కలిసి వెదురుపల్లి జంక్షన్ వద్ద వాహన తనిఖీ నిర్వహించారు. ఈ మేరకు ఓ ఆటోలో గంజాయి తరలిస్తున్న మధురవాడ, చంద్రపాలెం కు చెందిన షేక్ మస్తాన్ వలి(26) మధురవాడ, బొట్టావాణిపాలెంకు చెందిన గులిమి మల్లేశ్వరరావు అనే ఇద్దరు నిందితులను పట్టుకున్నారు. ఆటోలోని ఐదు తెల్ల మూటల్లో 60 కిలోల గంజాయినీగుర్తించారు. ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును సీఐ ఆర్.వి.ఆర్.కె.చౌదరి దర్యాప్తు నిర్వహించి, సీఐ ఎల్.రేవతమ్మ న్యాయస్థానంలో అభియోగ పత్రం దాఖలు చేశారు. కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.ఎస్.ఎన్.వి.ప్రసాద రావు న్యాయస్థానంలో సమర్ధంగా వాదనలు వినిపించారు. ఈ నేపద్యంలో నిందితులకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష,రూ.2 లక్షల జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా దర్యాప్తు అధికారులైన సీఐ ఆర్.వి.ఆర్.కె.చౌదరి, సీఐ ఎల్.రేవతమ్మ, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.ఎస్.ఎన్.వి.ప్రసాద రావు, కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బందికి ఈ విజయానికి చేసిన కృషికి అభినందనలు తెలిపారు.

## దక్షిణ నియోజకవర్గం అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 7, ప్రభాతవార్త

స్వర్ణాంధ్ర విజన్ 2047–పీ4 జీరో పావర్టీ పై సీవీఏపీ యూనిట్ దక్షిణ నియోజకవర్గం అధికారులతో జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, సౌత్ శాసనసభ సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ సమీక్ష నిర్వహించారు. పేదరికం లేని సమాజ నిర్మాణం కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. నియోజకవర్గంలో అత్యంత ప్రాధాన్యం కలిగిన పనులను వేగవంతం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి శ్రీ లేఖ, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ఎపిడి పద్మ, ఏసీపి ఝాన్సీ, ఈఈ నరసింగరావు, డిఈ వెంకటేశ్వర రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి ఒక పారిశ్రామిక వేత్త

7వ తరువాయి ..

రైతులను ఆదుకునే విధంగా ప్రైవేటు వ్యాపారులను ప్రోత్సహించి వారి చేత రెండు కోట్ల కిలోల పొగాకును కొనుగోలు చేయించామని ప్రభుత్వం కూడా మరో రెండు కోట్ల కిలోల పొగాకును కొనుగోలు చేసిందని చెప్పారు. గత ప్రభుత్వం పేదరికం అడ్డుపెట్టుకొని రాజ్యాధికారం సాధించిందని కాంతామ ప్రభుత్వం పేదరికం భారతదేందుకు పి ఫోర్ విధానాన్ని అమలు చేస్తూ ధనవంతులు పేదవారిని ప్రోత్సహించాలని ఒక కార్యక్రమాన్ని ప్రారంభించమన్నారు. గత ప్రభుత్వం గంజాయినీ ప్రోత్సహిస్తే తమ ప్రభుత్వం పూర్తిస్థాయిలో గంజాయిని నిర్మూలలకు చర్యలు చేపట్టిందన్నారు. గంజాయి తాగిన వారిని వాటి ద్వారా జైలుకెళ్ళి వారిని పరామర్శిస్తున్న వైఎస్ఆర్సిపి నాయకులు ఈ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. నేపథ్యంలో పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆశీర్వదించి ప్రోత్సహించాలని రానున్న నాలుగేళ్ల కాలంలో మరెన్నో అద్భుత కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందని మంత్రి పార్థసారథి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ వెనుకబడ్డ మాడుగుల ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా మంత్రి సహకారం అందించాలని కోరారు. డిసిసిబి చైర్మన్ కోన తాతారావు మాట్లాడుతూ 1400 కోట్లు రుణాలు అందించేందుకు రక్షించే పెట్టుకున్నట్టు చెప్పారు. పాత రుణాలతో పాటు వివిధ రకాల కొత్త రుణాలు కూడా సబ్సిడీపై అందించినట్టు మంత్రి తెలిపారు. వాణిజ్య బ్యాంకులు కి దీటుగా నిర్వహిస్తూ తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తున్నట్టు ఆయన వివరించారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూ మాడుగుల చోడవరం నియోజకవర్గాలు వెనుకబడి ప్రాంతాలని పూర్తి వ్యవసాయంపై ఆధారపడ్డ ప్రాంతాలని ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటుకు మంత్రి తగు చర్యలు చేపట్టాలని కోరారు. డిసిసిబి ద్వారా కొత్తరక రుణాలు మంజూరు చేసి రైతులకు మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. విశాఖ డిసిసిబి సీఈవో డివిఎస్ వర్మ తమ బ్యాంకు రుణ లక్ష్యాన్ని వివరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు 2.58 కోట్లు విలువైన పంట రుణాలు చెక్కులను, 87.75 లక్షల మార్టేజ్ రుణాలను, 6 స్వయం సహాయక గ్రూపులకు 72 లక్షల రూపాయలు చెక్కులను మంత్రి పార్థసారథి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, నియోజవర్గ పార్టీ పరిశీలకుడు దాసు కూటమి నాయకులు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథిని డిసిసిబి చైర్మన్ ను ఎమ్మెల్యే ను హౌసింగ్ చైర్మన్ ను ఘనంగా సత్కరించారు.

## పీ-4లో భాగంగా 10 వేల మంది

7వ తరువాయి ..

కుటుంబాల అవసరాలను తెలుసుకోవాలని, వారిని దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చే మార్గదర్శులను వారం రోజుల్లో గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులకు పీ–4 సర్వేలో అనుసరించాల్సిన విధివిధానాలపై పలు సూచనలు చేశారు. ప్రతి సచివాలయం పరిధిలో రోజు 50 బంగారు కుటుంబాల అవసరాలను గుర్తించాలని, జిల్లా మొత్తంలో రోజుకు 1,300 మంది వివరాలపై సర్వే పూర్తి చేయాలని చెప్పారు. పారిశ్రామిక, సేవా, ఇతర రంగాల్లో ఆర్థికంగా సమర్థత కలిగిన 10 వేల మంది మార్గదర్శులుగా గుర్తించాలని సూచించారు. ఒక్కో మార్గదర్శి కనీసం పది కుటుంబాలను దత్తత తీసుకునేలా ప్రోత్సహించాలని, సమాజంలో దిగువ స్థాయిలో ఉన్న 20 శాతం మంది పేదలకు అండగా నిలవాలని పేర్కొన్నారు. ఏఈఐఐసీ, పారిశ్రామిక సంస్థలు, పర్యాటక ప్రాజెక్టుల నిర్వాహకులు, వివిధ వ్యాపార కంపెనీలు, అసోసియేషన్లు పీ–4లో ఉత్సాహంగా భాగస్వామ్యం కావాల్సి ఉందని, దీనికి సంబంధిత అధికారులు బాధ్యత తీసుకొని తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. అలాగే అధికారులు కూడా కనీసం ఒక కుటుంబాన్ని దత్తత తీసుకోవాలని హితవు పలికారు. తగిన ప్రోఫార్మా రూపొందించి అధికారులందరికీ సర్క్యులేట్ చేయాలని సీపీఓను ఆదేశించారు.

## ఇలాంటి ఘటనలు పునరావృతమైతే చరిత్ర క్షమించదు

సింహాచలం, జులై 7, ప్రభాతవార్త

సింహాచలం తొలి పావంచల వద్ద నిర్మాణంలో ఉన్న షెడ్ కూలిపోయిన సంఘటనకు సింహాచలం దేవస్థానం పూర్తి బాధ్యత వహించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. షెడ్ కూలిపోయిన ప్రాంతాన్ని సోమవారం సందర్శించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఈఈ లు, డీఈ లు, ఏఈ లు సహా డిప్యూటేషన్ మీద అనేకమంది ఇంజనీర్లు వచ్చినా.. నిర్మాణంలో ఉన్న షెడ్ కూలిపోవడం క్షమించరాని నేరమని వ్యాఖ్యానించారు. కాంట్రాక్టర్ తో దగ్గరుండి నాణ్యంగా పని చేయించుకోవలసిన ఇంజనీర్లు.. నెపమంతా కేవలం కాంట్రాక్టర్ మీదకు నెట్టేయడం సరి కాదన్నారు. సింహాచలంలో ముఖ్యమైన పండుగలు చందనోత్సవం, గిరి ప్రదక్షిణలను కూడా సరిగా నిర్వహించకపోతే చరిత్ర క్షమించదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకుంటుందన్నారు. గిరి ప్రదక్షిణ రోజున షెడ్ కూలిపోయి ఉంటే ప్రమాదం ఏ స్థాయిలో ఉండేదోనన్న ఊహే ఆందోళన కలిగిస్తుందని తెలిపారు. ఇలా తాత్కాలిక షెడ్ లు కాకుండ తొలి పావంచల దగ్గర శాశ్వత షెడ్ నిర్మించే ప్రతిపాదన పరిశీలిస్తామని చెప్పారు. దేవస్థానం అధికారులు భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని ఆకాంక్షించారు. తుపాను వచ్చినా తట్టుకుని నిలబడాల్సిన షెడ్ ఇలా కూలిపోవడం ఘోరమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పి.వి.నరసింహం తదితరులు పాల్గొన్నారు.

## సిటీ స్పెషల్ బ్రాంచ్‌లో కంపక్టర్స్‌ను ఆవిష్కరించిన హెూం మంత్రి అనిత

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



రికార్డులకు నష్టం జరగకుండా నిరోధించడానికి, పాత రికార్డులను సులభంగా ట్రాకింగ్ చేయడం కోసం విశాఖ సిటీ బ్రాంచ్ లో కంపక్టర్స్ ను అందుబాటులో తీసుకొచ్చారు.. విశాఖ సిటీ పోలీస్ శాఖకు సిఎస్ఆర్ కిందన హెచ్పీసీఎల్ సౌజన్యంతో 2 కంపక్టర్లను అందించారు.. సోమవారం రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత సిటీ స్పెషల్ బ్రాంచ్ కార్యాలయంలో కంప క్టర్లను ప్రారంభించారు. చిన్న స్థలంలో ఎక్కువ రికార్డులను క్రమబద్ధంగా ఉంచడానికి అనుకూలంగా కంపక్టర్లు ఉపయోగపడతాయి అన్నారు..అల్మరాల్లో రికార్డులను అస్తవ్యస్తంగా దంపు చేయవలసిన పనిలేదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు

## విశాఖలో వైసీపీ నాయకుల కబ్జాలు

### విశాఖ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 7, ప్రభాతవార్త



విశాఖలో వైసీపీ నాయకులు జీవీఎంసీ పార్క్ లు,ఉద్యానవనాలు కబ్జా చేస్తున్నారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా సోమ వారం విశాఖ జీవీఎంసీ కార్యాలయ ప్రాంగణంలో ఆయన మీడియాని ఉద్దేశించి మాట్లాడారు అనంతరము జీవీఎంసీ కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్లు ఈ విషయంపై తెలిపారు. మధురవాడ లోని ఏంఎస్ఆర్ లే ఔట్‌లో బట్టర్ ఫ్లై పార్క్ స్థలం బదిలీ చేశారని, ఇప్పటికే ఈ అంశం హై కోర్టు లో ఉందన్నారు. వైసీపీ నేతలు రియల్టర్ గా ఉన్న స్థలాలు పక్కన ఉన్న పార్క్ స్థలాలు అనుకూలంగా మార్చుకుంటున్నారు. కోట నరవ లో దళితుల స్థలాలు సమీపంలో ఉన్న పార్క్ స్థలం (10/9 స్థలం) ర్యాటిఫికేషన్ ఇచ్చారని అన్నారు. కనీసం గత వైసిపి కౌన్సిల్‌లో పెట్టకుండా పని కానిచ్చేశారని, అప్పటి అధికారి విద్యుల్లత ఈ ఘన కార్యం చేశారన్నారు. జీవీఎంసీ పార్క్ స్థలాన్ని కొట్టేసి, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటున్నారని, వైసిపి నాయకులు రాజేంద్ర నగర్ లో 1452 గజాలు పార్క్ స్థలం, హై కోర్టులో జీవీఎంసీ గెలుచుకుందని, ఆ స్థలాన్ని కూడా వైసీపీ నాయకులు కొట్టేశారని అన్నారు. ఈస్ట్ పాయింట్ కాలనీలో లెండి వనం, చావడి రెండు జీవీఎంసీ పార్క్ లున్నాయి. ప్రైవేట్ స్థలాలు గా కొట్టేశారని, చివరికి మున్సిపల్ శాఖా మంత్రి కార్యాలయాన్ని అధికారులను తప్పు దారి పట్టిస్తున్నారన్నారు. నగరాల్లో పర్యావరణాన్ని కాపాడే పార్క్‌లపై ముఖ్యమంత్రి డిప్యూటీ సీఎం కార్యాలయాలకు తెలియజేస్తామని, జి వి ఏం సి ఆస్తులు కాపాడటానికి మేము సిద్ధంగా ఉన్నాం..పార్క్ స్థలాలు కబ్జా జరుగుతుంటే వాటిని కాపాడాలన్నారు. భవిష్యత్ తరాలకు ఈ పార్క్ స్థలాలు ఇవ్వాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

## గిరి ప్రదక్షిణను ప్రతిష్టాత్మకంగా..

7వ తరువాయి ..

మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, సీపీ, జీవీఎంసీ కమిషనర్, ఈలయ ఈవోలు మాట్లాడుతూ ఇప్పటి వరకు చేపట్టిన చర్యలను వివరించారు. సమావేశంలో డీసీపీలు అజిత, మేరీ ప్రశాంతి, ఏడీసీపీలు, ఏసీపీలు, ఇతర విభాగాల జిల్లాస్థాయి అధికారులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 98వ వార్డులో సూపరిపాలనలో తొలి అడుగు

సింహాచలం,జూలై 7, ప్రభాతవార్త



స్థానిక 98వ వార్డులో రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని సోమవారం భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, వార్డ్ కార్పొరేటర్ పీవీ నరసింహం కాపువీధి, కుమ్మరివీధి, రామాలయం వీధి, పలు ప్రాంతాలు లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమాలు సూపర్ సిక్స్ పథకాలు అమలు, తీరు ప్రజలకు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడు తో కూటమి ప్రభుత్వంతో అభివృద్ధి చెందుతుందని, పర్యటనలో భాగంగా ప్రజలు వారు చెప్పిన సమస్యలను నివృత్తి చేసాం అన్నారు. కూటమి పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనితీరు పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి అవడంతో మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సింహాచలం కాపు వీధిలో పర్యటించారు. పలు ఇళ్లకు వెళ్లి వారికి అందుతున్న సంక్షేమ పథకాలయిన తల్లికివందనం, పెంక్షన్ ఇతర పథకాలను అడిగి తెలుసుకున్నారు.. ఇంకా ఎవరయినా లబ్దిదారులు ఉంటే వారికి కూడా అన్ని పథకాలను అందిస్తామన్నారు. ముఖ్యంగా దేవాలయంలో జరుగుతున్న అపశృతులు గోడకూలి భక్తులు మృతి చెందిన ఘటన, రెండు రోజుల క్రితం గిరిపౌర్ణమి కి తొలిపావాంచ వద్ద వేసిన షెడ్డు కూలిపోవడం చాలా దురదృష్టకరమయినా. ఇందులో అధికారుల అలసత్వం కనపడుతోందన్నారు.. షెడ్లు, గోడల నిర్మానా లకు సంబంధించి కాంట్రాక్టర్ కు ఇచ్చిన ఇంజనీరింగ్ అధికారులు, ఈవో పర్య వేక్షించాల్సిన బాధ్యత వారిపై ఉందని గంట అన్నారు.. గిరి పౌర్ణమికి ముందు కూలిపోవడంతో, భక్తులు అసమయంలో ఎవ్వరు లేకపోవ డంతో పెను ప్రమాదం తప్పిందని అన్నారు.. గిరి పౌర్ణమి సమయంలో జరిగి ఉంటే ప్రమాదం ఎలా జరిగేదో ఉహించుకోవాలని అన్నారు.. ఈ షెడ్డు కూలిన ఘటనపై దర్యాప్తు జరిపిస్తానని అన్నారు. పెర్మనెంట్ షెడ్ నిర్మాణం కోసం ఆలోచన చేస్తాం అని అన్నారు. టిడిపి నాయకులు, వార్డ్ అధ్యక్షులు శ్రీనివాసరావు గుసిడి శంకరరావు, రౌతు రాంబాబు, అవినాష్, సీరిపురపు సురేష్, దాసరి పైడిరాజు, స్థానికులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ వ్యవస్థలో సమూల నిర్మాణాత్మక మార్పులు

**మౌలిక సదుపాయాలను ఉపయోగించుకొని సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలి -రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత -వేసవి తాపాన్ని తట్టుకోవడానికి ట్రాఫిక్ పోలీసులకు ఏసీ హెల్మెట్లు -సమర్థవంతమైన ట్రాఫిక్ విధుల కోసం 64 ద్విచక్ర వాహనాలు పంపిణీ -అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు విశాఖ పోలీస్ శాఖ అంబులపాదలో మరో డ్రోన్‌లు -స్పెషల్ బ్రాంచ్ కోసం అందుబాటులోకి రెండు కంపాక్టర్స్ -విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి**

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది విధుల్లో ఉన్నప్పుడు వేసవి తాపాన్ని తట్టుకోవడానికి ఎయిర్ కండిషన్డ్ హెల్మెట్లను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత అన్నారు.. సోమవారం మధ్యాహ్నం ఆర్కే బీచ్ కాళీమాత ఆలయం వద్ద ట్రాఫిక్ పోలీసులకు ఆమె చేతుల మీదగా ఏసీ హెల్మెట్లు పంపిణీ చేసి అనంతరం ద్విచక్ర వాహనాలను జెండా ఊపి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ హెల్మెట్‌లను పాలీ ప్రొపైలిన్ కో–పాలిమర్ మెటీరియల్‌తో తయారు చేశారనీ ,యాక్టివ్ కూలింగ్ టెక్నాలజీతో పనిచేస్తాయని, ఒక్కొక్కటి 740 గ్రాముల బరువున్న ఈ హెల్మెట్‌లను నాలుగు గంటలు ఛార్జ్ చేస్తే దాదాపు ఎనిమిది గంటలు పనిచేస్తాయని ఆమె అన్నారు. వేసవి తాపాన్ని తట్టుకునేందుకు ట్రాఫిక్ పోలీసు సిబ్బందికి ఇప్పటికే 220 కూల్ జాకెట్లు కూడా పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. అలాగే ఇప్పటికే విశాఖ ట్రాఫిక్ పోలీసులకు కొన్ని ఏసీ హెల్మెట్లు అందజేయడం జరిగిందన్నారు.. క్రింది స్థాయి సిబ్బంది ఎక్కువగా ఉండటంతో విశాఖ పోర్ట్ అథారిటీ, సౌత్ ఏషియా ఎల్పిజి కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో 200 ఏసీ హెల్మెట్లను విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సేకరించి సిబ్బందికి పంపిణీ చేయడం జరిగిందన్నారు..విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ వ్యవస్థలో ఇటీవల సమూల మార్పులు చేపట్టమన్నారు. మౌలిక సదుపాయాలను ఉపయోగించుకొని పోలీస్ సిబ్బంది మద్యమంతంగా విధులు నిర్వహించి ప్రజలకు సేవలు అందించాలని ఆమె పిలుపునిచ్చారు..అనంతరం సిపి శంఖబ్రత భాగ్చి మాట్లాడుతూ ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఆధారిత ట్రాఫిక్ వ్యవస్థపై పార్లమెంట్ సభ్యులు భరత్ అధ్యక్షతన కలెక్టర్ ఆఫీస్ లో దేశంలో ప్రఖ్యాతిగాంచిన సాఫ్ట్ వేర్ , హార్డ్ వేర్ కంపెనీలు హాజరై తమ ప్రెజెంటేషన్ ఇవ్వడం జరిగిందన్నారు.ఆ కంపెనీలతో పైలెట్ ప్రాజెక్టులను మరలా నిర్వహించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందనీ అలాగే సంవత్సరంలో కొద్ది నెలలు మినహా మిగతా చాలా రోజులలో ఉష్ణోగ్రతలు అధిక స్థాయిలో ఉండటంతో ఇటీవల మే నెలలో 35 ఏసీ హెల్మెట్లను వివిధ దాతల నుండి సేకరించి ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ ప్రాజెక్టుల భాగంగా విశాఖ పోర్ట్ అథారిటీ సహకారంతో 100, సౌత్ ఏషియా ఎల్పిజి కంపెని ప్రై. లిమిటెడ్ సౌజన్యంతో 100 ఏసీ హెల్మెట్లు సేకరించడం జరిగిందన్నారు. వీటి విలువ రూ. 46 లక్షలు ఉంటుందన్నారు.. వీటిని ట్రాఫిక్ విధులు నిర్వహించే క్రింది స్థాయి సిబ్బందికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఫలితంగా రోడ్లపై ట్రాఫిక్ విధులు నిర్వహించే క్రిందిస్థాయి సిబ్బంది మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తించుటకు వీలవుతుందన్నారు. ఈ ఏసీ హెల్మెట్లు ఒకసారి 3 గంటలు చార్జింగ్ చేసి ధరించినట్లయితే సుమారు 8 గంటల పాటు నిరంతరాయంగా పనిచేస్తాయన్నారు.

ప్రస్తుతము ద్విచక్ర వాహనాలను విధుల్లో భాగంగా క్రింది స్థాయి సిబ్బంది వినియోగిస్తున్నారన్నారు. అయినప్పటికీ రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా , ప్రజల నుండి వివిధ ఫిర్యాదులకు తక్షణమే స్పందించే విధంగా ఇంకా మరికొన్ని ద్విచక్ర వాహనాల అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం 64 ద్విచక్ర వాహనాలను మంజూరు చేయడం జరిగిందన్నారు.ఇందులో 60 టీవీఎస్ అపాచీలు 4 రాయల్ ఇన్ఫీల్డ్ వాహనాలు ఉన్నాయన్నారు. దీనివలన నగరంలో వివిధ ఏరియాలలో ట్రాఫిక్ , శాంతిభద్రతలు మరింత మెరుగ్గా సమర్థవంతంగా నిర్వహించడానికి అవకాశం ఉంటుందన్నారు.అలాగే విశాఖపట్నం పోర్ట్ అథారిటీ వారు డ్రోన్ లను విశాఖపట్నం పోలీసులకు అందజేయడం జరిగిందన్నారు. వీటి విలువ రూ. 17 లక్షలు ఉంటుందన్నారు.. ఈ డ్రోన్ల సహాయంతో నిర్మానుష్య ప్రదేశాలలో, పొదలలో జరిగే అసాంఘిక కార్యకలాపాలను అదుపు చేయుటకు, శాంతి భద్రతల సమస్య తలెత్తినప్పుడు ఒకే దగ్గర గుమిగూడే ప్రజా సమూహాల కదలికలపై నిఘా ఉంచుటకు మరింత అవకాశం ఏర్పడిందన్నారు. అలాగే హెచ్పిసిఎల్ యాజమాన్యం సీఎస్ఆర్ కింద రూ.15.6 లక్షల విలువ గల గోద్రెజ్ కంపెనీకి చెందిన రెండు కంపాక్టర్స్ (ఫైల్ ఆప్టిమైజర్స్) ని విశాఖపట్నం సిటీ పోలీసుల అందజేయడం జరిగిందన్నారు. వీటిని స్పెషల్ బ్రాంచ్ లో వివిధ ఫైల్స్ ను సమర్థవంతంగా నిర్వహించుటకు వినియోగించడం జరుగుతుందన్నారు.నగర ట్రాఫిక్ వ్యవస్థలో సమూల నిర్మాణాత్మక మార్పులు తీసుకురావడంలో తమకు సహకారం అందించిన విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చైర్మన్ అంగముత్తు కి, అలాగే సౌత్ ఏషియా ఎల్పిజి కంపెని ప్రై. లిమిటెడ్ ఎండి రిషా షిండే కి, హెచ్పిసిఎల్ – విశాఖ రిఫైనరీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామకృష్ణ కి విశాఖపట్నం సిటీ పోలీసుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలను తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరేందర్ ప్రసాద్,డీసీపీ లు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో..

7వ తరువాయి ..

కేసుతో తెలుగుదేశం నాయకులకు అనుచరులుగా ఉన్న కొంతమందికి సంబంధం ఉందని, వారిని తప్పించేందుకు అమాయకుల్ని ఒప్పించి బలిచేశారనే ప్రచారం జరుగుతోంది. అంతేకాకుండా మాకున్న సమాచారం ప్రకారం డ్రగ్స్ దొరికిందని చెబుతున్న ప్రాంతం కూడా ప్రభుత్వ యూనివర్సిటీ కాదు. ప్రైవేటు విద్యాసంస్థ ప్రాంగణంలో ఈ కొకైన్ దొరికింది. ఆ విద్యాసంస్థ క్రెడిబులిటీని కాపాడటం కోసం ప్రభుత్వ యూనివర్సిటీపై తప్పుడు కథనాలు రాయడం దారుణం అన్నారు. ప్రభుత్వమే ఇలాంటి చర్యలకు పూనుకోవడం మరింత సిగ్గుచేటని, పదిరోజుల క్రితం విశాఖలో గంజాయి దొరికితే కూటమి పార్టీకి చెందిన కీలకనేతలు దాన్ని బయటకు రానివ్వకుండా అడ్డుకున్నారని అన్నారు. నాటి మా వైయస్సార్సీపీ ప్రభుత్వం మీద బురదజల్లడం కోసం ఈ రాష్ట్రం డ్రగ్స్‌కి అడ్డాగా మారిందని, ఒక కంటైనర్‌లో వచ్చిందని డ్రగ్స్ అని 49 నమూనాలు పరిక్షిస్తే కొకైన్ ఉన్నట్టు నిర్ధారణ అయ్యిందని అన్నారు. ఎన్నికలకు ముందు టీడీపీ భజన పత్రిక లో అసత్య కథనాలు అచ్చేసి ప్రచారం చేశారని, వైయస్సార్సీపీ ప్రభుత్వం మీద బురదజల్లడమే ధ్యేయంగా, తెలుగుదేశం పార్టీకి లాభం చేకూర్చి చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా రాష్ట్రం అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాల అడ్డా, ఎన్నికల తరుణంలో రాష్ట్రంలోకి భారీగా డ్రగ్స్ అంటూ భజన పత్రిక వరుస పెట్టి అసత్య కథనాలు రాసిందని అన్నారు. 2019లో వైయస్సార్సీపీ అధికారంలోకి వచ్చాక గిరిజన ప్రాంతాల్లో గంజాయి సాగు చేస్తున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చి గంజాయిని నిర్మూలించి ప్రత్యామ్నాయంగా ఇతర పంటలను సాగుచేసుకునేందుకు ప్రభుత్వం సహాయం చేసిందని, అంతకుముందెన్నడూ లేనివిధంగా గంజాయి సాగును అరికట్టగలిగిగామని అన్నారు. ఇప్పుడే కాదు గతంలో 2014–19 మధ్య టీడీపీ ప్రభుత్వంలో విశాఖ గంజాయికి అడ్డాగా మారిందని ఆనాడు మంత్రులుగా ఉన్న గంటా, అయ్యన్నపాత్రుడే స్వయంగా చెప్పారని అన్నారు.



# పోలీసు జాగిలం 'జిక్కి' మృతి

## అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పోలీసు శాఖలో 7 సంవత్సరాలపాటు విశేష సేవలందించిన పోలీసు జాగిలం 'జిక్కి' అనారోగ్యంతో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచింది. 'జిక్కి' మృతి పట్ల అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సంతాపం వ్యక్తం చేసి, అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఆదేశించారు. ఈ మేరకు ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు నేతృత్వంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు రామకృష్ణ, అరవింద్ కిషోర్, మన్మథరావు, రమణమూర్తి, సంజీవరావు, ఆర్ఎస్ఐలు, పోలీస్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది, ఏఆర్ పోలీసు సిబ్బంది 'జిక్కి' భౌతికకాయానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జోడుగుల్లుపాలెం స్మశాన వాటికలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. 'జిక్కి' బెల్జియం మెలనాయిస్ జాతికి చెందినది. 2018లో విజయవాడ 6వ బెటాలియన్ డాగ్ స్క్వాడ్ శిక్షణ కేంద్రంలో ఏ.ఆర్.పి.సి. 174, జె.యూ.ఎం.వి.ప్రసాద్ ఆధ్వర్యంలో ట్రాకర్‌గా శిక్షణ పొందింది. వాసన ఆధారంగా గల్లంతైనవారి సొత్తులు, నిందితుల తాలూకు ఆధారాలను గుర్తించడంలో 'జిక్కి' అద్భుత ప్రతిభ కనబర్చింది. లా అండ్ ఆర్డర్ కేసుల దర్యాప్తులో, చెక్‌పోస్టు తనిఖీలలో, స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం సందర్భాలలో నిర్వహించే పోలీసు పరేడ్‌లో 'జిక్కి' పాల్గొని, తన విన్యాసాలతో అందరి ప్రశంసలు పొందింది. అత్యుత్తమ సేవలందించి, తన వృత్తిపరమైన నైపుణ్యంతో పోలీసు విభాగంలో గుర్తింపు సాధించింది. సేవలో ఉన్నంతకాలం పోలీసు శాఖకు విశిష్ట సేవలందించిన 'జిక్కి'కి జిల్లా పోలీసులు, పోలీసు శాఖ తరపున ఘన నివాళులు అర్పించడం జరిగింది.

# కొత్తపాలెంలో భయానక వాతావరణం

## కత్తితో పలువురిపై దాడి -పోలీసుల అదుపులో నిందితులు

గోపాలపట్నం, జూలై 7, ప్రభాతవార్త





రౌడీ మూకలు రెచ్చిపోతున్నారు. చిన్నపాటి తగాదాలకు సైతం కత్తులతో దాడులకు తెగబడుతున్నారు. చిన్న వయసులోనూ వ్యసనాలకు బానిసై స్వైర విహారం చేస్తున్నారు. ఇదే తరహా సంఘటన స్థానిక కొత్తపాలెంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తపాలెం కు చెందిన చందక సూర్య కుమార్ (18)కు అదే ప్రాంతానికి చెందిన సాయి అనే యువకునికి మధ్య ఆదివారం ఉదయం చిన్నపాటి గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో సాయి స్నేహితుడైన సురవరపు రాజేష్ (31) కలుగజేసుకున్నాడు. సూర్య కుమార్‌ను స్వల్పంగా మందలించాడు. ఈ విషయం తెలుసుకున్న సూర్యకుమార్ అన్న సురేంద్ర(20) తన స్నేహితులు శిలపరిశెట్టి అక్షయ్(20), బరిగట్ల సతీష్(25), దాడి లిఖిత్(24), రేసు ఆనంద్(28) లతో కలిసి రాజేష్ పై గొడవకు దిగాడు. అదే సమయంలో అక్కడే ఉన్న రాజేష్ స్నేహితులు సూరికొండ మణికంఠ(25), లంకా రమణ(28)లు కూడా గొడవలో ప్రమేయమయ్యారు. ఈ నేపథ్యంలో సురేంద్ర తన వద్ద ఉన్న కత్తితో దాడికి దిగాడు. విచక్షణారహితంగా రాజేష్ రమణ మణికంఠ లను పొడి చేశాడు. అదే సమయంలో అక్కడే ఉన్న స్థానికుడు అమరపల్లి కనకరాజు(30) ఇరువర్గాలను శాంతింప చేసేందుకు ప్రయత్నించాడు. మద్యం మత్తులో ఉన్న సురేంద్ర సముదాయించేందుకు ప్రయత్నించిన కనకరాజును కూడా కత్తితో తీవ్రంగా గాయపరిచాడు. రెండు వర్గాలకు మధ్య గతంలోనే టెంట్ హౌస్ లో గొడవలు ఉన్నట్లుగా తెలుస్తుంది. కాగా విషయం తెలుసుకున్న గోపాలపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులు సురేంద్ర, సూర్య కుమార్, అక్షయ్, సతీష్, లిఖిత్, ఆనందులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. గాయపడ్డ కనకరాజు మణికంఠ రమణ రాజేష్ లు వైద్య సేవలు అందుకుంటున్నారు.

# చందనగర్‌లో అగ్ని ప్రమాదం

గోపాలపట్నం, జూలై 7, ప్రభాతవార్త



విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించి గృహం పూర్తిస్థాయిలో దగ్ధమైంది. ప్రైవేట్ గా పనులు చేసుకుంటున్న బి రఘు, కళ్యాణ్ దంపతులు చంద్ర నగర్‌లో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. సోమవారం యధావిధిగా వీరిద్దరు విధులకు వెళ్లిపోగా రఘు తల్లి పరమేశ్వరి ఇంట్లోనే ఉంది. కాగా కరెంట్ మీటర్ నుండి వచ్చిన మంటలు ఒక్కసారిగా ఇల్లంతా వ్యాపించాయి. దీంతో ఇంటిలోని సామాగ్రి మొత్తం బూడిద అయిపోయింది. మరిపాలెం నుంచి అగ్నిమాపక సకటం వచ్చినప్పటికే అంతా దగ్ధమైపోయింది. సుమారు పది లక్షల వరకు ఆస్తి నష్టం ఉంటుందని అంచనా.

# కడుపుబ్బ నవ్వించిన 'వినోదాల విందు'

జగదాంబ, జూలై 7, ప్రభాతవార్త



ద్వారకనగర్‌లో గల ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ విశాఖ, హైదరాబాద్ ప్రతి నెల నిర్వహించే "వినోదాల విందులో" భాగంగా ఎంవి సుబ్రహ్మణ్యం, జబర్దస్త్ ప్రకాష్ నిర్వహణలో 'స్థానిక పౌరగ్రంధాలయంలో' సాయంత్రం 6గం 30కు కామెడీ షో నిర్వహించారు. ఇందులో ఎంవి సుబ్రహ్మణ్యం, జబర్దస్త్ ప్రకాష్, డేవిడ్ రాజు, పోర్ట్ శేష. కుమారి, పుష్పమి నాయుడు, రామానుజం, భానుప్రకాష్, సూర్యం, శివకృష్ణ, రాగన్ నాయుడు, నరసింహ రావుల లఘు నాటికలు, సర్కసుపోదాం, స్విమింగ్ పూల్, జామ చెట్టు, తాగుబోతు, కోడి పందాలు, డా. పేషెంట్, డ్రైవర్ జాబ్, ప్రశాంతత, రూ.2000 నోట్, ప్రదర్శించి నవ్వులతో ముంచెత్తారు. ముందుగా శ్రీ వాగ్దేవి నృత్యాలయం, నాయుడు తోట గురువు సౌందర్య సురేష్ శిష్యులు, శ్రీహరి ప్రియా జాహ్నవి, వైద్య, మౌనిక, గిరిష్మా, శాస్త్రీయ నృత్యం చేసి అతిథులు రవి శంకర్, డ్రీం పెట్టలర్స్ ఎడిటర్, నిర్మాత, తిలక్ పట్నాయక్ ఆడిటర్ సనమూర్తి సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ బి.మల్లారెడ్డి, రిటైర్డ్ డిజీఎమ్ స్టీల్ ప్లాంట్ చేతుల మీదుగా కళాకారులు మెమెంటోలు అందుకున్నారు.

# అర్ధరాత్రి పారిశుద్ధ్య పనులను పరిశీలించిన జివిఎంసి కమిషనర్

విశాఖపట్నం, జూలై 7, ప్రభాతవార్త



విశాఖ నగరంలో రాత్రి పూట పారిశుధ్య పనులను మరింత మెరుగు పరచాలని ప్రజారోగ్య అధికారులను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. ఆదివారం అర్ధరాత్రి ఆయన రాత్రి పారిశుధ్య పనుల 7వ ప్యాకేజ్‌లోని సంపత్ వినాయక టెంపుల్ రోడ్డులో అర్ధరాత్రి పారిశుధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాత్రిపూట పారిశుధ్య పనుల విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు, వ్యర్థాలు తరలించే టాటా ఏస్ వాహన డ్రైవర్లు, లోడర్లతో మాట్లాడి వారి పనితీరు, విధుల వివరాలను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. విశాఖ నగర పరిశుభ్రత, సుందరీకరణ దృష్ట్యా రోడ్లపై, ఫుట్ పాత్‌లపై వ్యర్థాలు లేకుండా నిర్ణీత సమయంలో పారిశుధ్య కార్మికులు అలసత్వం వహించ కుండా పరిశుభ్రపరచాలని, రోడ్లపై చెత్త పోగులు లేకుండా ఆయా వ్యర్థాలను ఎప్పటికప్పుడు వెంటనే వాహనాల ద్వారా తరలించే ప్రక్రియ జరపాలని, పరిశుభ్రతా ప్రమాణాలను కల్పిస్తూ పాటించి పారిశుధ్య పనుల పనితీరును మెరుగుపరచాలని, విశాఖ నగర పరిశుభ్రతకు, సుందరీకరణకు కృషి చేసేలా చర్యలు చేపట్టాలని సోమవారం ఉదయం జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి.నరేష్ కుమార్‌కు కమిషనర్ ఆదేశించారు.

# టెలిఫోటో కెమెరా, వైర్‌లెస్ ఛార్జింగ్ రెనో 14 సిరీస్‌ను ప్రారంభించిన ఒప్పో ఇండియా

విశాఖపట్నం, జూలై 7, ప్రభాతవార్త

ఒప్పో ఇండియా రెనో 14 సిరీస్ ను ప్రారంభించింది. ప్రతి ఫీచర్‌లో పనితీరు, శక్తి, ఖచ్చితత్వాన్ని కోరుకునే వినియోగదారులకు పూర్తి స్మార్ట్‌ఫోన్ అనుభవాన్ని అందిస్తుంది. స్మార్ట్‌ఫోన్లు లాస్‌లెస్ 3×5 ఆప్టికల్ జూమ్ 120xవరకు డిజిటల్ జూమ్ అధునాతన ఏఐ ఎడిటింగ్ సాధనాలు, నీటి నిరోధక మన్నికను ప్రతి జీవనశైలికి అనుగుణంగా శక్తివంతమైన ఆల్ రౌండర్‌గా అనుసంధానిస్తాయి. వినియోగదారులు మెరుగైన మొబైల్ అమ్మకాల లో 34,200 నుంచి రెనో14 సిరీస్‌ను నికర ప్రభావవంతమైన ధరగా పొందవచ్చు అని అన్నారు. ఇమేజింగ్ అత్యంత ఏ 1 లక్షణాలు కలిగివున్నాయి. ఏ1 రీకంపోజ్ ఆరేరి ఏ1 ఎడిటర్ 2.0 కింద ఒకే ల్యాంటో ప్రొఫెషనల్ ఫ్రేమింగ్‌ను సూచిస్తుంది. గ్యాలరీ నుంచి ముఖ సమూహాలను నేర్చుకుంటుంది, తప్పిపోయిన వ్యక్తీకరణలను గుర్తించి భర్తీ చేయవచ్చు భారీ బ్యాటరీ, స్మార్ట్ ఫాస్ట్ ఛార్జింగ్ వైర్‌లెస్ ఛార్జింగ్ మద్దతుతో పెద్ద సెమంట్రతన్‌గాల మెరుగైన బ్యాటరీ ని కలిగి వుంది. 10నిమిషా ఛార్జింగ్ తో టాప్ అప్ 13.2 గంటల కాలింగ్ 14గంటల స్వాటిపై వీడియోకాల్ వినియోగం తర్వాత కూడా సామర్థ్యాన్ని నిలుపుకుంటుంది. ధర కూడా మరింత లక్ష్యిత వుందని ఒక ప్రకటనలో తెలిపారు.

# హెచ్‌పిసిఎల్, జివిఎంసి స్వచ్ఛతా పక్షోత్సవాల కార్యక్రమాలను ప్రారంభించిన జీవీఎంసీ కమిషనర్

విశాఖపట్నం, జూలై 7, ప్రభాతవార్త



విశాఖ నగర ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన హెచ్‌పిసిఎల్ విశాఖ రిఫైనరీ , జీవీఎంసీ తో కలసి సంయుక్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతా పక్వాడ (స్వచ్ఛత పక్షోత్సవాలు) కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరై హెచ్పిసిఎల్ విశాఖ రిఫైనరీ ప్రధాన కార్యాలయం వద్ద హెచ్పిసిఎల్ విశాఖ రిఫైనరీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (విఆర్) రమేష్ కృష్ణన్, సీజీఎం -హెచ్ ఆర్ గంటా కిరణ్ కుమార్ లతో కలసి స్వచ్ఛ రథాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ ధ్యేయంగా, స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర గమ్యంగా, స్వచ్ఛ విశాఖ లక్ష్యంగా హెచ్పిసిఎల్ విశాఖ రిఫైనరీ సామాజిక బాధ్యతతో విశాఖ నగర పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వస్తువుల నియంత్రణ,పర్యావరణ పరిరక్షణ, నగర అభివృద్ధికి దిశగా ప్రజల అవగాహన కొరకు జీవీఎంసీతో కలిసి చేపట్టిన జులై 1 నుండి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛతా పక్వాడ కార్యక్రమాలు అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. జీవీఎంసీ నగర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ దిశగా నిత్యం ప్రజలకు అవగాహన, చైతన్య కార్యక్రమాలు చేపడుతూనే ఉంది. సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్న హెచ్పిసిఎల్ విశాఖ రిఫైనరీ అధికారులను అభినందిస్తూ అదే కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీతో మల్కాపురం ప్రాంతాన్ని దత్తత తీసుకొని ఆ ప్రాంతంలో పార్కులు, రోడ్లు, స్ట్రీట్ లైటింగ్, సెంటర్ మీడియన్‌లు, బ్యూటిఫికేషన్ తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు ముందుకు రావాలని, అందుకు సంబంధించిన సాంకేతిక సహకారం జీవీఎంసీ అందిస్తుందని హెచ్పిసిఎల్ అధికారులకు కమిషనర్ తెలిపారు. అలాగే ప్లాస్టిక్ నియంత్రణపై ప్రజల అవగాహన కొరకు గుడ్డ సంచులను హెచ్పిసిఎల్ సరఫరా చేయడం అందరికీ ఆదర్శప్రాయమని, అదే స్ఫూర్తితో మల్కాపురం హెచ్పిసిఎల్ ప్రాంతంలో కానీ ,కాలనీలలో గాని ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా పర్యావరణహితమైన వస్తువులను ప్రజలకు అందుబాటులో లభించేలా ప్రజల అవగాహన కొరకు ఒక శాశ్వతంగా స్టాల్ ను ఏర్పాటు చేయాలని కమిషనర్ సూచించారు. జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డా. ఈ.ఎన్.వి.నరేష్ కుమార్, హెచ్పీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్లు, ఉన్నతాధికారులు, పిఆర్ కన్సల్టెంట్ ఎంకెవిఎల్ నరసింహం (కాళీ), శానిటరీ సూపర్వైజర్ జనార్దన రావు పాల్గొన్నారు.

# రిసోర్స్ పర్సన్స్‌లకు ట్యాబ్‌లను అందించిన నగర మేయర్, జీవీఎంసీ కమిషనర్

విశాఖపట్నం, జూలై 7, ప్రభాతవార్త



ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి చేరవేయాలని మంచి సంకల్పంతో మెప్మా, జీవీఎంసీ ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్‌లకు ట్యాబ్ లను అందించడమైందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌తో కలిసి నేడు 50 మంది ఆర్పీలకు ట్యాబ్‌లను అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజలకు చేరవేసేందుకు రిసోర్స్ పర్సన్స్ ఎంతో కీలకమని, వారు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు పూర్తి వివరాలతో కూడిన ట్యాబ్ లను వారికి అందజేయడం జరుగుతుందన్నారు. నగరంలో రిసోర్స్ పర్సన్స్, ఎస్ హెచ్ జి గ్రూపుల ద్వారా అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం అవుతున్నాయని మేయర్ తెలిపారు. గత ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆర్పీలను తొలగిస్తుందని ప్రచారం చేసిందని, కూటమి ప్రభుత్వం ఆర్పీలను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించే ప్రక్రియ జరపలేదన్నారు . ఇటీవల జరిగిన యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ రికార్డు ఎక్కిందంటే అందులో ఆర్పిల పాత్ర ఎనలేనిదని కొనియాడారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలో 1048 మంది రిసోర్స్ పర్సన్స్ పని చేస్తున్నారని, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) జీవీఎంసీ సంయుక్తంగా 1191 ట్యాబ్ లను రూ. 3.93 కోట్లతో కొనుగోలు చేయడమైనదని తెలిపారు. ఈ ట్యాబులలో లేటెస్ట్ టెక్నాలజీతో ప్రభుత్వ పథకాలన్నీ ఉంటాయని, వీటి ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలను అందించవచ్చునన్నారు. మెప్మా ద్వారా వచ్చే అన్ని పథకాలను ఆన్లైన్లో అప్లోడ్ చేసి అర్హత ఉన్న వారందరికీ అన్ని సేవలు అందించాలన్నారు. అనంతరం సంక్షేమ పథకాలు అందించడంలో, విధుల నిర్వహణలో ప్రత్యేక కార్యాచరణ కనబరిచిన జీవీఎంసీ యుసిడి ప్రాజెక్టు డైరెక్టర్ పి.ఎం. సత్యవేణిని నగర మేయర్, కమిషనర్ అభినందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఏపీడీలు, సిఓలు, డిఎంసి, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# బాలురకు హాస్టల్లో ఉచిత ప్రవేశం

ఆరిలోవ, జూన్ 7, ప్రభాతవార్త



పాత డైరీ ఫారం వద్ద ఇందిరా నగర్‌లో ఉన్న ఆనంద మార్గ చిల్డ్రన్ హోమ్‌లో పేదలు, అనాధ బాలుర ఉచిత ప్రవేశానికి హోమ్ నిర్వాహకులు అవకాశం కల్పిస్తున్నారు. ఆరేళ్ల నుంచి పదేళ్ల లోపు వయసున్న

బాలురకు ఉచితంగా విద్యా వసతి భోజన సౌకర్యం సమకూరుస్తామని చిల్డ్రన్ హోమ్ ఇంచార్జ్ ఆచార్య సౌమ్యానంద అవధూత ప్రకటనలో తెలిపారు. కేవలం విశాఖ జిల్లా కే కాకుండా ఉత్తరాంధ్ర జిల్లాలో ఉన్న అర్హత కలిగిన విద్యార్థు లందరికీ ఈ అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఆసక్తి ఉన్నవారు 8074267791, 9550775518 ఫోన్‌కి సంప్రదించవలసినదిగా కోరారు.

# నేడు మాధవధార కుంచుమాంబ అమ్మవారి పండుగ

మాధవధార, జూన్ 7, ప్రభాతవార్త



మాధవధార గ్రామ ఇలవేల్పులైన కుంచుమాంబ, కొత్త మహాలక్ష్మి, కనక మహాలక్ష్మి అమ్మవార్ల పండుగల మహోత్సవాల్లో భాగంగా మంగళవారం కుంచుమాంబ అమ్మవారి ప్రధాన పండగ అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ మాధవ యువజన సమాజం కమిటీ, గ్రామ పెద్దలు తెలిపారు. సోమవారం అమ్మవారి తొలివేల్పు కార్యక్రమం గ్రామ పూజారులైన కంచరాన వరదరాజులు, జగదీష్, ప్రసాద్లు అమ్మవారి ప్రతిమలను గ్రామపుర వీధుల గుండా ఊరేగించి సదరం పట్టు గుడిలో అమ్మవారిని ఆసీనులు కానిచ్చారు. తెలుగుదేశం వార్డ్ అధ్యక్షులు సనపల వరప్రసాద్ మాట్లాడుతూ విశాఖ ఎంపీ శ్రీ భరత్, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే, పోలీస్ కమిషనర్లకు కమిటీ సభ్యుల సమక్షంలో ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు. లక్షలాది రూపాయలు వేయించి పండగ నిర్వాహనను చేపడుతున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి పండగలో పాల్గొని మొక్కులు చెల్లించడం విశేషం.

# ఘనంగా ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం

గాజువాక, జూన్ 7, ప్రభాతవార్త



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పెదగంట్యాడ ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగ దండోరా జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రావు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశాఖపట్నం జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పేర్ల ఎలేషియా మాదిగ విచ్చేసి డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం మాదిగ దండోరా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని నడపడం పోరాట పటిమకు నిదర్శనం అని అన్నారు. 31వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా కేక్ కట్ చేసి మందకృష్ణ మాదిగకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఎలేషియా మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఉద్యమస్ఫూర్తికి స్పందించిన బిజెపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకి ఆమోదించిందని అన్నారు. 25 రోజుల నుండి ప్రతి గ్రామంలో ప్రచారం చేస్తూ పెదగంట్యాడ జంక్షన్‌లో ఎమ్మార్పీఎస్ ఆవిష్కరణకు విచ్చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి, జీవీఎంసీ డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి, మంత్రి రాజశేఖర్, గంట్యాడ గురుమూర్తి, మారేడుపూడి పరదేశి, గంట్యాడ గోవిందరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పులి రమణారెడ్డి, ఎం ఆర్ పి ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో ఘోర రోడ్డు ప్రమాదం

## ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన కారు -తండ్రి దుర్మరణం.. కుమారుడుకు తీవ్ర గాయాలు -ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖలో మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.. ఆగి ఉన్న లారీని కారు ఢీ కొట్టిన ఘటన ఆనందపురం - తగరపువలస జాతీయ రహదారిపై సోమవారం జరిగింది ఈ ప్రమాదంలో వ్యక్తి మృతి చెందగా, ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి..స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం పార్వతీపురం జియమ్మవలస బొమ్మి అగ్రహారం ప్రాంతానికి చెందిన కరకాల రానుమూర్తి (57),అతని కుమారుడు కరకాల దేవి సంతోష్( 31) ఇద్దరూ కలిసి కారులో విశాఖపట్నం మద్దిలపాలెం అల్లుడు ఇంటికి వెళ్తున్నారు. మార్గం మధ్యలో ఆనందపురం సాధు మఠం వద్దకు వచ్చేసరికి ఆగి ఉన్న లారీ వెనుక భాగంలో వేగంగా వచ్చిన కారు బలంగా ఢీ కొట్టింది. దీంతో కారు నుజ్జు నుజ్జు అయిపోయింది. కార్లు ప్రయాణిస్తున్న రమణమూర్తి అక్కడికక్కడే మృతి చెందాడు. కుమారుడు దేవి సంతోష్ కారు బెలూన్స్ తెరుచుకోవడంతో ప్రాణాపాయం లేకుండా తీవ్ర గాయాలతో బయటపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.. గాయాలైన వ్యక్తిని స్థానిక ఎన్ఆర్ఐ హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం అంబులెన్సులో తరలించారు.. రమణమూర్తి వృత్తిరిత్య ఎల్ఐసి ఏజెంట్‌గా పని చేస్తున్నాడు. అతని భార్య ఏడు సంవత్సరాలు క్రితం మరణించింది.. అతనికి ఇద్దరు సంతానం ఒక కుమార్తె, ఒక కుమారుడు, ఇద్దరికీ వివాహమైంది. ఈ మేరకు సీఐ వాసు నాయుడు ఆధ్వర్యంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో చేనేత కులాల బలోపేతానికి కృషి

గాజువాక, జూలై 7, ప్రభాతవార్త




ఆంధ్రప్రదేశ్‌లో చేనేత కులాల బలోపేతానికి కృషి చేస్తారని ఆంధ్రప్రదేశ్ వీవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పప్పు రాజారావు అన్నారు. అల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాజమండ్రి నగరంలో ఉమా రామలింగేశ్వర స్వామి కళ్యాణ మండపంలో జరిగిన చేనేత కులాల సమావేశంలో పప్పు రాజారావు మాట్లాడుతూ ఫెడరేషన్లో ఉన్నా చేనేత కులాల నాయకులు కుల జనగణన కార్యక్రమం జరపాలని తద్వారా మన జనాభా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి తెలియజేసి ఐక్యతతో హక్కులు సాదించుకోవచ్చు అని అన్నారు. త్వరలో ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ఆంధ్ర ప్రదేశ్ శాఖ అద్వర్యంలో విశాఖపట్నంలో సర్వసభ్య సమావేశం ఏర్పటు చేయడం జరుగుతుందని, అలాగే ఉత్తరాంధ్ర విశాఖపట్నంలో సమావేశం నిర్వహించనున్నామని ఆ సమావేశముకు అఖిల భారత కమిటీ, కోర్ కమిటీ, ఆంధ్రప్రదేశ్ కమిటీ అనుబంధ సంఘాల కమిటీ నాయకులు అందరూ హాజరు అవ్వాలని కోరారు. సమయం తేది త్వరలో తెలియ పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు బండారు ఆనంద్ ప్రసాద్,డా. సమతము మహేష్, గవ్వల శంకర్, రాపోలు జగన్, పప్పు దుర్గా రమేష్, తెలంగాణ ఎఐ డబల్యు అధ్యక్షులు బాసబతిని రాజేశం, గెడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పద్మనాభంలో ఓటర్ల జాబితా సవరణపై బిఎల్‌ఒలకి శిక్షణ

పద్మనాభం, జూలై 8, ప్రభాతవార్త



మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం తహాశీల్దారు కె.ఆనందరావు ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా సవరణపై బి ఎల్ ఒలకి అధికారులు శిక్షణా కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగాబహాజరైన భీమిలి డివిజన ఆర్‌డిఒ సంగీత్ మాదూర్ మాట్లాడుతూ త్వరలో ప్రారంభం కానున్న ఓటర్ల చేర్పులు, తొలగింపులు, మార్పులను క్షేత్రస్థాయిలో పర్యటించి నిభందనలు మేరకు చేయాలని, శిక్షణలో ప్రతి అంశాన్ని గమనించాలని ఆయన అన్నారు. ముందుగా పై అంశాలపై ఎన్నికల డిప్యూటీ తహాశీల్దారు యోగి, పద్మనాభం తహాశీల్దారు ఆనందరావు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

# జివిఎంసి 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో 138 వినతులు

## నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

విశాఖపట్నం, జూలై 7, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జీవీఎంసీలో అన్ని విభాగాలకు కలిపి 138 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని పాత సమావేశ మందిరంలో కమీషనరు కేతన్ గార్గ్‌తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 138 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్‌కు 03, 2వ జోన్‌కు 26, 3వ జోన్‌కు 23, 4వ జోన్‌కు 09, 5వ జోన్‌కు 15, 6వ జోనుకు 14, 7వ జోనుకు 01, 8వ జోన్‌కు 12, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 35 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ అకౌంట్సు విభాగమునకు 08, రెవెన్యూ విభాగమునకు 16, ప్రజారోగ్య విభాగమునకు 13, పట్టణ ప్రణాళిక విభాగమునకు 64, ఇంజినీరింగు విభాగమునకు 24, మొక్కల విభాగమునకు 04, యుసిడి విభాగమునకు 09 కలిపి మొత్తంగా 138 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను ప్రతి రోజు పరిశీలిస్తూ, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో కొన్ని జోనులకు సంబంధించి అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పిస్తున్నారని, అవి పునరావృతం కాకుండాక ఆయా సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనరు డి.వి.రమణమూర్తి, ప్రధాన ఇంజినీరు పల్లమరాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, సిటీ ప్లానరు మీనాకుమారి, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, ఫైనాన్సర్ అడ్వైజర్ మల్లికాంబ, డీసీఆర్ ఎస్. శ్రీనివాసరావు, పర్యవేక్షక ఇంజనీర్లు పి.వి.వి.సత్యనారాయణ రాజు, కె.వి.ఎన్ రవి, కె.శ్రీనివాసరావు, గోవిందరావు, కృష్ణారావు, కార్యనిర్వాహక ఇంజినీరు శ్రీధర్, డిడిహెచ్ ఎం.దామోదర రావు, యుసిడి - ప్రాజెక్ట్ ఆఫీసర్ డి.లక్ష్మి, డిపిఓ విజయశంకర్, సివిఓ డాక్టర్ ఎన్.కిషోర్, ఏసీపీలు తిరుపతిరావు, రామక్రిష్ణ, రామలింగేశ్వర రెడ్డి, వెంకటరావు, ఝాన్సీలక్ష్మి, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, బయాలజిస్ట్ సాంబమూర్తి, ఎస్టేట్ ఆఫీసరు పి.సన్యాసినాయుడు పాల్గొన్నారు.

# జీవీఎంసీ 68వ వార్డ్‌లో బాబు ష్యూరిటీ -మోసం గ్యారంటీ

గాజువాక, జూలై 7, ప్రభాతవార్త



జీవీఎంసీ 68వ వార్డులో కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ ఆధ్వర్యంలో జరిగిన వార్డు విస్తృత స్థాయి సమావేశంలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ వార్డులో ప్రతీ ఇంటికి కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని వివరించాలని కోరారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్, సంద్రాన నూకరాజు, చింతపల్లి ఈశ్వరరావు, జీలకర్ర నాగేంద్ర, వరదాడ చిట్టిబాబు, పోలవరపు శ్రీహరి, గుర్రం త్రినాథ్ పాల్గొన్నారు.

# ఏడువాక ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'

ఆరిలోవ, జూలై 7, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి, యూనిట్ ఇంచార్జ్ ఏడువాక సన్యాసిరావు ఆధ్వర్యంలో స్థానిక 12వ వార్డు నెహ్రూ నగర్, దుర్గా నగర్, కనకదుర్గా నగర్ ఏరియాలలో సోమవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం వచ్చి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా కూటమి ప్రభుత్వం పాలన గురించి ప్రజాభిప్రాయం తెలుసుకొని, అర్హులై ఉండి ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే వాళ్ల పేర్లను మై టిడిపి యాప్ నందు నమోదు చేసి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేట్టు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గదిపాము రవి, మూడడ్ల రమ, దుబాయ్ అప్పారావు,రాజాన శిరీస, బొత్సలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 7/8/2025 12:18 AM Page 1






# రానున్న కాలంలో నక్కపల్లికి మహర్దశ

- అందరూ చూపు నక్కపల్లి వైపే..
రాజకీయాలకతీతంగా అభివృద్ధి
- హోం మంత్రి "అనిత" దేవవరంలో "అనితమ్మ" ఘనస్వాగతం

**నక్కపల్లి, ప్రభాతవార్త**

పాయకరావుపేట నియోజకవర్గంలో నక్కపల్లి మండలానికి రానున్న కాలంలో మహర్దశ పట్టనున్నదని అందరూ చూపులు నక్కపల్లి వైపే ఉన్నాయని, దీనికి ప్రధానమైన కారకులు కూటమి ప్రభుత్వంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు అందించిన సహకారమేనని, ఆ అభివృద్ధి సమయంలో తను ప్రాతినిథ్యం వహించడం సంతోషంగా ఉందని, పాయకరావుపేట నియోజకవర్గం రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయడమే ఏకైక లక్ష్యంతో ముందడుగులు వేస్తున్నానని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. సుపరిపాలన తొలి అడుగులు కార్యక్రమంలో భాగంగా మండలంలోని దేవవరం గ్రామానికి వచ్చిన హోం మంత్రి వంగలపూడి అనిత కు పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు ల నాయకత్వంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ సారథ్యంలో గ్రామ పెద్దలు ఇందుకూరి రవివర్మ, సుధారాజు, కొలిమి సూర్య గణేష్ లతోపాటు పలువురు ఆధ్వర్యంలో, గ్రామస్తులు, మహిళలు అడుగడుగున హారతులతో స్వాగతం పలికారు. గ్రామానికి వచ్చిన ఆమె చేతుల మీదుగా అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించి ఐదుగురు గర్భిణులకు సీమంతం నిర్వహించారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అనిత, ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కరపత్రం ఇచ్చి వివరించారు. ప్రజలతో ముఖాముఖీ సమావేశంలో సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ దేవవరం ప్రజలు అపూర్వంగా స్వాగతం పలికారని, రాజకీయాలకు అతీతంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటున్నామన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని హామీ ఇచ్చారు. పార్టీ ఏర్పాటు అయినప్పటి నుంచి క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్టీ నమ్ముకుని నేటికి కొనసాగి నదేవర సత్యనారాయణ నిజాయితీతో పనిచేస్తున్నందుకే ఆయన్ను పాయకరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమించామని తెలిపారు. దేవవరం గ్రామంలోని అన్ని రోడ్లూ టీడీపీ పాలనలోనే నిర్మించబడ్డాయని, గత ప్రభుత్వంలో ఒక్క రోడ్డు కూడా వేయలేదని గుర్తు చేశారు. జల జీవన్ మిషన్ ద్వారా త్వరలోనే ఇంటింటికీ తాగునీటి కులాయిలు ఏర్పాటు చేస్తామన్నారు. నక్కపల్లిలో మహర్ధశ మొదలైందని, పాయకరావుపేట నియోజకవర్గంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు రానున్నాయని తెలిపారు. గతపాలనలో రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని, ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, హామీలన్నింటిని అమలుచేస్తున్నామన్నారు. ఇది ఇలా ఉండగా గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యక్రమంలో భాగంగా ఒడ్డిమెట్ట గ్రామానికి చెందిన ఎరకమ్మ అనే రైతు కు చెందిన ఎకరా భూమిలో పైల చిరంజీవి ఆధ్వర్యంలో రాష్ట్ర హోంమంత్రి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, తాసిల్దార్ ఆర్. నరసింహామూర్తి, రాష్ట్రపార్టీ నాయకులు వినోద్ రాజు, రాష్ట్ర యువ నాయకుడు గుర్రం రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు అమల కంటి అబద్ధం, చించెలుపు పద్దు, పైలా లింగం నాయుడు, కురందాసు నూకరాజు, గోసల చిన తాతారావు,దార్ల కృష్ణ,వెంకటరమణ, చిరంజీవి ఉన్నారు.





## ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పాయకరావుపేట, జూలై 7, ప్రభాతవార్త**



ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మరియు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 60 వ పుట్టినరోజు వేడుకలు సోమవారం సాయంత్రం పాయకరావుపేటలో ఘనంగా జరిగాయి. ఎమ్మార్పీఎస్ పాయకరావుపేట నియోజకవర్గ ఇంఛార్జి గంపల చినరాజు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి ఈ వేడుకలకు జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు తోట నగేష్ , సిఐ జి అప్పన్న ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ముందుగా పట్టణంలోని వై జంక్షన్ నుంచి మెయిన్ రోడ్డు మీదుగా విఠలమందిర్ థియేటర్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. "మాదిగల పక్షాన వర్ధిల్లాలి", "మంద కృష్ణ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేశారు. డప్పు కళాకారుల వాయిద్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి సందడి చేశారు. అనంతరం బర్త్ డే కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా తోట నగేష్ , సిఐ అప్పన్న మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జాతి కోసం చేసిన ఉద్యమాలు, పోరాటాలను కొనియాడారు. అనంతరం గంపల చినరాజు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తోట నగేష్ , సిఐ అప్పన్నలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ అనకాపల్లి జిల్లా అధికార ప్రతినిధి కొల్లి చిన అప్పారావు, ఎమ్మార్పీఎస్ అనకాపల్లి జిల్లా ఇంఛార్జి పోసపల్లి వెంకట్రావు, జిల్లా అధికార ప్రతినిధి కాకినాడ కనకేశ్వరావు, నియోజకవర్గ మాజీ ఇంఛార్జి సలికే గోవిందరావు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆరుగుల రమేష్ , టౌన్ ప్రెసిడెంట్ ఆరుగుల కొండబాబు, గౌరవ అధ్యక్షుడు గంపల సుబ్బారావు, సీనియర్ నాయకులు సలికే చిన వెంకటరమణ, సలికే అచ్చిరాజు, ముంజులూరి దుర్గాప్రసాద్, గంపల బాబూరావు, డొక్కా అజయ్ బాబు, గంపల రాంబాబు, గాలంకి ఆనంద్, పెద్ద సంఖ్యలో మహిళలు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏ ఎల్ పురంలో ఎమ్ ఆర్ పి ఎస్ జెండా ఆవిష్కరణ

**గొలుగొండ జూలై 7, ప్రభాతవార్త**



ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం ఏఎల్పురంలో జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదినం పురస్కరించుకొని ఏ ఎల్ పురం లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం భారీ ర్యాలీతో నిర్వహించారు. కూడలిలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఎంఆర్పిఎస్ పోరాట ఫలితంలో భాగంగానే ఎస్సీ వర్గీకరణ జరిగిందని ఈ సందర్భంగా ఎంపీపీ గజ్జలపు మణి కుమారి అన్నారు. వర్గీకరణ పూర్తయితే మందకృష్ణ మాదిగ పోరాటం పూర్తి స్థాయిలో విజయం సాధించిందని తెలిపారు. ర్యాలీలో ఎంఆర్పిఎస్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏ ఎల్ పురం కూడలి నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



సముద్రంలో వేటకు వెళ్లి మృతి చెందిన చోడపల్లి ఎర్రయ్య కుటుంబానికి మత్స్యకార నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పాయకరావుపేట నియోజకవర్గం చోడపల్లి శ్రీనివాస్, పెద్ద తీనార్ల ఎంపిటిసి మెరుగు నాగేశ్వరరావు, చిత్రయాచారి జిఎం. తిరుమల నాగేశ్వరరావు, చాపల దేవుడు, ఒసిపల్లి శీను, ఉమ్మిడి అప్పారావుల చేతుల మీదుగా పదివేలు నగదు వంట సామాగ్రి అందజేశారు.

## అక్రమ కల్తీమద్యం పై సీఐడీ దర్యాప్తు జరపాలి

### - జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన దేశం నాయకులు


**అనకాపల్లి, జూలై 7, ప్రభాతవార్త**



పరవాడలో కల్తీ మద్యం తయారీపై లోతైన దర్యాప్తు జరపాలని పరవాడ కు చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం పరవాడ తెలుగు దేశం పార్టీ గ్రామఅధ్యక్షుడు పఠ్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ పరవాడ గ్రామంలో ఆరేళ్లుగా ప్రజల ప్రాణాలు తీస్తున్న కల్తీ మద్యం తయారీ జరుగుతున్న వెలుగులోకి రాలేదని అన్నారు. గ్రామంలో అక్రమంగా బయట రాష్ట్రాల నుంచి మద్యం తయారుచేసే. యంత్రాలను ఖాళీ సీసాలను, లేబుల్స్ ను తీసుకువచ్చి, ఒక ఇంటిని అద్దెకు తీసుకొని గత 6 సంవత్సరాల నుంచి రెక్టిఫైడ్ స్పిరిట్ తో కలిగిన నకిలీ బ్రాండ్లు తయారు చేసి, కోట్లాది రూపాయలు అక్రమ ఆర్జన చేసినట్టు ఆరోపణలు నేపథ్యంలో సిఐడి కి ఈ కేసును అప్పగించాలని స్థానికులు కోరుతున్నారని అన్నారు. ఆరేళ్ళగా ఆక్రమ మద్యం తయారీ వెనుక స్థానిక రాజకీయ పెద్దలు భాగస్వాములుగా ఉన్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయని, గడిచిన ఎన్నికలలో చలామణిలోకొచ్చిన గోవా బ్రాండ్ తయారీ వెనుక స్థానిక రాజకీయ పెద్దల హస్తం ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయని అన్నారు.ఆరేళ్లగా అక్రమ మద్యం వ్యాపారం బెల్ట్ షాపుల ద్వారా సాగించేందుకు అప్పటి రాజకీయ నేతల సహకారానికి ప్రతిగా ఎన్నికలలో నాసిరకం మద్యం ఏరులై పారిందని, కూటమి ప్రభుత్వం నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నన్నప్పటికి దీనిమీద ఆసాంఘిక వ్యక్తులు కూటమి ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమంలో భాగంగా, హానికరమైన మద్యాన్ని తయారుచేస్తూ ప్రజల ప్రాణాల్ని బలికొంటున్నారని అన్నారు. కల్తీ మద్యం తయారుచేసే వ్యక్తులు అందించిన మొత్తాలతో కోట్లు కూడబెట్టిన పెద్దలు భరణికంలో భారీగా భూములు కొనుగోలు చేసినట్లు తెలుస్తోందని అన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై సిఐడి దర్యాప్తుకు డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తున్నామని తెలిపారు.

## శిధిల భవనాలలో 192 కుటుంబాలు

**అనకాపల్లి, జూలై 7, ప్రభాతవార్త**



శిధిలావస్థలో ఉన్న భవనాలలో 192 కుటుంబాలు జీవిస్తున్నాయని, వారిని ఆదుకోవాలంటూ ఏఎంసీ కాలనీవాసులు సోమవారం ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ అనకాపల్లి నియోజకవర్గం కో ఆర్డినేటర్ ఎస్. భాను చందర్ మాట్లాడుతూ అనకాపల్లి 83వ డివిజన్. ఏ.ఎం.సీ కాలనీ సమస్యలను వివరించారు. కాలనీ పరిధిలో గల ఉన్న జీవీఎంసీ ప్రభుత్వ ఫ్లాట్స్ 8 బ్లాక్, ఒక బ్లాక్ కి 24 గడపలు,192 కుటుంబాలు శిధిల భవనాలలో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారని అన్నారు. ఇక్కడ ఎక్కువ శాతం జీవీఎంసీ పారిశుద్ధ కార్మికులు కుటుంబాలు నివసిస్తున్నారని, 2006 సమయంలో తమరు మినిస్టర్ గా ఉన్న సమయంలో ఏ.ఎం.సీ కాలనీ ప్రాంతంలో ఫ్లాట్స్ నిర్మించడం జరిగిందని, ప్రస్తుతం శిధిలమై ఏ టైం లో కూలుతాయోనని భయపడుతున్నారని అన్నారు. ఎప్పటికప్పుడు 8 బ్లాక్ సెప్టిక్ ట్యాంకులు, మొత్తం నిండిపోవడం మంచినీటి సరఫరా (మోటార్స్) అప్పుడప్పుడు పాడైపోవడం సమయంలో జీ.వీ.ఎం.సీ అధికారులకు తెలియజేయగా మీ గృహాలకు ఇంటి పట్టాలు లేని కారణంగా మేము ఎటువంటి చర్యలు తీసుకోలేమని పలుమార్లు తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ కచ్చితంగా రానున్న రోజుల్లో ఉన్నత అధికారులతో సందర్శించి మౌలిక సదుపాయాలన్నీ కల్పించేలా పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

## ఇంటింటికి ప్రభుత్వ పథకాలు

### - 85వ వార్డు ఇంచార్జ్ కార్పొరేటర్ ఇల్లపు ప్రసాద్ ప్రసాదు

**అగనంపూడి, ప్రభాతవార్త**



గడప గడపకు ప్రభుత్వ పథకాలు ప్రజలకి చేర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయము అని ఇల్లపు ప్రసాదు అన్నారు. బీసీ కాలనీ 11వ బుతు పరిధిలో నిర్వహించిన సూపరిపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన మంచి పనులను భవిష్యత్తులో చెయ్యిబోయే పనులను ప్రజలకు వివరించారు. 85 వార్డు బీసీ కాలనీ 11వ బుతు కన్వీనర్ మేడిశెట్టి వెంకటేశ్వరరావు సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ టిడిపి నాయకులు ఎదురు గౌరి నాయుడు, కసిపల్లి శ్రీనివాసరావు ,బండారు చందు రమేష్ ,గజ్జల నూకరాజు టిడిపి మహిళా నాయకురాలు గంతకోరు సత్యవతి మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొన్న ఇంటింటి కార్యక్రమంలో ప్రజల నుండి మంచి స్పందన వచ్చింది.

## 14వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు

**ఎలమంచిలి, జూలై 6, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలోని 14వ వార్డులో సుపరిపాలనలో తొలుగడుగు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గొర్లె నానాజీ క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి సంవత్సర కాలంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి వివరించామని రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జిలు బొద్దపు రమణ, వార్డు అధ్యక్షుడు కరెడ్ల మల్లికార్జున, శ్రీమంతుల శ్రీనివాసరావు సాగర్, హుస్సేన్, కిలాడి అప్పలరాజు, గొర్లె వీరభద్రరావు(బాబురావు), కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూడిక తీత పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి

**ఎలమంచిలి, జులై 7, ప్రభాతవార్త**



పట్టణంలోని పాత జాతీయ రహదారి ప్రక్కనున్న ప్రధాన కాలువలో పూడిక తీత పనులను సోమవారం మున్సిపల్ శానిటేషన్ అధికారి పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పనులను ప్రారంభించారు. రానున్న వర్షాకాలంలో రోడ్లు పైకి నీరు రాకుండా ఉండేందుకు ఈ పూడికతీత పనులను చేపట్టినట్లు తెలిపారు. పూడికతీత పనులను మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి పరిశీలించారు. అనంతరం దుకాణదారులకు పూర్తిస్థాయిలో పలకలు వేయకుండా మాన్ హోల్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ పనులు ఎల్ఐసి ఆఫీసు దగ్గర నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## కొడుకు గుండు కడితే.. అవ్వలతో తల్లి అనిత మాటా మంతి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని దేవవరం గ్రామానికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మంత్రిగా మొట్టమొదటిసారి గ్రామానికి వస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున స్వాగతం పలికేందుకు అటు పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు బారులు తీరారు. పాయకరావుపేట నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణలతోపాటు గ్రామానికి చెందిన అభిమానులు ఇందుకూరి రవి వర్మ, సుధా రాజులతోపాటు పలువురు ఘనంగా స్వాగతం పలికారు. ఆ సందర్భంలో రాష్ట్ర హోం మంత్రి వెంట వచ్చిన తన కుమారుడు నిఖిల్ స్వాగత కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన తప్పేడు గుళ్ళు కార్యక్రమంలో తను కూడా గుండు కట్టి కొంతసేపు ఆడగా ఆ సందర్భంగా నిఖిల్, తల్లి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఎదురుగా ఉన్న అవ్వలు వద్దకు వెళ్లి వారితో కొంతసేపు మాటామంతి కలిపారు. పెన్షన్లు అందుతున్నాయా.. మీ పిల్లలు బాగా చూసుకుంటున్నారా.. మీ పెద్ద కొడుకు చంద్రబాబు నాయు డు సకాలంలో మీకు సహాయం అందజేస్తున్నాడా అంటూ కొంత సేపు మాట్లాడగా.. ఆ.. అవ్వలు సంతోషంతో చంద్రబాబుని ఎప్పటికీ మర్చిపోమంటూ మంత్రి అనితమ్మ ను చూసే భాగ్యం కలిగిందని అంటూ మా ఆయుష్ కూడా నువ్వే పోసుకొని నూరేళ్లపాటు చల్లగా ఉండు తల్లి అని దీవెనలు అంద జేశారు. హోంమంత్రి అనిత అవ్వలుతో ముచ్చట్లు చూసిన ప్రతి ఒక్కరు ఆశ్చర్యానికి లోనయ్యారు.

## స్టీల్ ప్లాంట్‌కు గనులు కేటాయించాలి

### : కేంద్ర మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు

**అగనంపూడి ప్రభాతవార్త**

స్టీల్ ప్లాంట్ నిర్వాసితులకు న్యాయం చేయాలని, స్టీల్ ప్లాంట్ గనులు కేటాయించాలని కేంద్ర మాజీ మంత్రి వడ్డే శోభనాద్రిశ్వరరావు ఉన్నారు. అగనంపూడి పెద్దమడక రామాలయం 16 గ్రామాల నిర్వాసితులు ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అనకాపల్లి ఏర్పాటు చేసే ఉక్కు ఫ్యాక్టరీకి గనులు అడుగుతున్నారు తప్ప, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అన్న విశాఖ స్టీల్ ప్లాంట్ కు గనులు అడగకపోవడం సిగ్గుచేటు అన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటు కర్ణకు అడుగు వేయడం సిగ్గుచేటు అన్నారు. నరేంద్ర నరేంద్ర మోడీ అంబానీ కి 16 లక్షల కోట్ల రుణమాఫీ చేశారని, స్టీల్ ప్లాంట్ ప్యాకేజీ తో సరిపెట్టుకోవడం తగదు అన్నారు. నిర్వాసితులకు న్యాయం చేయకపోతే మిగిలిన ఉక్కు భూములు వారికి అప్పగించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు నిలువు దోపిడీ చేస్తున్నారు. మహదేవ్. భూములు ఇచ్చిన నిర్వాసితులు నిలువు దోపిడీ చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వ మాజీ సలహాదారుడు మహదేవ్ ఆరోపించారు. నిర్వాసితులను రోజురోజుకీ ప్లాంట్లో ఉద్యోగులు తొలగించడం సిగ్గుచేటు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాసితులందరూ ఒక తాటిపైకి వచ్చి పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లీడర్ రమణమూర్తి, మాజీ డిజిపి పూర్ణ చంద్ర రావు. స్థానిక నిర్వాసితులు విందుల చిరు రాజు, గల్లా రామకృష్ణ, మేడిశెట్టి వెంకటేశు, చిన్నారావు, అప్పలరాజు, బల్లపైడి రాజు, నిర్వాసితులు పాల్గొన్నారు.

## క్రబ్స్ కంపెనీ తెరవండి మా కుటుంబాలను ఆదుకోండి

**కసింకోట, జూలై 7, ప్రభాతవార్త**



మండలంలోని తేగాడ క్రేబ్స్ బయో కెమికల్ కంపెనీని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఆపివేసిన సంగతి తెలిసిందే. గత కొన్ని నెలల నుండి తెగాడ లోని క్రెబ్స్ కంపెనీ మూసి వేయడంతో ఆ కంపెనీలో పనిచేసే ఉద్యోగులు రోడ్డున పడ్డారు. ఈ కంపెనీపై ఆధారపడిన ఉద్యోగుల కుటుంబాలు ఆకలితో అలమటిస్తున్నాయి. ఇంత వరకు కంపెనీ తెరుస్తారు ఉద్యోగాలు చేసుకోవచ్చు అనే భ్రమలో ఉద్యోగులు ఉన్నారు. కంపెనీ తెరవకపోవడంతో సోమవారం విశాఖపట్నంలో గల పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జోనల్ కార్యాలయం వద్ద క్రే బ్స్ ఉద్యోగులు శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. కంపెనీ తెరవాలని, వందలాది కుటుంబాలను ఆదుకోవాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులను కోరారు. అనంతరం జోనల్ అధికారి సుదర్శనరావుకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు ఏవి అప్పారావు, కన్నబాబు, అద్దె పల్లి బాబురావు, నూక నాయుడు పాల్గొన్నారు

## తల్లిదండ్రుల విస్తృతస్థాయి సమావేశం జయప్రదం చేయాలి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 10వ తేదీన ప్రభుత్వ రంగ అన్ని విద్యాసంస్థల్లో నిర్వహించే తల్లిదండ్రులు విస్తృతస్థాయి సమావేశాన్ని తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు జయప్రదం చేసేందుకు కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి విజయ పిలుపునిచ్చారు. ఎంఈఓ ఎన్. నరేష్ అధ్యక్షతన సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జూనియర్ కళాశాల అధ్యాపకులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బందితో ఈ విస్తృత స్థాయి సమావేశంపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పాఠశాల తో పాటు కళాశాలలో తల్లిదండ్రులను పెద్ద ఎత్తున భాగస్వాములు చేసి ప్రభుత్వ పాఠశాలల యొక్క ప్రతిష్టను పెంచే విధంగా ప్రభుత్వ పాఠశాలలో మా బిడ్డలను చదివిస్తే ఉన్నతమైన స్థితిలో ఉంటారని ఆలోచనతో ముందడుగు వేసేటట్లు ఈ సమావేశం వేదిక కావాలని అందుకు అందరూ సహకరించాలని కోరారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ విజయకృష్ణ ఈ విస్తృత స్థాయి సమావేశంపై పలు సూచనలు చేశారని, ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా ఉండకూడదని ప్రభుత్వ రంగ విద్యాసంస్థల్లో పండగ వాతావరణం నెలకొనాలని తెలిపారు. తాసిల్దారు ఆర్. నరసింహమూర్తి మాట్లాడుతూ నక్కపల్లి మండలంలో విస్తృతస్థాయి తల్లిదండ్రులకు సమావేశం ప్రభుత్వ విద్యాసంస్థలపై ఒక మంచి సందేశం అందించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ తల్లిదండ్రుల విస్తృతస్థాయి సమావేశాన్ని ఏ విధంగా నిర్వహించాలనే దానిపై సభలో దేవవరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, పలువురు ప్రధానోపాధ్యాయులు జయశ్రీ తదితరులు ఉన్నారు.

## మొక్కలను అందజేసిన కొప్పిశెట్టి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చెట్లు పెంపకం లో రైతులను భాగస్వాములు చేయాలని ఉద్దేశంతో సోమవారం టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా రైతులకు కొబ్బరి మొక్కలను పంపిణీ చేశారు. దేవవరం పంచాయతీ ఒడ్డిమెట్ట గ్రామానికి చెందిన రైతు ఏళ్ల ఎరకమ్మ భూమిలో ఈ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, పైలా చిరంజీవి తోపాటు ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో భాగ్యలక్ష్మి, ఏపీవో ఎరకయ్య ,ఎలమంచిలి కృష్ణ ,ఈసీ కొల్లు రమణాజీ, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ, తదితరులు ఉన్నారు.

## అద్వాన రోడ్డుపై కోర్టులో పిటిషన్ వేసిన న్యాయవాదులు

**చోడవరం, జూలై 7, ప్రభాతవార్త**




ప్రజాప్రయోజనాల దృష్టిలో పెట్టుకొని అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం లో గల బి ఎన్ రోడ్డు ను పునర్నిర్మానం చేపట్టాలని చోడవరం కోర్టులో నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ యాక్ట్ అనుసరించి పలువురు న్యాయవాదులు సోమవారం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అనకాపల్లి నుండి చోడవరం మీదుగా మాడుగుల వెళ్లే బి ఎన్ రహదారి, అనకాపల్లి నర్సీపట్నం రహదారులపై కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ప్రజా ప్రయోజనాలు పై న్యాయవాదులు కే డేవిడ్, ఏ బి భూషణ్ ,బి రాజు కోర్టులో ఈ పిటిషన్ దాఖలు చేసినట్టు విలేకరులకు తెలిపారు.రోడ్డు కాంట్రాక్టర్ కానీ, ప్రభుత్వం కానీ ఈ కేసు పై స్పందించాలని కోరారు.కోర్టు లో కేసు నమోదు నేపథ్యంలో చోడవరం 9 వ అదనపు జడ్జి కె రత్నకుమారి మొత్తం ఏడుగురు అధికారులకు నోటీసులు జారీ చేసినట్టు చెప్పారు. ఇప్పటికే ఈ రోడ్డు వార్తల్లో ఉండటం తో ఈ కేసుపై ప్రజల్లో ఆసక్తి కరం నెలకొన్నది.రోడ్లు పరిస్థితి అధ్వానంగా, మెయింటినెన్స్ లేకపోవడం వల్ల గుంతలు గుంతలు గా మారిపోయింది. ఈ నేపథ్యంలో జిల్లా స్థాయిలో ఉన్న ఏడుగురు ప్రభుత్వ ఉన్నత అధికారులకు కోర్టు నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వ అధికారులు రోడ్లపై పూర్తి వివరణ ఇవ్వాలని కోర్టు ఆదేశించింది.

## విద్యార్థులుకు ఉపాధ్యాయుడు సొంత ఖర్చులుతో ఆటో ఏర్పాటు

**కసింకోట, జూలై 7, ప్రభాతవార్త**

కశింకోట మండలం తాళ్ళ పాలెం నెంబర్ 3 పాఠశాల మూసివేయడం తో బంగారయ్యపేట నెంబర్ 1 పాఠశాల కు తాళ్ళ పాలెం సంత విద్యార్థులు 11 మంది 1 నుండి 5 వ తరగతి చదువు కోసం అపాఠశాల కు కిలోమీటర్ దూరం కావడం తో ప్రధాన ఉపాధ్యాయ లు గాడి శ్రీను వాసరావు విద్యార్థులు కు రోజు ఉదయం, సాయంత్రం ఆటో లో వెళ్లి వచ్చేలా తన సొంత నిధులతో నెలకి 1500 రూపాయలు చొప్పున ఆటో పెట్టి పిల్లలు ను తీసుకొని వెళ్ళందుకు చర్యలు చెపట్టారు ఈ ఆటో ఏర్పాటు చేయడం వల్ల తల్లి దండ్రులు, స్థానికలు ఉపాధ్యాయలు శ్రీను వాసరావు ను అభినందనలు తెలిపారు.




## పథకాలను సభ్యత్వం గల సభ్యులకు వర్తింపజేయాలి

**పాడేరు, జూలై 7, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా పాడేరు శ్రీ మోద ఉమా నీలకంఠేశ్వర ఎలక్ట్రీషియన్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలవారి సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొట్టగుల్లి రామారావు అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర అసోసియేషన్ ప్రవేశపెట్టిన పలు పథకాలను సభ్యత్వం గల సభ్యులకు వర్తింపజేయాలని వివరించారు. కాపర్ వైర్ సంస్థలైనటువంటి వివిధ కంపెనీ వైర్ల యొక్క పరిజ్ఞానానికి సంబంధించిన సర్టిఫికెట్లను సభ్యులకు అందజేసారు. అలాగే లేబర్ ఇన్సూరెన్స్ సంబంధించిన గుర్తింపు కార్డులను సభ్యులకు పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో అరకు వెళ్లి అధ్యక్షులు వంతల గోవిందరావు , హుకుంపేట అధ్యక్షులు పాంగి వెంకటరమణ మూర్తి , అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి సండది దామోదరం ఆధ్వర్యంలో పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

**- రంపచోడవరం ఎమ్మెల్యే ఎమ్మెల్యే, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ యువత.. మఠం. భాస్కర్**

**ఎటపాక, జూలై 7, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం సంక్షమంలో ఉన్న రాష్ట్రాన్ని అహర్నిశలు శ్రమిస్తూ అభివృద్ధి దిశగా నడిపిస్తుందని మిరియాల. శిరీష పేర్కొన్నారు. ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా మండలం లోని ఎటపాక, పోడవరం, నెల్లిపాక, తోటపల్లి సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కూటమి పార్టీ శ్రేణులతో నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ ప్రభుత్వం ఏడాది లో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలు వింటూ, అర్జీలను స్వీకరిస్తూ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇస్తూ గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిరియాల. శిరీష మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం 95శాతం ప్రభుత్వం పథకాలను నిలుపు దల చేస్తే మన కూటమి ప్రభుత్వం రూ. 13వేల కోట్లతో 70పథకాలను పునర్ధించడం జరిగిందన్నారు. రాష్ట్రము లో ఆర్థిక పరిస్థితి చిన్న భిన్నంగా ఉన్నదాన్ని గాడిలో పెట్టేందుకు, ప్రశాంతవాతావరణాన్ని నెలకొల్పడానికి ముఖ్య మంత్రి చంద్రబాబు తనశక్తి యుక్తులను ధార పోస్తున్నారన్నారు. ఎన్నికల్లో హామీలతో పాటు అన్న క్యాంటీన్లు, దీపం పథకం ప్రారంభించామని, రూ. వేలు ఉన్న పెన్షన్ ను రూ. 4 వేలకు పెంచడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ళ కాలంలో 1000పెంచితే మన కూటమి ప్రభుత్వం ఒకేసారి రూ. 1000పెంచి ఇస్తున్నట్లు తెలిపారు.అమ్మ ఒడి పేరుతో 45లక్షల మంది విద్యార్థులకు రూ. 5వేల కోట్లు ఖర్చు చేస్తే, ఈ ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో 67లక్షల మంది పిల్లలకు పదివేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో రెట్టింపు సంక్షేమం చేస్తున్నామని, దాంతో పాటు అభివృద్ధి,ఉద్యోగం, ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా నెల్లిపాక నూతన వైద్యశాలను, తోటపల్లి లో తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,పెద్ద ఎత్తున కూటమి నేతలు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోతుగెడ్డ పశువైద్యాధికారి డాక్టర్ సౌజన్యదేవి

**చింతపల్లి జూలై 7 ప్రభాతవార్త**



మండలంలో లోతుగెడ్డ పశువైద్యాధికారిగా డాక్టర్ మత్స్యరాస సౌజన్యదేవి నియమి తులయ్యారు. తాజా బదిలీల్లో ఇక్కడ ఐదేళ్లు పనిచేసిన పశు వైద్యాధికారి డాక్టర్ దేశగిరి దమయంతిని అనకాపల్లి జిల్లాకు బదిలీకాగా ఆమె స్థానంలో ముంచంగి పుట్టు కిలగడలో పనిచేస్తున్న సౌజన్యదేవిని నియమించారు. ఈమేరకు ఆమె విధు ల్లో చేరారు. ఈసందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గిరిజన ప్రాం త ప్రజలకు అందుబాటులో ఉంటూ పశుసంపదకు మెరుగైన వైద్యసేవలందించేం దుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## నేడు ఉపాధి హామీ మొక్కలు నాటే కార్యక్రమం

**రాజవొమ్మంగి, జూలై 7, ప్రభాతవార్త**

మండలంలో గల 19 పంచాయతీలో ఒక్కొక్క గ్రామంలో ఒక రైతు పోలం లో ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటలో పండ్ల మొక్కలను నాటే కార్యక్రమం మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఏపీ ఓ శ్రీనివాసరావు తెలిపారు. ఎ. బి. కాలనీ, లక్కవరపాడు, మర్రిపాలెం, దుర్గానగర్, ఎర్రంపాడు, చీడిపాలెం, రేవటి పాలెం, కింద్ర,కిర్రాబు, కొండపల్లి, మొల్లిమెట్ల, లాగరాయి, లోదొడ్డి, రాజవొమ్మంగి, శరభవరం, గింజర్తి, బలిజిపాడు, ఒకుర్తి, గ్రామాల్లో జీడిమామిడి, కొబ్బరి మొక్కలను రైతులు పొలాల్లో నాటడం జరుగుతుదన్నారు.

## అన్నదాత సుఖీభవ పథక నమోదు కానివారికి అవకాశం

**రాజవొమ్మంగి, జూలై 7, ప్రభాతవార్త**

అన్నదాత సుఖీభవ పథకంలో పేరు లేని రైతులు ధరకాస్తు చేసుకోవడానికి 13 తేదీ వరకూ అవకాశం ఉన్నట్లు ఏ. ఓ చక్రధర్ తెలిపారు. ఆధార్ కార్డు జిరాక్స్, ఒన్ బి జిరాక్స్ కాపీలను రైతు సేవా కేంద్రంలో సచివాలయ సహాయకులకు ఇచ్చి నమోదు చేసుకోవాలన్నారు.

## 200 మంది యు. టి.ఎఫ్ సభ్యత్వ నమోదు

**రాజవొమ్మంగి, జూలై 7, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యుల కొరకు సభ్యత్వ నమోదు కేంద్రాన్ని ప్రారంభించి సోమవారం కు 200కు పూర్తి అయినట్లు ప్రధాన కార్యదర్శి కానెం శ్రీనివాస్ తెలిపారు. ఆగస్టు 10 తేదీ వరకూ సభ్యులందరూ తమ యొక్క సభ్యత్వాన్ని సభ్యత్వ నమోదు కేంద్రం వద్ద ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటల నుండి నమో దు చేసుకోగలరని యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.వి సుబ్బారావు, కానెం శ్రీనుపిలుపు నివ్వడం జరిగింది. కార్యక్రమంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా, కామ్రే డ్ టి. బొజ్జియ్య, పి. రమణ, బి. వెంకటలక్ష్మి, కె. లోవరాజు, టి.వి.ఎల్.ఎన్.లక్ష్మీ ప్రసన్న,డి. పైడిమల్లి, జి. శ్రీను,కె. సత్య బాబు, పి. రామకృష్ణ, సి. హెచ్. చిట్టిబాబు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**- ఎస్సై సాదిక్ హెచ్చరిక**

**మోతుగూడెం, జూలై 7, ప్రభాతవార్త**

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి కొత్తపల్లి పంచాయతీ వేముల రాయి గ్రామంలో సోమవారం నాడు మోతుగూడెం సబ్ ఇన్స్పెక్టర్ సాదిక్ మరియు సిబ్బంది ఆ గ్రామాలలోని గిరిజనులతో సమావేశం నిర్వహించారు. సారాయి తయారు చేయడం నేరం అని మరియు గంజాయి రవాణా చేయడం పండించడం సేవించడం చేయకూడదని మరియు ఇతర విషయాలపై గ్రామస్థులతో మాట్లాడుతూ వారికి అవగాహన కల్గేలా చర్చించారు. యువత చెడు దారి పట్టకుండా ఉండాలని సూచించారు. అదేవిధంగా గ్రామస్తులకు దుస్తులు పంపిణీ చేసారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తం: కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**పాడేరు,జూలై7, ప్రభాతవార్త:**



గోదావరి, శబరి నదులు ప్రభావిత ప్రాంతాలలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం ఎటపాక, కూనవరం, చింతూరు, వి ఆర్ పురం ఎంపిడి ఓలు, తాహశీల్దారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడారు. వరదలకు ఎటువంటి ప్రాణ నష్టం జరగ కూడదన్నారు. ఇటీవల వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి, శబరి నధులు విస్తృతంగా ప్రవహిస్తున్నాయన్నారు. గోదావరికి ప్రధమ హెచ్చరి, శబరి నదికి మొదటి, రెండవ ప్రమాద హెచ్చరికలు జారీ చేసారని అన్నారు. తాహశీల్దారులు, ఎంపిడి ఓలు ముందస్తు చర్యలు చేపట్టి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు. వరదల పై ప్రజలను అప్రమత్తం చేయాలని స్పష్టం చేసారు. ఈ సమావేశంలో ఎంపిడి ఓలు, తాహశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే ఉచిత రేషన్ సరుకులు అందివ్వాలి

**- అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం**

**అరకు రూరల్, జులై 7, ప్రభాతవార్త**



గిరిజన ప్రాంతంలో డి ఆర్ డిపోల వద్దకు వచ్చి రేషన్ సరుకులు తీసుకోవడం వలన గిరిజనుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గతంలో మాదిరిగానే వాహనాల్లో ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందేలా ప్రభుత్వం స్పందించాలని అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం అన్నారు. సోమవారం తన చాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ డి ఆర్ డిపోల ద్వారా రేషన్ సరుకులు తీసుకునే విధానం వలన అమాయక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ప్రస్తుత సీజన్ లో వర్షాలు విస్తారంగా కురుస్తుండడం వలన వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయని దీనివలన గిరిజన లబ్ధిదారులు మరింత ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మారుమూల ప్రాంతాల పట్టణ ప్రాంతాలకు వెళ్లే సమయంలో గిరిజనులు తీవ్ర అవస్థలు పడుతున్నట్టు తెలియజేశారు. ప్రస్తుత విధానం వలన కొన్నిచోట్ల గిరిజన లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో ఉచిత రేషన్ అందడం లేదని అన్నారు. అలాగే ఉచిత రేషన్ సరుకులు పక్కదోవ పట్టే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో గత వైసిపి పాలనలో అందించిన విధానం ద్వారా వాహనాల్లో సరుకులు ఇంటి వద్దకే పంపించి అందివ్వాలని ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం అన్నారు. ఈ సమావేశంలో అనంతగిరి మండల ఎంపీపీ శెట్టి నేలవేణి, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తులపుట్టు సంతబయలు రోడ్డు వెడల్పు చేయాలి

**- రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డుతో కలెక్టరేట్ వద్ద గిరిజనుడు వినూత్న నిరసన:**

**పాడేరు,జూలై 7, ప్రభాతవార్త**



పాడేరు మండలం గుత్తులపుట్టు పంచాయితీ డబ్బాపుట్టు గ్రామం సంతబయలు రోడ్డు ప్రక్కన ప్రభుత్వ స్థలంలో గిరిజనేతరులు ఇల్లు కట్టి ఇల్లు కొంతమందికి అద్దెకు ఇచ్చారు. అయితే వారపు సంతరోజు రోడ్డు ఇరుకుగా ఉండటంతో ప్రజలు వాహనాలు రాకపోకలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అక్రమంగా నిర్మించుకున్న ఇల్లు తొలగించి రోడ్డు వెడల్పు చేయాలనీ దబ్బాపుట్టు గ్రామానికి చెందిన రంది చిన్నయ్య అప్పటి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు ఫిర్యాదు చేసారు. దీంతో కలెక్టర్ ఆదేశాలు మేరకు పాడేరు రెవెన్యూ అధికారి ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 5/3 ప్రభుత్వం ఆధీనంలో ఉందనీ ఇక్కడ ఇండ్లు నిర్మించారాదని.. అక్రమణ జరిగినవి చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరిక బోర్డు రెవెన్యూ అధికారులు పెట్టారు. అయితే రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డును తొలగించి అక్రమంగా నిర్మాణాలు చేపట్టడానికి కొంతమంది ప్రయత్నిస్తున్నారు. దీంతో సంతరోజు ప్రజలు,వాహనాలు వెళ్ళడానికి ఇరుకుగా ఉందని రోడ్డు వెడల్పు చేయాలనీ కోరుతూ దబ్బపుట్టు గ్రామానికి చెందిన రండి చిన్నయ్య రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు ఎక్కడో పడేసి ఉన్న దానిని చిన్నయ్య భుజాన వేసుకొని అల్లూరి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తీసుకు వచ్చి వినూత్నంగా నిరసన తెలియజేస్తూ.. ఇరుకుగా ఉన్న సంతబయలు రోడ్డు వెడల్పు కు అడ్డంగా ఉన్న ఇళ్లను తొలగించి రోడ్డు వెడల్పు చేసి ప్రజలు,వాహన రాకపోకలు సమస్యలు పరిష్కరించాలని రంది చిన్నయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసారు.

## ప్రగతి పథంలో ఆంధ్రప్రదేశ్: రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**డుంబ్రిగుడ రూరల్, జులై 7, ప్రభాతవార్త**



సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొనగా టీడీపీ నాయకులు గ్రామస్తులు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు అనంతరం ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజలు సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు, ఇళ్ల పట్టాలు వంటి సమస్యలను రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ దృష్టికి తీసుకురాగా తక్షణమే సంబంధిన అధికారులతో స్వయానా ఫోన్ లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ఏడాది పాలనలోనే చేశామని ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం. పింఛన్ రూ. 1000 పెంచడానికి జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు పడితే చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పింఛను రూ. 4000 వేలకు పెంచారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చాం, మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నాం. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ అందజేస్తాం, మెగా డీఎస్సీ తో 13 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేసాం. కానీ జగన్ మోహన్ రెడ్డి గత ఐదేళ్ల పాలనలో కనీసం ఒక్క టీచరు పోస్టు భర్తీ చేసిన పాపాన పోలేదు. చంద్రబాబు అన్న క్యాంటీన్‌తో పేదల ఆకలి తీర్చితే జగన్మోహన్ రెడ్డి అన్న క్యాంటీన్ రద్దు చేసి పేదల కడుపు కొట్టారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లు ప్రారంభించి పేదల ఆకలి తీరుస్తున్నారన్నారు. పి4 తో రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుడుము సుబ్బారావు, అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరారావు, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, మాజీ సర్పంచ్ బోయిన పోతి, అరకు పార్లమెంట్ టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి మండ్యాగురు స్వామి, బూత్ ఇంచార్జి జక్కయ్య క్లస్టర్ ఇంచార్జి రూడి త్రినాధ్, కించుమండ యూనిట్ ఇంచార్జి హరిబారికి నర్సయ్య టీడీపీ నాయకులు గోవింద్ రాము సుమన్ జంపారంగి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ శ్రీధర్ ఆచార్య జన్మదిన వేడుకలు

**పాడేరు,జూలై7, ప్రభాతవార్త**



జిల్లా కేంద్రం స్థానిక గుడివాడ నవజీవన్ ట్రస్టు నిరుపేద పిల్లల సేవా కేంద్రంలో నిర్వాహకులు సద్దు ఆధ్వర్యంలో నవజీవన్ ట్రస్టు వ్యవస్థా పకుడు డాక్టర్ శ్రీధర్ ఆచార్య జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బా రావు, మాజీ జిల్లా చైర్పర్సన్ వంజంగి క్నాతమ్మలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, నిరుపేదలకు నిత్యవసర సరుకులు వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో నిరుపేదలకు నవజీవన్ ట్రస్ట్ చేపడుతున్న సమాజ సేవ కార్యక్రమాలు ఎంతో ఆదర్శవంతమైనదన్నారు. అటువంటి జన్మదిన వేడుకల కు అందరిని భాగస్వాములు చేయడం ఎంతో సంతోషకరమన్నారు, అన్ని వేళలు అందరి దీవెనలు ఆయనకు ప్రసాదించాలని భవిష్యత్తును గిరిజన ప్రాంతంలో ఉన్న ఆదివాసి నిరుపేదలకు నవజీవన్ ట్రస్టు మరింత సేవ కార్యక్రమాలు అందించాలని వారు కోరారు. కార్యక్రమంలో తాంగుల మహేష్, మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్య హై స్కూల్ పిడి సూరిబాబు వృద్ధులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**: వైద్యాధికారి డీకే హిమ బిందు**

**చింతపల్లి జూలై 7 ప్రభాతవార్త**



విద్యార్థులు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తమర్బ విశ్వేశ్వర నాయుడు ఆదేశాల మేరకు దారకొండ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు సాధారణ ఆరోగ్య తనిఖీలను ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ మెగా పేరెంట్స్ టీచర్స్ డే కి ముందుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆరోగ్య తనిఖీలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలు జారీ చేశారని ఆమె తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక ఆరోగ్య తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. వాతావరణంలో కలిగిన మార్పుల వల్ల విద్యార్థులకు జలుబు, దగ్గు, జ్వరం అతిసార తదితర రోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు వర్షంలో తడవరాదని అన్నారు. విద్యార్థులు వ్యాధులకు గురైతే వెంటనే ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయుల సహకారంతో ఆసుపత్రికి వచ్చి మెరుగైన చికిత్స చేయించుకోవాలన్నారు. వ్యాధులపై విద్యార్థులు నిర్లక్ష్యం చేయరాదన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ రాణి, ఏఎన్ఎంఈశ్వరి కృష్ణకుమారి పాల్గొన్నారు.

## పవనన్న.. ప్రాణహాని ఉంది రక్షణ కల్పించండి

## డిప్యూటీ సీఎంకి ఏపీఎస్ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్‌లు విజ్ఞప్తి

**అరకులోయ, జూలై 7, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు, పాడేరు ఘాట్ రోడ్ లో విధులు నిర్వహిస్తున్న ఏపీఎస్ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు మందు బాబులు, నిర్లక్ష్యంగా వ్యవహరించే కొంతమంది వాహన చోదకుల నుండి ప్రాణహాని ఉందని , వారి నుండి తమకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవనన్న రక్షణ కల్పించాలని డ్రైవర్లు, కండక్టర్లు కోరుతున్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఎస్ కోట డిపోకు చెందిన డ్రైవర్లు, కండక్టర్లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తమకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా శృంగవరపు కోట కు చెందిన ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు కె కోటేశ్వరరావు మాట్లాడుతూ పాడేరు, అరకు ఘాట్ రోడ్డులో ఇటీవల కాలంలో డ్రైవర్లు కండక్టర్లపై దాడులు జరుగుతున్నాయని, వాహనాలు నడిపే మందుబాబులు, నిర్లక్ష్యంగా వ్యవహరించే కొంతమంది వాహన చోదకులు తప్పు వారిపై ఉన్నప్పటికీ తమ బస్సులను ఆపి తమ డ్రైవర్లు, కండక్టర్లు పై నోటికి వచ్చినట్లు మాట్లాడి దురుసుగా ప్రవర్తించి, దాడి కూడా చేస్తున్నారని తెలిపారు. దీని పై గిరిజన ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించిన డిప్యూటీ సీఎం తమకు రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాగా మండలంలోని గన్నెల జంక్షన్ వద్ద అరకు నుండి ఎస్ కోట వైపు వెళ్తున్న బస్సును పోలీస్ స్టిక్కర్ అతికించి ఉన్న ఒరిస్సా కి చెందిన వాహనం ఆకస్మికంగా ఆపి డిమ్ము డిప్పు కొట్టలేదన్న కారణం చెప్పి డ్రైవర్, కండక్టర్ పై దాడి చేసి అక్కడి నుండి పరారయ్యారని ఆయన పేరుకున్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఘాట్ రోడ్ లో విధులు నిర్వహించే డ్రైవర్లు, కండక్టర్లకు రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట డిపోకు చెందిన డ్రైవర్లు, కండక్టర్లు ఎల్ ఎం ఎన్ నాయుడు, అప్పడు, ఆర్ హెచ్ ఎన్ బాబు, నాయుడు, గంగరాజు, రావు, కేకే రావు, పిఎస్ నాయుడు పాల్గొన్నారు

## నాలుగేళ్ల కుమార్తెతో సహా పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న తల్లి

**కొయ్యూరు జూలై 7 ప్రభాతవార్త**



ఆ తల్లికి ఏమైందో, ఏమో? ఆమె మనసుకు ఏ గాయమైందో, ఏమో? తెలియదు గాని, నాలుగేళ్ల కుమార్తెతో సహా ఆ తల్లి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడడం స్థానికంగా సంచలనమైంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని రావణాపల్లి పంచాయతీ, రావణాపల్లికి చెందిన మోనిక, తన నాలుగేళ్ల కుమార్తె లాస్యశ్రీ తో సహా ఆదివారం సాయంత్రం పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడగా, గ్రామస్తులు బంధువులు గుర్తించి, వారిరువురిని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించగా కుమార్తె లాస్యశ్రీ అప్పటికే మృతి చెందడంతో, తల్లి మోనికను మరింత ఉన్నత వైద్యం నిమిత్తం విశాఖపట్నం కెజిహెచ్ కు తరలించగా ఆమె అదే రోజు రాత్రి మృతి చెందింది. ఈ ఆత్మహత్యకు పాల్పడడానికి కుటుంబ కలహాలా? లేక మరొక కారణమా? తెలియక స్థానికులు అయోమయం వ్యక్తం చేస్తున్నారు. కాగా మండల కేంద్రమైన రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన మోనిక, రావణాపల్లి ఆశ్రమపాఠశాలలో విద్యనభ్యసిస్తున్న సమయంలోనే అదే గ్రామానికి చెందిన యువకుడిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. కాగా మోనిక కుమార్తెతో సహా ఆత్మహత్యకు పాల్పడడంపై కొయ్యూరు సీఐ పి. వెంకటరమణ నేతృత్వంలో, ఎస్సై కిషోర్ వర్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా కుటుంబ కలహాల మధ్య నాలుగేళ్ల అభం శుభం తెలియని చిన్నారి మృతి చెందడం పట్ల పలువురు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు.

## యాంటీ ర్యాగింగ్‌పై అవగాహనా కార్యక్రమం

**కొయ్యూరు జూలై 7 ప్రభాతవార్త**



మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కమిషనరేట్ ఆఫ్ కొలీజియట్ ఎడ్యు కేషన్ వారి ఆదేశాల మేరకు "యాంటీ ర్యాగింగ్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. వికేటి మహాలక్ష్మి విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమానమే అని సీనియర్, జూనియర్ వంటి బేధాలు ఉండకూడదని విద్యార్థునులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. బి.కృష్ణ, బి.కుమారి, డా. ఎం శ్రీవిద్య, డా. మేరీ పుష్ప, డా. డి. శ్రీనివాసరావు, బి.శేఖర్, జె. భువనేశ్వరి దేవి, సీతా మహాలక్ష్మి, ఎల్ రమణమ్మ, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## సుపరి పాలనలో తొలి అడుగు విజయవంతం

**చింతూరు జులై 6 ప్రభాతవార్త**



ఏ పి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం కోసం మంత్రులు, యం యల్ ఏ లు, నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లోకి వెళ్లి ఏడాది పాలనలో ఏ పి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు,సూపర్ సిక్స్ పథకాలు, తల్లికి వందనం వంటి కార్యక్రమాల గురించి ప్రతి ఇంటికి కి వెళ్లి ప్రజలకు వివరిస్తున్నారు. అది పార్టీ అధినేత ఆదేశం. దాంతో అన్ని గ్రామాల్లో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం లో ఇంటి ఇంటికి టీ డి పి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా రంపచోడవరం యం యల్ ఏ మీరియాల శిరీష దేవి, మఠం విజయ్ భాస్కర్ అదేశాల మేరకు సోమవారం ఛత్తిస్ ఘడ్ సరిహద్దు లను ఆనుకోని ఉన్న చింతూరు మండలంలోని ఏడుగురాళ్లపల్లి, పేగ పంచాయతీ ల పరిధిలోని మారుమూల గ్రామలైన పావురు లంక, డి జగ్గారం, పేగ అల్లిగూడెం,మల్లంపేట,గ్రామాల్లోని బూత్ 31,32,33,34,35 ల్లో టీ డి పి సీనియర్ నాయకులు యం డి జహంగీర్ నేతృత్వంలో ఇంటి ఇంటికి టీ డి పి కార్యక్రమం నిర్వహించారు. ఏ ఇంటికి వెళ్లిన తల్లికి వందం డబ్బులు వచ్చాయని, టీ డి పి పాలన బావుందని, చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు అందించటం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంకు భిన్నంగా పింఛన్ రూ 4000 అందింది అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రములో టీ డి పి నాయకులు సొసైటీ అధ్యక్షులు చిట్టీ బాబు, సల్మాన్ రాజు, ఎస్ కె యం జానీ,అనిగి చంద్రయ్య, మడకం వెంకయ్య, సోడే శ్రీను, మడకం రఘూ, జోగారావు, రఫీ, మోహన్, శ్రీను, కుంజా రమేష్, పొడియం రమేష్, స్వామి, అనిత, కుంజా రఘు, చల్ల వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా "విజయ"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా మత్స్య శాఖ అధికారిని విజయ నియమితులయ్యారు. ఇక్కడ ఇప్పటి వరకు ప్రత్యేక అధికారిగా ఉన్న జిల్లా మత్స్యశాఖ అధికారి ప్రసాదు విజయవాడ బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో విజయ ను నియమించారు. ఈ మేరకు ఆమె బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎండిఓ దెందుకూరు సీతారామరాజు తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, డిటి నారాయణరావు, ఇన్చార్జి ఈవో పిఆర్డి మజ్జి శ్రీనివాసరావు తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.

## జిందాల్ బాధితులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి : వడ్డే శోభనాద్రీశ్వరరావు

**శృంగవరపుకోట, జూలై 7, ప్రభాతవార్త:** జిందాల్ బాధితుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని మాజీమంత్రి,ఏపి రైతు సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ వడ్డే శోభనాదేశ్వరరావు తెలిపారు.మండలంలోని బొడ్డవర ప్రాంతంలో జిందాల్ భూనిర్వాసితులు



సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిర్వహిస్తున్న నిరసనల కార్యక్రమానికి ఆయన మద్దతు తెలిపారు.అనంతరం ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరులతో మాజీమంత్రి వడ్డే మాట్లాడుతూ గత 18ఏళ్ల క్రితం పరిశ్రమ ఏర్పాటు చేస్తామని జిందాల్ సంస్థ రైతుల దగ్గర వేలాది ఎకరాలు తీసుకుని ఇప్పటి వరకు పరిశ్రమ ఏర్పాటు చేయకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు.అంతేకాకుండా జిందాల్ యాజమాన్యం భూనిర్వాసితులకు గతంలో ఇచ్చిన హామీలు ఏఒక్కటి నెరవేర్చకపోవడం అన్యాయమన్నారు. ఎమ్మెల్సీ ఐ.రఘురాజు,లీడర్ పేపర్ యాజమాన్యం రమణమూర్తి,రైతు సంఘం నాయకులు చల్లా జగన్ భూనిర్వాసితులు మద్దతు నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమం పేరుతో సొంత డబ్బా ప్రచారం మానుకోవాలి: వైకాపా నేతలు

**చీపురుపల్లి, జూలై 7, ప్రభాతవార్త:** సంక్షేమ పథకాల అమలు పేరుతో తెలుగుదేశం కూటమి ప్రభుత్వ నాయకులు సొంత డబ్బా కొట్టుకోవడం మానుకోవాలని చీపురుపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హితువపలికారు. చీపురుపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నాడు విలేకరులతో మాట్లాడారు. సంక్షేమ పథకాలను సంపూర్ణంగా అమలు చేయలేక తెలుగుదేశం కూటమి నాయకులు అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. సంక్షేమం అభివృద్ధి అనే పదాలకు కూడా కూటమి నాయకులకు అర్థం తెలియదని, వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అమలు చేసిన పథకాలను కాపీ కొట్టి సొంత పథకాలుగా డబ్బా కొట్టుకుంటున్నారని వారు ఎద్దేవా చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయామములో రాష్ట్రం తో పాటు విజయనగరం జిల్లాలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత వైసీపీకి దక్కుతుందన్నారు. వైఎస్ఆర్



కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఇప్పిలి అనంతం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు, పార్టీ యువజన విభాగం నాయకుడు బెల్లాన వంశీ, ఎంపీటీసీ పతివాడ రాజారావు, పిఎసిఎస్ అధ్యక్షులు రేవల్ల సత్యనారాయణ, గవిడి సురేష్, ప్రచార విభాగం కార్యదర్శి ప్రభాత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సమస్యలున్నా 'సూపర్ సిక్స్' అమలు తథ్యం: రవిశేఖర్

**నెల్లిమర్ల, జూలై 7, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సమస్యలతో ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి తీరుతామని టీడీపీ సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడు సువ్వాడ రవి శేఖర్ అన్నారు. మండలంలోని కొండ గుంపాం, పూతికపేట గ్రామాల్లో సోమవారం నిర్వహించిన సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులతో మాట్లాడారు.



ఆయా గ్రామాల్లో ఈ సందర్భంగా రవిశేఖర్ సూపర్ సిక్స్ పథకాల అమలుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేయగానే సామాజిక పింఛను పెంపుదల చేసిన ఘనత తమ కూటమి ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, మండల ప్రధాన కార్యదర్శి గుర్రైన చక్రధర్, కాళ్ల రాజశేఖర్, పార్టీ నాయకులు పతివాడ పోతునాయుడు, శంకరరావు, మద్దు సూర్యనారాయణ, ఎడ్ల లక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మళ్లీ జగన్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్న ప్రజలు

### -ఎంపీ తనూజరాణి, మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర

**సాలూరు, జూలై 7, ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం సోమవారం మెంటాడవీధి శ్రీ కోదండరామ కళ్యాణ మండపంలో మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అధ్యక్షతన నియోజకవర్గ వైసీపీ విస్తృత సమావేశం నిర్వహించారు. ఎంపీ తనూజరాణి, జిల్లా పరిషత్ చైర్మన్ చిన్నశ్రీను, జిల్లా అధ్యక్షుడు పరీక్షితరాజు ముఖ్య అతిథులుగా హాజరు య్యారు. ఎంపీ తనూజరాణి మాట్లాడుతు వైసీపీ ప్రభుత్వంలో



ప్రజలందరికీ మంచి జరిగిందని అలాగే ఆ పథకాలనే కూటమి సర్కార్ కాపీ కొడుతున్నారన్నారు. మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర, జిల్లా పరిషత్ చైర్మన్ చిన్నశ్రీను,మాట్లాడుతూ ఏడాది గడుస్తున్న చంద్రబాబు ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చకపోవడం ప్రజలను దగా చేస్తున్నారు. అలాగే పార్టీ కోసం అందరూ నిరంతరం కష్టపడి జగన్ ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. రాష్ట్ర ప్రజలు వైసిపి ప్రభుత్వాన్ని మళ్లీ కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. చైర్పర్సన్ ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్ అప్పలనాయుడు, మావుడి రంగునాయుడు, శ్రీనివాస్ నాయుడు,గిరి రఘు,పిరిడి రామకృష్ణ, నియోజకవర్గ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పూడి నుండి కేరింగి బీటీరోడ్డు నిర్మాణం ప్రారంభం

### -రహదారుల నిర్మాణంతో గిరిజన గ్రామాలాభివృద్ధికి నాంది

**పాచిపెంట, జూలై 7, ప్రభాతవార్త:** మారుమూల గిరిజన ఏజెన్సీ గిరిజన గ్రామాలకు రహదారి నిర్మాణం ఎట్టకేలకు ప్రారంభం కావడంతో 20 గ్రామాల గిరిజనులు గిరిజన సంక్షేమ సంధ్యారాణికి ఘన స్వాగతం పలికారు. మండలంలోని కేరంగి పంచాయతీ పూడి గ్రామం నుండి కేరంగి వరకు ఆరు కోట్లు వ్యయముతో నిర్మించిన బీటీ రోడ్డును సోమవారం మంత్రి సంధ్యారాణి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ



గిరిజన గ్రామాలు గిరిజనులు సౌకర్యార్థం రహదారులు నిర్మాణంలో కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని ఆమె అన్నారు. ఈ రోడ్డు నిర్మాణం వలన, పూడికేరంగి, తుమ్మురంగి, అల్లంపాడు తదితర గిరిజన గ్రామాలకు ఈ రహదారి నిర్మాణంతో విద్యతో పాటు వైద్య, అనేక రంగాల్లో గిరిజనులు అభివృద్ధి చెందారని అన్నారు. జడ్పీ వైస్ చైర్మన్ కె.సింహాచలం, ఏఎంసి చైర్మన్ ముఖి సూర్యనారాయణ, మండల టిడిపి అధ్యక్షులు జి.యుగంధర్, తెలుగు యువత కార్యదర్శి కనక బాబు,గిరిజన ఇంజనీరింగ్ శాఖ ఏఈ ఎన్ని చిట్టి, ఎస్ శ్రీనివాసరావు, సర్పంచ్ లచ్చయ్య ఐకు మని రాజు, డిశ సంతోష్, సాలూరు పట్టణ టిడిపి అధ్యక్షులు చిట్టిమండల టిడిపి, సీనియర్ నాయకులు పూసర్ల నర్సింగరావు, ఎంపీటీసీ సభ్యులు పి.ఉమామహేశ్వరావు పాల్గొన్నారు.

## అనాధ విద్యార్థినులకు వికే ట్రస్ట్,క్రేజీబి ఉచిత సైకిల్స్ పంపిణీ

**బాడంగి, జూలై 7, ప్రభాతవార్త:** సోమవారం స్థానిక బాడంగి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో వికే యూనివర్సిల్ ఫ్యామిలీ ఫౌండేషన్ మరియు క్రేజీబి ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు జిల్లాలోగల వివిధ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ విద్యార్థినిలకు ఉచితంగా 5 లక్షల విలువగల 70 సైకిల్స్ స్థానిక ప్రజాప్రతినిధులు జడ్పిటిసి పి.రామారావు, ఎంపీటీసీ డి.శ్రీనివాసరావు, సర్పంచ్ కె.రమేష్, హెచ్ఎమ్ డి.సత్యనారాయణ మరియు వి.కె ట్రస్టు ప్రతినిధి సానా సత్యకుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ



సందర్భంగా వి.కే ట్రస్ట్ ప్రతినిధి మాట్లాడుతూ బాలికా విద్యను ప్రోత్సహించడంలో భాగంగా అమ్మానాన్న లేని విద్యార్థులకు ఆసరాగా వికె ట్రస్టు మరియు క్రేజీబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ సంయుక్తంగా 150 సైకిల్స్ పంపిణీ చేయగా వాటిలో 70 సైకిల్స్ ఈ రోజు బాడంగి లోనూ 40 సైకిల్స్ పార్వతీపురం మన్యం జిల్లాకోసం మరియు 40 సైకిల్స్ టెక్కలిలో పంపిణీ చేయనున్నాము. గతంలో ఇదే పాఠశాల నుండి 30 లక్షల విలువైన 500 సైకిల్స్, 50 మంది విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్స్ అందించడం జరిగింది, ఈ విద్యా సంవత్సరం కూడా మరో 100 మంది మెరిట్ విద్యార్థినిలకు నెలకు 1000 చొప్పున వారి బ్యాంకు ఖాతాకు స్కాలర్షిప్ రూపంలో ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఎంఈఓ రాజేశ్వరి ప్రత్యేక ఉపాధ్యాయురాలు కొల్లి ఈశ్వరరావు,ఇతర ఉపాధ్యాయులు,పాఠశాల స్పోర్ట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు, జిల్లాలో గల వివిధ పాఠశాలల నుంచి వచ్చిన లబ్ధిదారులు, వారి సంరక్షకులు పాల్గొన్నారు.

## రోగాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### పంచాయతీ అధికారులకు సర్పంచ్ సుధారాణి సూచన

**చీపురుపల్లి, జూలై 7, ప్రభాతవార్త:** వర్షాలు కారణంగా అంటు రోగాలు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు ముందస్తుగా తీసుకోవాలని చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి అధికారులకు సూచించారు. చీపురుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్



మంగళగిరి సుధారాణి వారి అధ్యక్షతన గ్రామసభ సోమవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో పలు కీలక అంశాలను సభ్యుల మధ్య చర్చించారు. పంచాయతీ ఈవో యూస్ఫ్ రాణి, బెల్లాన. వంశీకృష్ణ, ఇప్పిలి అనంతం, పతివాద రాజారావు, రెడ్డి కామునాయుడు, గవిడి నాగరాజు, సానిటరి ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, సూపర్వైజర్ రామ్మోహన్, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు పంచాయతీ అధికారులు, సచివాలయ సిబ్బంది గ్రామ క్షేత్రస్థాయి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## సంక్షేమంతో పాటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం: ఎమ్మెల్యే లలితకుమారి

**కొత్తవలస, జూలై 7, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే కాక పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని శృంగవరపుకోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి అన్నారు. ఈ ఏడాది గేర్ మారుస్తున్నామని, సంక్షేమంతో



పాటుగా అభివృద్ధిని కూడా పరుగులు పెట్టిస్తామని ఆమె పేర్కొన్నారు. కొత్తవలస మండలం ముసిరాం గ్రామంలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని సోమవారం ఉదయం విస్తృతంగా నిర్వహించారు. ఏడాది పాలనలో ప్రభుత్వం అమలు చేసిన తల్లికి వందనం, దీపం పథకం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ వంటి అంశాలను, రాబోవు రోజుల్లో చెయ్యబోయే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే లలిత కుమారి ప్రజలకు వివరించారు. మండల పార్టీ అధ్యక్షులు గొరపల్లి రాం, కోళ్ల శ్రీను, రత్నాజీ, బొబ్బిలి అప్పారావు మాస్టర్, సర్పంచ్ అప్పల నాయుడు, స్థానిక ప్రజలు తదితరులు ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే లలిత కుమారితో కలిసి పాల్గొన్నారు.

## కురుపాంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'



**కురుపాం, జూలై 7, ప్రభాతవార్త:** కురుపాం మండల కేంద్రంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. సోమవారం మండల కన్వీనర్ కొండయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ కార్యక్రమంలో ప్రజలకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, కురుపాం మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశుగ్రాసంతోనే పాల దిగుబడి

**కోటబొమ్మాళి, జూలై 7, ప్రభాతవార్త:** నాణ్యమైన పశుగ్రాసాలు పండించి శాస్త్రీయ పద్ధతులలో పశువులకు మేమినట్లయితే అధిక పాల ఉత్పత్తి పెరుగుతుందని టెక్కలి పశుసంవర్థకశాఖ ఏడీ సీహెచ్ నర్సింహులు, కోటబొమ్మాళి పశు వైద్యసహాయ సంచాలకులు డాక్టర్ ఎం.లోక



నాథంలు అన్నారు. సోమవారం పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా మండలంలోగల రేగులపాడు, లక్ష్మీపురం గ్రామాలలో పశువైద్య అధికారి డాక్టర్ ఎల్. కిరణ్కుమార్తో కలిసి పాడిరైతులకు ఆయన అవగాహన కల్పించారు. వెటర్నరీ అసిస్టెంట్ కూటికుప్పల ముకుందరావు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ మీటింగ్ను విజయవంతం చేయండి



**కోటబొమ్మాళి, జూలై 7, ప్రభాతవార్త:** ఈ నెల 10వ తేదీన అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల, కళాశాలల్లో జరగనున్న మోగా పేరెంట్స్ మీటింగ్ను విజయంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి ఆర్.గడ్డెమ్మ అధికారులను సూచించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ అప్పలరాజు, ఎంపీడీవో ఫణీంద్రకుమార్, ఎంఈవో ఎల్వీ ప్రతాప్, ఉపాధి హామీ ఏపీవో జి.హరిప్రసాద్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువును తలపిస్తున్న చలివేంద్రి బీటీ రహదారి

**వీరఘట్టం, జూలై 7, ప్రభాతవార్త:** మండలంలో ఇటీవల ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వీరఘట్టం నుండి చలివేంద్రి గ్రామానికి వెళ్లే ప్రధాన బిటి రహదారి చెరువును తలపించే విధంగా మారడంతో సోమవారం వాహనదారులు నానా ఇబ్బందులకు గురయ్యారు. పొలాల నుండి వర్షపు నీరు పొంగిపొర్లి ప్రధాన రహదారి మీదకు రావడంతో రహదారంతా జలసంద్రంగా మారింది. దీనితో ఇటు వాహనదారులు, అటు పాదచారులు పలు ఇబ్బందులకు గురయ్యారు. అయితే రహదారి ప్రక్కన చాలా వరకు ఆక్రమణలకు గురవడంతో ఈ పరిస్థితి దాపురించింది. దీని కారణంగా ప్రతి ఏడాది ప్రజలు వర్షాకాలంలో నానా అగచాట్లు పడవలసిన పరిస్థితి ఏర్పడింది. రహదారులను



పరిరక్షించవలసిన ఆర్ అండ్ బి అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఈ పరిస్థితికి కారణమైంది అంటూ ప్రజలు బహిరంగంగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు ఈ రహదారిపై ఆక్రమణలు తొలగించి భవిష్యత్తులో ఇటువంటి పరిణామాలు లేకుండా చూడాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## 10న విద్యుత్ వినియోగదారుల సదస్సు

వీరఘట్టం, జూలై 7 ప్రభాతవార్త : స్థానిక విద్యుత్ కేంద్రం సబ్ స్టేషన్ వద్ద ఈనెల 10వ తేదీన ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం ఒంటి గంటన్నర వరకు విద్యుత్ వినియోగదారుల సదస్సును నిర్వహించడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ కె.అనిల్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చైర్పర్సన్ బి.సత్యనారాయణ, సిజిఆర్ఎఫ్ కమిటీ సభ్యులు ఎస్.సుబ్బారావు, ఎన్.మురళి ఆధ్వర్యంలో జరుగుతుందని ఆయన తెలిపారు.

## వైకాపా పంచాయతీరాజ్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎంపీపీ 'గేదెల'

**లక్కవరపుకోట, జూలై 7, ప్రభాతవార్త:** వైసీపీ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎల్.కోట ఎంపీపీ ఆలాగే జిల్లా ఎంపీపీ సంఘం అధ్యక్షుడు గేదెల శ్రీనివాసరావును పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కమిటీలో ప్రధాన కార్యదర్శిగా నియామకమైనట్లు ఎంపీపీ తెలిపారు.



సోమవారం ఎల్.కోటలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తనపై గల నమ్మకంతో జిల్లా పెద్దల సూచనల మేరకు నాకు రాష్ట్రస్థాయి పదవిని వైఎస్ జగన్ అప్పగించారని నాకు ఈ పదవి వచ్చేందుకు సహకరించిన పెద్దలు బొత్స సత్యనారాయణకు, జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, శృంగవరపుకోట మాజీ శాసనసభ్యులు కబడి శ్రీనివాసరావుకు, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ్ కమిటీ అధ్యక్షులు వెన్నపూస రవీంద్రనాథ్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఎల్.కోట మండలం వైసీపీ పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యన్నారాయణ అన్ని గ్రామాల వైసీపీ సర్పంచ్లు, ఎంపీటీసీలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసారు.

## అయ్యప్ప ఆలయానికి విరాళం

**చీపురుపల్లి, జూలై 7, ప్రభాతవార్త:** చీపురుపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీఅయ్యప్ప ఆలయ నిర్మాణం గులివెందల వెంకటరామ్మోహన రావు దంపతులు 50వేల 116 రూపాయలు విరాళంగా ఇచ్చారు. చీపురుపల్లి కొత్తగవిడివీధికి చెందిన గులివిం



దల వెంకట రామమోహరావు రమణి దంపతులు గులివిందల వెంకట రామారావు, తేజోవతిల జ్ఞాపకార్థం 50,116 ట్రస్ట్ సభ్యులు అప్పికొండ ఆదిబాబు, ఎస్.వి. జి.శ్రీనివాసరావు గంట్యాడ విష్ణుమూర్తి, దాసరి రవి దిలీప్ కుమార్ ధనుక,గుడ్ల శ్రీనివాసరావు, నాగు స్వామి,గురుస్వామిలకు అందజేశారు.

## జూనోటిక్ వ్యాధుల నివారణలో పశువైద్య విద్యార్థుల పాత్ర కీలకం

**గరివిడి,జూలై 7, ప్రభాతవార్త:** జూనోటిక్ వ్యాధులు నివారణలో పశువైద్య విద్యార్థులదే కీలక పాత్ర అని, అలాగే జంతువుల నుండి సంక్రమించే వ్యాధులు నివారణపై విద్యార్థులు పట్టు సాధించాలని చీపురుపల్లి



ప్రాంతీయ ఆసుపత్రి సివిల్ సర్జన్ డాక్టర్ ఆర్.కుమార్ అన్నారు.స్థానిక పశువైద్య కళాశాలలో జరిగిన ప్రపంచ జూనోసిస్ దినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఉచిత యాంటీ రేబిస్ వాక్సినేషన్ శిబిరంలో 140 పెంపుడు కుక్కలకు ఉచితంగా వేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కేన శ్రీను, డాక్టర్ దేవి ప్రసాద్, డాక్టర్ నాగమల్లిక,తదితరులు పాల్గొని పలు అంశాలు వివరించారు.

## 9న సీజ్ చేసిన ఆటో బహిరంగ వేలం

**నెల్లిమర్ల, జూలై 7, ప్రభాతవార్త:** స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో 2024లో నమోదు చేసిన ఓ కేసులో సీజ్ చేసిన ఆటోను ఈ నెల 9వ తేదీ ఉదయం 11 గంటలకు నెల్లిమర్ల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వద్ద బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు సిఐ ఎం.వెంకటరావు ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనుటకు ఆసక్తి కలిగిన వ్యక్తులు ఆరోజు ఉదయం 11 గంటలకు స్టేషన్కు హాజరు కావాలని ఆయన సూచించారు. వేలంలో పాల్గొనే వారు వారి యొక్క ఆధార్ కార్డు తమ వెంట తీసుకొని రావలని సీఐ వెంకటరావు సూచించారు.

## అభ్యుదయ పాఠశాలలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన

**బొబ్బిలి, జూలై 7, ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆధ్వర్యంలో,భారతీయ న్యాయ సేవ ఫౌండేషన్ నిర్వహిస్తున్న డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం సంస్థ బొబ్బిలి సెక్రటరీ, అభ్యుదయ స్కూల్స్ ప్రిన్సిపాల్, అభ్యుదయ సేవా సంస్థ ప్రెసిడెంట్, వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ విమెన్ సెల్



జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ చింత శారద ఆధ్వర్యంలో అభ్యుదయ స్కూల్లో బొబ్బిలి డిఎస్పీ భవ్యరెడ్డి, విజయనగరం జిల్లా టాస్క్ఫోర్స్ సిఐ బంగారు పాప, నంబియార్ వేణుగోపాల్ రావు, అభ్యుదయ విద్యాసంస్థల కరెస్పాండంట్ ఎం.కె.నాయుడు పాల్గొని పిల్లలకు డ్రగ్ అబ్యూస్ అవేర్నెస్ ప్రోగ్రాం పై వీడియోస్ ప్లే చేసి, మెసేజ్లు ఇచ్చి, వారితో 'సంకల్పం' ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విజయనగరం వార్త

## పార్వతీపురం మన్యం

## మానవీయ కోణంలో అర్జీలను పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్

**పార్వతీపురం, జూలై 7, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) ద్వారా అందిన అర్జీలను మానవీయ కోణంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ డా. పి.ధర్మచంద్రారెడ్డి, జిల్లా గ్రామీణా



భివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎం.సుధారాణి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమై వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 109 మంది అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించి సమస్యలను సావధానంగా విన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను చిత్తశుద్ధితో 48 గంటల్లోగా పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 'కూటమి' ప్రభుత్వంతోనే అభివృద్ధి: ప్రభుత్వ విప్ జగదేశ్వరి

**కురుపాం, జూలై 7, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదేశ్వరి అన్నారు. సోమవారం కురుపాం నియోజకవర్గం, కురుపాం మండలం, పొడి గ్రామంలో టిడిపి అడహక్ మండల పార్టీ అధ్యక్షులు కె.కొండయ్య ఆధ్వర్యంలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను ఇంటిఇంటికి అందచేస్తూ పథకాలపై



ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలందరు ఆనందం వ్యక్తం చేస్తున్నారనిన్నారు. రాష్ట్ర ప్రజలకు పునర్నిర్మాణ యుగం ప్రారంభమైందని ఆమె అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, మాజీ సర్పంచులు పత్తిక మాసయ్య, మండంగి రంగరావు, నాయకులు ఆరిక తవిటయ్య, సోమేష్, మురళి, చంటి, గంగులు కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## నా సొంత నిధులు రూ.7 లక్షల వరకు ఖర్చు చేశా..

### నియోజకవర్గ పరిధిలో రోడ్ల దుస్థితిపై ప్రజలు ఏకరువు పెడుతున్న దృష్ట్యా ఎమ్మెల్యే స్పందన

**బొబ్బిలి, జూలై 7 ప్రభాతవార్త :** బొబ్బిలి తెర్లాం రోడ్డుపై ప్రజలు పడుతున్న అవస్థలు దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే ఆర్విఎస్కెకె రంగారావు (బేబినాయన) ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నాలుగున్నర కోట్ల రూపాయలు తెర్లాము ఆకులు కట్ట రామభద్రపురం రోడ్లకు నాలుగున్నర కోట్లు రూపాయలు మంజూరు చేశారు. త్వరలో వీటి టెండర్లు పూర్తిచేసి పనులను చేపడతామన్నారు.. ప్రజల కష్టాలే



కాదు ఎమ్మెల్యేగా నాకు కూడా ప్రత్యేక బాధ్యత ఉంది. అసెంబ్లీలో ప్రతిసారి ప్రభుత్వాన్ని నిలదీసి ఈ రోడ్లపై చస్తావించడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని నాకేమీ కోపం లేదు. వారి ఆవేదనే నా యొక్క ఆవేదనని ఆయన వివరణ ఇచ్చారు. ఈ రోడ్లలో ప్రయాణం చేయడం క్షణం క్షణం భయం భయంగా ఉందని ప్రజలు ఆరోపించడంపై నిజాయితీ ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఇకనైనా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతీసుకుని రోడ్లపై దృష్టి సాధించాలని పలువురు వాహనదారులు అంటున్నారు.

## హామీలు అమలయ్యేదాకా ప్రభుత్వాన్ని వదిలే ప్రసక్తి లేదు

### -జిల్లా వైకాపా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు

**గజపతినగరం, జూలై 7, ప్రభాతవార్త:** గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు చంద్రబాబు నాయుడును వదిలే ప్రసక్తే లేదని వైకాపా జిల్లా పార్టీ అధ్యక్షులు జిల్లా పరిషత్ చైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఉద్ఘాటించారు. స్థానిక బెల్లాన కన్వెన్షన్ హాల్లో సోమవారం గజపతినగరం నియోజకవర్గ వైకాపా విస్తృత సమావేశం బొత్స అప్పల నరసయ్య ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన చిన్న శ్రీను మాట్లాడుతూ ప్రతి ఎన్నికలలో ఆచరణ సాధ్యం కానీ హామీలు



ఇవ్వడం, అందలం ఎక్కడం, ఆ తర్వాత ఆ హామీలను తుంగలో తొక్కడం చంద్రబాబుకు పరిపాటిగా మారిందన్నారు. మోసపూరిత హామీలు, వెన్నుపోటులు చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలు అమలు చేసే వరకు అడుగడుగునా ప్రజల తరఫున చంద్రబాబును నిలదీస్తామని హెచ్చరించారు. 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' పేరిట గ్రామాల్లోకి వెళ్లి ప్రజలకు వివరించి చైతన్య పరుస్తామన్నారు. అలాగే ఈ జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్థాయి మరిచి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య, మాజీ విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు, పిరు బండి జైహింద్ కుమార్, ఐదు మండలాల ఎంపీపీలు, జడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పిటిసిలు, వైకాపా వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ఓబి అవస్థలకు స్వస్తి పలికేదెన్నడు?

### -నత్తనడకగా వంతెన పనులు... దృష్టి సారించని పాలకులు

**చీపురుపల్లి, జూలై 7, ప్రభాతవార్త:** చీపురుపల్లి పట్టణ పరిధిలోని మూడు సంవత్సరాలుగా నిర్మాణం జరుగుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు నత్త నడకగా కొనసాగుతుండడంతో ఆర్ఓబి అవస్థలకు స్వస్తి పలికేది ఎన్నడంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాకముందు నుండి జరుగుతున్న రైల్వే వంతెన పనులు నేటికీ పూర్తి కాకపోవడంతో విజయనగరం పాలకొండ ప్రధాన రహదారిలో నిత్యం ప్రయాణాలు సాగించే ప్రయాణికులు అవస్థలు గురవుతున్నారు. గత మూడేళ్లుగా విశాఖపట్నం విజయనగరం మీదుగా పాలకొండకు ప్రయాణించే ఎక్స్ప్రెస్ సర్వీసులు పూర్తిగా రద్దు కావడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. రైల్వే బ్రిడ్జి నిర్మాణం కొరకు స్ట్రక్చర్ను వంతెనపైన నిలిపినప్పటికీ మిగిలిన పనులు పూర్తిగాకపోవడంతో నిత్యం ఈ రహదారి లో ప్రయాణించే వాహనదారులు



ప్రయాణికులు ఇబ్బందులు గురవుతు న్నారు. ప్రత్యేకించి బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి డైవర్షన్ రహదారులను నిర్మాణం జరపడంలో గుత్తేదారులు త్వరితగతన చర్యలు చేపట్టకపోవడం వలన నిర్మాణపు పనులు నత్తనడకగా జరుగుతున్నట్లు పలు ఆరోపిస్తున్నారు. పాలకులు సైతం బ్రిడ్జి నిర్మాణం పట్ల దృష్టి సారించకపోవడంతో పనులు పూర్తి కావడం లేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు. బ్రిడ్జి నిర్మాణం కారణంగా ఇప్పటికే పాలకొండ విజయనగరం మధ్య తిరిగే ఆర్టీసీ బస్సుల ఆదాయం పూర్తిగా గండి పడినట్లు ఆర్టీసీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు దృష్టి సారించి త్వరితగతన ఈ ఏడాది చివరినాటికి పనులు పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

## జూలై 9న దేశవ్యాప్త సమ్మె పిలుపు: కాకి సురేష్



**రాంభద్రపురం, జూలై 7, ప్రభాతవార్త:** 4 లేబర్ కోడ్లు రద్దుతో పాటు మోటార్ వాహన చట్టం 2021, భారత న్యాయ సంహిత చట్టం 106(1 2) లను రద్దు చేయాలని, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని, వాహన రిజిస్ట్రేషన్, రెన్యువల్, లైసెన్స్ వంటి సేవలన్నీ ఆర్టీవో అధికారులు నిర్వహించాలని, అచ్చుతాపురంలో ఏర్పాటు చేసిన వేదాంత ప్రైవేట్ ఫిట్నెస్ సెంటర్ను రద్దు చేయాలని, పెంచిన త్రైమాసిక ఫీజులు, పెనాల్టీలు టోల్ గ్రీన్ టాక్స్లను ఉపసంహరించుకోవాలని, 10 కోట్ల మంది రవాణా రంగ కార్మికులకు కేరళ తరహాలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో రవాణా రంగ కార్మికులు డ్రైవర్లు, యజమానులు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు కాకి సురేష్ పిలుపునిచ్చారు. సమ్మె ప్రచారంలో భాగంగా రాంభద్రపురంలో ఉన్న ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సమావేశం నిర్వహించి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఆటో డ్రైవర్లను సమ్మెలో పాల్గొనాలని కోరుతూ కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకి సురేష్, మండల నాయకులు బలస శ్రీను, రాంభద్రపురం ఆటో యూనియన్ లీడర్ రాంబార్కి రామకృష్ణ, బారికి గంగరాజు, శ్రీను, సవరాల అప్పారావు, గాడి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త టిమ్స్ హాస్పిటళ్లలో ఆధునిక సాంకేతిక పరికరాలు కొనాలి



## రోగుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఫర్నీచర్ కొనాలి

## ప్రతి వస్తువుకూ వారంటీ ఉండేలా చూడాలి

### టిజిఎంఎస్ఐడిసిపై సమీక్షించిన మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, జూలై 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న టిమ్స్ హాస్పిటల్స్‌తోపాటు వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అత్యాధునిక టెక్నాలజీ ఉన్న మెడికల్, డయాగ్నస్టిక్స్ ఎక్విప్‌మెంట్‌ను కొనుగోలు చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. డాక్టర్లు, సిబ్బంది, పేషంట్ల అవసరాలకు అనుగుణంగా ఫర్నీచర్‌ను కొనుగోలు చేయాలని అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. టిజిఎంఎస్ ఐడిసిపై మంత్రి దామోదర రాజనర్సింహ సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కార్పొరేట్ హాస్పిటల్స్‌లో వినియోగిస్తున్న ఎక్విప్‌మెంట్ ఏమిటో డాక్టర్లను అడిగి తెలుసు కోవాలన్నారు. డాక్టర్లు, సిబ్బంది, పేషెంట్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఫర్నీచర్ కొనుగోలు చేయాలన్నారు. కొత్త హాస్పిటళ్లకు పేషెంట్లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని, ఆ అంచనాలకు తగ్గట్టుగా ఫర్నీచర్, ఎక్విప్‌మెంట్ సరిపడా ఉండాలన్నారు. కొనే ప్రతి వస్తువుకూ వారంటీ ఉండాలని, మెయింటనెన్స్ విషయంలో సప్లయర్లను బాధ్యులుగా చేయాలన్నారు. ఒక్క వస్తువు కూడా రిపేర్‌లో, నిరుపయోగంగా ఉండే పరిస్థితి ఉండకూడదన్నారు.
ప్రభుత్వ దవాఖానలో మెడిసిన్ సరఫరాపై వివిధ విభాగాల హెచ్‌వోడీ లను మంత్రి వివరాలు అడిగారు. అవసరమైన అన్ని మెడిసిన్స్ అందుబాటులో ఉన్నాయా? లేవా అని డీఎంఈ, వైద్యవిధాన పరిషత్ కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధుల కాలం కావడంతో పేషెంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుందని, అందుకు అనుగుణంగా మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని మంత్రి ఆదేశించారు. సెంట్రల్ మెడిసినల్ స్టోర్లలో కనీసం 3 నెలలకు సరిపడా మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని టిజిఎంఎస్ఐడిసి అధికారులకు మంత్రి సూచించారు.
ప్రతి పీహెచ్‌సీలోనూ టెస్టులు అవసరమైన పేషెంట్ల నుంచి సాంపిల్స్ సేకరించాలని, 24 గంటల లోపల రిపోర్టులు అందజేయాలని మంత్రి ఆదేశించారు. గతేడాది కొత్తగా ప్రతి జిల్లాలోనూ మెడిసినల్ స్టోర్లను ఏర్పాటు చేశామని, ఆయా స్టోర్లకు పర్మినెంట్ బిల్డింగ్స్ నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు కేటాయించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. అన్ని జిల్లాల్లో బిల్డింగుల నిర్మాణాన్ని ప్రారంభించి, త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మెడికల్ కాలేజీలు అన్నింటిలోనూ సీటీ స్కాన్ మిషన్లను అందుబాటులోకి తీసుకొచ్చామని, అలాగే అవసరమైన చోట ఎంఆర్ఐ యంత్రాల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించామని మంత్రి తెలిపారు.

**వెల్‌నెస్ సెంటర్ల తనిఖీలు..**

వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు వెల్‌నెస్ సెంటర్లలో ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్‌తోపాటు ఇతర ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. వెల్‌నెస్ సెంటర్లపై వస్తున్న వార్తల విషయంలో అధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు.




# పదేళ్లలో బాగుపడింది నలుగురే

## ఫామ్‌హౌస్‌కు రోడ్లు వేసుకున్న కెసిఆర్

## జుక్కల్ అభివృద్ధిని విస్మరించారు..

### మంత్రి కోమటిరెడ్డి నిశిత విమర్శ

**హైదరాబాద్, జూలై 7, ప్రభాతవార్త:** వెనుకబడిన జుక్కల్ అభివృద్ధి చెందితేనే అభివృద్ధికి నిజమైన అర్థం అని ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. జుక్కల్ నియోజకవర్గంలో సోమవారం రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. ఫామ్ హౌజ్‌కు రోడ్డు వేసుకొని జుక్కల్ వంటి వెనుకబడిన ప్రాంతంను కెసిఆర్ విస్మరించారని వెంకటరెడ్డి నిందించారు. మద్దెలచెరువు పిట్లం రోడ్, తిమ్మనగర్ వద్ద 4.86 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన హై లెవల్ బిడ్జ్ ను ప్రారంభించిన మంత్రి, బిచ్కుంద నుండి డోంగ్లి వరకు 13.20 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించే రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. స్థానిక ఎమ్మెల్యే లక్ష్మీ కాంత రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. జుక్కల్ లో డైనమిక్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంత రావు ఉన్నాడని, ఇప్పుడు అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ఆయనకు తోడుగా ఉంటానని నాకు ఇప్పుడు జుక్కల్ బాధ్యత కూడా తోడయిందని తెలిపారు. గత పదేళ్లలో కొడుకు, బిడ్డ, అల్లుడు బాగుపడ్డారు కానీ తెలంగాణ ప్రజలు కాదని గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. తెలంగాణ ఇచ్చిన పార్టీ అధికారంలోకి రాకున్నా బాధపడలేదనీ..ఏదైతే ఆశయంతో తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి సాధించుకున్నామో అవి నెరవేరలేదన్నారు. జుక్కల్ నియోజకవర్గంలో 160 కోట్ల రూపాయలతో రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, జుక్కల్ లాంటి వెనుకబడిన నియోజకవర్గం అభివృద్ధి చెందినపుడే నిజమైన అభివృద్ధి జరిగినట్లన్నారు. నిరంతరం మమ్మల్ని విమర్శించే హరీశ్‌రావు వచ్చి జుక్కల్ రోడ్లు చూడాలన్నారు. అంతకు ముందు పిట్లం, బిచ్కుంద లో జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు.

**కామారెడ్డి సమగ్రాభివృద్ధికి పటిష్టచర్యలు : మంత్రి కోమటిరెడ్డి**

కామారెడ్డి జిల్లా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల బోర్డర్ రిమోట్ ఏరియా ఉందని, ఇక్కడ 100 బెడ్ ల ఆసుపత్రికి ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. జాతీయ రహదారి దగ్గర ట్రామా సెంటర్ అవసరం ఉందని , హైవే సమీపంలోని ఆసుపత్రిలో ట్రామా సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. సేంద్రియ వ్యవసాయం పెరిగే విధంగా చూడాలని ఎరువుల వాడకం తగ్గించాలని అప్పుడే భూసారం కాపాడుకోగలుగుతామని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్రాప్ బుకింగ్ పకడ్బందీగా చేయాలని, వాస్తవ పరిస్థితులకు రికార్డులకు చాలా తేడా ఉంటుందని, భవిష్యత్తులో ఇలా జరగడానికి వీలు లేదని అన్నారు. వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ యూనిట్ల పట్ల రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి పేర్కొన్నారు. జిల్లాలో తదుపరి అటవీ భూముల ఆక్రమణ జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులకు ఇబ్బందులు కలిగించ వద్దని అన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, జాయింట్ కలెక్టర్ విక్టర్, జిల్లా అధికారులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# పట్టా ఉన్న భూమి సొంతం కావడం లేదని కలెక్టరేట్‌లో రైతు ఆత్మహత్యాయత్నం

### సత్వరమే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ

**భువనగిరి, జూలై 7 ప్రభాతవార్త :** యేళ్ల తరబండ నుంచి తన భూ సమస్యలను పరిష్కరించడం లేదంటూ ఓ రైతు ఏకంగా ప్రజావాణి కార్యక్రమంలో తన గోడును వెల్లబోసుకుంటూ ఏకంగా ఒంటిపై పెట్రోల్ పోసుకున్న సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లాలో కల కల సృష్టించింది . వివరాల్లోకి వెళితే యాప్రాల్ గ్రామానికి చెందిన రైతు తడకలపల్లి ఆజిరెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 345లో మూడు గుంటలు, సర్వేనెంబర్ 346లో ఎకరం 32 గుంటల భూమిని చీమల లింగం అనే వ్యక్తి నుంచి ఖరీదు చేసుకొని మే 9 ,2005న డాక్యుమెంట్ నెంబర్ 2226/2005 ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని బొమ్మలరామ్నార తాసిల్దార్ కార్యాలయంలో అమెండ్మెంట్ నెంబర్ 47/200708 ద్వారా పట్టా మార్పిడి చేసుకున్నారు .అందుకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలను సైతం పొందారు. తాను 2011వరకు పహాని రికార్డుల్లో సైతం నా పేర రెవెన్యూ అధికారులు నా యొక్క భూముల వివరాలను పొందుపరిచారు. అప్పటినుంచి ఆన్ లైన్ రికార్డుల్లో నా పేరు రావడం లేదంటూ ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని, ఇదే విషయంపై జిల్లా అధికారుల ఫిర్యాదు చేసుసుకున్న నా సమస్య పరిష్కారం నోచుకోవడం లేదంటూ తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ బాటిల్ మూత తీసి సోమవారం కలెక్టరేట్ మందిరములో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారుల సమక్షంలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని గోడు వెళ్లబోసుకునే ప్రయత్నం చేస్తుండడంతో అప్రమత్తమైన పోలీసులు పెట్రోల్ బాటిల్ లాక్కోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు .సమస్య జటిలంగా ఎందుకు మారిందో పూర్తి నివేదిక రూపకంగా తక్షణమే సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు బొమ్మలరామ్నార తాసిల్దార్ ను ఆదేశించారు. సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇవ్వడంతో రైతు ఆగి రెడ్డి ప్రజావాణి కార్యక్రమం నుంచి తిరిగి వెళ్లిపోయారు.

# సంస్థాగత నిర్మాణం కోసం ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జిల నియామకం

**హైదరాబాద్, జూలై 7, ప్రభాతవార్త:** సంస్థాగత నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసేందుకు ఉమ్మడి జిల్లాలవారీగా ఇన్‌చార్జిలను పిసిసి చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్ నియమించారు. పిసిసి చీఫ్, ఎఐసిసి సోమవారం జిల్లా ఇన్‌చార్జిలతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, 10 ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధివిధానాలను మీనాక్షి వెల్లడించారు. త్వరలో గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు కమిటీల నిర్మాణం ఉంటుందని చెప్పారు. వెంటనే రంగంలోకి దిగాలని మీనాక్షి నటరాజన్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను పిసిసి చీఫ్ నియమించిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జిలను ఆయన ప్రకటించారు. ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జిల వివరాలిలా ఉన్నాయి ఖమ్మం- వంశీచంద్‌రెడ్డి, నల్లగొండ-సంపత్‌కుమార్, వరంగల్-అడ్లూరి లక్ష్మణ్, మెదక్-పొన్నం ప్రభాకర్, హైదరాబాద్-జగ్గారెడ్డి, మహబూబ్‌నగర్- కుసుమకుమార్, ఆదిలాబాద్-అనీల్‌యాదవ్, కరీంనగర్-అద్దంకి దయాకర్, నిజా మాబాద్- అజ్మతుల్లా హుస్సేన్, రంగారెడ్డి-శివసేనరెడ్డి నియామకం అయ్యారు.

# కెసిఆర్ అవినీతి నిర్వాకం వల్లే కూలిన మేడిగడ్డ

## సరైన సమయంలో ఎరువు సరఫరా చేసి రైతును ఆదుకొంటాం

### ఎమ్మెల్యే దేవరకద్ర జి.మధుసూదన్‌రెడ్డి

**హైదరాబాద్, జూలై 7, ప్రభాతవార్త:** కెసిఆర్ ప్రభుత్వ అవినీతి నిర్వాకం వలన మేడిగడ్డ కూలిపోయిం దనీ, ఆ బ్యారేజీలో నీళ్లు నిల్వ చేస్తే దిగువన ఉన్న ప్రాంతాల ప్రజల ప్రాణాలకు పొంచి ఉందని ఎన్‌డిఎస్‌ఏ తేల్చి చెప్పినదని



ఎమ్మెల్యే జి.మధు సూదన్‌రెడ్డి తెలిపారు. సోమవారం సిఎల్‌పి మీడియా సెంటర్‌లో ఆయన మాట్లాడుతూ హరీశ్‌రావు సూచనలు కాదు ఎన్‌డిఎస్‌ఎ సూచ నలను తమ ప్రభుత్వం పాటిస్తోంది. కొత్త బిచ్చ గాడు పొద్దెరగడన్నట్లు హరీశ్ రావు మాట్లా డుతున్నాడని దుయ్య బట్టారు. కన్నెపల్లి, కల్వకుర్తి పంప్‌హౌస్‌లు మీరు ఓపెన్ చేస్తారా? మేము ఓపెన్ చేయాలా అని హరీశ్‌రావు మాట్లాడు తున్నడనీ మీరు కన్నెపల్లి, కల్వకుర్తి దగ్గరకు వస్తే మీ కాళ్లు విరగ్గొడతారు జాగ్రత్త అని హరీశ్‌రావుకు మధుసూదన్‌రెడ్డి హెచ్చ రించారు. బిఆర్ఎస్ నాయకులు ఎక్కడైనా ప్రాజెక్టుల దగ్గరకు వస్తే తాట తీస్తామని ఆయన అన్నారు. ముచ్చుమర్రి నుంచి ఆంధ్రప్రదేశ్ కృష్ణా నీళ్లు తోడుకుపోతుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు పట్టించుకోలేదని ఆవేదన చెందారు. కేసీఆర్ సర్కార్ చేసిన తప్పిదాల వల్లనే ఆంధ్రప్రదేశ్ కృష్ణా జలాలను అప్పనంగా తీసుకెళ్తోంది..కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్ చేసిన దోపిడీ వల్ల తెలంగాణ 100 యేళ్లు వెనక్కి పోయింది. కెసిఆర్‌ను తెలంగాణ బాపు అంటున్నారు ఫోన్ ట్యాపింగ్ చేసి భార్యాభర్తల జీవితాలు నాశనం చేసిన వ్యక్తి తెలంగాణ బాపు అయితడా అని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు లక్షన్నర కోట్ల అవినీతిలో ప్రధాన కారకుడు కెసిఆర్ కేటిఆర్ వలే పశువులు కూడా ప్రవర్తించవని ఆయన అన్నారు. వాళ్లు చేసిన అవినీతిపై విచారణ జరుగుతుంటే బనకచర్ల అంశాన్ని ముందుకు పెట్టి పక్క దారి పట్టిస్తున్నారు. సిఎం రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పోరాటం చేస్తే బనకచర్లను తాత్కాలికంగా కేంద్రం ఆపిందని వివిరించారు. బనకచర్లకు బిఆర్ఎస్ పార్టీనే మూల కారణమని ఆరోపించారు. రైతులను ఏవిధంగా ఆదుకోవాలో, వాళ్లకు ఎరువులు ఎప్పుడు ఇవ్వాలో రైతు కుటుంబాల నుంచి వచ్చిన తమకు తెలుసు అని ఆయన చెప్పారు.

# డ్వాక్రా గ్రూపు సభ్యులకు శుభవార్త

## మహిళా స్వయం సహాయక బృందాల ప్రమాద బీమా పథకం 2029 వరకు పొడిగింపు

### ఉత్తర్వులు జారీ చేసిన పంచాయతీరాజ్‌శాఖ

**హైదరాబాద్, జూలై 7, ప్రభాతవార్త :** తెలంగాణలోని మహిళా స్వయం సహాయక బృందాలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. వారి ప్రమాద బీమా పథకాన్ని 2029 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రమాదవశాత్తు సభ్యులు మరణిస్తే వారి కుటుంబానికి రూ. 10 లక్షల బీమా పరిహారం అందుతుంది. ఈ పథకం ద్వారా ఇప్పటికే 409 కుటుంబాలకు లబ్ధి చేకూరింది. ఈ వెసులుబాటుతో 1.67 లక్షల మంది కొత్త సభ్యులు బృందాల్లో చేరారు. ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని ఈ నిర్ణయం ద్వారా తెలుస్తోంది. రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక బృందాల(ఎస్‌హెచ్‌జి) సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక శుభవార్త అందించింది. వారికి అందించే ప్రమాద బీమా పథకాన్ని 2029 సంవత్సరం వరకు పొడిగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బీమా పథకం స్త్రీ నిధి ద్వారా అమలు జరుగు తుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే మహిళా స్వయం సహాయక బృందాలకు ఈ ప్రమాద బీమాను అందు బాటులోకి తెచ్చిన విషయం తెలిసిందే. ఈ ప్రమాద బీమా పథకం ప్రకారం.. ఏదైనా ప్రమాదవశాత్తు (ఎస్‌హెచ్‌జి) సభ్యులు మరణిస్తే, వారి కుటుంబానికి రూ. 10 లక్షల బీమా పరిహారం లభిస్తుంది. ఈ పథకం ద్వారా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 409 మంది కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించారు. ప్రభుత్వం అందించిన ఈ వెసులుబాటు, ఆర్థిక భద్రత కారణంగా మహిళలు స్వయం సహాయక బృందాల్లో చేరడానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ఇప్పటివరకు 1.67 లక్షల మంది కొత్త సభ్యులు ఈ బృందాల్లో చేరారు. సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకొని, తెలంగాణ ప్రభుత్వం తాజాగా ప్రమాద బీమా పథకాన్ని మరో నాలుగేళ్ల పాటు పొడిగిస్తూ కొత్త జీవోను విడుదల చేసింది. మహిళా స్వయం సహాయక బృందాలు గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక స్వావలంబనకు, సామాజిక సాధికారతకు కీలకమైన వేదికలు. ఈ బృందాల ద్వారా మహిళలు చిన్న తరహా వ్యాపారాలు ప్రారంభించడంతో పాటుచిన్న తరహా పొదుపును ప్రోత్సహిస్తున్నారు. తద్వారా తమ కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనిస్తున్నారు. అయితే.. అనేక సందర్భాల్లో దురదృష్టవశాత్తు జరిగే ప్రమాదాలు వారి జీవితాలను, వారి కుటుంబాల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తున్నాయి. ఇలాంటి పరిస్థి తుల్లో కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశం తోనే తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. పథకం మహిళా సాధికారతకు, గ్రామీణా భివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందనడంలో సందేహం లేదు. ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు ఇది ఒక పెద్ద ఊరట అని చెప్పవచ్చు. దీని ద్వారా వారికి ఎలాంటి దురదృ ష్టకర సంఘటన జరిగినా.. వారి కుటుంబం ఆర్థిక కష్టాల్లో చిక్కుకోకుండా కొంతమేర రక్షణ లభిస్తుంది.

# కొత్త పరిశోధన మైలురాళ్లను నిర్దేశిస్తున్న యువత

### గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 7, ప్రభాతవార్త :** 'నేటి దేశయువత పరిశోధన, అభివృద్ధి (ఆర్అండ్‌డి)కి సిద్ధంగా కొత్త పరిశోధన మైలురాళ్లను నిర్దేశిస్తున్నారు' అని గవర్నర్, కాకతీయ విశ్వ విద్యాలయ ఛాన్సలర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. సోమవారం విశ్వవిద్యాలయ 23వ స్నాతకోత్సవ సందర్భంగా వివిధ ఫ్యాకల్టీ పీహెచ్‌డీ అభ్యర్థులకు పట్టాలు, వివిధ సబ్జెక్టుల మొదటి ర్యాంక్ పొందిన వారికి గోల్డ్ మెడల్స్‌ను ప్రదానం చేస్తూ విద్యార్థులు, పరిశోధకులు, ఉపాధ్యా యులు, ఆహ్వానితులు, ప్రముఖులను ఉద్దేశించి కాకతీయ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో ప్రసంగించారు. ప్రయోగాశాలకే కాకుండా, జీవితంలో కూడా సేవ చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఉత్తర తెలంగాణలోనే ఒక మహత్తర విద్యాకేంద్రంగా అభివృద్ధి చెందింద న్నారు. న్యాక్ ఎ+ గ్రేడింగ్, 151 - 200 బ్యాండ్ ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్, దేశంలోనే మూడో గ్రీన్ మెట్రిక్, జాతీయ స్థాయిలో ఫార్మసీ కళాశాల 84వ ర్యాంకింగ్ ఇవన్నీ విశేష విజయాలు అని, ఇవన్నీ కేవలం వనరులవల్ల మాత్రమే సాధ్యం కాదు ఉపాధ్యాయులు, పరిశోధకులు, విద్యార్థుల విజన్, పట్టుదలవల్ల సాధ్యమైన



సోమవారం కాకతీయ విశ్వవిద్యాలయ 23వ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

వన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ అన్నట్టు విద్యఅంటే శరీరం, మనస్సు, ఆత్మ అన్నింటిలోనే అత్యుత్తమని వెలికి తీయడమే", జాతీయ విద్యా విధానం 2020 దిశగా ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాల మెరుగుదల దీనికి అనుగుణంగా కృత్రిమా మేధా, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటాసైన్సు, న్యూట్రిషన్ సైన్సు కోర్సులు కాకతీయ యూనివర్సిటీలో ప్రారంభిం చడం అభినందనియం అన్నారు. స్నాతకోత్సవం అంటే ఒక ముగింపుకాదని, ఒక కొత్త ప్రయాణ మని మాజీ రాష్ట్రపతి ఎ.పి.జే. అబ్దుల్ కలాం అన్న మాటలు గుర్తుచేశారు. భారత ప్రధాని సూచించిన క్రిటికల్ థింకింగ్, క్రియేటివిటీ, కొలాబరేషన్, క్యురియాసిటి, కమ్యూనికేషన్ లాంటి నైపుణ్యా లు 21వ శతాబ్దపు దిక్సూ చిలు అన్నారు. ప్రతీగొప్ప నాయకుడు ఒకప్పుడు విద్యార్థి అన్నా రు. ధైర్యంగా ముందుకు సాగాలని, మార్పును ఆమోదించాలని, దయ, నైపుణ్యంతో సేవ చేయాలన్నారు.

**ప్రతి విద్యార్థి జీవితం ఆనందభరితమైన క్షణం: డాక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి**

ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంచాలకులు, శాంతి స్వరూప్ భట్నగర్ అవార్డుగ్రహీత డాక్టర్ డి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ స్నాతకోత్సవం అ నేది ప్రతి విద్యార్థి జీవితం ఆనందభరి తమైన క్షణం అన్నారు. మీ విజయానికి కారణ మైన తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, మిత్రులకు కృతజ్ఞత గా ఉండాలన్నారు. గ్రామీణప్రాంతం, తెలుగు మాధ్యమం అడ్డంకి కాదన్నారు. మన లక్ష్యం ము ఖ్యమని, కేవలం జ్ఞానముంటే సరిపో దని, దాన్నెలా ఉపయోగించుకోవాలో తెలియాలన్నారు.

# నగరంలో విదేశీయులు అక్రమ తిష్ట

### ఇద్దరు నైజీరియన్లు, టాంజనీయా, సూడానీయనీలు అరెస్ట్

**హైదరాబాద్, జూలై 7, ప్రభాతవార్త:** నగరంలో విదేశీయులు అక్రమంగా తిష్టవేసిన నల్గురుని సోమవారం హైదరాబాద్ పోలీసులు గుర్తించారు. వీసా గడువు అయిపోయినా ఉండడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిఘాపెట్టి అరెస్ట్ చేశారు. ఇద్దరు నైజీరియన్లు, టాంజనీయ, సుడానీయాన్ దేశస్తులను అదుపు లోకి తీసుకుని స్వదేశాలకు పంపిస్తున్నట్లు నార్త్‌జోన్ డీసీపీ సురేంద్ర పేర్కొన్నారు. ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నారని, డ్రగ్స్ విక్రయాలపై నిఘాపెట్టడంతో వారు పట్టుబడ్డారు. అయితే కేసు నమోదు చేయకుండా వారిని స్వదేశాలకు పంపిస్తున్నట్లు వివరించారు. బంగ్లాదేశ్‌కి చెందిన మహ్మద్ హాసీబుల్ నాలుగేళ్ల క్రితం ట్రాఫికర్లకు రూ.25వేలు ఇచ్చి పశ్చిమబెంగాలీ మీదుగా భారత్‌లోకి ప్రవేశించాడు. కోల్‌కత్తాలో కరాటే శిక్షకుడిగా పని చేశారు. సోషల్‌మీడియాలో జయచౌదరీ పరిచయం కావడంతో ప్రేమగా మారి వివాహం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం హైదరాబాద్‌లో జుమాటో, స్విగ్గీలో ఫుడ్ డెలివరీ ఏజంట్లుగా పని చేస్తున్నారు. స్థానిక ఏజంట్లు మహ్మద్ ముఖీద్, సాయికిరణ్ రజనీకాంత్ సహాయంతో నార్సింగ్ మున్సిపాలిటిలో ఔట్‌సోర్సింగ్ ఆపరేటర్ సుధీర్‌కుమార్ నకిలీ బర్త్‌డే సర్టిఫికేట్లు పొందారు. దీన్ని ఆధారంగా హాసిబుల్ ఓటరు, ఆధార్‌కార్డుకు దరఖాస్తు చేసుకోగా తన స్నేహితుడు రోహన్‌సాహా, అతని భార్యను ఏడాదిక్రితం మలక్‌పేటకు తీసుకవచ్చి నకిలీ ఆధార్‌కార్డు ఇప్పించాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఆరుగురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి నకిలీ ఆధార్, ఓటరు కార్డులు, బర్త్ సర్టిఫికేట్లు, ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి తాళం



అబ్దుల్లాపూర్‌మెట్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి తాళం వేస్తున్న భవన యజమాని పిట్టల రాజుముదిరాజ్

## 40 నెలలుగా భవన అద్దె బాకీ

### పక్షం రోజుల్లో పూర్తి అద్దె చెల్లించేలా చర్యలు తీసుకుంటానని సబ్‌రిజిస్ట్రార్ హామీ

**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్), జూలై 7, ప్రభాతవార్త :** ప్రైవేటు భవనంలో కొనసాగుతున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి సంబంధించి 40 నెలల అద్దె చెల్లించడం లేదంటూ ఆ భవన యజమాని తాళాలు వేసిన సంఘటన అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు, భవన యజమాని తెలిపిన వివరాల ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కేంద్రంలోని ఓ ప్రైవేటు భవనంలో గత 17 సంవత్సరాల నుంచి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం కొనసాగుతోంది. అయితే గత 40 నెలలుగా ఈ కార్యాలయానికి సంబంధించిన అద్దెను చెల్లించకుండా భవన యజమాని అయిన పిట్టల రాజు ముదిరాజ్‌ను అధికారులు ఇబ్బందులకు గురిచేస్తుండడంతో విసుగు చెందిన ఆయన సోమవారం ఉదయం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి తాళాలు వేశారు. తనకు చెల్లించాల్సిన అద్దె డబ్బులు పూర్తిగా చెల్లించిన తర్వాతే కార్యాలయ తాళాలు తీస్తానని భీష్మించుకు కూర్చున్నాడు. బ్యాంకు రుణం తీసుకుని ఈ భవనాన్ని నిర్మించానని, ప్రతి నెల అద్దె సక్రమంగా వస్తే ఈఎంఐ చెల్లించేందుకు అవకాశం వస్తుందని భావించి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి తన భవనాన్ని అద్దెకు ఇస్తే ప్రతి సారి అద్దె చెల్లించే విషయంలో అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని భవన యజమాని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయ పనివేళల్లో సుమారు గంటన్నర పాటు కార్యాలయానికి తాళం వేయడంతో ఇటు అధికారులు, అటు ప్లాట్ల రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన ప్రజలకు కొంతమేర ఇబ్బందులు ఎదురైంది. దీంతో స్పందించిన స్థానిక సబ్‌రిజిస్ట్రార్ సునితా రాణి వచ్చే 15 రోజుల్లో పూర్తి అద్దె డబ్బులు వచ్చేలా ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీనివ్వడంతో భవన యజమాని కార్యాలయ తాళాలు తీశారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కాగా సబ్ రిజి స్ట్రార్ కార్యాలయానికి తాళాలు వేశారన్న సమా చారం.

# మానవీయకోణంలో భూ సమస్యలకు పరిష్కారం చూపాలి

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, జూలై 7, ప్రభాతవార్త :** పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచిం చారు. సచివాలయంలో సోమవారంనాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై మంత్రిగారు సమావేశం నిర్వహించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో40నుంచి 50 సంవత్సరాల నుంచిసాగుచేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్నచిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జటిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు.




సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు చెన్నయ్య, బూర్గుల వెంకటేశ్వర్లు, బైండ్ల శ్రీనివాస్ తదితరులు

# వర్గీకరణతో విద్య, ఉద్యోగాల్లో మాలలకు తీవ్రనష్టం

## రోస్టర్ విధానాన్ని సవరించి న్యాయం చేయాలి

### మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య

**హైదరాబాద్, జూలై 7, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ ద్వారా మాలలకు జరిగిన అన్యాయంపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందించేందుకు ఈ నెల 11న హైదరాబాద్ లక్డీకాపూల్‌లో జరిగే మాలమహానాడు రాష్ట్రస్థాయి ముఖ్య నాయకుల సమావేశాన్ని జయప్రదం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు సూచనలు పాటించకుండా సరైన ఎంపరికల్ డేటా లేకుండా ప్రభుత్వం చేసిన వర్గీకరణ వల్ల మాలలు విద్య, ఉద్యోగ రంగాలలో తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్లలో ఒక్క ఉద్యో గం కూడా గ్రూప్3కి కేటాయించబడలేదంటే మాలలపై ప్రభుత్వం ఏ స్థాయి లో కుట్ర చేసిందో అర్థమవుతుందని ఈ వర్గీకరణపై న్యాయపోరాటం చేస్తూనే ప్రజా పోరాటాలు చేస్తామన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజ్యాం గం కల్పించిన 15శాతం విద్య, ఉద్యోగ అవకాశాలలో మాలలను ఐదు శాతానికి పరిమితం చేయడంతోపాటు 22, 41వ రోస్టర్ పాయింట్లు కేటాయించడం ద్వారా ఉద్దేశపూర్వకంగా మాలలను అణచివేసే కుట్ర చేసిం దని, మాలల హక్కుల కోసం రాజ్యాంగ రక్షణ కోసం భవిష్యత్ కార్యా చరణ ను రూపొందిస్తామని ఆన్నారు. సమావేశంలో గ్రేటర్ అధ్యక్షులు బైండ్ల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగి ఆనందరావు, నల్లగొండ జిల్లా అధ్యక్షులు లకుమాల మధుబాబు, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.లలిత, మరిపల్లి శ్రీకాంత్, రాజేష్, రాకేష్, శివశంకర్, బాలకృష్ణ, శాలిం రాజు, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గోరింటాకు సులువుగా..



ఆషాఢం వచ్చింది. ఈ మాసమనగానే మనకి గుర్తొచ్చేది గోరింటాకే! ఎర్రగా పండిన చేతులతో అమ్మాయిలు చేసే సందడే వేరు కానీ అందరికీ గోరింటాకు రుబ్బి, పెట్టుకునే ఓపిక, అవకాశం ఉండదు కదా! అలాంటి వారికి సాయపడేలా బోలెడు మార్గాలున్నాయి.

**సులువుగా ఇంజెక్షన్ ...**
కోన్‌తో అందమైన డిజైన్లు వేయడం అందరికీ అంత సులువేమీ కాదు. అలాంటి వారికి ఈ ఇంజెక్షన్లు మేలు. ఒకరకంగా లిక్విడ్ హెన్నా అని చెప్పొచ్చు. కొద్దికొద్దిగా ఒత్తుతూ చేతులపై డిజైన్లు వేయడమే. చిన్న చిన్న మెలికలు, చుక్కలతో మాయ చేసేయొచ్చు అనుకునేవాళ్లు ఈటిని ఎంచుకుంటే సరి. లేదంటే ట్యూబ్స్ సాయమైన తీసుకోవచ్చు. ఇవైతే వంగిపోతాయి. కోన్ పట్టుకోవడానికి



వీలుగా లేదు అన్న బెంగా ఉండదు.
ఇప్పుడు వేడుకేదైనా అరచేతిలో మెసేజ్ ఉండాల్సిందే! పెళ్లి, సీమంతం, పుట్టనరోజు ఏదైనా తగ్గట్టుగా బొమ్మలతో అరచేతిలో అందంగా తీర్చిదిద్దించుకుంటున్నారు. పెట్టేవాళ్లు నిపుణులైతే సరే. లేదంటే ప్రయత్నం వృథా, మనకీ బాధ.



ఇదంతా ఎందుకొచ్చింది అనిపిస్తే 'ఫిగర్' లేదా డిజైన్ స్టెన్సిల్స్‌ని తెచ్చుకుంటే సరి. ఆక్రిలిక్‌వి వస్తున్నాయి. వాటిని ఇంక్‌ప్యాడ్‌కి అద్ది, చేతిమీద గుర్తు వేయడమే. దాని ఆధారంగా కోన్‌తో గీసుకుంటూ వస్తే సరి. కోరుకున్న డిజైన్ చేతులమీద చక్కగా ఇమిడి పోతుంది. గోరింట పెట్టుకుని కడిగేసిన క్షణం నుంచి చేతులు పదే పదే చూసుకుని మురవని అమ్మాయుండదు. ఆ రంగు మీద అంత మనసు పారేసుకుంటాం. ఎంత జాగ్రత్తనైనా పెట్టుకోనీ ఎంతసేపైనా ఉంచుకోని రంగు వెరవక మానదు



కదా! కోన్‌తో పెట్టినవైతే మరీ త్వరగా రంగు పోతుంది. ఎంత వాస్తవం తెలిసినా ఆ సమయంలో మనసుకాస్త బాధపడుతుంది. ఇంకొన్ని రోజులు ఉంటే బాగుణ్ణు అని అనిపిస్తుంది. ఇలాంటప్పుడే మెహందీ ఆయిల్‌సాయం కావాలి. దీన్ని మెహందీలో కలిపి పెట్టుకోవచ్చు. లేదా పెట్టుకున్నాక అద్దినా సరే. గోరింట మంచి రంగు వచ్చేలా చూడటమే కాదు, ఎక్కువ రోజులు నిలిచి ఉండేలానూ చేస్తుందట. □

# మంచుకొండల్లో ఒంటరిగా 24 రోజులు ..




కొంతమంది సోలోగా విహారయాత్రలు చేస్తూ.. అందుకు సంబంధించిన ఫొటోలు. వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం మనం చూస్తూనే ఉంటాం. ఈ కొందరు పలు సాహసాలు కూడా చేస్తారు. అయితే ఇలా సాహసాలు చేయడం వల్ల కలిగే సంతోషం సంగతి అటుంచితే.. కొన్ని సందర్భాల్లో అనుకోని. ప్రమాదాలు ఎదురుకావచ్చు. జార్జియాకు చెందిన టిఫనీ స్లేటన్(28)కి కూడా ఇటీవల ఇలాంటి అనుభవమే ఎదురైంది.
కాలిఫోర్నియా సియెర్రా నెవడా పర్వతాలను సందర్శించడానికి వెళ్లిన ఆమె... ప్రయాణం మొదట్లోనే అనుకోకుండా కొండపై నుంచి జారి లోయలో పడింది. అప్పటినుంచి 24 రోజుల పాటు తీవ్ర ప్రతికూల వాతావరణంలో మగ్గిన ఆమె.. ఎట్టకేలకు బతికి బయటపడింది.
అదెలాగో తెలుసుకుందాం..
స్లేటన్ బహుముఖ ప్రజ్ఞాశాలి ఆమె ఆచారి క్రీడాకారిణిగా రాణించింది. డయాలసిస్ టెక్నీషియన్‌గా వైద్య పరిజ్ఞానం కూడా ఆమెకు ఉంది. అంతేకాదు.. వ్యవసాయ విద్యకు సంబంధించి కోర్సు కూడా పూర్తిచేసింది.

**మూడు రోజులు అనుకుని...**
కాలిఫోర్నియాలోని సియెర్రా నెవడా పర్వతాలపై షేవర్, హంటింగ్టన్ అనే రెండు సరస్సులున్నాయి. సముద్ర మట్టానికి 3500 అడుగుల ఎత్తుపై ఉన్న ఈ సరస్సుల చుట్టూ అందమైన ప్రదేశాలున్నాయి. వీటిని మూడు రోజుల్లో సందర్శించేలా స్లేటన్ ప్లాన్ వేసుకుంది. ఈ క్రమంలోనే ఇటీవలే ఎలక్ట్రిక్ బైక్, రెండు స్లీపింగ్ బ్యాగ్‌లు, టెంట్‌తో పాటు కొన్ని రకాల స్నాక్స్ తీసుకుని బయలుచేరింది. ప్రయాణం మొదట్లోనే అనుకోని ఎదురవడంతో స్లేటన్ కొండ పైనుంచి జారి లోయలో పడింది. దాంతో రెండు గంటల పాటు స్పృహ కోల్పోయింది. ఆ తర్వాత తేరుకున్న ఆమె తన దగ్గర ఉన్న ఓ పరికరంతో మోకాలి గాయానికి అత్యవసర చికిత్స చేసుకుంది. ఆపై ప్రధాన రహదారి చేరుకోవడానికి ప్రయత్నించింది. కాని, అప్పటికే మంచు తుఫాన్ ప్రభావం వల్ల చుట్టుపక్కల మంచు పేరుకుపోవడంతో ఏం చేయాలో ఆమెకు తోచలేదు.

**అవే ఆహారం...** స్లేటన్ తన దగ్గర ఉన్న ఫోన్‌లో ఎమర్జెన్సీ నంబర్(911)కు ఐదుసార్లు ప్రయత్నించింది. అయితే. సిగ్నల్స్ అందకపోవడంతో ఆమె ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. ముందుకు సాగే క్రమంలో ఒకచోట అదృష్టవశాత్తే జీపీఎస్ పనిచేయడంతో జనావాసాలు ఉన్న ప్రాంతాలను అన్వేషించింది. అప్పుడు ఆమెకు 28 కిలోమీటర్ల దూరంలో ఒక లొకేషన్ కనిపించింది. అయితే మంచు తుఫాన్ కావడం వల్ల ఆమె వెంట తెచుకున్న సామగ్రిని మొత్తం కోల్పోయింది. చివరగా ఆమె దగ్గర ఒక లైటర్, చాకుతో పాటుకొన్ని స్నాక్స్ మాత్రమే మిగిలాయి. మొదట ఐదు రోజుల్లోనే ఆమె ఆదిగాహన ఉండడంతో..తానున్న ప్రదేశంలో లభించిన ఉల్లి జాతికి చెందిన 'వైల్డ్ లీక్స్' అనే చెట్ల ఆకులను ఆహారంగా తీసుకోవడం మొదలుపెట్టింది. ఇక తన దగ్గరున్న లైటర్ సహాయంతో మంచుని వేడి చేసుకొని నీళ్లగా మార్చుకొని తాగింది ఇక 'మాంజానిట' మొక్క నుంచి వచ్చే పండ్లు పైన్ నీడిల్స్ మొక్కలోని ఆకులతో ప్రతిరోజూ టీ తయారు చేసుకొని తాగేదట!

**రిసార్ట్ యజమాని రాకతో..**
స్లేటన్ ఆ అపరిచిత ప్రదేశం నుంచి బయటపడడానికి కైసర్ పాస్ అనే రహదారి వెంబడి ప్రయాణించాల్సి వచ్చింది. ఇది అత్యంత ప్రమాదకరమైన వాటిలో ఒకటి. 9వేల అడుగుల ఎత్తు 12 అడుగుల వెడల్పుతో మంచు పేరుకున్న ఈ రహదారిని అతికష్టం మీద దాటిన ఆమె.. వెర్మిలియన్ వ్యాలీ అనే రిసార్ట్‌కి చేరుకుంది. ఈ ప్రాంతంలో తరచుగా వచ్చే మంచు తుపాన్ల కారణంగా ఈ రిసార్ట్‌ను చలికాలం మూసేస్తారట. అయితే ఆ రిసార్ట్ యజమాని.. ఎవరికైనా షెల్టర్ అవసరమైనప్పుడు ఉపయోగించుకునేందుకు వీలుగా క్యాబిన్ డోర్‌ను ఓపెన్ చేసి ఉంచుతారట. అదృష్టవశాత్తూ అక్కడ చలికాలం పూర్తవడంతో రిసార్ట్‌ని తిరిగి ఓపెన్ చేయడానికి ఆ యజమాని అక్కడికి చేరుకోవడంతో అటువైపుగా వస్తున్న స్లేటన్‌ని గమనించాడు. అప్పటికే స్లేటన్ తల్లి దండ్రులు ఆమెపై మిస్సింగ్ కేసు పెట్టారు. దీంతో ఆమె కోసం ఐదు రోజుల పాటు పోలీసులు తీవ్రంగా వెతికారు కూడా ఈ విషయాలపై అవగాహన ఉన్న యజమాని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆమెను ఆసుపత్రికి తరలించారు. గడ్డకట్టుకుపోయే చలి, మంచు తుపాన్ల మధ్య గడిపినా.. డీహైడ్రేషన్, చిన్నపాటి ఆరోగ్య సమస్యలు తప్ప ఆమె పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఇలా 24 రోజుల పాటు తీవ్ర వాతావరణ పరిస్థితులు ఎదుర్కొని.. 13 మంచు తుపాన్లను తట్టుకొని.. ఇటీవలే ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయింది స్లేటన్, తన సాహసల యాత్రకు సంబంధించిన వివరాలను ఇటీవలే మీడియాతో పంచుకోగా ఆమె స్టోరీ బయటి ప్రపంచానికి తెలిసింది. అంతేకాదు.. ఈ 24 రోజుల పాటు సాగిన తన సాహస యాత్ర సినిమా కథకు ఏమాత్రం తీసిపోదని ఆమె చెప్పడం కొసమెరుపు. □

# కస్టర్ పౌడర్



ఇంట్లోనే.. మనందరికీ చాలా ఇష్టమైన వాటిల్లో కస్టర్డ్ ఒకటి. మార్కెట్లో దొరికే కస్టర్డ్ పౌడర్ కస్టర్డ్ చేసుకుంటాం కదా! నిజానికి ఆ పౌడర్ కూడా కొనకుండా ఇంట్లోనే చేసుకోవచ్చు. అందుకు పావు గంట సమయం కూడా పట్టదంటే అతిశయం కాదు. ఏమేం కావాలో, ఎలా చేయాలో చూడండి. కప్పు పంచదార, చెంచా వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, అర కప్పు చొప్పున మొక్కజొన్న పిండి, పాలపొడి, పావు చెంచా ఫుడ్ కలర్ అవసరమౌతాయి. మిక్సీ జార్‌లో పంచదార, మొక్కజొన్న పిండి వేసి.. మెత్తగా గ్రైండ్ చేయాలి. ఏ మాత్రం బరకగా ఉండకూడదు కనుక, జల్లెడ పట్టాలి. అందులో వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, పాలపొడి, ఫుడ్ కలర్ కలిపి.. తడి లేని పొడి సీసాలో భద్రం చేసుకుంటే.. కావాలనుకున్నప్పుడు కస్టర్డ్ చేసుకోవచ్చు. అందులో మామిడి, అరటి, కర్బూజ, ద్రాక్ష.. ఇలా ఆయాకాలాల్లో దొరికే తాజా పండ్ల ముక్కలు కలపాల్సి ఉంటుంది. పండ్లు అందుబాటులో లేకుంటే డ్రైఫ్రూట్స్ వేయొచ్చు. నాలుగు కప్పుల పాలకు 3 టేబుల్ స్పూన్ల కస్టర్డ్ పౌడర్, పిస్తా, జీడిపప్పు, బాదం, ఖర్జూరాలు ఒక్కోటీ ఐదు చొప్పున, రెండు టేబుల్ స్పూన్ల కిస్‌మిస్ అవసరమౌతాయి. □

# నలుగురిలో మాట్లాడలంటే భయమా?

కొంతమంది నలుగురితో మాట్లాడడానికి భయపడుతుంటారు. ఇలాంటి స్థితిని 'సోషల్ యాంగ్జైటీ డిజార్డర్/సోషల్ ఫోబియా అంటారు. టీనేజ్ వయసు నుంచి ప్రారంభమయ్యే ఈ మానసిక సమస్య కారణంగా.. మన రోజువారీ జీవనశైలి, పనులపై ప్రతికూల ప్రభావం పడుతుంది. తద్వారా వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఎన్నో అవకాశాల్ని మిస్సవు తామంటున్నారు నిపుణులు. అందుకే దీన్ని ఆదిలోనే పరిష్కరించుకుంటే భవిష్యత్తులో సమస్య ఉండదంటున్నారు. మరి, అదెలాగో తెలుసుకుందాం..

**అసలెందుకిలా? ...** సోషల్ ఫోబియాకు ఇదీ కచ్చితమైన కారణం అని చెప్పలేమంటున్నారు నిపుణులు. అయితే మన జీవితంలో జరిగే కొన్ని చెడు సంఘటనలు..



ఉదాహరణకు శారీరక, మానసిక వేధింపులు, అత్యాచారానికి గురవడం, ఇంట్లో ఎప్పుడూ గొడవలతో కూడిన వాతావరణం ఉండడం, కొంతమందిలో వంశపార్యంగానూ ఈ పరిస్థితి తలెత్తే అవకాశం ఉంటుందని కొన్ని అధ్యయనాల్లో వెల్లడైంది. అంతేకాదు.. పిల్లల్ని అతిగా అదుపులో పెట్టడం, అతి సురక్షితంగా పెంచడం వల్ల కూడా వారిలో ఈ తరహా సమస్య వస్తుందట! ఇక దీని తాలూకు లక్షణాలు 13 ఏళ్ల దాటిన తర్వాత నుంచి ఒక్కక్కటిగా మొదలవుతాయంటున్నారు నిపుణులు. వాటినెలా పసిగట్టలంటే..!

- అరచేతులు, అరికాళ్లలో విపరీతమైన చెమటలు పుట్టడం.
- భయంతో వణుకు పుట్టడం, మాటలు తడబడడం
- గుండె కొట్టుకునే వేగం పెరగడం ◆ ఏదైనా కార్యక్రమంలో పాల్గొనాల్సి వచ్చినప్పుడు.. వారం, పది రోజుల ముందు నుంచే దాని గురించి ఆందోళన చెందడం. ◆ ఒకవేళ కార్యక్రమంలో పాల్గొన్నా.. వెనకవెనకే ఉండిపోవడం.. ఈ క్రమంలో తమను ఇతరులు గమనిస్తున్నారేమోనన్న భయం వారిని వెంటాడుతుంటుంది. ◆ భయం, నెర్వస్‌నెస్‌తో, ఇంటర్వ్యూకు హాజరు కాలేకపోవడం, నలుగురిలో తినలేకపోవడం, షాపింగ్‌కి వెళ్లలేకపోవడం, ఆఖరికి పబ్లిక్ టాయిలెట్స్/ విశ్రాంతి గదుల్ని వాడుకోవడానికీ వెనకాడడం.

**ఈ చిట్కాలతో ఫలితం ..** అయితే ఇలాంటి లక్షణాలు గుర్తిస్తే మాత్రం సోషల్ ఫోబియాగా అనుమానించి వెంటనే మానసిక వైద్యుల్ని సంప్రదించడం ఉత్తమం అంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో వారు చేయించే కొన్ని రకాల తెరపీలు, కౌన్సెలింగ్‌తో పాటు మన జీవనశైలిలోనూ పలు మార్పులు చేసుకోవడం ముఖ్యంటున్నారు. ◆ యాంగ్జైటీని ప్రేరేపించే కెఫిన్ సంబంధిత పదార్థాలకు దూరంగా ఉంది. ఈ క్రమంలో కాఫీ, చాక్లెట్, సోడా.. వంటి వాటిని తీసుకోకూడదు. ◆ సోషల్ ఫోబియా వల్ల ఒక దశలో నినరద కరువవుతుందంటున్నారు నిపుణులు. అంతేకాదు ఈ నిద్రలేమి వల్ల సమస్య మరింత తీవ్రమవుతుందంటున్నారు. కాబట్టి టెన్షన్స్ ఏవీ లేకుండా హాయిగా నిద్ర పట్టాలంటే ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లకు దూరంగా ఉండడం, వ్యాయామాలు చేయడం వంటి చిన్న చిన్న చిట్కాల్ని పాటించాలి.

- ఒత్తిడిగా, భయంగా అనిపించినప్పుడు కాసేపు ధ్యానంపై ధ్యాస పెట్టండి శ్వాస సంబంధిత వ్యాయామాలు చేయండి. తద్వారా ఫలితం ఉంటుంది.
- నలుగురితో కలవడానికి భయపడితే జీవితంలో ఏదీ సాధించలేం. కాబట్టి దీన్ని క్రమంగా అధిగమించే ప్రయత్నం చేయాలి. ఇందుకోసం మన ఫ్రెండ్స్ సర్కిల్‌ని పెంచుకుంటూ పోవాలి. మనసులోని నెగెటివ్ ఆలోచనల్ని పక్కన పెట్టి. మనకు తెలిసిన వారు, బంధువులు ఇరుగుపొరుగు వారు.. ఇలా ఒక్కొక్కరితో కమ్యూనికేషన్‌ని పెంచుకుంటూ పోతే క్రమంగా మార్పు కనిపిస్తుంది. □

# అందమైన మేని కోసం..



శరీరం చురుకుగా ఉండాలన్నా.. అందమైన మేని సొంతం అవ్వాలన్నా రోజూ తగినన్ని నీటిని తీసుకోవడం తప్పని సరి. ఒకసారి పనిలో పడితే చాలు. తలమున్కలైపోతారు మనలో చాలామంది. ఇక నీళ్లేం గుర్తుంటాయి. మీరూ ఇదే బాపతా? అయితే ఇలా ప్రయత్నించి చూడండి.

+ ఇంట్లో ఉన్నా. ఎక్కడికైనా వెళుతున్నా.. వెంట వాటర్ బాటిల్ తప్పనిసరి అన్న నియమం పెట్టుకోండి. అది కళ్ల ముందు ఉంటే అదే మీకు నీళ్లు తాగాలన్న విషయాన్ని గుర్తుచేస్తుంది. దాన్నీ గమనించుకోవట్లేదు అనిపిస్తోందా? అయితే ఎన్నిగంటలకు ఎన్ని నీళ్లు తాగాలో సూచించే బాటిళ్లు వస్తున్నాయి. వాటిని కొనుక్కోండి ఫిట్‌నెస్ యాప్‌ని వేసుకుంటే సరి. ఓ రిమైండర్ పెట్టుకుంటే అదే గుర్తుచేస్తూ ఉంటుంది.

+ అస్తమానూ నీళ్లే తాగాలంటే బోర్ కొట్టడం కాయం. దానిలో నారింజ, నిమ్మ, కీర, ఖర్జూర, ఎండుద్రాక్ష వంటివాటిల్లో నచ్చినవి వేసి ఉంచండి. కావాల్సిన పోషకాలు అందడమే కాదు.. తాగాలనే ఉత్సాహం కలుగుతుంది. మజ్జిగ, పాలు, జ్యూస్, కొబ్బరినీళ్లు.. ఇలా ప్రయత్నించినా మంచిదే.

+ పుచ్చకాయ, కీర బత్తాయి, నారింజ, వంటి నీరు సమృద్ధిగా ఉండే పండ్లను తీసుకోండి ఇవీ శరీరానికి కావాల్సిన నీళ్లని భర్తీ చేస్తాయి. □

# బ్రేకప్ చెబుతున్నారా?




చిన్నప్పుడి నుంచి ఇద్దరు స్నేహితులు స్నేహం ప్రేమగా మారడంతో పెళ్లితో ఒకటవ్వాలను కుడారు. అయితే అప్పటి వరకు ఏ విషయాన్నైనా ఒకేలా ఆలోచించే వాళ్లిద్దరూ వివాహం చేసుకోవాల నేటప్పటికి భిన్న ధ్రువాలుగా మారారు. విభేదాలు పెరగడంతో బ్రేకప్ చెప్పుకొన్నారు. అలాగే ప్రేమ వివాహంతో ఒక్కటైనా.. జంట ఏడాదిలోపే దూరమయ్యారు. బ్రేకప్ చెప్పడం లేదా విడిపోవడంపై నిపుణులేం చెబుతున్నారంటే..

ప్రేమబంధంలో ఉన్నప్పుడు అభిప్రాయభేదాలు లేనట్లు కనిపిస్తుంది. ఎదుటివారూ చెప్పే ప్రతిదాన్నీ ఆమెదిస్తారు. తీరా అది వైవాహిక బంధంగా మారేటప్పటికి అప్పటివరకు స్నేహితులుగా ఉన్నవారిద్దరి ఆలోచనాతీరుపై పరిస్థితుల ప్రభావం పడుతుంది. స్నేహంలో ఇద్దరే ఉంటారు. బాధ్యతలుండవు. అయితే పెళ్లి అనేసరికి ఇరు కుటుంబాలు, వేరు వేరు సంప్రదాయాలతో ముడిపడి ఉంటుంది. కొత్త బాధ్యతలొస్తాయి. తల్లి దండ్రులూ, తోబుట్టవుల అభిప్రాయాలనూ ఆ ఇద్దరూ గౌరవించాల్సి ఉంటుంది. పెళ్లికాకుండానే ఇవన్నీ వారి ఆలోచనాతీరును మారుస్తాయి. స్నేహంగా ఉన్నప్పుడు అవతలివ్యక్తి తీరు ఒకలా కనిపించడం ఎదుటి వారిని ఇబ్బంది పెడుతుంది. ఇప్పుడే ఇలా ఉంటే పెళ్లైన తర్వాత మరెన్ని సమస్యలొస్తాయో అనే భయం ఆ ఇద్దరినీ ఏడుడుగులు వేయ కుండానే విడిపోయేలా చేస్తుంది.

**పెళ్లైతే...** వైవాహికబంధంలోకి అడుగుపెట్టే టప్పుడు నూతన దంపతులు భవిష్యత్తును రంగులప్రపంచంగా ఊహించుకుంటారు. ఎలాంటి సమస్య వచ్చిన కలిపి పరిష్కరించు కుండామని కలలు కంటారు. అలాగే అనుకోని సమస్య ఎదురైనప్పుడు దంపతులిద్దరూ కలిసి సమన్వయం చేస్తా. అయితే ఆ సమస్యలెక్కువైనప్పుడు మాత్రం బరువు మెయాలేకపోతారు. తాము ఊహించిన జీవితం అది కాదనే నిరాశకు లోనవుతారు. అక్కడితో ఆ బంధం నుంచి బయటపడాలనుకుంటారు. అలాకాకుండా ఇరువులో ఏ ఒక్కరైనా సరైన రీతిలో ఆలోచించి సమన్వయం చేయడానికి ప్రయత్నిస్తే వివాహబంధాన్ని కలకాలం నిలుపుకోవచ్చు అంటున్నారు నిపుణులు. పెళ్లిముందు ఉన్న స్నేహాన్ని కొనసాగిస్తూ ఒకరిని ఒకరు గౌరవించుకుంటే చాలు. ఏ మసస్య అయినా అశాశ్వతమే అవుతుంది. సహనాన్ని పాటిస్తే, ఊహించినట్లుగా జీవితాన్ని తీర్చి దిద్దుకోవచ్చు. బ్రేకప్‌కు అవకాశం లేకుండా చేయొచ్చు. □

# సాయం మరవని స్వామీజీ !



తన ఆధ్యాత్మిక ప్రసంగాలతో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన తర్వాత.. స్వామి వివేకానంద స్వదేశానికి తిరిగి వచ్చారు. కొన్నాళ్లకు ఆళ్వారుకు చెందిన కొందరు ప్రముఖులు ఆయనను విందుకు ఆహ్వానించారు. కానీ స్వామీజీ ప్రపథమంగా ఓ పేద వృద్ధురాలి ఆహ్వానాన్ని మన్నించారు. వివేకానంద అతి సాధారణమైన వ్యక్తిలా, పాదచారిగా దేశమంతా పర్యటిస్తున్నప్పుడు సమయానికి భోజనం కూడా లభించేది కాదు. ఆయన ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రమే! అలాంటి సమయంలో ఆ వృద్ధురాలు స్వామీజీ ఆకలిని గుర్తించి ప్రేమగా చపాతీలు తెచ్చి ఇచ్చేది. ఆమె కారుణ్యాన్ని ఆయన మర్చిపోలేదు. ఆళ్వారుకు రాగానే.. గతంలో తాను తిన్న చపాతీలను, వాటిని వడ్డించిన ఆ వృద్ధురాలిని గుర్తుచేసుకున్నారు. ఆ కబురు విన్న వృద్ధురాలి ఆనందానికి అవధుల్లేవు. ఆమె మునుపటిలా ఎంతో భక్తి శ్రద్ధలతో చపాతీలు చేసి వివేకానందకు వడ్డించింది. స్వామీజీ ఆ చపాతీలను తృప్తిగా ఆరగించి సోదర సాధువులతో 'ఈ పెద్దావిడ చూపించే మాతృవాత్సల్యం మరవ లేనిది. ఆమె ప్రేమతో పెట్టే ఆహారం ఎంత పవిత్రమైందో కదా! అన్నారు. అంతేకాదు వివేకానంద సెలవు తీసుకొని వెళ్లబోతూ.. ఆ ఇంటి యజమానిని దగ్గరకు పిలిచారు. కొంత డబ్బు ఆయన చేతిలో పెట్టి.. ఆ వృద్ధురాలికి గోప్యంగా ఇవ్వమని చెప్పారు. □

ఆధ్యాత్మికం

# తిన్నాకా ఆకలా?



'అరె.. ఇందాకే తిన్నా కదా! అయినా ఆకలి అనిపిస్తోందేంటి? అంటూ ఏదో ఒక తినుబండారం కోసం వెతకడం! తీరా తిన్నాక మరీ ఎక్కువగా తినేస్తున్నా, బరువు పెరుగుతున్నా అని బాధపడటం. ఇలా మీకూ జరుగుతోందా? దానికి కారణాలేంటో తెలుసా?

- మనకు ఎక్కువ మొత్తంలో ప్రొటీన్, తక్కువ కార్బోహైడ్రేట్స్, కొవ్వులు అవసరమవుతాయి ప్రొటీన్.. గ్లూకోన్ వంటి హార్మోను విడుదలకు కారణమవుతుంది. దీంతో కడుపు నిండినట్లుగా అనిపించి, ఆకలి భావనను దరిచేరనీయదు. అదే అది తగినంత పరిమాణంలో శరీరానికి అందకపోతే ఇలాంటి భావన కలుగుతుంది. కాబట్టి, ప్రొటీన్ సరిగా అందుతోందా అన్నది చెక్ చేసుకోండి.
- పీచు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకుంటున్నారా? ఇది నెమ్మదిగా జీర్ణమవుతుంది. దీంతో చాలా సేపు కడుపు నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది. అంతేకాదు ఆహారంపైకి మనసు మళ్లకుండానూ చూస్తుంది. శరీరానికి ఇది తగినంత అందకపోయినా ఇలా ఆకలి అనిపిస్తుంది. అందుకే ఫైబర్ అధిక మోతాదులో అందించే ఆహారాన్ని తీసుకోవాలి.
- డైట్ అంటే చాలామందికి తక్కువ మోతాదులో తినడమే! ఆనీ మన శరీరంలో స్టైచ్ రెసెపార్స్ ఉంటాయి. ఇవి తీసుకుని పరిమాణం బట్టే కడుపు నిండిందా లేదా అన్న అంచనాకి వస్తాయి. నిండకపోతే మెదడుకి ఆకలి సంకేతాలను పంపిస్తాయి. కాబట్టి , కడుపు నిండా తినండి.. కాకపోతే కెలోరీలు తక్కువ ఉండేలా చూసుకుంటే చాలు. కడుపుపై, మనసూ రెండూ నిండిపోతాయి.
- .మన శరీరంలో ఉండే ప్రధాన హార్మోన్లలో లెప్టిన్ కూడా ఒకటి. ఇది కడుపు నిండిందన్న సంకేతాన్ని మెదడుకు చేరవేస్తుంది. ఇది సరిగా ఉత్పత్తి కాకపోతేనే ఇదిగో ఇలా ఎంత తిన్నా మనసు ఆహారంకేసి లాగేస్తుంది. కాబట్టి, హార్మోనుల్లో అసమతుల్యత ఉండేమో చెక్ చేసుకోవాలి. లేదంటే బరువూ అదుపులో ఉండదు. ఒత్తిడి కూడా అతిగా ఆహారం ముఖ్యంగా స్వీట్లు, జంక్ ఫుడ్‌వైపు మనసు మళ్లేలాచేస్తుంది. కాబట్టి, దీన్నీ చెక్ చేసుకోవాలి.
- సరిగా నిద్రపోతున్నారా? నిద్రలో శరీరం తనని తాను రిపేర్ చేసుకుంటుందని తెలుసుగా? కానీ ఇంటి పనులు, కుటుంబానికి అన్నీ అమర్చాలని మన దాన్నే నిర్లక్ష్యం చేస్తాం. కానీ తగినంత నిద్రలేకపోతే జీవక్రియలన్నీ కుంటుపడతాయి. హార్మోనుల్లో సమస్యలు ఏర్పడి అతిగా ఆకలేస్తుంది. కాబట్టి, రోజులో 7 గంటలు నిద్రకు కేటాయించడం తప్పనిసరి. □

# 11న 'దీర్ఘాయుష్మాన్ భవ'

కార్తీక్‌రాజు, నోయల్, మిస్తి చక్రవర్తి హీరో హీరోయిన్లుగా ఎం.పూర్ణానంద్ దర్శకత్వంలో త్రిపుర క్రియేషన్స్ పతాకంపై నిర్మాత వంకాయలపాటి మురళీ కృష్ణ నిర్మించిన దీర్ఘాయుష్మాన్ భవ చిత్రం విడుదలకు సిద్దమైంది. కాగా ఈ చిత్రం ట్రైలర్, ప్రోమోస్, పాటలను హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్‌లో జరిగిన ప్రీరిలీజ్ కార్యక్రమంలో పలువురు అతిథులు ఆవిష్కరించారు. ట్రైలర్‌ను తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్,



ఫిలిం ఛాంబర్ సెక్రటరీ కె.ఎల్.దామోదర్ ప్రసాద్, ప్రోమోస్‌ను ప్రముఖ నటుడు ఓ.కల్యాణ్, పాటలను జబర్దస్త్ ఆర్.పి. ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అతిథి కె.ఎల్.దామోదర్ ప్రసాద్, మాట్లాడుతూ, కొత్త నిర్మాతలకు చిత్ర పరిశ్రమ ఎల్లప్పుడూ స్వాగతం పలుకుతూనే ఉంటుంది. అయితే కొత్త నిర్మాతలు చిత్ర పరిశ్రమ మీద కనీసం ఒక ఏడాది పాటు అవగాహన పెంచుకుని వస్తే బావుంటుంది. దీనికి సంబంధించి ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, ఛాంబర్ తరపున మేము ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ ఇస్తూనే ఉన్నాం. పెద్ద, చిన్న సినిమాల సమస్యలు, సాధ్యాసాధ్యాల గురించి ఛాంబర్‌లో చర్చించబోతున్నాం. ఇక ఈ సినిమా విషయానికి వస్తే, మంచి అభిరుచితో, మంచి కాంబినేషన్ ఆర్టిస్టులతో ఈ సినిమా తీసినట్లు అనిపిస్తోంది. తప్పకుండా ఈ చిత్రం ప్రేక్షకులను అలరిస్తుందని ఆస్తిస్తున్నాను అని అన్నారు. చిత్రాన్ని నట్టీస్ ఎంటర్ టైన్మెంట్స్ డిస్ట్రిబ్యూషన్ తరపున థియేటర్లలో విడుదల చేస్తున్న నట్టి కుమార్ మాట్లాడుతూ, చిన్న సినిమాల సమస్యలను తీర్చేందుకు ఇటు పరిశ్రమ, అటు రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలి. చిన్న సినిమాకు 230 గంటల షోను కేటాయించాలి. మల్టీ ఫ్లెక్స్ లలో పేదవాడు సినిమా చూసే విధంగా ఆక్యుపెన్సీలో 20 శాతం టిక్కెట్ రేట్లను 75 రూపాయలుగా నిర్ణయించాలి. నటుడు జబర్దస్త్ ఆర్.పి. మాట్లాడుతూ, నట్టి కుమార్ ఈ సినిమాను విడుదల చేస్తున్నారు అంటే తప్పకుండా ఈ చిత్రంలో మంచి కంటెంట్ ఉంటుందని భావిస్తున్నాను. చిన్న సినిమాల సమస్యలు తొలగితే, పరిశ్రమకు మరింత మేలు జరుగుతుందన్న నమ్మకం ఉంది అని అన్నారు. చిత్ర నిర్మాత వంకా యలపాటి మురళీకృష్ణ మాట్లాడుతూ, ఈ నెల 11న థియేటర్లలో ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. అన్ని ఎమోషన్స్ ఉన్న చక్కటి చిత్రమిదిఅన్నారు. చిత్ర దర్శకుడు ఎం.పూర్ణానంద్ మాట్లాడుతూ, ఫ్యామిలీ ప్యాక్ చిత్రమిది. అందరినీ ఆహ్లదపరిచే కామెడీ, ఉంది. సోసియో ఫాంటసీగా దీనిని మలిచాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఓ;కల్యాణ్, నటుడు జెమినీ సురేష్, గీత రచయిత రాంబాబు గోషాల తదితరులు.

# 'ది 100' ప్రీరిలీజ్

ఆర్కే సాగర్ కమ్ బ్యాక్ ఫిల్మ్ ది 100. ఈ హై ఆక్టేన్ క్రైమ్ థ్రిల్లర్‌ను రాఘవ్ ఓంకార్ శశిధర్ దర్శకత్వం వహించారు. కెఆర్‌ఐఏ ఫిల్మ్ కార్ప్, ధమ్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌లపై రమేష్ కరుటూరి, వెంకి పుషడపు సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా టీజర్, ట్రైలర్ పాటలు, హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. ఈ చిత్రం జూలై 11న థియేటర్స్‌లోకి రానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. తెలంగాణ మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైన ఈ ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మంచి మెసేజ్‌తో ఈ సినిమాని నిర్మించిన నిర్మాతలకు ధన్యవాదాలు. రైట్ టైంలో రైట్ సినిమా ఇది. సినిమా ట్రైలర్ చూస్తున్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనే సినిమా ఫస్ట్ డే చూడాలని నిర్ణయించుకున్నాను. సైబర్ క్రైమ్ నేపథ్యంలో వున్న ఈ సినిమా సమాజానికి చాలా ముఖ్యం.ఈ సినిమాని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కూడా చూసి మెచ్చుకున్నారంటే కచ్చితంగా ఈ సినిమా సక్సెస్ అవుతుందనే నమ్మకం ఉంది. అందరికీ ఆల్ ది బెస్ట్. సాగర్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ ప్రీరిలీజ్ ఫంక్షన్ ఫ్యామిలీ ఫంక్షన్ లా అనిపిస్తుంది. అంజనమ్మ నా సినిమా టీజర్‌ని రిలీజ్ చేశారు. వారికి ధన్యవాదాలు. మాజీ ఉపరాష్ట్రపతి వర్యులు వెంకయ్య నాయుడు సినిమా చూసి మమ్మల్ని ఆశీర్వదించారు. వారికి ధన్యవాదా లు సజ్జనార్, నాగబాబు అందరు కూడా బ్లెస్సింగ్స్ ఇచ్చారు. మంచి కంటెంట్ ఉన్న సినిమా ఇది. పవన్ కళ్యాణ్ ట్రైలర్‌ని లాంచ్ చేస్తే అందరికీ రీచ్ అవుతుందని ఆయన్ని వెళ్లి అడిగాను. ఆయన మా ట్రైలర్‌ని లాంచ్ చేయడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను. ఆయనకి ధన్యవాదాలు. ఐటి మినిస్టర్ శ్రీధర్ అన్నతో నాకు చాలా మంచి బాండ్ ఉంది. ఆయన సినిమా చూసి నాకు బ్లెస్సింగ్స్ ఇచ్చారు. అది ఎప్పటికీ మర్చిపోలేను. మంత్రి కోమటిరెడ్డికి థాంక్యూ. మిశా మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఇది రెగ్యులర్ సినిమా కాదు. అద్భుతమైన సోషల్ మెసేజ్ ఉన్న సినిమా. తప్పకుండా చూడాల్సిన సినిమా. సాగర్ గారితో పని చేయడం గ్రేట్ ఎక్స్పీరియన్స్. ఈ సినిమాల్లో పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ధన్య బాలకృష్ణ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఈ సినిమాలో నేను చేసిన క్యారెక్టర్ ఇప్పటి వరకు ఎప్పుడూ చేయలేదు. అంత కొత్తగా ఉంటుంది. సొసైటీ మీద ఉన్న ప్రేమతో చేసిన సినిమా ఇది. సినిమా చూసిన తర్వాత అది మీకు అర్థం అవుతుంది. ఈసినిమాలో ఉన్న మెసేజ్ అందరి గుండెల్లోకి వెళుతుంది. ఈ కథ చెప్పడం చాలా ఇంపార్టెంట్. ఈ సినిమాలో భాగం కావడం ఆనందంగా ఉంది.




# 'ఎలీ ఇండియా' మేగజైన్ కవర్ పేజీపై నభా నటేష్

ప్రముఖ మేగజైన్ ఎలీ ఇండియా తన జూలై ఎడిషన్ కవర్ పేజీపై బ్యూటిఫుల్ టాలెంటెడ్ హీరోయిన్ నభా నటేష్‌ను పబ్లిష్ చేసింది. తన పర్ ఫార్మెన్స్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో సౌత్ ఇండియన్ సినిమాలో నభా తనదైన ప్రత్యేకతను సంపాదించుకుందని ఎలీ ఇండియా మేగజైన్ కవర్ పేజీ స్టోరీలో పేర్కొంది. ఎలీ ఇండియా మేగజైన్ కవర్ పేజీపై పబ్లిష్ కావడం నభా నటేష్‌కు దక్కిన మరో గౌరవంగా భావించవచ్చు. ఇటీవలే నభా స్టైల్ ఐకాన్ ఆఫ్ ది ఇయర్‌గా ఔట్ లుక్ అవార్డ్ గెల్చుకోవడం విశేషం. నభా లేటేస్ట్‌గా తెలుగులో బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా మూవీస్ చేస్తోంది. నిఖిల్ హీరోగా నటిస్తున్న స్వయంభు మూవీలో నభా నటేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌లో ఉంది. అలాగే నాగబంధం అనే పాన్ ఇండియా మూవీలోనూ నటిస్తోంది. ఈ రెండు చిత్రాలతో నభా నటేష్ మరోసారి అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. మరికొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ ఆమె ఖాతాలో ఉన్నాయి



# 'సమంత' స్టైలిష్ లుక్

స్టైలిష్ లుక్స్‌లో ఎప్పుడూ టాప్‌లో ఉండే సమంత తన లేటెస్ట్ ఫోటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాలో ట్రెండ్ సెట్ చేసింది. రెడ్ శారీ, హెవీ డిజైన్ ఉన్న బ్లౌజ్‌తో యాక్టివ్‌గా స్ట్రీట్‌లో వాక్ చేసిన ఫోటోలు చూసిన నెటిజన్లు, సామ్ ఇన్ ఫైర్ మోడ్ అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. డెట్రాయిట్ వీధుల్లో ప్రాజెక్టు షూటింగ్ సమయంలో తీసిన ఈ స్టన్నింగ్ లుక్ ఆమె న్యూయేజ్ ఫ్యాషన్‌కు బ్రాండ్ అంబాసడర్ అని మరోసారి రివీల్ చేసింది. ఈ లుక్‌లో సమంత ధరించిన రెడ్ చీరకు పర్ఫెక్ట్‌గా మ్యాచ్ అయిన బ్లౌజ్ డిజైన్, అలాగే హైరస్టైల్, మేకప్ అన్ని మినిమల్‌గా ఉండటమే కాకుండా క్లాస్‌నెస్‌తో స్టైల్ బ్లెండ్ అయినట్టుగా కనిపించింది. నడకలోని ఆ కాన్ఫిడెన్స్, ఫేస్‌లో ఆ కళ ఆమె అందాన్ని మరో లెవెల్‌కు తీసుకువెళ్లాయి లక్షల్లో లైక్స్, వేలల్లో కామెంట్స్ రావడంతో ఆమె ఫాలోయింగ్ ఏ రేంజ్‌లో ఉందో చెప్తుంది. ఇక సమంత కెరీర్‌పరంగా ప్రస్తుతం బిజీగాఉంది. ప్రస్తుతం రక్తబ్రహ్మాండ అనే ప్రాజెక్టుతో పాటు ఓ షో హోస్ట్ చేయబోతున్నట్లు టాక్. ఇటీవలే హెల్త్ ఇష్యూస్ నుంచి రికవరీ అయి మళ్లీ ఫిట్‌గా రీ ఎంట్రీ ఇచ్చిన సమంత, ఇప్పుడు రెగ్యులర్‌గా వర్కౌట్, పిలేట్స్, స్పిరిచువల్ ట్రావెల్స్‌తో మెంటల్‌గా స్ట్రాంగ్‌గా ముందుకు సాగుతోంది. ఆమె లైఫ్ స్టైల్ యూత్‌కు పెద్ద ఇన్స్పిరేషన్. పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్‌లో ఎప్పుడూ ఓపెన్‌గా ఉంటూ, కొత్తగా ఏదైనా ట్రై చేయడంలో ముందుండే సమంత, ఇప్పుడు మళ్లీ తన ఫోటోషూట్‌లు, హెల్త్ అప్‌డేట్స్‌తో సోషల్ మీడియాలో జోరుగా కొనసాగుతోంది. ప్రత్యేకించి ఈ రెడ్ చీర లుక్ ఆమెను మళ్లీ ట్రెండింగ్‌లోకి తీసుకొచ్చింది.



# 'ఓ భామ అయ్యో రామ'లో అలరిస్తున్న సత్యభామ

కథా నాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ ఓ భామ అయ్యో రామ. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూలై 11న చిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేట్రిలక్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా కథానాయిక మాళవిక మనోజ్ సోమవారం పాత్రికేయులతో ముచ్చటించారు. **ఓ భామ అయ్యో రామ సినిమాలో అవకాశం ఎలా వచ్చింది?** నేను తమిళంలో నటించిన చిత్రం జోలో నా అభినయం చూసి దర్శకుడు రామ్ ఓ భామ అయ్యో రామ చిత్రంలో హీరోయిన్‌గా సెలక్ట్ చేసుకున్నాడు. కథ వినగానే నాకు ఎంతో నచ్చింది. **స్టోరీలో మీకు నచ్చిన అంశాలేమిటి?** అది సింగిల్‌లైన్‌లో చెప్పలేను. చాలా డిఫరెంట్‌గా అనిపించింది. గతంలో నేను చేసిన సినిమాల్లో విలేజ్ సింపుల్ గర్ల్‌గా చేశాను. ఈసినిమలో నా పాత్ర ఎంతో మోడ్రరన్‌గా, హైపర్‌గా, అటిట్యూడ్‌తో ఉంటుంది. ప్రతి నటికి కావాలసిన వైవిధ్యమైన పాత్ర లభించింది. ఈ చిత్రంలో సత్యభామ అనే పాత్రలో కనిపించాను. **ఈ పాత్ర కోసం ఏమైనా హోమ్ వర్క్ చేశారా?** ఈ సినిమా కోసం ఎలాంటి వర్క్ షాప్, హోంవర్క్ చేయలేదు. నా రియల్‌లైఫ్‌కు ఎలాంటి కంపారిజిన్ లేని పాత్ర సత్యభామ పాత్ర. నాకు తెలుగు రాకపోయినా.. దాని భావం అర్థం చేసుకుని నటించాను. **తెలుగులో నటించడం ఎలా అనిపించింది?** చాలా హ్యాపీగా అనిపించింది. తెలుగు టెక్నిషియన్స్, ఆర్టిస్ట్‌ల్లో ఎంతో ప్రొఫెజనలిజం వుంది. ఎంతో కంపర్టబుల్‌గా నటించాను. లాంగ్వేజ్ తప్ప నాకు తెలుగులో ఎలాంటి ప్రాబ్లమ్ అనిపించలేదు. అన్ని లాంగ్వేజ్‌ల మాదిరిగా నాకు ఇక్కడ ఎక్కడ కంఫర్టబుల్‌గా అనిపించింది. **ఈ చిత్రంలో ఛాలెంజింగ్ అనిపించిన సన్నివేశం ఏమైనా?** ఈ సినిమాలో కోసం నాకు స్విమింగ్ రాకపోయినా.. ఓ సన్నివేశంలో షూటింగ్ వాయిదా పడటం ఇష్టం లేక నేను భయపడుతూనే స్విమింగ్ చేశాను. నాకు ఎంతో భయమేసిన సినిమా కోసం చేశాను. **తెలుగు నేర్చుకున్నారా?** ఈ సినిమా చిత్రీకరణ సమయంలో తెలుగు నేర్చుకునే ప్రయత్నం చేస్తున్నాను. తెలుగు అర్థం అవుతుంది.. తమిళం నుంచి తెలుగులోకి డబ్ అయినా సినిమాలు చూస్తుంటాను. ఇటీవల తెలుగు హిట్3 సినిమా చూశాను.





హెబ్బా పటేల్ నయా లుక్

# సెల్ఫీ స్టైల్‌తో జ్యోతి పూర్వాజ

ఇన్‌స్టాగ్రామ్‌లో మరోసారి ట్రెండింగ్‌లోకి వచ్చిన నటి జ్యోతి పూర్వాజ్ తాజా ఫోటో షేర్ చేసి నెట్టింట గ్లామర్ హీట్ పెంచింది. రెడ్ కలర్ టాప్‌లో మెరిసి పోయిన ఆమె స్టైలిష్ లుక్‌కు సెల్ఫీ మిర్రర్ పోజ్‌తో ప్రత్యేకతను జతచేసింది. ఆమె వేసిన క్రీమ్ కలర్ ట్రౌజర్‌కు కలిపిన ఫ్యాషన్ సెన్స్ కూడా అభిమానులను ఆకట్టుకుంది. ఈ ఫోటోలో ఆమె కళ్లలో కనిపించిన కాన్ఫిడెన్స్, చిరునవ్వు, హేర్ స్టైలింగ్ అన్నీ కలసి ఓ స్టన్నింగ్ ఇంప్రెషన్ ఇచ్చాయి. ఇంటికెళ్లి ఏడాదిన్నరవు తుంది జ్యోతి పూర్వాజ్ చాలా కాలంగా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన ప్రత్యేక శైలిని చూపిస్తోంది. మోడలింగ్‌లో తక్కువ కాలంలోనే గుర్తింపు సంపాదించిన ఆమె, సినిమాల్లోనూ చిన్న చిన్న పాత్రలతో కెరీర్‌ను నెమ్మదిగా నిర్మించుకుంటోంది. టీవీ షోలు, యూట్యూబ్ ఇంటర్వ్యూల ద్వారా జనానికి మరింత చేరువైంది. గతంలో ఆమె కొన్ని చిత్రాల్లోనూ నటించి తన నటనా ప్రతిభను ప్రూవ్ చేసుకుంది. ఇప్పుడు ఆమె పూర్తి స్థాయిలో వెబ్ సిరీస్‌లు, ఓటీటీ ప్రాజెక్టులపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. గ్లామర్‌తో పాటు, స్మార్ట్‌నెస్ కలిపిన నటిగా ఆమెను ప్రేక్షకులు గుర్తించడంతో అవకాశాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియాలో ఆమెకు ఉన్న ఫాలోయింగ్ ఆమె క్రేజ్‌ను చూపిస్తుంది. ఒక్కో ఫోటోపోస్ట్‌కు వేలల్లో లైక్స్ రావడం, కామెంట్స్‌తో నిండిపోవడం చూస్తుంటే ఆమెకు ఫ్యాన్ బేస్ ఎంత బలంగా ఉందో తెలుస్తోంది.



# తల్లి పాత్రలో మెప్పించిన ఐశ్వర్య రాజేష్

తెలుగమ్మాయి అయినప్పటికీ కోలీవుడ్ లో ఎక్కువ సినిమాలు చేసి అక్కడ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు ఐశ్వర్య రాజేష్. తెలుగమ్మాయి అయినప్పటికీ కోలీవుడ్‌లో ఎక్కువ సినిమాలు చేసి అక్కడ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు ఐశ్వర్య రాజేష్. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో తెలుగుఆడియన్స్ గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఐశ్వర్య ఆ సినిమాలో వెంకటేష్‌కు భార్యగా, నలుగురు పిల్లల తల్లిగా నటించి మెప్పించారు. తాజాగా అమెరికాలో జరుగుతున్న తానా మహాసభలకు ఐశ్వర్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ సినిమాలోని తన పాత్ర గురించి ఐశ్వర్య మాట్లాడారు. సినీ ఇండస్ట్రీలో ఉన్న స్టీరియోటైప్ క్యారెక్టర్ లను చేయడానికి తాను మొహమాటపడనని, కెరీర్లో తన క్యారెక్టర్ సెలక్షన్ గురించి, తాను ఎలాంటి పాత్రలను చేయాలనుకుంటున్నారో ఆమె ఈ సందర్భంగా మాట్లాడారు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో ఐశ్వర్య నలుగురు పిల్లల తల్లిగా నటించిన సంగతి తెలిసిందే. ఇంటికెళ్లి ఏడాదిన్నరవుతుంది ఐశ్వర్య వయసేమీ మరీ ఎక్కువ కాదు. ఈ ఏజ్ లో నలుగురు పిల్లల తల్లిగా నటిస్తే తర్వాత ఆఫర్లకు ఇబ్బందవుతేదేమోనని చాలా మంది ఇలాంటి పాత్రలు చేయడానికి అంతగా ఆసక్తి చూపించరు. కానీ ఐశ్వర్య మాత్రం ఆ పాత్రను ఒప్పుకోవడమే కాకుండా ఆ పాత్రలో ఒదిగిపోయి సినిమా సక్సెస్‌లో కీలక పాత్ర పోషించారు. యాక్టర్లకు వయసు పరిమితి ఉండదని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. మంచి నటిగా రాణించాలంటే ఎలాంటి క్యారెక్టర్‌నైనా చేయాల్సిందేనని, ఇలాంటి క్యారెక్టర్లు చేయడానికి వయసు అడ్డం కాదని, తాను చాలా సినిమాల్లో తల్లిగా నటించానని ఐశ్వర్య పేర్కొన్నారు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో నలుగురు పిల్లలకు తల్లిగా నటించిన తాను, ఒకవేళ ఆ సినిమాకు పార్ట్2 ఉంటే తనకు ఆరుగురు పిల్లలుంటారని డైరెక్టర్ అనిల్ తనతో చెప్పారని తానా సభల్లో ఐశ్వర్య వెల్లడించారు. ఐశ్వర్య మాట్లాడిన మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# 'పూరిసేతుపతి' రెగ్యులర్ షూటింగ్

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, వెర్సటైల్ యాక్టర్ విజయ్ సేతుపతి తొలిసారిగా కలిసి చేస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా మూవీ పూరిసేతుపతి. ఈ ప్రాజెక్టును జెబి మోషన్ పిక్చర్స్ జెబి నారాయణ్ రావు కొండ్రోల్లా కొలాబరేషన్ లో పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్ నిర్మిస్తున్నారు. చార్మీ కౌర్ సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో టాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త కథానాయికగా నటిస్తోంది. ఇటీవలే లాంచ్ అయిన ఈ సినిమా హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించింది. ప్రస్తుతం విజయ్ సేతుపతి, సంయుక్త, ఇతర తారాగణం సభ్యులు పాల్గొనే కీలక సన్నివేశాలను భారీ సెట్‌లో చిత్రీకరిస్తున్నారు. ఎలాంటి బ్రేక్స్ లేకుండా షూటింగ్ శరవేగంగా కొనసాగుతుంది. దర్శకుడు పూరి జగన్నాథ్ సినిమా ప్రతి అంశంలోనూ చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. టబు, విజయ్ కుమార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ట్రూ పాన్ ఇండియా ఎంటర్‌టైనర్‌గా పూరి సేతుపతి దేశవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ ఐదు భాషలలో విడుదల కానుంది.

తారాగణం: విజయ్ సేతుపతి, సంయుక్త, టబు, విజయ్ కుమార్

సాంకేతిక సిబ్బంది:
రచన, దర్శకత్వం: పూరి జగన్నాథ్
నిర్మాతలు: పూరి జగన్నాథ్, జెబి నారాయణరావు కొండ్రోళ్ల, ప్రెజెంట్స్: ఛార్మీ కౌర్, బ్యానర్: పూరి కనెక్ట్స్, జెబి మోషన్ పిక్చర్స్, సీఈఓ: విషు రెడ్డి
పీఆర్వో: వంశీ శేఖర్
మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా.



08-07pg10exHMNWJQE.qxd:08-07pg10exHMNWJQE.qxd 1/1/02 7:19 AM Page 1



## పోలిగ్రాస్ స్కిల్ అవార్డుకు
# దీపిక నామినేట్



**న్యూఢిల్లీ:** ఎఫ్ఐహెచ్ హాకీ ప్రో లీగ్2024-25 సీజన్‌లో ప్రపంచ నంబర్ 1 నెదర్లాండ్స్‌పై ఉత్కంఠభరితమైన సోలో గోల్ చేసినందుకు భారత ఫార్వర్డ్ దీపిక పోలిగ్రాస్ మ్యాజిక్ స్కిల్ అవార్డుకు నామి నేట్ అయింది. అంతర్జాతీయ హాకీ సమాఖ్య (సీ.బీ) తాజాగా నామినేషన్లను ప్రకటించింది, ఈ నెల 14వ తేదీ ఉదయం 3:29 వరకు ఓటింగ్ తెరిచి ఉంటుంది. విజేతను పూర్తిగా ప్రపంచ అభిమానుల ఓటింగ్ ద్వారా నిర్ణయిస్తారు, తద్వారా ఈ సీజన్‌లో అత్యంత నైపుణ్యం కలిగిన మరియు చిరస్మరణీయమైన క్షణం లేదా లక్ష్యాన్ని గుర్తిస్తారు. ఫిబ్రవరి 2025లో భువనేశ్వర్‌లో జరిగిన లీగ్ లెగ్‌లో దీపిక అద్భుతమైన ప్రదర్శన చేసి ఆకట్టుకుంది. కళింగ స్టేడియంలో డచ్ జట్టును 2-2తో డ్రాగా ముగించి, ఉత్కంఠభరితమైన షూటౌట్‌లో విజయం సాధించింది. 35వ నిమిషంలో, భారతదేశం రెండు గోల్స్ వెనుకబడి ఉండగా, 21 ఏళ్ల ఫార్వర్డ్ ఎడమ పార్శ్వం గుండా డ్రిబుల్ చేస్తూ, డచ్ డిఫెన్స్‌ను వెంబడించి, బేస్‌లైన్‌ను అనుసరించి డిఫెండర్ స్టిక్ మీదుగా బంతిని ఫ్లిక్ చేసి, గోల్ కీపర్‌ను దాటి స్మాష్ చేస్తూ అసాధారణ నైపుణ్యాన్ని ప్రదర్శించింది. అలాగే మహిళల విభాగంలో దీపికతో పాటు మరో ఇద్దరు అసాధారణ నామినీలు ఉన్నారు. ఆస్ట్రేలియాపై జరిగిన మ్యాచ్‌లో స్పెయిన్‌కు చెందిన ప్యాట్రిసియా అల్వారెజ్ అద్భుతమైన 3డి నైపుణ్యాలను ప్రదర్శించి తన స్థానాన్ని సంపాదించుకుంది. అల్వారెజ్ అద్భుతమైన బంతి నియంత్రణను ప్రదర్శించింది, పరుగెడుతున్న గోల్ కీపర్‌పై బంతిని గారడీ చేసి, దానిని ప్రశాంతంగా నెట్‌లోకి లాగింది. మరో నామినీ ఆస్ట్రేలియా మహిళా జట్టు, ఇంగ్లాండ్‌పై సొగసైన జట్టు గోల్‌కు గుర్తింపు పొందింది. హాకీరూస్ ప్రత్యర్థి హాఫ్‌లో ఐదు స్పష్టమైన పాస్‌లతో సరళమైన పాసింగ్ సీక్వెన్స్‌ను అమలు చేసి అద్భుతమైన ముగింపులో ముగిసింది.

## కామన్వెల్త్ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్‌లో..
# విద్యా పిళ్లైకి స్వర్ణం

**న్యూఢిల్లీ:** ప్రారంభ కామన్వెల్త్ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత క్యూయిస్ట్ విద్యా పిళ్లై హేబాల్‌లో బంగారు పతకాన్ని గెలుచుకుంది. మారిషస్‌లోని బాలాక్లావాలో సోమవారం జరిగిన తొలి 6-రెడ్ స్నూకర్‌లో మాజీ ప్రపంచ ఛాంపియన్ అయిన పిళ్లై, దక్షిణాఫ్రికాకు చెందిన మెరీనా జాకబ్స్‌ను 5-5తో ఓడించి తన పోటీతత్వాన్ని ప్రదర్శించింది, నిర్ణయాత్మక షూటౌట్‌లో భారత స్టార్ 3-1తో విజయం సాధించింది. హేబాల్, చైనీస్ 8బాల్ అని కూడా పిలుస్తారు, ఇది పూల్ మరియు స్నూకర్ యొక్క అంశాలను మిళితం చేసే ఒక ఆధునిక క్యూ క్రీడ, ఇది చైనీస్‌శైలి టేబుల్‌పై గట్టి పాకెట్స్ మరియు ఖచ్చితత్వం, వ్యూహం మరియు షాట్ మేకింగ్‌ను నొక్కి చెప్పే విభిన్న నియమాలతో ఆడబడుతుంది. ఈ క్రీడలో 47 ఏళ్ల విద్యా అద్భుతమైన ఫామ్‌తో మ్యాచ్‌ను ప్రారంభించి 5-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మిడిల్ ఫ్రేమ్‌లలో జరిగిన రెండు వ్యూహాత్మక తప్పిదాలు దక్షిణాఫ్రికా క్యూయిస్ట్ జాకబ్స్‌పూర్తి ప్రయోజనాన్ని చేకూర్చాయి. జాకబ్స్‌కు అనుకూలంగా ఆట వేగం మారుతున్నప్పటికీ, విద్యా సంయమనంతో ఉండి, తన లోతైన వ్యూహాత్మక జ్ఞానం మరియు అపారమైన మ్యాచ్ అనుభవాన్ని ప్రదర్శించడంతో ఈ షూటౌట్‌లో బలంగా పుంజుకుంది, ఫలితంగా విద్యా 3-1 తేడాతో విజయం సాధించి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది.

## వింబుల్డన్ మిక్స్‌డ్ డబుల్స్‌లో..
# యుకీ భాంబ్రీ ఓటమి

**న్యూఢిల్లీ:** ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో 2025 వింబుల్డన్ మిక్స్‌డ్ డబుల్స్ ఈవెంట్ నుంచి భారత్ డబుల్ స్పెషలిస్ట్ యుకీ భాంబ్రీ మరియు భాగస్వామి జియాంగ్ జిన్యు నిష్క్రమించారు. రౌండ్ ఆఫ్ 16 పోరులో రెండో సీడ్ మార్సెలో అరెవాలో మరియు షుయ్ జాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో, ఇండోచైనీస్ జంట 6-7(6), 3-6తో వరుస సెట్లలో ఓడిపోయింది. భాంబ్రీ మరియు జియాంగ్ పోటీకి అత్యుత్తమ ఆరంభాలను ఇవ్వలేదు. వారు కేవలం మూడవ గేమ్‌లోనే నిష్క్రమించి ప్రత్యర్థులకు 1-3 ఆధిక్యాన్ని ఇచ్చారు. అయితే ఏడో గేమ్‌లో తిరిగి విజయం సాధించి మొదటి సెట్‌లో లోటును 3-4కి తగ్గించారు. దాని నుండి ఇద్దరూ తమ సర్వీస్‌లను నిలబెట్టుకున్నారు. భాంబ్రీ మరియు జియాంగ్ మొదటి పాయింట్ గెలుచుకోవడం ద్వారా టైబ్రేక్‌ను బాగా ప్రారంభించారు. అయితే, అరెవాలో మరియు షుయ్ త్వరలోనే 3-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లి వారిని నిరాశపరిచారు. ఇండోచైనీస్ జంట 6-6తో సమం చేయడానికి తిరిగి పోరాడింది. కానీ బ్యాక్‌హ్యాండ్ తప్పిదం కారణంగా కీలకమైన సెట్ పాయింట్‌ను వదులుకుంది. రెండో సెట్‌లో భాంబ్రీ మరియు జియాంగ్ తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకున్నారు, కానీ ఐదవ గేమ్‌లో వారు విఫలం అయ్యారు. ఈ ఇరువిరి జోడీ అరెవాలో-షుయ్‌లను ఇబ్బంది పెట్టడంలో విఫలమయ్యారు, దీంతో వారు తమ సర్వీస్‌లను నిలబెట్టుకున్నారు. తొమ్మిదవ గేమ్‌లో మరోసారి బ్రేక్ చేశారు. గంటా 24 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో అందరూ క్వార్టర్ ఫైనల్స్‌లో తమ స్థానాన్ని బుక్ చేసుకున్నారు.




# టెస్టుల్లో సిక్సర్ల కింగ్స్
## బ్యాటర్ల ధనా ధన్ బాదుడు.. టాప్ 5లో చోటు దక్కని భారత్




**న్యూఢిల్లీ:** టీ20లు వచ్చిన తర్వాత టెస్ట్ క్రికెట్ కాస్త వెనుకబడింది. కానీ ఆటగాళ్లు కూడా కాలనుగుణంగా ఆటతీరు మార్చుకున్నారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ టెస్ట్ క్రికెట ఆటను వన్డే, టీ20లతో పోలిస్తే తక్కువ మంది చూస్తుంటారు. కానీ ఇప్పుడు కాలం మారింది. టీ20ల ప్రభావం టెస్టుల మీద పడింది. ఇప్పుడు బ్యాటర్లు టెస్టుల్లో కూడా సిక్సర్లతో దుమ్ములేపుతున్నారు. వేగంగా పరుగులు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటున్నారు.

ఈ నేపథ్యంలో క్రికెట్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు బాదిన పలువురు బ్యాటర్లు ఉన్నారు. సిక్సర్ల టాప్ 5 హీరోల్లో బెన్ స్టోక్స్ 133 సిక్సర్లతో అగ్రస్థానంలో నిలవగా, మెకల్లమ్, గిల్‌క్రిస్ట్, సౌథీ, గేల్ వంటి దిగ్గజాలు కూడా ఈ జాబితాలో ఉన్నారు. ఇంగ్లాండ్ టెస్ట్ టీమ్ ప్రస్తుత కెప్టెన్ బెన్ స్టోక్స్ అగ్రెసివ్ క్రికెట్‌కు సరికొత్త ఉదాహరణ. అతను ఇప్పటివరకు 112 టెస్టుల్లో 201 ఇన్నింగ్స్‌లలో 6781 పరుగులు చేశాడు. ఇందులో ఏకంగా 133 సిక్సర్లు ఉన్నాయి. ఈ సంఖ్యతో స్టోక్స్ టెస్ట్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్‌గా రికార్డు నెలకొల్పాడు. అతని బ్యాటింగ్ సగటు 35.31 కాగా, 786 ఫోర్లు కొట్టాడు. స్టోక్స్ బ్యాటింగ్ స్టైల్ ఇంగ్లాండ్ బజ్‌బాల్ ఆటతీరులో ముఖ్యమైన భాగం. అలాగే న్యూజిలాండ్ మాజీ కెప్టెన్, ప్రస్తుతం ఇంగ్లాండ్ టెస్ట్ కోచ్‌గా ఉన్న బ్రెండన్ మెకల్లమ్, టెస్ట్ క్రికెట్‌లో దూకుడు ఆటకు పునాది వేశాడు. అతను 101 టెస్ట్ మ్యాచ్‌లలో 6453 పరుగులు చేశాడు. అందులో 107 సిక్సర్లు ఉన్నాయి. అతని బ్యాటింగ్ సగటు 38.64 కాగా, 776 ఫోర్లు బాదాడు. బజ్‌బాల్ స్టైల్‌కు ఆద్యుడి చెబుతారు. మెకల్లమ్ దూకుడు ఆటతీరు టెస్ట్ క్రికెట్ పాత ఆలోచనలను మార్చేసింది. మూడో స్థానంలో ఆస్ట్రేలియా మాజీ వికెట్ కీపర్ బ్యాటర్ ఆడమ్ గిల్‌క్రిస్ట్ ఉన్నారు. అతను బ్యాట్‌తో కూడా ప్రత్యర్థి జట్లకు చుక్కలు చూపించాడు. 96 టెస్ట్ మ్యాచ్‌లలో 137 ఇన్నింగ్స్‌లలో 5570 పరుగులు చేశాడు. అతని ఖాతాలో 100 సిక్సర్లు ఉన్నాయి. అతని సగటు 47.60 కాగా, 677 ఫోర్లు కొట్టాడు. ఇక న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ టిమ్ సౌథీ, బ్యాటింగ్‌లోనూ చాలా ప్రమాదకరం. అతను 107 టెస్టులలో 2245 పరుగులు చేసి, 98 సిక్సర్లు బాదాడు. అతని బ్యాటింగ్ సగటు 15.48 మాత్రమే అయినా, లోయర్ ఆర్డర్‌లో వేగంగా పరుగులు చేయడంలో అతన్ని మించిన వాళ్ళు లేరు. కాగా యూనివర్స్ బాస్ క్రిస్ గేల్ కేవలం టీ20 క్రికెట్‌లో మాత్రమే కాదు టెస్టుల్లోనూ సిక్సర్ల కింగ్. అతను 103 టెస్టుల్లో 182 ఇన్నింగ్స్‌లలో 7214 పరుగులు చేశాడు. అందులో 98 సిక్సర్లు ఉన్నాయి. అతని సగటు 42.18 కాగా, 1046 ఫోర్లు కొట్టాడు. గేల్ స్టైల్ టెస్ట్ క్రికెట్‌లో కూడా టీ20 లాగే ప్రమాదకరంగా ఉండేది.

# నార్వే చెస్ టోర్నీ విజేతగా కార్ల్‌సెన్
## గుకేష్ సంచలన ఓటమి

**న్యూఢిల్లీ:** నార్వే గ్రాండ్ చెస్ టూర్ టోర్నమెంట్‌లో సూపర్ యునైటెడ్ టైటిల్‌ను మాగ్నస్ కార్ల్‌సెన్ కైవసం చేసుకున్నాడు. ప్రస్తుత ప్రంచ ఛాంపియన్, భారత్ గ్రాండ్ మాస్టర్ గుకేష్ సంచలన ఓటమితో మూడో స్థానానికి పరిమితమయ్యాడు. ప్రపంచ నంబర్ 1 మాగ్నస్ కార్ల్సెన్ వేగవంతమైన చెస్ ఫార్మాట్లలో తన ఆధిపత్యాన్ని పునరుద్ఘాటించాడు. సూపర్ యునైటెడ్ రాపిడ్ బ్లిట్జ్ క్రొయేషియా 2025 ను ఒక రౌండ్ మిగిలి ఉండగానే గెలుచుకున్నాడు.

నార్వేజియన్ 22.5 పాయింట్లతో ముగించాడు, వెస్లీ సో (20 పాయింట్లు), ముందు టైటిల్‌ను ఖాయం చేసుకున్న భారత్ గ్రాండ్ మాస్టర్ గుకేష్ 19.5 పాయింట్లతో మూడవ స్థానంలో నిలిచాడు. ప్రతిష్టాత్మకమైన గ్రాండ్ చెస్ టూర్‌లో భాగంగా జరిగిన ఈ ఈవెంట్‌లో ఎలైట్ ఆటగాళ్ల బలమైన ఫీల్డ్ ఉంది. బ్లిట్జ్ విభాగంలో కార్ల్‌సెన్ ప్రదర్శన ఒప్పందాన్ని ఖరారు చేసినప్పటికీ, వేగవంతమైన రౌండ్లలో గుకేష్ అద్భుతమైన ప్రదర్శన మొదట్లో దృష్టిని ఆకర్షించింది. భారత్‌కు చెందిన గుకేష్ టోర్నమెంట్‌ను అద్వితీయంగా ప్రారంభించాడు. తొమ్మిది రౌండ్ల రాపిడ్ విభాగంలో, అతను అద్భుతమైన 14 పాయింట్లు సాధించి, ప్రారంభంలోనే ఆధిక్యంలోకి వెళ్లి మిగిలిన ఫీల్డ్‌పై ఒత్తిడి పెంచాడు.

అయితే, బ్లిట్జ్ విభాగం సవాలుతో కూడుకున్నది కావడంతో పాటు, హై స్పీడ్ ఫార్మాట్‌లో లయను కనుగొనడంలో ఇబ్బంది పడుతున్న గుకేష్ మొదటి తొమ్మిది బ్లిట్జ్ గేమ్‌లలో కేవలం 1.5 పాయింట్లు మాత్రమే సాధించగలిగాడు.

బ్లిట్జ్ యొక్క రిటర్న్ లెగ్‌లో కోలుకున్నప్పటికీ, కార్ల్‌సెన్ యొక్క స్థిరత్వాన్ని అందుకోలేకపోయాడు. అతను అలిరేజా ఫిరోజ్జా (ఫ్రాన్స్), జాన్‌క్రిజ్‌టోఫ్ దుడా (పోలాండ్) కంటే సగం పాయింట్ ముందంజలో ఉండి ఇద్దరూ 19 పరుగులు చేశారు. రాపిడ్ సెగ్మెంట్ తర్వాత గుకేష్ కంటే నాలుగు పాయింట్లు వెనుకబడిన కార్ల్‌సెన్ శక్తివంతమైన పునరాగమనం చేశాడు. బ్లిట్జ్ మొదటి అర్ధభాగంలో అతను 7.5/9 స్కోరు సాధించాడు. రెండవ అర్ధభాగంలో 4/8 జోడించి, చివరి రౌండ్‌కు ముందు టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు.

# యాంటీ అమెరికా అయితే 10% సుంకాలు
## బ్రిక్స్ దేశాలకు ట్రంప్ హెచ్చరిక




**వాషింగ్టన్, జులై 7:** బ్రిక్స్ కూటమిలోని దేశాలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గట్టి హెచ్చరిక జారీ చేశారు. అమెరికా వ్యతిరేక విధానాలను అనుసరించే ఏ దేశంపైనైనా సరే 10 శాతం అదనపు టారిఫ్‌లు విధిస్తామని, ఈ విషయంలో ఎలాంటి మినహాయింపులు ఉండవని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం బ్రెజిల్‌లో బ్రిక్స్ దేశాధినేతల శిఖరాగ్ర సదస్సు జరుగుతున్న సమయంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధా న్యం సంతరించుకుంది. ఈ సదస్సులో భారత ప్రధాన మంత్రితో పాటు ఇతర సభ్య దేశాల నేతలు అమెరికా సుంకాల విధానాన్ని పరోక్షంగా ప్రస్తావించిన నేపథ్యంలో ట్రంప్ స్పందన వచ్చింది. ట్రంప్ చేసిన తాజా హెచ్చరికలపై చైనా స్పందించింది. సుంకాల యుద్ధంలో ఎవరూ విజేతలు గా నిలవరని, తాము ఘర్షణను కోరు కోవడం లేదని పునరుద్ఘాటించింది. రక్షణాత్మక వాణిజ్య వైఖరి సరైంది కాద ని చైనా పేర్కొంది. గతంలో అమెరికాచైనాల మధ్య తీవ్రమైన వాణిజ్యయుద్ధం నడిచినప్పటికీ, ఆ తర్వాత కుదిరిన ఒప్పందంతో అది తాత్కాలికంగా సద్దు మణిగింది. కాగా, బ్రిక్స్ కూటమిపై ట్రంప్ ఇటీవల కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బ్రిక్స్ దేశాలు డాలర్‌తో ఆడుకోవాలని చూస్తే, వాణిజ్యపరంగా వారిని దెబ్బతీస్తానని బెదిరించారు. నా హెచ్చరికలతోనే బ్రిక్స్ ప్రతిపాదన బలహీనపడింది. ఒకవేళ వారు మాకు వ్యతిరేకంగా ముందుకెళితే 100 శాతం సుంకాలు వేస్తాను. అప్పుడు నా దగ్గరకే వచ్చి వేడుకుంటారు అని ట్రంప్ ఇటీవల వ్యాఖ్యానించారు. బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాలతో ప్రారంభమైన బ్రిక్స్ కూటమిలో ఇటీవల ఈజిప్ట, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈలు కూడా సభ్య దేశాలుగా చేరాయి.

# కల్యాణ్ జ్యుయెలర్స్ నికరరాబడుల్లో 31% వృద్ధి



**ముంబై, జూలై 7:** ఆభరణాల విక్రేత కల్యాణ్ జ్యుయెలర్స్ నిరకర రాబడులు 31 శాతం పెరిగాయి. బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు, మరోవైపు భౌగోళిక ఉద్రిక్తతలున్నప్పటికీ కంపెనీ సమిష్టి నికరరాబడులు 5557.63 కోట్లుగా ప్రకటిం చింది. ఈ ఆర్థికసంవత్సరం ఏప్రిల్-జూన్‌త్రైమాసికం లో భారీ లాభాలు ఆర్జించినట్లు నిపుణులు చెపుతు న్నారు. భారత్‌లో సంస్థ కార్యకలాపాలు 31శాతం పెరిగాయి. రాబడుల వృద్ధికూడా పెరిగిందని స్టాక్ ఎక్చేంజీలకు నివేదిక ఇచ్చింది. ఇక అంతర్జాతీయ లావాదేవీల ద్వారా కూడా రాబడులు 31శాతం పెరిగాయి. మొత్తం రాబడుల్లో 15శాతం గ్లోబల్ రెవెన్యూయే ఉన్నట్లు సంస్థ ప్రకటించింది. మధ్య ప్రాచ్య దేశాల నుంచి 26శాతం రాబడులు రాగా డిజి టల్ ప్లాట్‌ఫామ్ పరంగా చూస్తే 67శాతం రాబడులు పెరిగినట్లు కంపెనీ ప్రకటించింది. ఈ త్రైమాసికంలో కంపెనీ 10 షోరూమ్‌లు ప్రారంభించింది. ఎనిమిది కేండీర్‌షోరూమ్‌లు ఉన్నాయి. అమెరికాలో కూడా కల్యాణ్ షోరూమ్‌ను ప్రారంభిం చింది. కంపె నీ భవిష్య త్తులో 170కి పైగా కొత్త షోరూమ్‌లు ప్రారంభిం చాలని నిర్ణయిం చింది. కల్యాణ్‌బ్రాండ్‌మీద కేండీర్ ఫార్మాట్స్‌లో కూడా భారత్, విదేశాల్లోను విస్తరించాలని నిర్ణయించింది. జూన్ 30వ తేదీ నాటికి కంపెనీ వివిధ బ్రాండ్లను ప్రవేశ పెట్టి 406 షోరూమ్‌లు ప్రారంభించింది.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు




**ముంబై, జులై 7:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గాముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలతో మన మార్కెట్లు కూడా ఓ మోస్తరు శ్రేణిలో కదలాడాయి. రిలయన్స్, ఎఫ్ఎంసీజీ షేర్లు రాణించగా.. మీడియా, డిఫెన్స్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ ఉదయం 83,398.08 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,432.89) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 83,262.23 83,516.82 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 9 పాయింట్ల లాభంతో 83,442.50 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 25,461 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.88గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో హిందుస్థాన్ యూనిలీవర్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ట్రెంట్, రిలయన్స్, ఐటీసీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బీఈఎల్, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, మారుతీ సుజుకీ, ఎటర్నల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.72 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,318 డాలర్ల వద్ద కొనసాగుతోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.